పలం వంతున అన్నిటిని బస్మం జేసి అరపడి నీళ్లుబోసి దుంపరాస్న- మునగపట్ట- వులిమిరి పట్ట- వెల్లులిపాయలు యివి వగకు కాలుపలంవంతున నలియగొట్టి కాగేకషాయములో వేసి అర ఆళాకుగాదించి హింగువ-పిప్పలి-లవంగాలు - ప్రతిపాకంబెట్టి స్వయంఅగ్ని కుమారము చేర్చియిస్తే శ్లేష్మాజీర్ణమున్ను జ్వరమున్నుమానును.

ఉష్ణాజీర్ణమునకు,— బాకిని ఆకు- వుప్పిడి బియ్యం- రాగులు- వస- మిరియాలు- చింతబరుడు- నల్లేరు- యివి వగకు అరపలం వంతున భస్మంజేసి అందులో మెత్రపత్తి- కట్టెలు- మెత్రగా వేచుకొని అరపడి నీళ్లుబోసి అతివస- బిల్వపెంకు కాలుపలం వంతున నలియగొట్టివేసి అరఆళాకుగా దించి వడియగట్టి జలమంజరి రస మాత్రప్రయోగముచేసి యిస్తే ఉష్ణాజీర్ణము మానును.

వాతజ్వరమునకు,— నేలవేము చిత్రమూలం శెవ్యం ములువెంపలి తిప్పతీగ విష్ణుక్రాంతి సన్నరాస్న. యీదినుసులు వగకు కాలు పలం వంతువ నలియగొట్టి తవ్వనీళ్లు బోసి అర ళాకుగాదించి అజీర్ణకంఠ రసమాత్ర బెట్టి అయిదు దినములు రేపు మాపు యిస్తే వాతజ్వరము మానును.

వాతజ్వరమునకు,— యునాని. గంటుబారంగి- తెల్లగలజేరువేరు- మిరియాలు - లవంగపట్ట - వెలుమసంధి - శొంఠి - సన్నరాస్న - అతిమధురం- తుంగముస్తలు- శెవ్యం- చిత్రమూలం- యీదినుసులు వగకు కాలుపలంవంతున నలియగొట్టి రెండు ఆళాకులు నీళ్లుబోసి అరఆళాకుగ కాచి వడియకట్టి రేపు మాపు అయిదు దినములు యిప్పించేది.

వాతజ్వరమునకు,— యునాని. కటుకరోహిణి- గుమ్మడితీగ- తుంగగెడ్డలు- అడ్డసరపాకు- పత్తివేళ్లు- తెల్ల పులుగుడువేరు- నేలవేము -

| విషయములు. | పుట. |
|---|---|
| తాళకము శుద్ధిచేయు క్రమములు | ౩౬ |
| తెలుపులకు చిత్రకాది నూనె [ యెందున మూసనివాటికి ] | ౪౬ |
| తొడనాళి గెడ్డకు | ౯౦ |
| త్వగ్వాత లక్షణము, అవుషధము | ౧౮౧ |
| తిమిరవాత లక్షణము | ౧౮౧ |
| తిమిరవాతమునకు ప్రభావతివటుకములు | ౧౮౪ |

ద

| | |
|---|---|
| ద్రవ్యశుద్ధి, దూషితములు | ౧ |
| దంతివిత్తులు శుద్ధిచేయుక్రమము | ౩౫ |
| దొడ్డిపాషాణము శుద్ధిచేయుక్రమము | ౩౭ |
| దేహదుర్గంధమునకు | ౬౧ |
| దండవృద్ధికి లేపనం | ౯౬-౯౭ |
| దంతవాయువు లిగురు కట్టుటకు | ౯౯ |
| దండవాతమునకు లక్షణము | ౨౦౦ |
| దండవాతమునకు విజయభైరవము | ౨౦౦ |
| దధివాతలక్షణము, అవుషధము | ౨౦౪ |
| దుర్భావపైత్య లక్షణము, అవుషధము | ౨౩౬ |
| దుర్గంధపైత్య లక్షణము, అవుషధము | ౨౩౮ |

ధ

| | |
|---|---|
| ధాతువృద్ధికి | ౯౪ |
| ధనిస్థానక్షత్రములో కలిగిన జ్వరమునకు శాంతి | ౧౦ |
| ధనుర్వాతలక్షణము, అవుషధము | ౧౯౩ |

న

| | |
|---|---|
| నస్యము | ౧ |
| నరుల ప్రమాణము | ౨ |




సన్నిపాత- దోషజ్వరమునకు,— భూనాగం- పలం ఒకటి, విషబుద్ధి- కాలుపలం, యీశ్వరివేరు-కాలుపలం, మిరియాలు-కాలుపలం, వస-కాలుపలం, నేలవేము-కాలుపలం, అరటిసొరుగు-కాలుపలం, టెంకాయజుట్టు-కాలుపలం, సెమలిరెక్క- వరాయెత్తు యీదినుసులు భస్మంజేసి నీలివేరు- వావిలివేరు- వ్రాకుడువేరు- చిత్రమూలం- జిల్లేడువేరు- పేరాముట్టివేరు- తెల్లగలజేరువేరు- విష్ణుక్రాంత- శెవ్వం- లవంగపట్ట- పర్పాటకం - శొంఠి- సన్నరాస్న - వగకు వరహాయెత్తు వంతున నలియగొట్టివేసి కషాయముగాచి అందులో ఆనందభైరవి మాత్ర జేర్చి అయిదుదినములు రేపు మాపు యిస్తే దోషజ్వరం తాపజ్వరం శీతజ్వరం అంతర్గతజ్వరం సన్నిపాత జ్వరమున్ను తీరును.

శీతజ్వరమునకు దశావతార కషాయము,— శ్లో॥ మశ్చ కూర్మశ్చ వరాహశ్చ- నారసింహశ్చ వామన। రామోరామశ్చ రామశ్చ- భౌద్ధ కలికిమేవచా॥ (అర్థము) కటుకరోహిణి- గుమ్మిడివేరు- తుంగగడ్డలు- అడ్డసరం- పత్తివేరు- తెల్లపులుగుడువేరు- నేలవేము- పేరాముట్టివేరు- నాగరముస్తలు- పిప్పళ్లు- యీదినుసులు వగకు వరాయెత్తు వంతున నలియగొట్టి కషాయముకాచి యిందులో రామబాణ రసమాత్ర జేర్చి మూడు దినములు రేపు మాపుయిస్తే శీత జ్వరము త్రిదోష జ్వరము మానును.

ఆహికజ్వరకషాయము,— ( రామానుజీయ్యా- మందు. )

(శ్లో) రామలక్ష్మణ సీతాయాం - గోపాలో రాజశేఖరా । నారసిహ్మంచ లక్ష్మించ - వారాహి వైజయంతిచా॥ కృష్ణంచ బలభద్రంచ- సుభద్రా నారదో ఋషిః। ఉమామహేశ్వరీగౌరీ-పార్వతీ శివశేఖరా॥ ఈ

శ్వరీ వృషభోభృంగి- భారవీ నంతకన్యకా। కటుగ్రంధి వరాతిక్తా-స్వస్తికం మంగళంశుభం॥ అర్కచంద్రాగ్ని మూలాని-అగ్నిసౌభాగ్యకారకం। యేతేని సమభాగాని- కషాయం పరికల్పితే॥ శీతజ్వరం సన్నిపాతం- విషమం ఆహ్నికజ్వరం। త్రిదోష జంతు మృత్యుఘ్నం- ద్వందజ్వర నివారణం॥ (అర్థము) తెల్లపులుగుడు వేరు- తెల్లములక వేరు- పర్పాటకము- సుగంధపాల వేరు- విష్ణుక్రాంతి-అగ్నిసరం-బిల్వపత్రి- తుంగముస్తలు -పొల్లియీనెలు-తులశివేరు- చిట్టాముట్టివేరు- నారదపుఆకు- బూతులసి- మాశిపత్రి- పెద్దమానిచెక్క- మానిపసుపు- కూరపసుపు- బుట్టుపవేళ్లు- ఈశ్వరివేరు- బాగడతరం- గుంటగలగర-ప్రాకుడువేరు - నల్లదురదగుండి వేరు - మిరపకాండ్రవేరు- శొంఠి- పిప్పళ్లు- మిరియాలు- పిప్పలిమూలం- కరకకాయ- తాండ్రికాయ- వుశిరికాయ- చేదుపొళ్ల- తెల్లజిల్లేడువేరు- చిత్రమూలం- యీదినుసులు వగకుకాలుపలం, వంతున నలియగొట్టి- పూటకు అరపలం, వంతున కషాయముగాచి ఆహ్నికజ్వరమాత్ర నొకటిజేర్చి రేపుమాపు అయిదు రోజులు యిస్తే శీతజ్వరం- సన్నిపాతజ్వరం- విషమజ్వరం- పంచాహ్నికజ్వరం- త్రిదోషజ్వరం- ధ్వంధజ్వరం- మొదలయినవి మానును.

ఇందులకు పత్యం, ( అనుసరించి యుంచవలయును. )

సద్గురువే,— భోజన పత్యమెట్లు.

శిష్యా,— ఎల్ల జ్వరములకు. కొఱ్ఱల జావుయిచ్చేది.

ఆహ్నిక జ్వరకషాయము,— నాకరకు గాడిదె కడపఆకు - సమూలం మూడు పలాలు, మిరియాలు చిట్లించి పగలకొట్టినవి అరపలం యీరెండున్ను చట్టిలోయుంచి మూడు ఆళాకులు నీళ్లుపోసి కాచి ఆళాకునీళ్లు పర్యంతము సుండబెట్టి దించి వడియగట్టుకొని అందులో గుంజప్రమాణము తాళకభస్మము జేర్చియిస్తే చక్కగ నాకరఅవును. పంచాహ్నిక జ్వరములకు కూడ నుపయోగించ వచ్చును.



ఇందుకు పత్యం.

కన్నెడి పెరుగుఅన్నం పెట్టేది పంచాహ్నిక జ్వరాలున్న మానును.

అన్ని వరసల ఆహ్నిక జ్వరమునకు,— చలిరాగానే నాలుగు మక్షికములు రెక్కలు తీసివేసి ఉస్తకాయంత మంచి బెల్లములో పొదిగి మింగేస్తే పంచాహ్నిక జ్వరమున్ను చలిన్ని మానును. మూడుపూటలు యిప్పించ వలయును.

పత్యం.

కొఱ్ఱబియ్యం నూకలుజావు జేసియిప్పించేది.

పట్టువేయుటకు,— నడివీపున జిల్లేడుపాలు, మెడనుంచి నడుముపూస వరకు పూసి, కూరపసుపు పొడి యీజిల్లేడుపాలుపైగ వేసేది మూడు పూటలు.

మూడోవరుస జ్వరమునకు చికిత్స,— చలిన్ని జ్వరమున్ను రావడమునకు మూడు ఘడియలకు ముందుగానే నిమ్మకాయను రెండుబద్దలుగా కోసి అందులో మిరప గింజలు అయిదున్ను, తెల్లపాయలుయేడున్ను, వొక ఉప్పురాయి యుంచి కాటికవలె నూరి పైకనిన నిమ్మబద్దలలో కూర్చి యుంచుకుని చలిజ్వరము రాగానే రోగిచేతికియిచ్చి తలక్రింద ఆబద్దలు పెట్టుకుంటే మూడోవరుస జ్వరము మానును. పైకనిన కొఱ్ఱబియ్యపు నూక జావు యిప్పించేది.

కట్టుకట్టేవిధము,— (అన్నివరసల ఆహ్నికజ్వరములకు) ఆరుదొండాకు-

కాలువరాయెత్తు, మిరియాలు-అరవరాయెత్తు, తెల్లపాయలు- అరవరాయెత్తు, యీమూడున్ను నలియగొట్టి తెల్లగుడ్డను మూటగట్టి సాంబ్రాణి దూపమిచ్చి పురుషునికి కుడిసందిట కట్టేది, స్త్రీలకు యెడమ సందిట కట్టేది, వీపు నడుమయుండు ముండ్లసందున యీశీతలము యుండును గనుక జిల్లేడుపాలు పైకిచరిమి కూరపసుపు పొడిపైన వేసిన యెడల చలిన్ని జ్వరమున్ను మానును.

పత్యం.

కొఱ్ఱబియ్యపు నూకల జావు యిప్పించేది.

నాలుగోవరుస ఆహిక జ్వరమునకు,— హింగువ- వరాయెత్తు బొరుగుజేసి, వరాయెత్తు శొంఠి- పొడిజేసి, పాతబెల్లం దుడ్డెత్తు, యీమూడున్ను మూడు వుంటలుజేసి జ్వరమురావడమునకు మునుపు అయిదు నిమిషముల సమయములో ఒకయుంట యిచ్చి మింగించేది. జ్వరము వచ్చిన వెనుక ఒకయుంట మింగించేది. జ్వరము విడిచిన వెనుక యొకవుంట మింగించేది. యీప్రకారము మూడు వరసలకు యిస్తేను నాలుగోవరుస జ్వరము మానును.

పత్యం.

కొఱ్ఱబియ్యపు నూకల జావు యిప్పించేది.

కట్టుకట్టే విధము,— ఏడు యెండు మిరపకాయలు నున్నగానూరి కాలినడిమివేలి నరానకున్ను చేతినడిమి వేలి నరానకు పెట్టి బిగియించి కట్టేది యీప్రకారము మూడు మొరలకు కట్టితే జ్వరము నిలచి పోవును.

కట్టుకట్టే విధము,— నాలుగోవరుస ఆహిక జ్వరమునకు మునగఆకు మిరియాలు - వెల్లులిపాయలు - యీమూడు దినుసులు సమభాగముగ జేర్చి కాటుకవలె నూరి పైకనిన వేలకు



కట్టితే నాలుగోవరస జ్వరము మానును.

పత్యం.

కొఱ్ఱబియ్యపు నూక జావు యిచ్చేది.

పంచాహిక జ్వరమునకు అవుషధము,— మిరపకాంద్రాకు కొట్టి రసం పిడిచి, పూటకుఒకఱపలం- రేపుమాపు మూడుదినములు యిస్తే పంచాహికమున్ను ఆహిక జ్వరములన్నియు మానును.

సద్గురువే.— ఆహిక జ్వరాంకుశమన నెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసం- నాభి- నెల్లికాయ గంధకం- నల్లవుమ్మెత్త విత్తులు- వగకుముకాఱలు వరహాయెత్తు, శొంటి- పిప్పళ్లు- మిరియాలు- వగకు వొకఱ వరహాయెత్తు యీదినుసులు కల్వములోవుంచి నిమ్మపండ్లరసమున జాము మర్దనచేసి గురిగింజల ప్రమాణం మాత్రలుచేసి అనుపాన విశేషాల ఇప్పించ పంచాహిక జ్వరాలున్న ౭౪ జ్వరాలున్ను మానును.

సద్గురువే,— శీతజ్వరములకు రామబాణ రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన పత్రతాళకం- శుద్ధిచేసిన రసకర్పూరం- శుద్ధిచేసిన గౌరిపాషాణం- శంఖుపాషాణం- కల్వములోవుంచి వుమ్మెత్త ఆకురసాన- నాలుగుజాములు మర్దనచేసి గుంజ ప్రమాణం మాత్రలుచేసి జీలకర- కషాయాన వొకఱ మాత్రయిస్తేను శీతజ్వరాలు మానును.

సద్గురువే,— అర్థనారీశ్వర రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

పాదరసం- వరాయెత్తు, గౌరిపాషాణం- రెండు వ

రహాలయెత్తు, యింగిలీకం- మూడువరహాలయెత్తు, మనోశిల- నాలుగువరాలయెత్తు, నేపాళం- అయిదు వరహాలయెత్తు యీ దినుసులు కల్వములో వుంచి జెముడుపాలుపోసి నాలుగు జాములు మర్దనచేసి పెసల గింజ ప్రమాణం మాత్రలుచేసి వుత్తరేణు- కషాయాన ఒకమాత్రయిస్తేను సర్వజ్వరాలు మానును. శీతజ్వరానికి తేనెతో- యిచ్చేది. దాహజ్వరానికి పాలు- శర్కరతో యిచ్చేది. యీ అవుషధం యెడమ చనుపాలతో యిస్తేను, కుడిపార్శ్వ జ్వరం తీసును, కుడిపార్శ్వం చనుపాలతోయిస్తే యెడమపార్శ్వ జ్వరం తీసును.

సద్గురువే,—— విరోచనానికి నాళాచూళీ రసమెట్టిది.

శిష్యా,—— చెప్పెద వినుము.

శొంఠి- రసం- నాటువెలిగారం- నెల్లికాయ- గంధకం- వగకు వొక వరహాయెత్తు, శుద్ధిచేసిన నేపాళంపప్పు ౧౨ వరహాలయెత్తు, అన్నిన్ని కల్వములోవుంచి వేడినీళ్లతో రెండుజాములు మర్ధనచేసి గురిగింజల ప్రమాణం మాత్రలుచేసి బెల్లముతో అనుపానము చేసియిస్తే లెస్సగా విరేచనమౌను. మూత్రవికారములున్ను జలోధరాలున్ను అగ్ని మాంద్యం గుల్మ వ్యాధులు శోభలు మూలవ్యాధులు (కుష్టువ్యాధులు) విష్ప్రతి వాయువులు శూలలు ఉుందాస్నులు మహోదరాలు మొదలయినవి మానును.

సద్గురువే,—— ప్రాణేశ్వర రసమెట్టిది.

శిష్యా,—— చెప్పెద వినుము.

నేపాళంపప్పు- ౮ వరహాలయెత్తు, నెల్లికాయ- గంధకం ౨ వరహాలయెత్తు, శొంటి ౩ వరహాలయెత్తు మిరి



యాలు ౨ వరహాలయెత్తు, నాటువెలిగారం- ౧ వరహాయెత్తు యీదినుసులు కల్వములోవుంచి చల్లని నీళ్లుపోసి ఒకజాము మర్ధనచేసి గురిగింజల ప్రమాణం మాత్రలుచేసి ౧ మాత్ర పంచదారతోగాని చింతపులుసులోగాని జిలకర కషాయమునగాని యిస్తే లెస్సగా విరేచనమవును, యీప్రాణేశ్వర రసం- ఒకమండలం సేవిస్తే వెల్లవ్యాధులు తీరును.

సద్గురువే,—— గుల్మ కుఠార రసమన నెట్టిది.

శిష్యా,—— చెప్పెద వినుము.

వెలిగారం- రసం- గంధకం- కరక్కాయ- తాండ్రికాయ- వుసిరికాయ- శొంఠి- పిప్పలి- మిరియాలు- తాళకం- నాభి- తాంబ్రభస్మం- నేపాళంపప్పు- యీదినుసులు-సమభాగం కల్వములో వుంచి గుంటగలిజేరు ఆకురసాన నాలుగుజాములు మర్ధనచేసి రెండు గుంజుల ప్రమాణం మాత్రలుచేసి వొక్కమాత్ర అల్లపు రసానగాని,మిరియాల- కషాయానగాని యిస్తే గుల్మశూలలు వొక్కనాడే నిలుచును. యీ అవుషధం మండలంతింటే విష్ణుచక్రం రాక్షసుల ఖండించినట్లు గుల్మశూలలు మానును. పత్యం, ములకకాయ- వాకుడుకాయ- పొన్నకూర- చక్రవర్తికూర- అరటికాయ- ప్రబ్బలికూర- నల్లేరు- మిరియాలచారు- మేకచల్లలో అన్నమువేసి భోజనము చేయవచ్చును, శొంఠి- నెయ్యి- నూనె- అవును.

సద్గురువే,—— ఘోటాచూళీరసం అనగా యెట్టిది.

శిష్యా,—— చెప్పెద వినుము.

రసం- నాభి- గంధకం- వెలిగారం- తాళకం- శొంఠి- పిప్పలి- మిరియాలు- కరక్కాయ- తాండ్రికాయ -

వుసిరికాయ- నేపాళంపప్పు- యీదినుసులు సమభాగం కల్వములో వుంచి పచ్చపూవుల గుంటగలిజేరాకు రసమున ౩ జాములు మర్దన చేసి గురిగింజల ప్రమాణం మాత్రలుచేసి చాయాశుష్కముగానిచ్చి వొక్కమాత్ర అల్లపు రసానగాని, మిరియాల కషాయానగాని, పుచ్చుకొంటే గుల్మ శూలజ్వరాలు మానును.

సద్గురువే,— సకల విషయములకును బరిణెమందనగ యెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసం-ఒకవరాయెత్తు,గంధకం-వెలిగారం-గచ్చపప్పు గురిగింజపప్పు-నాభి- నిర్విషం- మనోశిల-నేపాళంపప్పు- వొకపలం వంతువను, తతిమవగకు వరాయెత్తు యీదినుసులు వేరేవేరే శుద్ధిచేసి కల్వములోఉంచి టెంకాయ చిప్ప కాలిచిన బొగ్గు- అరపలం, తాటిబెల్లం-౩ పలాలు, యివిఅన్ని టెంకాయపాలు విడిచి ౨ జాములు మర్దనచేసి డబ్బిలో వుంచుకొని రేపటివేళ ౨ గురిగింజల ప్రమాణం పుచ్చుకొంటే లెస్సగా విరోచనమవును. ఇందున మానేరోగములు అండవాయువులు,తోడవాళ్ళ, చేతులుకాళ్లు సలుపులు,గుల్మవాయువులు, సూచికావాయువులు,విషమజ్వరాలు,పాము-యెలుక-కుక్క-కాటు- పురుగుకాటు- మొదలైనవి మానును.

సద్గురువే,— వాతశీతలాలకు తాళకమాత్ర యెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన పత్రతాళకం- పలంకాలు, లవంగాలు- పలంకాలు, తెల్లవుప్పిపట్టు- పలం ౧, శొంఠి - పలంఅర, మిరియాలు- పలం అర, గంధకం- పలంకాలు, వెలిగారం- పలంకాలు, కరకాయతోలు- పలంకాలు, తాం



డ్రకాయతోలు - పలంకాలు, నెల్లికాయతోలు- పలంకాలు, యీదినుసులు కల్వములోవుంచి నిమ్మపండ్లరసాన నాలుగుఝాములుమర్దనచేసి గురుగింజల ప్రమాణం మాత్రలు చేసి వొకమాత్ర తమలపాకున పెట్టి నమిలిస్తేను. వాతశీతలాలు జ్వరాలు దగ్గు వుబ్బసం శ్వాసం క్షయం యివి అంతయు మానిపోవును.

సద్గురువే,— రసకర్పూరాది గుళికె యెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసకర్పూరం- ౧ పలం కల్వములోవుంచి తెల్లమిరియాలు- ౪ పలాలు యీ రెండున్ను పరంగిచెక్క- కషాయమున ఇరవై యేడు ఝాములు మర్దనచేసి గురిగింజల ప్రమాణం మాత్రలుచేసి అనుపాన విశేషముల యివ్వను. పక్క-శూల- గుండెనొప్పి- నడుమునొప్పి- కీళ్లనొప్పులు- పట్లు- గుల్మరోగం- బగంధరం- పవిత్రం- కంటమాల- కడుపు నొప్పులు- దగ్గు- శ్వాసం- సకుపులు- యివి అన్నియు మానును. పత్యం పెట్టేది.

సద్గురువే,— స్వయమగ్ని కుమారము యెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసం- ౧ వరాయెత్తు, గంధకం- ౨ వరాలయెత్తు, నాభి- నాలుగు వరాలయెత్తు, రాపొడి- ౬ వరాలయెత్తు, కాంతం౬ ఆరువరాలయెత్తు, యీదినుసులు కల్వములోవుంచి కలబందరసాన- ౪ ఝాములు మర్దనచేసి పిత్తళిగిన్నెలో ౧ ఘడియ యెండబెట్టి గురిగింజ ప్రమాణం మాత్రలు చేసి యెండబెట్టి ౧ మాత్ర అతిసారమునకు, నెత్తురు బంకకు, తేనెలో యిచ్చేది. శూలకు గుండెనొప్పికి మిరియాల- కషాయముతో యిచ్చేది. గుల్మములకు

| విషయములు. | పుట. |
|---|---|
| మేహములయందు కాలమేహ లక్షణము | ౨౯౯ |
| మేహములయందు మజ్జామేహ లక్షణము | ౨౯౯ |
| మేహములయందు వసామేహ లక్షణము | ౨౯౯ |
| మేహములయందు వస్తిమేహ లక్షణము | ౩౦౦ |
| మేహములయందు మధుమేహ లక్షణము | ౩౦౦ |
| మేహములయందు వాత పిత్త శ్లేష్మ సమ్మంధమైన వాటిని వేరువేరుగా బోధించుట | ౩౦౦-౩౦౧-౩౦౨ |
| మేహములు విశేషమయిన వాటికి అవుషధము | ౩౦౨ |
| మేహములయందు రక్తమేహమునకు అవుషధము | ౩౦౨ |
| మేహములయందు శీతమేహమునకు అవుషధము | ౩౦౩ |
| మేహములయందు పిష్టమేహమునకు అవుషధము | ౩౦౩ |
| మేహములయందు శుక్లమేహమునకు అవుషధము | ౩౦౩ |
| మేహములయందు సాంద్రమేహమునకు అవుషధము | ౩౦౪ |
| మేహములయందు సురామేహమునకు అవుషధము | ౩౦౪ |
| మేహములయందు లాలామేహమునకు అవుషధము | ౩౦౫ |
| మేహములయందు బహుమూత్ర మేహమునకు అవుషధము | ౩౦౫ |
| మేహములు యిరువదింటికిన్ని నొకటే అవుషధము | ౩౦౫ |
| మూత్రశుక్రమునకు లక్షణము | ౩౦౬ |
| మూత్ర ఉష్ణవాతమునకు లక్షణము | ౩౦౬ |
| మూత్రసాదమునకు లక్షణము | ౩౦౬ |
| మూత్రసంబంధ విడ్విఘాతమునకు లక్షణము | ౩౦౭ |
| మూత్రసంబంధ విడ్విఘాత అస్తికుండలమునకు లక్షణము | ౩౦౭ |
| మూత్రాఘాత మునకు అవుషధము | ౩౦౮ |
| మూత్రకృచ్ఛ్రయందు యెనిమిది విధములను వేరువేరుగా దేలుపుట | ౩౧౧ |
| మూత్రకృచ్ఛ్రయందు వాతమూత్రకృచ్ఛ్ర లక్షణము, అవుషధము | ౩౧౨ |





| విషయములు. | పుట. |
|---|---|
| మూత్రకృచ్ఛ్రయందు పైత్యమూత్రకృచ్ఛ్ర లక్షణము, అవుషధము | ౩౧౨ |
| మూత్రకృచ్ఛ్రయందు శ్లేష్మమూత్రకృచ్ఛ్ర లక్షణము, అవుషధము | ౩౧౩ |
| మూత్రకృచ్ఛ్రలు మిగుల వుండువాటి లక్షణము | ౩౧౪ |
| మూత్రకృచ్ఛ్రలలో శుక్ల మూత్రకృచ్ఛ్ర లక్షణము | ౩౧౪ |
| మూత్రకృచ్ఛ్రలలో వాతకుండలి మూత్రకృచ్ఛ్ర లక్షణము | ౩౧౪ |
| మూత్రకృచ్ఛ్రలలో శల్యజ మూత్రకృచ్ఛ్ర లక్షణము | ౩౧౫ |
| మూత్రకృచ్ఛ్రలలో పురీష మూత్రకృచ్ఛ్ర లక్షణము | ౩౧౫ |
| మూత్రకృచ్ఛ్రలలో సన్నిపాత మూత్రకృచ్ఛ్ర లక్షణము | ౩౧౫ |
| మూత్రకృచ్ఛ్రలయందు పత్యము | ౩౧౬ |
| మూత్రకృచ్ఛ్రకు కాని అపత్య వస్తువులు | ౩౧౬ |
| మూత్రాఘాత లక్షణము | ౩౧౬ |
| మూత్రాది లక్షణము | ౩౧౬ - ౩౧౭ |
| మూత్రజఠరమునకు లక్షణము | ౩౧౭ |
| మూత్రోత్సంగమునకు లక్షణము | ౩౧౭ |
| మూత్రక్షయమునకు లక్షణము | ౩౧౭ |
| మూత్రగంధీయమునకు లక్షణము | ౩౧౮ |


## ర


| | |
|---|---|
| రోగంబుల నామంబులు | ౧ |
| రోగోత్పత్తి | ౩ |
| రేవతీనక్షత్రములో కలిగిన జ్వరమునకు, శాంతి | ౧౧ |
| రసకర్పూరాది గుళికలు | ౨౧ |
| రాజమహేంద్రవరము చెవిటి భాష్యకారుల స్వామివారికి రత్నకిరీటి మేకాంగుల స్వామివారు ఉపదేశించిన వింశతి మేహములకు ఆముదము | ౩౭ - ౩౯ |
| రసకర్పూరనూనె | ౪౧ |

| విషయములు. | పుట. |
|---|---|
| రణములకు తైలము | ౪౫ |
| రోహిణీ నక్షత్రములో జ్వరము కనుపించినందుకు, శాంతి | ౫ |
| రక్త మూత్రానికి ఔషధము, 3 విధములు | ౧౧౧ - ౧౧౨ |
| రోగారిష్ఠ తిథివార నక్షత్రములు | ౧౩౪ |
| రక్తవాత లక్షణము | ౨౦౦ |
| రక్తవాతమునకు వాతాంతక మాత్రలు | ౨౦౦ |
| రక్త పైత్య లక్షణము | ౨౩౯ |
| రక్త పిత్త సాధ్యాసాధ్యములు | ౨౪౦ |
| రక్త పిత్త వాతమునకు లక్షణము | ౨౪౧ |
| రక్త పిత్తమునకు పైత్య ముద్గరమాత్రలు | ౨౪౨ |
| రక్త పిత్తమునకు మహాచంద్రకళ మాత్రలు | ౨౪౩ |
| **ల** | |
| లేహ్యము | ౧ |
| లఘుచందనాది తైలము ( అశ్వినీ దేవతలు చెప్పినమెుర ) | ౪౩ |
| లింగదోష నష్టవీర్య మేహజ్వరములకు మానినీ మకరధ్వజచూర్ణము | ౯౪ |
| **వ** | |
| విశాఖనక్షత్రములో కలిగినజ్వరమునకు, శాంతి | ౮ |
| విషతంత్రము | ౧౨ |
| వాతపైత్యశ్లేష్మ అజీర్ణ విషయ లక్షణము | ౧౩-౧౪ |
| వాతజ్వరములకు కషాయములు | ౧౩ - ౧౫ |
| వాతజ్వరమునకు యూనానీ కషాయములు | ౧౫ |
| వాతపైత్య జ్వరమునకు యునాని కషాయము | ౧౬ |
| విరోచనానికి నాళాచూళిరసము | ౨౨ |
| వాతశీతళాలకు తాళకమాత్రలు | ౨౪ |
| వ్యాధుల నామములు | ౩౧ |





| విషయములు. | పుట. |
|---|---|
| వసనాభి శుద్ధిచేయు క్రమము | ౩౫ |
| విమలశుద్ధి క్రమములు | ౩౭ |
| వాత గుల్మములకు | ౮౭ |
| వాతగుల్మములకు అష్టచూర్ణము | ౮౭ |
| వాతగుల్మములకు క్షారాదిచూర్ణము | ౮౮ |
| వాతగుల్మములకు దావాగ్నిచూర్ణము | ౮౮ |
| వంధ్యారోగములకు మంజిష్ఠాదిఘృతం | ౫౩ |
| వంధ్యారోగములకు కూష్మాండఘృతం | ౫౪ |
| వీర్యవృద్ధికి | ౯౩ |
| వాకరకు ఔషధములు | ౧౦౨ |
| వాకరకు రజిత పంచామృతము | ౧౦౩ |
| వాకరయందు ( సర్వములకు ) ఔషధము | ౧౦౩ |
| వాలుకయంత్ర గాజాగ్నికుమారము | ౧౪౨ |
| వాలుకయంత్ర అగ్ని కుమారము | ౧౪౩ |
| వాతముల ఎనుబది విధనామములు | ౧౬౪ |
| వాతము మొదలుగాగల వాటిచే రోగభేదములు | ౧౬౫ |
| వాతరోగ నిదానము | ౧౬౫ |
| వాతమందు సాధ్యాసాధ్యము | ౧౬౭ |
| విధూమవాత లక్షణము | ౧౬౮ |
| విధూమ వాతమునకు వాతాది రసము | ౧౬౮ |
| విస్ఫోటక వాతలక్షణము, ఔషధము | ౧౭౬ |
| విషముష్టి తైలమున్ను వాటిప్రభావము | ౧౯౧ |
| విలోమవాత లక్షణము | ౧౯౨ |
| విలోమవాతమునకు సింహనాద మాత్రలు | ౧౯౩ |
| వసావాత లక్షణము, ఔషధము | ౨౧౩ |

| విషయములు. | పుట. |
|---|---|
| వాతమునకు లక్షణము, శమనము | ౨౧౭ |
| వాతమునకు అవుషధము, చికిత్స | ౨౧౦ - ౨౧౧ |
| వాత విషయములను విశద పరచుట | ౨౨౨ |
| వివర్ణ పైత్యలక్షణము | ౨౨౫ |
| వివర్ణ పైత్యమునకు బడబాగ్ని మాత్రలు | ౨౨౫ |
| విసర్పి పైత్యలక్షణము | ౨౩౮ |
| విసర్పి పైత్యమునకు బడబాగ్ని మాత్రలు | ౨౩౯ |
| వాతచర్ధి లక్షణము, అవుషధము | ౨౪౮ |
| **శ** | |
| శ్రవణనక్షత్రమున కలిగిన జ్వరమునకు, శాంతి | ౧౦ |
| శతభిష నక్షత్రములో కలిగన జ్వరమునకు, శాంతి | ౧౦ - ౧౧ |
| శ్లేష్మాజీర్ణమునకు కషాయము | ౧౪ |
| శ్లేష్మజ్వరమునకు కషాయము | ౧౬ |
| శీతజ్వరమునకు దశావతార కషాయము | ౧౭ |
| శీతజ్వరమునకు ఆహిక కషాయము ( రామానుజియ్యమందు ) | ౨౧ |
| శీతజ్వరమున అర్ధనారీశ్వరరసము | ౨౧ |
| శ్వాసకాసలుకు పత్యము, అపథ్యము | ౩౦ |
| శివనారివేము తైలము | ౪౨ |
| శ్వాసకాసలకు దశసార పిప్పలి లేహ్యము | ౪౮ |
| శ్వాసకాసలకు అవుషధము | ౫౧ |
| శోభవాపులకు కృష్ణాగ్నిచూర్ణము | ౮౯ |
| శుక్రవారము కరచిన పాముకు మందున్ను, చికిత్స | ౧౦౬ |
| శనివారము కరచిన పానుకు మందున్ను చికిత్స | ౧౦౬ |
| శోభ పాంపువులకు అవుషధము | ౧౧౩ |
| శోభవాత పిత్త శ్లేష్మములకు ( వుత్పత్తి తెలుపుట ) | ౧౫౯ |





| విషయములు. | పుట. |
|---|---|
| శోభయందు అసాధ్యశోభ లక్షణము | ౧౫౯ |
| శోభయందు మారక వుపద్రవములు | ౧౫౯ |
| శోభలుకు శోభాదిరసము | ౧౬౦ |
| శోభలుకు రసభూపతి | ౧౬౧ |
| శృంఖలవాత లక్షణము | ౧౭౫ |
| శృంఖల వాతమునకు త్రిగుణాఖ్యము | ౧౭౫ |
| శుక్లవాత లక్షణము | ౧౭౮ |
| శుక్లవాతమునకు ఫణిపతిరసము | ౧౭౯ |
| శీతవాత లక్షణము | ౧౮౬ |
| శీతవాతమునకు అగ్ని కుమార మాత్రలు | ౧౮౬ |
| శుష్కవాతమునకు లక్షణము, అవుషధము | ౧౯౭ - ౧౯౮ |
| శిరోవాతమునకు లక్షణము, అవుషధము | ౧౯౯ - ౨౦౦ |
| శీతపైత్యమునకు లక్షణము, అవుషధము | ౨౩౦ |
| శిరః పైత్యలక్షణము | ౨౩౫ |
| శిరః పైత్యమునకు కాలాంతక మాత్రలు | ౨౩౫ |
| శ్లేష్మచర్ధి లక్షణము, అవుషధము | ౨౫౦ |
| శ్వాసవిషయములను తెలుపుట | ౨౮౧ |
| శ్వాసలలో మహాశ్వాస లక్షణము | ౨౮౧ |
| శ్వాసలలో ఊర్ధ్వశ్వాస లక్షణము | ౨౮౧ - ౨౮౨ |
| శ్వాసలలో అధోశ్వాసలను దెలుపుట | ౨౮౨ |
| శ్వాసలలో చిన్నశ్వాస లక్షణము | ౨౮౨ |
| శ్వాసలలో తమకశ్వాస లక్షణము | ౨౮౩ |
| శ్వాసలలో క్షుద్రశ్వాస లక్షణము | ౨౮౪ |
| శ్వాసలు అయిదు యందు సాధ్యాసాధ్యములను బోధించుట | ౨౮౪ |
| శ్వాసలయందు సామాన్యలక్షణములను దెలుపుట | ౨౮౪ - ౨౮౫ |

| విషయములు. | పుట. |
|---|---|
| శ్వాసలకు ఉపద్రవ లక్షణము | ౨౮౫ |
| శ్వాసకంఠగతికే వచ్చినపుడు చికిత్స, అవుషధములు | ౨౮౬ - ౨౮౭ |
| **ష** | |
| షండత్వమునకు పంచశర చూర్ణము | ౯౪ |
| **స** | |
| సన్నిపాత దోషమునకు కషాయము | ౧౭ |
| సకలవిషములకు భరిణెమందు | ౨౪ |
| స్వయమగ్ని కుమారము | ౨౫ |
| స్వర్ణ భస్మము | ౨౯ |
| సూచిక నాయువులకు సౌభాగ్య శొంఠి లేహ్యము | ౫౧ |
| సంతాన కల్యాణ ఘృతము | ౯౨ |
| సమర్త అవ్వేటందుకు | ౬౧ |
| స్త్రీలకు గర్భము నిలువక పోవుటకు కారణము | ౬౨ |
| స్త్రీలకు గర్భ నిదానము | ౬౨ |
| స్త్రీలకు రోగము తెలిసే విధము | ౬౩ |
| స్త్రీలకు గొడ్డుపురుగునకు | ౬౩ |
| స్త్రీలకు యోనిముక్కళించియుంటె | ౬౪ |
| స్త్రీలకు వాయువునిండియుంటె | ౬౪ |
| స్త్రీలకు దుర్మాంసము పెరిగియుంటె | ౬౪ |
| స్త్రీలకు జలపురుగుకు గొడ్డుపురుగుకు | ౬౪ |
| స్త్రీలకు ఊష్టవాయువుకు | ౬౪ |
| స్త్రీలకు పైత్యవాయువులకు | ౬౪ |
| స్త్రీలకు గొడ్డుపురుగుకు | ౬౪ |
| స్త్రీస్వాతీనక్షత్రమున కలిగినజ్వరమునకు శాంతి | ౮ |
| స్త్రీలకు పైచెప్పిన ప్రకారము మణి నిలవకుంటె చికిత్స | ౬౫ |





| విషయములు. | పుట. |
|---|---|
| స్త్రీలకు సంగమానికి | ౬౯ |
| స్త్రీలకు సంగమాంత్యములో లక్షణము, చికిత్స | ౬౫ |
| స్త్రీలకు సంతానయంత్రము | ౬౬ |
| స్త్రీలకు సంతానము కలుగుటకు బ్రహ్మిఘృతం 3 విధములు | ౬౬ |
| స్త్రీలకు గర్భోత్పత్తికి చికిత్సలు | ౬౬ - ౬౭ |
| స్త్రీలకు గర్భిణిశూలకు | ౬౭ |
| స్త్రీలకు గర్భస్రావమునకు | ౬౭ |
| స్త్రీ సుఖప్రసవమునకు | ౬౮ |
| స్త్రీగర్భ స్రవలక్షణము | ౬౮౫ |
| స్త్రీగర్భిణీయోని శూలలకు | ౯౮ |
| సకలవ్యాధులకు అవిపత్తి చూర్ణం | ౭౮ |
| సోమవారం కరచినపాముకు మందున్ను. చికిత్స | ౧౦౭ |
| సకలపాములుకు అవుషధమున్ను, అంజనము | ౧౦౭ |
| సన్నిపాతములు కలుగుటకు కారణము | ౧౧౪ |
| సన్నిపాత నిదానములు | ౧౧౪ - ౧౧౫ |
| సన్నిపాత లక్షణములు | ౧౧౯ - ౧౧౬ - ౧౧౭ |
| సన్నిపాత నాడి లక్షణము | ౧౧౭ |
| సన్నిపాత మృత్యునాడి లక్షణము | ౧౧౭ |
| సన్నిపాతములకు పరిమాణం | ౧౧౮ |
| సన్నిపాతసాధ్యా సాధ్యంబుల నామంబులు | ౧౧౮ |
| సన్నిపాతమందు తంద్రిక సన్నిపాత లక్షణములు | ౧౧౯ |
| సన్నిపాతమందు తాంద్రిక సన్నిపాత లక్షణములు | ౧౧౯ |
| సన్నిపాతమందు చిత్తభ్రమ సన్నిపాత లక్షణములు | ౧౨౦ |
| సన్నిపాతమందు జింహ్వక సన్నిలక్షణము | ౧౨౧ |
| సన్నిపాతమందు ప్రలాపసన్ని లక్షణము | ౧౨౧ |

| విషయములు. | పుటం. |
|---|---|
| సన్నిపాతమందు రుగ్దాహ సన్నిలక్షణము | ౧౨౧ |
| సన్నిపాతమందు కర్ణిక సన్నిలక్షణములు | ౧౨౨ - ౧౨౩ |
| సన్నిపాతమందు రక్తేష్టి సన్నిలక్షణములు | ౧౨౩ |
| సన్నిపాతమందు అంతక సన్నిపాత లక్షణములు | ౧౨౪ |
| సన్నిపాతమందు భగ్ననేత్ర సన్నిలక్షణము | ౧౨౪ |
| సన్నిపాతమందు సీతాంగ సన్నిలక్షణము | ౧౨౪ |
| సన్నిపాతమందు అభిన్యాస సన్నిలక్షణము | ౧౨౫ |
| సన్నిపాతమందు సన్నిపాత భేదము | ౧౨౬ |
| సన్నిపాతమందు శీతాది సన్నిపాత వివరము | ౧౨౬ |
| సన్నిపాతమందు దాహద్యుగ్ర సన్నిపాత లక్షణము | ౧౨౬ |
| సన్నిపాతమందు సన్నిపాత దినప్రమాణము | ౧౨౭ |
| సన్నిపాతమందు త్రయోదశ సన్నిపాత విశేషము | ౧౬౭ |
| సన్నిపాతమందు విసర్పారక సన్నిపాత లక్షణము | ౧౨౮ |
| సన్నిపాతమందు ఆశుకారి సన్నిపాత లక్షణము | ౨౧౮ |
| సన్నిపాతమందు కంపన సన్నిపాత లక్షణము | ౧౨౮ |
| సన్నిపాతమందు బభ్రుసన్నిపాత లక్షణము | ౧౨౯ |
| సన్నిపాతమందు శీఘ్రకారి సన్నిపాత లక్షణము | ౧౨౯ |
| సన్నిపాతమందు బల్లసన్నిపాత లక్షణము | ౧౩౦ |
| సన్నిపాతమందు కూటపాలక సన్నిపాత లక్షణము | ౧౩౦ |
| సన్నిపాతమందు సమ్మోహన సన్నిపాత లక్షణము | ౧౩౦ |
| సన్నిపాతమందు పాలక సన్నిపాతలక్షణము | ౧౩౧ |
| సన్నిపాతమందు యామ్య సన్నిపాత లక్షణము | ౧౩౧ |
| సన్నిపాతమందు క్రకచ సన్నిపాత లక్షణము | ౧౩౧ |
| సన్నిపాతమందు కర్కట సన్నిపాత లక్షణము | ౧౩౧ |
| సన్నిపాతమందు వైదారిక సన్నిపాత లక్షణము | ౧౩౨ |





| విషయములు. | పుటం. |
|---|---|
| సన్నిపాతమందు సప్తవిధమారకోపద్రవములు | ౧౩౩ - ౧౩౪ |
| సన్నిపాతజ్వరము ఉత్పత్తియగు శుభాశుభ నక్షత్రపరిమాణము | ౧౩౫ |
| సన్నిపాతజ్వరము ఉత్పత్తియగుసప్తవిధదోష సాధ్యలక్షణములు | ౧౩౬ |
| సన్నిపాతమందు అపత్యదోష సన్నిపాత లక్షణములు | ౧౩౭ |
| స్త్రీసంగమ దోషలక్షణము | ౧౩౭ |
| స్త్రీసంగమ మిశ్రితదోష సన్నిలక్షణము | ౧౩౭ |
| స్త్రీసంగమ విషమిశ్రిత సన్నిదోష లక్షణము | ౧౩౭ |
| స్త్రీసంగమ దోషపిత్త జింహ్వాక సన్ని లక్షణము | ౧౩౮ |
| స్త్రీసంగమ రక్తజింహ్వాక సన్నిలక్షణము | ౧౩౮ |
| స్త్రీసంగమ కృష్ణజింహ్వాక సన్నిదోష లక్షణము | ౧౩౮ |
| స్త్రీసంగమ శ్వేతజింహ్వాక సన్నిదోష లక్షణము | ౧౩౮ |
| సప్తవిధ దోషములకు దినప్రమాణము | ౧౩౯ |
| స్త్రీసంగమ సప్తవిధదోష మార్గములు | ౧౩౯ |
| సన్నిపాతములు పదమూడింటికిని నాడిలక్షణము | ౧౩౯ |
| సన్నిపాతములో సాధ్యాసాధ్యములు | ౧౪౦ |
| సన్నిపాత దోషములలో సప్తవిధదోషములకు కాలకూటరసము | ౧౪౦ |
| సన్నిపాత భైరవము | ౧౪౧ |
| సన్నిపాతములకు అపుటాగ్ని కుమారము | ౧౪౨ |
| సన్నిపాతములకు ఆనంద భైరవమాత్ర | ౧౪౩ |
| సన్నిపాతమునకు శీతాంకుశరసము | ౧౪౩ |
| సన్నిపాతములకు అమృత సంజీవిని | ౧౪౫ |
| స్కందవాత లక్షణము, అవుషధము | ౧౭౧ - ౧౭౨ |
| స్నాయకవాత లక్షణము | ౧౭౬ |
| స్నాయకవాతమునకు పంచాననకల్పము | ౧౭౬ |
| సూత్రికవాత లక్షణము | ౧౭౯ |

| విషయములు. | పుటం. |
|---|---|
| సూతిక వాతమునకు బడబాగ్నిమాత్ర | ౧౭౯ |
| సూతిక వాతమునకు వాతవిధ్వంసక మాత్ర | ౧౮౦ |
| సిరావాత లక్షణము | ౧౮౭ |
| సిరావాతమునకు వేరండాది కషాయము | ౧౮౭ |
| సుప్తవాత లక్షణము | ౧౯౬ |
| సుప్తవాతమునకు కనకసుందరము | ౧౯౬ |
| సంధివాత లక్షణము | ౧౯౮ |
| సంధివాతమునకు రత్నగర్భోట్టలీ అవుషధము | ౧౯౯ |
| సాధ్యవాత లక్షణము | ౧౯౯ |
| సాధ్యవాతమునకు అవుషధము | ౧౯౯ |
| స్వరహీనవాత లక్షణము | ౨౦౦ |
| స్వరహీన వాతమునకు కులాంతక తైలము | ౨౦౦ |
| స్త్యానవాత లక్షణము | ౨౦౩ |
| స్త్యానవాతమునకు వాతోన్మూల మాత్రలు | ౨౦౩ |
| సర్వ్వ వాతములకు అవుషధము | ౨౧౭ |
| సర్వవాతములనుబట్టి విశేష హంశములను చెప్పుట | ౨౧౬ |
| సూర్యవర్ణపైత్య లక్షణము | ౨౨౫ |
| సూర్యవర్ణ పైత్యమునకు మృగరాజమాత్ర | ౨౨౫ |
| స్వేదపైత్యమునకు లక్షణము | ౨౨౭ |
| స్వేదపైత్యమునకు అమృతేశ్వర రసము | ౨౨౭ |
| స్వేదపైత్యమునకు మృతసంజీవి | ౨౨౬ |
| సర్వరక్తపైత్యములకు రక్తమాహేశ్వర మాత్ర | ౨౪౧ |
| సర్వచర్మలకు బిల్వాది లేహ్యము | ౨౫౨ |
| సర్వ చర్మలకు లఘుబిల్వాది లేహ్యము | ౨౫౩ |
| సుఖ బేదులకు అవుషధము | ౨౫౬ - ౨౫౯ |





| విషయములు. | పుటం. |
|---|---|
| **హ** | |
| హస్తనక్షత్రమున కనుపించిన జ్వరమునకు, శాంతి | ౭ - ౮ |
| **క్ష** | |
| క్షుతవాత లక్షణము, అవుషధము | ౧౭౪ - ౧౭౫ |
| క్షీణవాత లక్షణము, అవుషధము | ౨౦౧ |
| క్షతవాత లక్షణము, అవుషధము | ౨౧౩ |
| క్షుదాపైత్య లక్షణము, అవుషధము | ౨౩౫ |


విషయసూచిక.

సమాప్తము.

సద్గురువే,— అవుషధ సంజ్ఞాపద వివరమును బోధించ వలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

త్రిక్షారములు (అనగా)

౧ సద్యాక్షారము
౨ యవాక్షారము
౩ వెలిగారము

సద్గురువే,— త్రిఫలములనగ నెవ్వి

శిష్యా,— చెప్పెద వినుము.

౧ ఉసిరికాయ
౨ తానికాయ
౩ కరక్కాయ

సద్గురువే,— త్రికటుకములన నెవ్వి

శిష్యా,— చెప్పెద వినుము.

౧ శొంఠి
౨ పిప్పళ్లు
౩ మిరియాలు

సద్గురువే,— త్రిజాతములన నెవ్వి

శిష్యా,— చెప్పెద వినుము.

౧ ఏలకులు
౨ లవంగచెక్క
౩ లవంగపత్రి

సద్గురువే,— చతుర్జాతకము లన నెవ్వి

శిష్యా,— చెప్పెద వినుము.

౧ ఏలకులు
౨ లవంగచెక్క
౩ లవంగపత్రి
౪ నాగకేసరములు

సద్గురువే,— పంచలవణము లన నెవ్వి

శిష్యా,— చెప్పెద వినుము.

౧ సైంధలవణము
౨ కాచలవణము
౩ బిడాలవణము
౪ సముద్రలవణము
౫ సౌవర్చ లవణము

సద్గురువే,— పంచకోలములన నెవ్వి

శిష్యా,— చెప్పెద వినుము.

౧ పిప్పలి
౨ తక్కోలము
౩ శవ్యం
౪ చిత్రమూలము
౫ శొంఠి

సద్గురువే,— పంచమూలములన నెవ్వి

శిష్యా,— చెప్పెద వినుము.

౧ రెల్లు
౨ కాకిరెల్లు
౩ చెఱుకు
౪ వెదురు
౫ దర్భ

సద్గురువే,— అష్టవర్గువు లన నెవ్వి

శిష్యా,— చెప్పెద వినుము.

౧ కాకోళి
౨ క్షీరకాకోళి
౩ వృద్ధి
౪ మహావృద్ధి



౫ మేధ
౬ మహామేధ
౭ వృషభకము
౮ జీవకము

సద్గురువే,— దశమూలము లన నెవ్వి

శిష్యా,— చెప్పెద వినుము.

౧ కోలపొన్న
౨ నేలపొన్న
౩ మయ్యాకుపొన్న
౪ వ్రాకుడు
౫ కలిగొట్టు
౬ తక్కిలి
౭ దూదురుగు
౮ పెద్దములక
౯ మారేడు
౧౦ పాదిరి

సద్గురువే,— ఆమ్లవర్గమన నెట్టివి

శిష్యా,— చెప్పెద వినుము.

౧ తేగు
౨ దాడిమ
౩ పులిచింత
౪ పుల్లప్రబ్బలి
౫ మాదీఫలము

సద్గురువే,— పంచాంగములనెవ్వి

శిష్యా,— చెప్పెద వినుము.

౧ ఆకు
౨ వేరు
౩ విత్తులు
౪ పువ్వులు
౫ పట్ట

అవుషధ సంజ్ఞాపద వివరము.

సంపూర్ణము.

సద్గురువే,— అవుషధ పరిమాణ ప్రమాణములు తెలియ చేయవల యును.

శిష్యా,— చెప్పెద వినుము.

జనలు మొదలగు వాటియందు ప్రసరించెడు సూర్య కిరణములచే అగుబడెడునలుకవ, వంశియనంబడు అట్టి.

| | | | |
|---|---|---|---|
| ౬ వంశీలు | = | ౧ | మరీచయనియు |
| ౬ మరీచులు | = | ౧ | రాజికయనియు |
| ౩ రాజికలు | = | ౧ | ఆవగింజయనియు |
| ౪ ఆవగింజలు | = | ౧ | గురిగింజ యనియు |
| ౪ గురిగింజలయెత్తు | = | ౧ | చిన్నమనియు |
| ౬ గురిగింజలయెత్తు | = | ౧ | మాషమనియు |
| ౪ మాషములు | = | ౧ | షాణమనియు |
| ౨ షాణములు | = | ౧ | కోలమనియు |
| ౨ కోలములు | = | ౧ | కర్షమనియు |
| ౨ కర్షములు | = | ౧ | అర్ధఫలమనియు, శుక్తియనియు |
| ౨ శుక్తులు | = | ౧ | పలమనియు |
| ౧ పలమునకు | = | ౪ | తులములు |
| ౧ నౌటాకుయన | = | | సేరుకు ౮౦ వ భాగము |

౧ నిష్కమున ౨౮ లేక ౩౨ గురిగింజలయెత్తు.

అవుషధ పరిమాణ ప్రమాణములు

సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః.

# గురుశిష్యసంవాద

# వైద్యచింతామణి.

శ్లో॥ నారాయణం నమస్కృత్య । నరంచైవ నరోత్తమమ్।
దేవీం సరస్వతీం వ్యాసం । తతోజయముదీరయేత్॥

అభ్యుదయ పరంపరాభి వృద్ధిగా రచియింపంబూనిన నవనాథ సిద్ధ క్రియలంగల వైద్యాంశ సారసంగ్రహమను గురుశిష్య సంవాద వైద్య చింతామణి ప్రబంధంబున ద్రవ్యశుద్ధి రసయోగ కషాయంబులను, తైల లేహ్య ఘృత చూర్ణంబులను, నస్య ధూపిత భేషజ్య క్రమంబులెఱింగి (వైద్యంబు) సేయవలయును గాన రోగంబుల నామంబులెఱింగించి పిదప నిదానంబు వివరించెద.

సద్గురువే,— రోగంబుల నామమెట్టిది తెలుపవలయును.

శిష్యా వినుము, వాతజ్వర పైత్యజ్వర శ్లేష్మజ్వర త్రివిధంబులు త్రిమూర్తిరూపంబైన— ... ... రాజుగాను.

రస శేష విస్పష్ట విషూమ ధూమంబులను నాల్గువిధంబుల అజీర్ణంబులు— మంత్రిరూపంబుగాను.

అభిఘాత ఆహిక సంకలితంబులను మూడువిధముల జ్వరంబులు— ... సామంత్రి రూపంబుగాను.

త్రిదోషజ్వర తాపజ్వర శీతజ్వర భూతజ్వర దైవికజ్వర మోహన జ్వరంబులు, ఏకాహిక ద్వ్యాహిక త్రియాహిక చాతుర్థిక పంచరాత్రిక మారుజ్వరంబులు. తంద్రిక తాంద్రిక చిత్తవిభ్రమ జిహ్వక ప్రలాప రుగ్దాహ కంఠఘూర్జ కర్ణిక రక్తేష్టి అంతక భగ్ననేత్ర శీతాంగ అభిన్యాసంబులన త్రయోదశ సన్నిపాతంబులు— ... ... కరితురగ రూపంబులుగాను.

ఆశీత వాతంబులును చతుర్వింశతి పైత్యంబులును ఏకవింశతి శ్లేష్మంబులును పంచకాశలును అష్ట పాండువులును అష్టాదశ కుష్టువులును నన్నివేశూలలున్ను పంచకామిలలున్ను అష్టగుల్మాలున్ను శ్వాసాతి సారగ్రహణులున్ను చర్ది విషూచికంబులు— భటసమూహంబుల మాటిరి నౌకరి నౌకరను

వర్తించి యుండుదురు.

శిరోరోగ దంతరోగ కుక్షిరోగ మధ్య జాను జంఘ పాదరోగంబులును గాధ మాధ కణతి కంఠమాల అడ్డగెడ్డ బల్ల జలోదరంబులును శోభ పీనస సాహస గర్భసంబులును యోని లింగరోగంబులును నానాముఖ వ్రణంబులును సర్ప వృశ్చిక శునక విషంబులును మరియు తక్కిన రోగంబులు జన్మాంతర పాపంబులవలన నరుల చెందును— ... ... వేగులవారిచందమువలె.

సద్గురువే,— ఇట్లుచెప్పితిరిసరే అట్టినరుల ప్రమాణమెట్టిది.

శిష్యా, అట్టి నరప్రమాణము వివరించెద చక్కగవినుము.

౯౬. అంగుళముల పొడవు, అనగా ౮. జానల పొడవు.



౪౮. అంగుళముల వెడల్పు, అనగా ౪. జానల వలం.

౩౩. కోట్ల రోమములు.

౭౨. వేల నరములు.

౬౬. యెముకలు.

౯౨. కీళ్లు.

౩౩. మూరల పేగు.

౧. శేరు గుండెకాయ.

౫. శేరు రక్తము.

౧. మణుగు ౪ శేర్ల మాంసము.

౧. సోల పైత్యము.

౫. సోలెడు శ్లేష్మము ఇన్నిటితో కూడుకొనియుండు స్థూల శరీరము.

సద్గురువే,— ఇట్టిస్థూలశరీరమునకు రోగమెట్లుకలుగును.

శిష్యా, రోగోత్పత్తి వక్కాణించెద వినుము.

నీరు అధికముగ తాగుటవల్లను, ఆకలిగొని నప్పుడు భోజనము చేయక యుండుట వల్లను, స్త్రీసంభోగము చేయుటవల్లను, పగలు నిదురపోవుటవల్లను, రాత్రికాలములో నిదుర మేలుకొనుటవల్లను, మలమూత్రములువచ్చినప్పుడునిలుపుటవల్లను, రోగములు వచ్చుటకుకారణము.

సద్గురువే,— జ్వరము ఉత్పత్తియగుటకు కారణమెట్లు.

శిష్యా, చెప్పెదవినుము.

జలమూలముచే- వాతం, వాతమూలముచే- బద్ధగించుట, బద్ధగించుటచే - ఆమం, ఆమముచే- అగ్ని, అగ్నిచే- చర్ది, చర్దిచే- జ్వరం, జ్వరముచే- దాహం, దాహముచే- జలము, జలముచే- సన్నిపాతం, సన్నిపాతముచే- అగ్నిమాంద్యం, అగ్నిమాంద్యముచే- సై

త్యం, శైత్యముచే- ఖపము, ఖపముచే- శ్వాసము, శ్వాసనుచే- అసాధ్యం.

సద్గురువే,— ఇట్టిజ్వరాలకు తిథివారనక్షత్ర ప్రమాణములున్ననా.

శిష్యా, చెప్పెదవినుము.

వాతజ్వరానికి (౭) ఏడు దినములు, పైత్య జ్వరమునకు (౧౪) పదినాలుగుదినములు, శ్లేష్మజ్వరానికి(౧౨) పదిరెండు దినములు, గొప్ప విషయములు అడుగుచున్నావు, గాన చిత్తము పరాయత్తములేక ఏక చిత్త మనసుకలదై- వినుము.

అశ్విని,— అశ్విని నక్షత్రములో జ్వరము కనుపిస్తే (౯) తొమ్మిది దినములలో నివర్తించును లేక (౫౫) యాభైఅయిదు దినములకు విడుచును వైసువాడయితేగడువుకు బ్రతికితే దైవం యముడు.

ఇందుకు శాంతి.

పంచవర్ణ అన్నం- పువ్వులు- గంధం- కొత్తచట్టిలో బెట్టి (ఇందులకు మంత్రము) ఓం నమోభగవతి మృత్యుదేవత మాశ్రిత్య- గ్రహదోషాణాం- పట్- పట్- స్వాహా- అని ముమ్మారు దిగదుడిచి ఉత్తరమున (౫) అయిదు రాత్రులు బలియిచ్చేది.

భరణి,— భరణినక్షత్రములో జ్వరము కనుపిస్తే(౧౧)పదనొకొండుదినములు లేక(౩౦)ముప్పైదినములు లేకుంటేగండం. యిందుకు దైవం గంగ.కుంభలగ్నమందు శన్యంశమందు గుళిక కాలమందు భరణి- ఆశ్లేష యీనక్షత్రములయందు సంధ్యాకాలములయందు వాంతి భ్రాంతికలిగినవారు జీవించుటలేదు. ఆదివారముతోగూడిన భరణి-పౌర్ణమి శనివారములో గూడినయెడల అసాధ్యము తీరదు.



ఇందుకు శాంతి.

తెల్లని అన్నం- తెల్లని పుష్పం- తెల్లని గంధం- దిగదుడిచి (౩) మూడుదినములు దక్షిణమున బలియిచ్చేది.

[పైనుదహరించిన మంత్రమే ఎల్లనక్షత్రములకు.]

కృత్తిక,— కృత్తిక నక్షత్రములో జ్వరము కనుపిస్తే (౫) అయిదు లేక (౯) తొమ్మిది దినములలో నివర్తించును. అట్లులేకుంటే (౨) రెండు మాసములు శ్రమపెట్టును. అందుకు దైవం వరుణుడు. పాడ్యమి మంగళవారము కృత్తికతో కూడిన వ్యాధితీరదు.

ఇందుకు శాంతి.

పెరుగు అన్నం- తెల్లని పువ్వులు- గంధం- యివి పడమర- (౫) అయిదు రాత్రులు బలియిచ్చేది.

రోహిణి,— రోహిణి నక్షత్రములో జ్వరము కనుపిస్తే (౭) యేడు రోజులు (౮) యెనిమిది రోజులు తప్పితే (౧౮) పదునెనిమిది దినములు యిందుకు దైవం ఇంద్రుడు.

ఇందుకు శాంతి.

తెల్లని అన్నం- తెల్లని పుష్పం- నెయ్యి- (౭) ఏడు రాత్రులు తూరుపు బలియిచ్చేది.

మృగశిర,— మృగశిర నక్షత్రమున జనించిన జ్వరము(౭)యేడు దినములు తప్పితే (౧౦) పది దినములలో నివర్తియగును అట్లు లేనియెడల (౧) ఒక మాసమునకు విడుచును ఇందుకు దైవం చంద్రుడు.

ఇందుకు శాంతి.

పానకం వడపప్పు దోసకాయ తెల్లనిపుష్పం గంధం (౩) మూడు రాత్రులు యీశాన్యమున బలియిచ్చేది.

ఆరుద్ర,— ఆరుద్ర నక్షత్రమున వచ్చిన జ్వరము (౬) ఆరుదినములు

లేక కృశింపజేసును ఇందుకు దైవం వరుణుడు.

ఇందుకు శాంతి.

తెల్లని అన్నం- తెల్లని పుష్పం- గంధం (౫) అయిదు రాత్రులు వాయువ్యమూల బలియిచ్చేది.

పునర్వసు,— పునర్వసు నక్షత్రమున వచ్చిన జ్వరము (౭) యేడు (౧౨) పండ్రెండు (౨౦) యిరువది దినములలో తీరును అట్లు తీరని యెడల మరణము అతిదేవత నైరుతి.

ఇందుకు శాంతి.

తెల్లని అన్నం- యెఱ్ఱని పుష్పం - యెఱ్ఱని గంధం- నైరుతిమూల (౧) ఒకటి-దినము దిగతుడిచి నైరుతిమూల బలియిచ్చేది.

పుష్యమి,— పుష్యమి నక్షత్రమున వచ్చిన జ్వరము (౧) ఒకదినం (౭) యేడు దినములలో తీరును లేనియెడల మరణం ఇందుకు దైవం యీశాన్యుడు.

ఇందుకు శాంతి.

తెల్లని అన్నం- తెల్లని గంధం- చప్పిటిరొట్టె దిగదుడిచి (౭) ఏడు దినములు యీశాన్యమున బలియిచ్చేది.

ఆశ్లేష,— ఆశ్లేష నక్షత్రమున జనించిన జ్వరము (౨) రెండుదినములు లేక (౯) తొమ్మిది దినములలో నివర్తియగును లేదా మరణము గలుగును. యిందుకు దైవం యముడు. విదియ బుధవారము ఆశ్లేషా నక్షత్రమున అనుసరించిన వ్యాధి అసాధ్యం బవును.

ఇందుకు శాంతి.

తెల్లని అన్నం- తెల్లని పుష్పం- వర్ణ గంధం- (౩) మూడు దినములు దక్షిణమున బలియిచ్చేది.

మఖ,— మఖ నక్షత్రమున జనించిన జ్వరము (౨౦) యిరువది



లేక (౨౭) యిరువదియేడు దినములలో తీరును. అట్లు లేనియెడల (౯) తొమ్మిది దినములలోగా మరణము ఇందుకు దైవం కుబేరుడు. తదియ గురువారము మఖా నక్షత్రమున కూడి శరీరమందు కలిగిన జ్వరము చంపును.

ఇందుకు శాంతి.

అన్నం - తామరపూలు- గంధం- పుష్పోత్తకాయలు (౧౫) పదిహైదు, నిమ్మపండ్లు (౭) యేడు, వాయువ్యమూల (౫) అయిదు రాత్రులు దిగతుడిచి స్మశానములో బలియిచ్చేది.

పుబ్బ,— పుబ్బానక్షత్రమున కలిగినజ్వరము (౧) ఒకదినము లేక (౭) యేడుదినములలో వదులును. అథవా (౨) రెండు నెలలలో చావుకలుగును. ఇందుకుదైవం యీశాన్యుడు.

ఇందుకు శాంతి.

అన్నం- పూలు - గంధం- తాంబూలం నిమ్మపండ్లు (౫) అయిదు- ధూపదీపం యీశాన్యమున (౫)అయిదు రాత్రులు బలియిచ్చేది.

ఉత్తర,— ఉత్తర నక్షత్రమునందు బుట్టిన జ్వరము (౭)యేడు లేక (౯) తొమ్మిది దినములలో తీరును అట్లు లేనియెడల(౨) రెండు నెలలు పీడించును. ఇందుకు దైవం కుబేరుడు.

ఇందుకు శాంతి.

అన్నం- పెరుగు- గంధం- పువ్వులు- దీపధూపం (౫) అయిదు రాత్రులు దక్షిణం బలియిచ్చేది.

హస్త,— హస్త నక్షత్రమున కనుబడిన జ్వరము (౩) మూడు లేక(౧౫)పదిహైదు దినములలో నివర్తించును. ఇందుకు దైవం యముడు. హస్తా నక్షత్రములో గూడిన సోమ బుధవారములయందు మరణము.

ఇందుకు శాంతి.

అన్నం- పుష్పం- గంధం- అలసందులు- దూపదీపం (౭) యేడు రాత్రులు పడమర బలియిచ్చేది.

చిత్త,— చిత్తా నక్షత్రమున అగుబడిన జ్వరము (౧౧) పదునొకటి (౧౩) పదుమూడు లేక (౨౧) యిరువదియొక దినమున తీరును. ఇందుకు అతిదేవత వీరవిష్ణు త్తి.

ఇందుకు శాంతి.

అన్నం- పుష్పం- గంధం- అరటిపండ్లు (౯) తొమ్మిది రాత్రుర్లు తూరుపు బలియిచ్చేది.

స్వాతి,— స్వాతి నక్షత్రమున కలిగిన జ్వరము (౬) ఆరుదినములలో నివర్తియగును. లేక (౨) రెండు మాసములు పీడించును. ఇందుకు దైవం వీరభద్రుడు.

ఇందుకు శాంతి.

అన్నం - పుష్పం- గంధం - మెళనీరు - దూపదీపం (౫) అయిదు రాత్రులు నైరుతిమూల బలియిచ్చేది.

విశాఖ,— విశాఖ నక్షత్రమున జనించిన జ్వరము (౧౫) పదిహైదు లేక (౨౧) యిరువదియొక దినమునకుపై నివర్తించును. ఇందుకు అతిదేవత కుబేరుడు.

ఇందుకు శాంతి.

అన్నం- పుష్పం- గంధం- గోధుములు- ధూపదీపం- (౫) అయిదు రాత్రులు దక్షిణమున బలియిచ్చేది.

అనోరాధ,— అనోరాధ నక్షత్రమున బుట్టిన జ్వరము (౬) ఆరుదినములు (౧౧) పదునొకదినము లేక (౧౫) పదిహైదు దినములలో నివర్తించును. లేనియెడల కొన్నిదినములు పీడించును ఇందుకు దైవం వాయువు.



ఇందుకు శాంతి.

అన్నం- పుష్పం- తాలికెలు- గంధం- (౫) అయిదు రాత్రులు ఉత్తరమున బలియిచ్చేది.

జ్యేష్ఠ,— జ్యేష్ఠ నక్షత్రమందు కలిగిన జ్వరము (౧౩) పద్మూడు లేక (౧౫) పదిహైదు దినములలో నివర్తియగును లేనియెడల మరణం ఇందుకు దైవం. సూర్యుడు. జ్యేష్ఠా నక్షత్రముతో గూడిన గురువారము మరణము.

ఇందుకు శాంతి.

అన్నం - మినపపప్పు - గంధం - పూలు - దూపదీపం (౩) మూడు రాత్రులు దక్షిణమున బలియిచ్చేది.

మూల,— మూల నక్షత్రమున కనుబడిన జ్వరము (౨౭) యిరువదియేడు దినములు లేక (౩౧) ముప్పైయొకదినమున నివర్తించును అట్లు లేనియెడల (౨) రెండు మాసములు పీడించును. ఇందుకు దైవం. యముడు.

ఇందుకు శాంతి.

అన్నం- పుష్పం- గంధం- కూష్మాండం దూపదీపము స్మశానమున (౧) ఒకదినము బలియిచ్చేది.

పూర్వాషాఢ, పూర్వాషాఢ నక్షత్రమున జనించిన జ్వరము (౯) తొమ్మిది లేక (౧౫) పదిహైదు దినములలో నిలుచును. అట్లు లేనియెడల మరణ సమయమునకు చొటిప్పించును యిందుకు అతిదేవత యీశాన్యుడు. పూర్వాషాఢ నక్షత్రముతో గూడిన శుక్రవారము మరణము.

ఇందుకు శాంతి.

అన్నం - బూరెలు (౩) గంధం - పుష్పం - దూపదీపం (౫) అయిదు రాత్రులు బలియిచ్చేది. యీశాన్యమందు.

ఉత్తరాషాఢ, ఉత్తరాషాఢ నక్షత్రమున కలిగిన జ్వరము (౩) మూడు లేక (౯) తొమ్మిది దినములలో శాంతి యగును. అట్లుతే నియెడల (౩౦) ముప్పై దినములలో తీరును. యిందుకు దైవం. వరుణుడు. మంగళ వారములో గూడిన ఉత్తరాషాఢ మరణము.

ఇందుకు శాంతి.

అన్నం- పూలు- గంధం- వడపప్పు- చెరుకు దూపదీపం (౭) ఏడు దినములు యింటికి పడమర బలియిచ్చేది.

శ్రవణము,— శ్రవణ నక్షత్రములో కనుబడిన జ్వరము (౬) ఆరు లేక (౧౧) పదునొకండు దినములలో నివర్తియగును. యిందుకు దైవం. యీశాన్యుడు.

ఇందుకు శాంతి.

వడపప్పు- పాయసం- దూప దీపం (౩) మూడు రాత్రులు తూర్పు బలియిచ్చేది.

ధనిష్ఠ,— ధనిష్ఠా నక్షత్రమున బుట్టిన జ్వరము (౬) లేక (౧౫) పదిహేను రోజులలో నివర్తి యగును. లేదా (౨) రెండు మాసములు పీడించును. యిందుకు అతిదేవత సూర్యుడు. చవితి శుక్రవారము ధనిష్టలో గూడిన అసాధ్యం.

ఇందుకు శాంతి.

తెల్లని అన్నం- తెల్లని పుష్పం- యెర్రని పుష్పములు (౯) తొమ్మిది, యెర్రని గంధం, దూపదీపం (౫) అయిదు రాత్రులు ఊరికి ఉత్తరమున దిగదుడిచి బలిఇచ్చేది.

శతభిషం,— శతభిష నక్షత్ర ములో అగుపడిన జ్వరము (౯) తొమ్మిది దినములలో లేక (౧౧) పదునొకదినములో తీరును. లేదా (౪౦) నలపై దినములలో నివర్తించును ఇందుకు దైవం. నాగవులు.



ఇందుకు శాంతి.

అన్నం- నువ్వులు- బెల్లం- పుష్పం- గంధం- కొత్త చట్టిలోయుంచి దూపదీప మిప్పించి అగ్నిమూల (౫) అయిదు రాత్రులు బలియిచ్చేది.

పూర్వాభాద్ర, పూర్వాభాద్ర నక్షత్రమున జనించిన జ్వరము (౧౦) పది లేక (౨౦) యిరువది దినములలో నివర్తించును. లేదా మరణావస్తను తెచ్చును. ఇందుకు దైవం. సూర్యుడు.

ఇందుకు శాంతి.

అన్నం- పుష్పం- యెర్రని గంధం- యెర్రని కుంకుమం కొత్తచట్టిలో యుంచి దిగదుడిచి స్మశానమున (౫) అయిదు రాత్రులు బలియిచ్చేది.

ఉత్తరాభాద్ర, ఉత్తరాభాద్ర నక్షత్రమందు కలిగిన జ్వరము (౭) యేడు దినములు లేక (౯) తొమ్మిది దినములలో విడుచును ఇందుకు దైవం పాములరాజు.

ఇందులకు శాంతి.

పరమాన్నం- కొత్తచట్టిలో యుంచి దిగతుడిచి (౫) అయిదు రాత్రులు పడమర బలియిచ్చేది.

రేవతి,— రేవతి నక్షత్రమున కనుబడిన జ్వరము (౧౦) పదియవ దినము (౨౧) యిరువదియొక దినము లేక (౩౧) ముప్పైయొక దినము వఱకు శ్రమపెట్టి నివర్తించును. ఇందుకు దైవం వాయువు. రేవతీ నక్షత్రముతో గూడిన శనివారమున జనించిన వ్యాధి చంపును.

ఇందుకు శాంతి.

తెల్లని అన్నం- తెల్లని పుష్పం- తెల్లని గంధం- కొత్తచట్టిలోయుంచి దిగదుడిచి వాయువ్యమూల (౭) యేడు రాత్రులు బలియిచ్చేది.

సద్గురువే,— నవఅంగాలు, అని చెప్పుచున్నారే వాటిని వివరముగ తెలియ చాయవలయును.

శిష్యా,— వినుము.

౧ శల్యతంత్రం.
౨ ఊర్ధ్వతంత్రం.
౩ శాలతంత్రం.
౪ కాయతంత్రం.
౫ భూతతంత్రం.
౬ లాలతంత్రం.
౭ విషతంత్రం.
౮ రసాయనతంత్రం.
౯ వాజీకరణం.

ఈ తొమ్మిదియు ఒకొక్కటి అనేక రూపములుగ యున్నవి అవి యేవి యనగా (ముఖ్యమైన అంశములు) ఇసుక నాటినది, కసువు నాటినది, వెంట్రుకలు చెక్కగోళ్లనాటినది, చీముట్టినది, బొడ్డ పుండు, కడుపులోని చావుబిడ్డ, కడుపు నొప్పి, రక్తపిత్త వాతశ్లేష్మ, పెట్ట మేహాలు, కుష్టువులు ఇవి మొదలుగాగలవి.—

కాయతంత్రం.

దేవతులు రాక్షసులు గంధర్వులు యక్షులు పితాళ్లు పిశాచులు నాగవులుపట్టి, ఒడలెరుంగని మనిషికి బలిపెట్టగా మానని దానిపేరు.— భూతతంత్రం.

పసిబిడ్డలకు తల్లి చన్నుపాలువల్ల బుట్టిన రోగాలు మాన్పుటే.— ... ... ... బాలతంత్రం.

తేళ్లు- పాములు- స్థావర- జంగమాదులు మొదలుగా గలది.— ... ... ... విషతంత్రం.



ముఖ్యమైన యీతంత్రములలో దేశకాల చోష్య పేష్యములకు, రోగియొక్క దేహ సొంపులను గుర్తెరిగి వైద్యము చేయవలయును.

సద్గురువే,— నాడిస్థానము లెట్టివి.

శిష్యా,— వినుము.

కరమున పాదమూలమున కంఠమున బొడ్డుపైగ శిరస్సుయందు రెండు ముక్కొనల యందు పీపు ముండ్ల సందు యందుండును.

సద్గురువే,— నాడి మర్మస్థానము లెట్టివి.

శిష్యా,— వినుము.

శిరస్సున భ్రూయుగ నడుమ కంఠమున హృదయమున బొడ్డున లింగమున వృషణాలయందు గుదమందు పాదాంగుష్టమందు పిక్కలయందు బాహు మూలమందు రెండు ముక్కొనల యందుండును.

సద్గురువే,— ఇట్లుధాతువులుకలిగిన మనుష్యునికి కాలమితములున్నవా.

శిష్యా,— చెప్పెదవినుము.

గర్భోత్పత్తి మొదలు బాల్యము ( ౩౩ ) ముప్పై మూడు సంవత్సరములు (౪) నాలుగు నెలలు- వాత కాలము. యవ్వనము (౩౩)ముప్పైమూడు సంవత్సరములు (౪) నాలుగు నెలలు- పిత్తకాలము, వార్ధిక్యము (౩౩) ముప్పైమూడు సంవత్సరములు (౪) నాలుగు నెలలు- శ్లేష్మకాలము గనుక క్రమ క్రమముగ బలము తగ్గును. గాన కాలధర్మములను గుర్తెరిగి అవుషధ ప్రయోగములు చాయవలయును.

సద్గురువే,— వాతపైత్య శ్లేష్మ అజీర్ణము లెట్టివి.

శిష్యా,— వినుము.

వాయువులేక శూలలేదు. పిత్తము లేక భ్రమలేదు. శ్లేష్మములేక దురదలేదు. అజీర్ణములేక జ్వరము లేదు.

సద్గురువే,— అపుషధ విషయమై జ్వర లక్షణములు తెలియ చాయ వలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

కషాయ లక్షణము ప్రమాణము.

వాతాజీర్ణమునకు,— నల్లేరు- ములువెంపలి- ఉత్తరేణు- కానుగాకు మూలగాకు - యీశ్వరివేరు - విషబుద్ధి - ముండ్లకామ వేరు- చింతబరుడు- యివిభస్మంజేసి అందులో వోమం నల్లజిలకర-లవంగాలు-ఇవివేసి చిట్లించి కషాయము గాచి అందులో అజీర్ణకంతరస మాత్రచాదీ రేపు మాపు మూడురోజులు యిప్పించినయెడల వాతాజీర్ణముమానును.

పైత్యాజీర్ణమునకు,— వేపాకు- మోదుగపాకు- అరటిసరుగు - తాటి పువ్వు- గోనెపట్ట- ములువెంపలి- వుత్తరేణు- చింతబరుడు- మిరియాలు- కాడిఅన్నం - ఉప్పిడి బియ్యం- యీదినుసులు కరుకుజేసి అందులో కొత్తకుండ పెంకులు యెర్రగా కాలిచివేసి, అరపడి నీళ్లుబోసి అతివస వరాయెత్తు బిల్వచిప్ప వెలగచిప్ప నీలివేరు శొంఠి యివి వగకు కాలుపలం వంతున నలియగొట్టి కాగెడు కషాయములో వేసి కాచి అశాకుగాదించి యిరు పూటలున్ను జలమంజరి రసమాత్రలు ప్రయోగముచేసి యిస్తేను పైత్యాజీర్ణములు మానును.

శ్లేష్మాజీర్ణమునకు,— నేలవేము- వుత్తరేణు- ములువెంపలి- యీశ్వరివేరు- విషబుద్ధి- కానుగాకు- అరటిసరుగు తాటిపువ్వు గోనెపట్టు- కరుమాపం- నున్నగనూరి బిళ్లచేసి వస- మిరియాలు- వోమం- ముండ్లకామువేరు యివి వగకు కాలు



పలం వంతున అన్నిటిని బస్మం జేసి అరపడి నీళ్లుబోసి దుంపరాష్ట్ర- మునగపట్ట- వులిమిరి పట్ట- పెల్లులిపాయలు యివి వగకు కాలుపలంవంతున నలియగొట్టి కాగేకషాయములో వేసి అర ఆశాకుగాదించి హింగువ-పిప్పలి-లవంగాలు - ప్రతిపాకంబెట్టి స్వయంఅగ్ని కుమారము చేర్చియిస్తే శ్లేష్మాజీర్ణమున్ను జ్వరమున్నుమానును.

ఉష్ణాజీర్ణమునకు,— బాకిటిని ఆకు- వుప్పిడి బియ్యం- రాగులు- వస- మిరియాలు- చింతబరుడు- నల్లేరు- యివి వగకు అరపలం వంతున భస్మంజేసి అందులో యెర్రపత్తి- కట్టెలు- యెర్రగా వేచుకొని అరపడి నీళ్లుబోసి అతివస- బిల్వ పెంకు కాలుపలం వంతున నలియగొట్టివేసి అరఆశాకుగా దించి వడియగట్టి జలమంజరి రస మాత్రప్రయోగముచచేసి యిస్తే ఉష్ణాజీర్ణము మానును.

వాతజ్వరమునకు,— నేలవేము చిత్రమూలం శేవ్యం ములువెంపలి తిప్పతీగ విష్ణుక్రాంతి సన్నరాష్ట్ర యీదినుసులు వగకు కాలు పలం వంతున నలియగొట్టి తవ్వనీళ్లు బోసి అరశాకుగాదించి అజీర్ణకంఠ రసమాత్ర బెట్టి అయిదు దినములు రేపు మాపు యిస్తే వాతజ్వరము మానును.

వాతజ్వరమునకు,— గంటుబారంగి- తెల్లగలజేరువేరు- మిరియాలు - యునాని. లవంగపట్ట - వెలుమసంధి - శొంఠి - సన్నరాష్ట్ర - అతిమధురం- తుంగముస్తలు- శేవ్యం- చిత్రమూలం- యీదినుసులు వగకు కాలుపలంవంతున నలియగొట్టి రెండు ఆశాకులు నీళ్లుబోసి అరఆశాకుగ కాచి వడియకట్టి రేపు మాపు అయిదు దినములు యిప్పించేది.

వాతజ్వరమునకు,— కటుకరోహిణి- గుమ్మడితీగ- తుంగగడ్డలు- అడ్డ యునాని. సరపాకు- పత్తివేళ్లు- తెల్ల పులుగుడువేరు- నేలవేము -

ములు వెంపలి- తెగడ- యీదినుసులు కాలుపలంవంతున
నలియగొట్టి- తవ్వనీళ్లు బోసి అర ఆళాకుగాదించి వడి
యగట్టి రేపుమాపు మూడుదినములుయిస్తే నానావాత
జ్వరములు మానును.

పైత్యజ్వరమునకు,— అతిమధురం- పర్పాటకం- నాగముస్తలు- చేదు
పొట్ల- కరక్కాయ- తాండ్రికాయ- ఉసిరికాయ- పిల్ల
పిచ్చర- ద్రాక్షపండు- వట్టివేరు- మిరియాలు- అల్లం-
బిల్వచిప్ప- లవంగపట్ట- శ్రీగంధం- యీదినుసులు వగకు
వరహాయెత్తు వంతున నలియగొట్టి కషాయముగాచి-
రేపు మాపు అయిదు దినములు యిస్తే పైత్యజ్వరములు
మానును.

వాత- పైత్య జ్వరమునకు,— విషబుద్ధి- మిరియాలు- శొంఠి- అతిమధు
రం- శెవ్యం- తుంగముస్తలు- చిత్రమూలం- చేదుపొట్ల
సన్నరాష్ట్ర- వాయువిళంగం- పర్పాటకం- చిట్టాముట్టి-
తిప్పతీగ- ఖర్జూరం- యీదినుసులు- పూటకు వరహా
యెత్తు వంతున నలియగొట్టి కషాయముగాచి అందులో
ఆనందభైరవి మాత్రజేర్చి అయిదు దినములు రేపుమాపు
యిస్తే పైత్యజ్వరములు మానును.

శ్లేష్మజ్వరమునకు,— ఈశ్వరి- విషబుద్ధి- మిరియాలు- వస- నెమలి
యీకె- ఆనాలు- వగకు వరాయెత్తు వంతున భస్మంజేసి
అందులో వ్రాకుడు- గంటుబారంగి- అతిమధురం- శె
వ్యం- చిత్రమూలం- శొంఠి- వెల్లులిపాయలు- మయూ
రశిఖి - తుంగముస్తలు - వగకు వరాయెత్తు వంతున
నలియగొట్టివేసి కషాయముకాచి అందులో ఆనందభై
రవి మాత్రజేర్చి రేపుమాపు అయిదు దినములు యిస్తే
శ్లేష్మజ్వరములు మానును.



సన్నిపాత- దోషజ్వరమునకు,— భూనాగం- పలం ఒకటి, విషబుద్ధి-
కాలుపలం, యీశ్వరివేరు-కాలుపలం, మిరియాలు-కా
లుపలం, వస-కాలుపలం, నేలవేము-కాలుపలం, అరటి
సొరుగు-కాలుపలం, టెంకాయజుట్టు-కాలుపలం, నెమ
లిరెక్క- వరాయెత్తు యీదినుసులు భస్మంజేసి నీలివేరు-
వావిలివేరు- వ్రాకుడువేరు- చిత్రమూలం- జిల్లేడువేరు-
పేరాముట్టివేరు- తెల్లగలజేరువేరు- విష్ణుక్రాంత- శెవ్యం-
లవంగపట్ట- పర్పాటకం - శొంఠి- సన్నరాష్ట్ర - వగకు
వరహాయెత్తు వంతున నలియగొట్టివేసి కషాయముగాచి
అందులో ఆనందభైరవి మాత్రజేర్చి అయిదుదినములు
రేపు మాపు యిస్తే దోషజ్వరం తాపజ్వరం శీతజ్వరం
అంతర్గతజ్వరం సన్నిపాత జ్వరమున్ను తీరును.

శీతజ్వరమునకు దశావతార కషాయము,— శ్లో॥ మత్స్య కూర్మ్య వరా
హశ్చ- నారసింహశ్చ వామన। రామోరామశ్చ రామ
శ్చ- బౌద్ధ కలికిమేవచా॥ (అర్థము) కటుకరోహిణి- గు
మ్మిడివేరు- తుంగగడ్డలు- అడ్డసరం- పత్తివేరు- తెల్ల
పులుగుడువేరు- నేలవేము- పేరాముట్టివేరు- నాగరము
స్తలు- పిప్పళ్లు- యీదినుసులు వగకు వరాయెత్తు వంతు
న నలియగొట్టి కషాయముకాచి యిందులో రామబా
ణ రసమాత్ర జేర్చి మూడు దినములు రేపు మాపుయి
స్తే శీత జ్వరము త్రిదోష జ్వరము మానును.

ఆహికజ్వరకషాయము,— (రామానుజియ్యా-మందు.)

(శ్లో) రామలక్ష్మణ సీతాయాం - గోపాలో రాజ
శేఖరా । నారసిమ్హంచ లక్ష్మించ - వారాహి నైజ
యంతిచా॥ కృష్ణంచ బలభద్రంచ- సుబద్రా నారదో
ఋషిః। ఉమామహేశ్వరీగౌరీ-పార్వతీ శివ శేఖరా॥ ఈ

శ్వరీ వృషభోభృంగి- భారవీ నంతకన్యకా। కటుగ్రంథి వరాతిక్తా-స్వస్తికం మంగళంశుభం॥ అరటిచంద్రాగ్ని మూలాని-అగ్నిసౌభాగ్యకారకం। యేతేని సమభాగాని- కషాయం పరికల్పితే॥ శీతజ్వరం సన్నిపాతం- విషమం ఆహికజ్వరం। త్రిదోష జంతు మృత్యఘ్నం- ద్వంద్వజ్వర నివారణం॥ (అర్థము) తెల్లపులుగుడు వేరు- తెల్లములక వేరు- పర్పాటకము- సుగంధపాల వేరు- విష్ణుక్రాంతి-అగ్నిసరం-బిల్వపత్రి- తుంగముస్తలు -పొల్లియీనెలు-తులశివేరు- చిట్టాముట్టివేరు- నారదపుఆకు- బూతులసి- మాశిపత్రి- పెద్దమానిచెక్క- మానిపసుపు- కూరపసుపు- జుట్టుపవేళ్లు- ఈశ్వరివేరు- బాగడతరం- గుంటగలగర-వ్రాకుడువేరు - నల్లదురదగుండి వేరు - మిరపకాండ్రవేరు- శొంఠి- పిప్పళ్లు- మిరియాలు- పిప్పలిమూలం- కరకాయ- తాండ్రికాయ- వుశిరికాయ- చేదుపొల్ల- తెల్లజిల్లెడు వేరు- చిత్రమూలం- యీదినుసులు వగకుకాలుపలం, వంతున నలియగొట్టి- ప్రూటకు అరపలం, వంతున కషాయముగాచి ఆహికజ్వరమాత్ర నొకటిజేర్చి రేపుమాపు అయిను రోజులు యిస్తే శీతజ్వరం- సన్నిపాతజ్వరం- విషమజ్వరం- పంచాహికజ్వరం- త్రిదోషజ్వరం- ద్వంద్వజ్వరం- మొదలయినవి మానును.

ఇందులకు పత్యం, ( అనుసరించి యుంచవలయును. )

సద్గురువే,— భోజన పత్యమెట్లు.

శిష్యా,— ఎల్ల జ్వరములకు. కొఱ్ఱల జావుయిచ్చేది.

ఆహిక జ్వరకషాయము,— నాకరకు గాడిదె కడపఆకు - సమూలం మూడు పలాలు, మిరియాలు చిట్లించి పగలకొట్టినవి అరపలం యీ రెండున్ను చట్టిలోయుంచి మూడు ఆళాకులు నీళ్లుపోసి కాచి ఆళాకునీళ్లు పర్యంతము సుండబెట్టి దించి వడియగట్టుకొని అందులో గుంజప్రమాణము తాళకభస్మము జేర్చియిస్తే చక్కగ వాకరఅవును. పంచాహిక జ్వరములకు కూడ నుపయోగించ వచ్చును.



ఇందుకు పత్యం.

కన్నెడి పెరుగుఅన్నం పెట్టేది పంచాహిక జ్వరాలున్ను మానును.

అన్ని వరసల ఆహిక జ్వరమునకు,— చలిరాగానే నాలుగు మక్షికములు రెక్కలు తీసివేసి ఉస్తకాయంత మంచి బెల్లములో పొదిగి మింగేస్తే పంచాహిక జ్వరమున్ను చలిన్ని మానును. మూడుపూటలు యిప్పించ వలయును.

పత్యం.

కొఱ్ఱబియ్యం నూకలుజావు జేసియిప్పించేది.

పట్టువేయుటకు,— నడివీపున జిల్లేడుపాలు, మెడనుంచి నడుముపూసవఱకు పూసి, కూరపసుపు పొడి యీజిల్లేడుపాలుపైగ వేసేది మూడు పూటలు.

మూడోవరుస జ్వరమునకు చికిత్స,— చలిన్ని జ్వరమున్ను రావడమునకు మూడు ఘడియలకు ముందుగానే నిమ్మకాయను రెండుబద్దలుగా కోసి అందులో మిరప గింజలు అయినున్ను, తెల్లపాయలువేయడున్ను, వాక ఉప్పురాయి యుంచి కాటికవలె నూరి పైకనిన నిమ్మబద్దలలో కూర్చి యుంచుకుని చలిజ్వరము రాగానే రోగిచేతికియిచ్చి తలక్రింద ఆబద్దలు పెట్టుకుంటే మూడోవరుస జ్వరము మానును. పైకనిన కొఱ్ఱబియ్యపు నూక జావు యిప్పించేది.

కట్టుకట్టేవిధము,— (అన్నివరసల ఆహికజ్వరములకు) ఆరుదొండాకు-

కాలువరామెత్తు, మిరియాలు-అరవరామెత్తు, తెల్లపాయలు- అరవరామెత్తు, యీమూడున్ను నలియగొట్టి తెల్లగుడ్డను మూటగట్టి సాంబ్రాణి దూపమిచ్చి పురుషునికి కుడిసందిట కట్టేది, స్త్రీలకు యెడమ సందిట కట్టేది, వీపు నడుమయుండు ముండ్లసందున యీశీతలము యుండును గనుక జిల్లేడుపాలు పైకెచరిమి కూరపసుపు పొడిపైన వేసిన యెడల చలిన్ని జ్వరమున్ను మానును.

పత్యం.

కొఱ్ఱబియ్యపు నూకల జావు యిప్పించేది.

నాలుగోవరుస ఆహిక జ్వరమునకు,— హింగువ- వరామెత్తు బొరుగుజేసి, వరామెత్తు శొంఠి- పొడిజేసి, పాతబెల్లం దుడ్డెత్తు, యీమూడున్ను మూడు వుంటలుజేసి జ్వరమురావడమునకు మునుపు అయిదు నిమిషముల సమయములో ఒకయుంట యిచ్చి మింగించేది. జ్వరము వచ్చిన వెనుక ఒకయుంట మింగించేది. జ్వరము విడిచిన వెనుక యొకవుంట మింగించేది. యీప్రకారము మూడు వరసలకు యిస్తేను నాలుగోవరుస జ్వరము మానును.

పత్యం.

కొఱ్ఱబియ్యపు నూకల జావు యిప్పించేది.

కట్టుకట్టే విధము,— ఏడు యెండు మిరపకాయలు నున్నగానూరి కాలినడిమివేలి నరానకున్ను చేతినడిమి వేలి నరానకుపెట్టి బిగియించి కట్టేది యీప్రకారము మూడు మొరలకు కట్టితే జ్వరము నిలచి పోవును.

కట్టుకట్టే విధము,— నాలుగోవరుస ఆహిక జ్వరమునకు మునగఆకు మిరియాలు - వెల్లులిపాయలు - యీమూడు దినుసులు సమభాగముగ జేర్చి కాటుకవలె నూరి పైకనిన మేలుకు



కట్టితే నాలుగోవరస జ్వరము మానును.

పత్యం.

కొఱ్ఱబియ్యపు నూక జావు యిచ్చేది.

పంచాహిక జ్వరమునకు అవుషధము,— మిరపకాండ్రాకు కొట్టి రసం పిడిచి, పూటకుఒకటి-పలం- రేపుమాపు మూడుదినములు యిస్తే పంచాహికమున్ను ఆహిక జ్వరము లన్నియు మానును.

సద్గురువే.— ఆహిక జ్వరాంకుశమన నెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసం- నాభి- నెల్లికాయ గంధకం- నల్లవుమ్మెత్తవిత్తులు- వగకుముకాటిలు వరహాయెత్తు, శొంటి- పిప్పళ్లు- మిరియాలు- వగకు వొకటి వరహాయెత్తు యీదినుసులు కల్వములోవుంచి నిమ్మపండ్లరసమున జాము మర్దనచేసి గురిగింజల ప్రమాణం మాత్రలుచేసి అనుపాన విశేషాల ఇప్పించ పంచాహిక జ్వరాలున్ను ౬౪ జ్వరాలున్ను మానును.

సద్గురువే,— శీతజ్వరములకు రామబాణ రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన పత్రతాళకం- శుద్ధిచేసిన రసకర్పూరం- శుద్ధిచేసిన గౌరి పాషాణం- శంఖుపాషాణం- కల్వములోవుంచి వుమ్మెత్త ఆకురసాన- నాలుగుజాములు మర్దనచేసి గుంజ ప్రమాణం మాత్రలుచేసి జిలకర- కషాయాన వొకటి మాత్రయిస్తేను శీతజ్వరాలు మానును.

సద్గురువే,— అర్థనారీశ్వర రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

పాదరసం- వరామెత్తు, గౌరిపాషాణం- రెండు వ

రహాలయెత్తు, యింగిలీకం- మూడువరహాలయెత్తు, మనోశిల- నాలుగువరాలయెత్తు, నేపాళం- అయిదు వరహాలయెత్తు యీ దినుసులు కల్వములో వుంచి జెముడుపాలుపోసి నాలుగు జాములు మర్దనచేసి పెసల గింజ ప్రమాణం మాత్రలుచేసి వుత్తరేణు- కషాయాన ఒకటి- మాత్రయిస్తేను సర్వజ్వరాలు మానును. శీతజ్వరానికి తేనెతో- యిచ్చేది. దాహజ్వరానికి పాలు- శర్కరతో యిచ్చేది. యీ అవుషధం యెడమ చనుపాలతో యిస్తేను, కుడిపార్శ్వ జ్వరం తీసును, కుడిపార్శ్వం చనుపాలతోయిస్తే యెడమపార్శ్వ జ్వరం తీసును.

సద్గురువే,— విరోచనానికి నారాచూళి రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శొంఠి- రసం- నాటువెలిగారం- నెల్లికాయ- గంధకం- వగకు వొక వరహాయెత్తు, శుద్ధిచేసిన నేపాళంపప్పు ౧౨ వరహాలయెత్తు, అన్నిన్ని కల్వములోవుంచి వేడినీళ్లలో రెండుజాములు మర్ధనచేసి గురిగింజల ప్రమాణం మాత్రలుచేసి బెల్లముతో అనుపానము చేసియిస్తే లెస్సగా విరేచనమౌను. మూత్రవికారములున్ను జలోదరాలున్ను అగ్నిమాంద్యం గుల్మ వ్యాధులు శోభలు మూలవ్యాధులు (కుష్టువ్యాధులు) విష్ప్రుతి వాయువులు శూలలు ముందాగ్నులు మహోదరాలు మొదలయినవి మానును.

సద్గురువే,— ప్రాణేశ్వర రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

నేపాళంపప్పు- ౮ వరహాలయెత్తు, నెల్లికాయ- గంధకం ౨ వరహాలయెత్తు, శొంఠి ౩ వరహాలయెత్తు మిరి



యాలు ౨ వరహాలయెత్తు, నాటువెలిగారం- ౧ వరహాయెత్తు యీదినుసులు కల్వములోవుంచి చల్లని నీళ్లుపోసి ఒకజాము మర్దనచేసి గురిగింజల ప్రమాణం మాత్రలుచేసి ౧ మాత్ర పంచదారతోగాని చింతపులుసులోగాని జిలకర కషాయమునగాని యిస్తే లెస్సగా విరేచనమవును, యీప్రాణేశ్వర రసం- ఒకమండలం సేవిస్తే వెల్లవ్యాధులు తీరును.

సద్గురువే,— గుల్మ కుఠార రసమనెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

వెలిగారం- రసం- గంధకం- కరక్కాయ- తాండ్రికాయ- వుసిరికాయ- శొంఠి- పిప్పలి- మిరియాలు- తాళకం- నాభి- తాంబ్రభస్మం- నేపాళంపప్పు- యీదినుసులు-సమభాగం కల్వములో వుంచి గుంటగలిజేరు ఆకురసాన నాలుగుజాములు మర్దనచేసి రెండు గుంజుల ప్రమాణం మాత్రలుచేసి వొకటిమాత్ర అల్లపురసాన గాని,మిరియాల- కషాయానగాని యిస్తే గుల్మశూలలు వొకటినాడే నిలుచును. యీ అవుషధం మండలంతింటే విష్ణుచక్రం రాక్షసుల ఖండించినట్లు గుల్మశూలలు మానును. పత్యం, ములకకాయ- వాకుడుకాయ- పొన్నకూర- చక్రవర్తికూర- అరటికాయ- ప్రబ్బలికూర- నల్లేరు- మిరియాలచారు- మేకచల్లలో అన్నమువేసి భోజనము చేయవచ్చును, శొంఠి- నెయ్యి- నూనె- అవును.

సద్గురువే,— ఘోటాచూళిరసం అనగా యెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసం- నాభి- గంధకం- వెలిగారం- తాళకం- శొంఠి- పిప్పలి- మిరియాలు- కరక్కాయ- తాండ్రికాయ -

వుసిరికాయ- నేపాళంపప్పు- యీదినుసులు సమభాగం కల్వములో వుంచి పచ్చపూవుల గుంటగలిజేరాకు రసమున 3 జాములు మర్దన చేసి గురిగింజల ప్రమాణం మాత్రలుచేసి చాయాశుష్కముగానిచ్చి వొకొకమాత్ర అల్లపు రసానగాని, మిరియాల కషాయానగాని, పుచ్చుకొంటే గుల్మ శూలజ్వరాలు మానును.

సద్గురువే,— సకల విషయములకును బరిణెమంధనగ వెట్టవి.

శిష్యా,— చెప్పెద వినుము.

రసం-ఒకవరాయెత్తు,గంధకం-వెలిగారం-గచ్చపప్పు గురిగింజపప్పు-నాభి- నిర్విషం- మనోశిల-నేపాళంపప్పు-వొకపలం వంతునను, తతిమవగకు వరాయెత్తు యీదినుసులు వేరేవేరే శుద్ధిచేసి కల్వములోఉంచి టెంకాయచిప్ప కాలిచిన బొగ్గు- అరపలం, తాటిబెల్లం-3 పలాలు, యివిఅన్ని టెంకాయపాలు విడిచి ౨ జాములు మర్దనచేసి డబ్బిలో వుంచుకొని రేపటివేళ ౨ గురిగింజల ప్రమాణం పుచ్చుకొంటే లెస్సగా విరోచనమవును. ఇందున మానేరోగములు అండవాయువులు,తొడవాళ, చేతులుకాళ్ల సలుపులు,గుల్మవాయువులు, సూచికావాయువులు,విషమజ్వరాలు,పాము-యెలుక-కుక్క-కాటు-పురుగుకాటు- మొదలైనవి మానును.

సద్గురువే,— వాతశీతలాలకు తాళకమాత్ర లెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన పత్రతాళకం- పలంకాలు, లవంగాలు-పలంకాలు, తెల్లనుప్పిపట్టు- పలం ౧, శొంఠి - పలంఅర, మిరియాలు- పలం అర, గంధకం- పలంకాలు, వెలిగారం- పలంకాలు, కరకాయతోలు- పలంకాలు, తాం



డ్రకాయతోలు - పలంకాలు, నెల్లికాయతోలు- పలంకాలు, యీదినుసులు కల్వములోవుంచి నిమ్మపండ్లరసాన నాలుగుఝాములుమర్దనచేసి గురుగింజల ప్రమాణం మాత్రలు చేసి వొకమాత్ర తమలపాకున పెట్టి నమిలిస్తేను. వాతశీతలాలు జ్వరాలు దగ్గు పుబ్బసం శ్వాసం క్షయం యివి అంతయు మానిపోవును.

సద్గురువే,— రసకర్పూరాది గుళికె లెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసకర్పూరం- ౧ పలం కల్వములోవుంచి తెల్లమిరియాలు- ౪ పలాలు యీ రెండున్ను పరంగిచెక్క- కషాయమున ఇరవైయేడు ఝాములు మర్దనచేసి గురిగింజల ప్రమాణం మాత్రలుచేసి అనుపాన విశేషముల యివ్వను. పక్కశూల- గుండెనొప్పి- నడుమునొప్పి- కీళ్లనొప్పులు- పట్లు- గుల్మరోగం- బగంధరం- పవిత్రం- కంటమాల- కడుపు నొప్పులు- దగ్గు- శ్వాసం- సశుపులు- యివి అన్నియు మానును. పత్యం పెట్టేది.

సద్గురువే,— స్వయమగ్ని కుమారము వెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసం- ౧ వరాయెత్తు, గంధకం- ౨ వరాలయెత్తు, నాభి- నాలుగు వరాలయెత్తు, రాపొడి- ౬ వరాలయెత్తు, కాంతం౬ఆరువగాలయెత్తు, యీదినుసులు కల్వములోవుంచి కలబందరసాన- ౪ ఝాములు మర్దనచేసి పిత్తళిగిన్నెలో ౧ ఘడియ యెండబెట్టి గురిగింజ ప్రమాణం మాత్రలు చేసి యెండబెట్టి ౧ మాత్ర అతిసారమునకు, నెత్తురు బంకకు, తేనెలో యిచ్చేది. శూలకు గుండెనొప్పికి మిరియాల- కషాయముతో యిచ్చేది. గుల్మములకు

అల్లపురసాన యిచ్చేది. శోభపాండవులకు జిలకర- కషాయమున యిచ్చేది.

సద్గురువే,— గంఢౌషధమన నెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

బంగారు- ముత్యాలు- వెండి- పగడాలు - కస్తూరి- కుంకుమపువ్వు- గోరోజినం - లవంగాలు- రుద్రాక్షం- అతిమధురం- బిల్వచిప్ప- చంగల్వకోష్టం- ఖర్జూరపుకాయ- వేపవిత్తులు- ద్రాక్షపండు- పిప్పళ్లు- శొంఠి- పుత్రజీవిత్తులు- దుప్పికొమ్ము- చిల్లగింజ- ఆముదపువేరు- చాత్రాశి- అడ్డసరం- నెమలియీకెలభస్మం- తెల్లగలిజేరువేరు- యీదినుసులు వేరేవేరె చనుపాలునచాది ౩-ఘడియలకువొకసారి- నాలుకమీద- చరిమి- చనుపాలు- శుద్ధిచేసి యిచ్చేది యీప్రకారం చాది చాదియిస్తే కురుసన్నిపాతం విదాహం చర్దిన్ని మానును. (దేహతత్త్వమును౼గుర్తెరిగి.)

సద్గురువే,— మృత్యుంజయ రసమెట్టిదే.

శిష్యా,— చెప్పెద వినుసు.

తాళకం- గంధకం - బంగారు- యింగిలీకం- నాభి- ఈదినుసులు వేరేవేరె-శుద్ధిచేసినది-వగకు వరహామెత్తు, పిప్పలి- లవంగాలు- వగకు- కాలుపలం, కుంకుమపువ్వు- వరామెత్తు, జున్ను అరవరామెత్తు, తురీయా-పరకు ౩ వరాలమెత్తు, అంబర్ - పరక వరామెత్తు, గోరోజినం- కాలువరామెత్తు, కస్తూరి- వీసంవరామెత్తు, పచ్చకర్పూరం- పరక వరామెత్తు, యివి అన్నియు కల్వములోవేశి ౨- పలాలు తేనెపోసి ఝాముమర్దించి డబ్బిలో వుంచుకొనేది, దీనివలనమూనెడురోగాలు, జ్వరం, సన్ని



పాతాలు, త్రిదోషజ్వరాలు, సుఖజన్నులు, సూతెజన్నులు, క్షయాలు, శ్వాసకాసాలు, మానును గురిగింజ ప్రమాణం తమలపాకున చరిమి యిచ్చేది.

సద్గురువే,— తాపజ్వరాలకు దోషామృత మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

తాళిశపత్రి- శెవ్యం- వ్రాకుడువిత్తులు- లవంగాలు- కోష్ఠం-అక్కలకర- పిప్పళ్లు- మిరియాలు- శొంఠి-మోడి- యేలకులు- అతిమధురం- సన్నరాస్మ- వగకు- కాలు పలంవంతున, వేరేవేరె అన్ని గ్రాహించేసి కొట్టి వస్త్రఘాళితంచేసి నెమలి రెక్కభస్మం- ౧ వరామెత్తు, సాంబ్రాణిపువ్వు-అరవరామెత్తు, కుంకుమపువ్వు-కాలువరామెత్తు, యివిఅన్ని తేనెలో కలుపుకొని ఘడియకు వొకతేప నాలుకమీద చరిమితే, శీతజ్వరం- తాపజ్వరం- త్రిదోషజ్వరం- సన్నిపాత జ్వరం - నాలిక ములుతాకినది మొదలైన వాత పైత్య శ్లేష్మములు మానును.

సద్గురువే,— అభ్రకభస్మమువకుఅనుపానములున్ను గుణాలునుయెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

అభ్రకభస్మము తేనెలో అనుపానంచేసి యిచ్చిన అత్యుగ్ర సన్నిపాతములు మూర్ఛలను హరింప చేసును.

మరియొకవిధం. అభ్రకభస్మములో- పిప్పలిచూర్ణం- తాండ్రికాయిచూర్ణం కలిపి తేనెలో అనుపానంచేసియిస్తే, శ్లేష్మరోగములు హరింప చేసును.

డిటో అభ్రకభస్మమున పసుపుచూర్ణం-పిల్లచల్లగెడ్డలచూర్ణం- తేనెతో అనుపానం చేసి సేవించిన- వింశతి మేహాలు హరింప చేసును.

డిటో అభ్రక భస్మము, కాంతభస్మమును- ఆవువెన్నతో అను

పానంచేసి మండలం సేవించిన సర్వరోగములు,హరింప చేయును. వీర్యవృద్ధిన్ని- రక్తవృద్ధిన్ని- బలమున్ను- కలుగ జేయును.

మరియొకవిధం. అభ్రకభస్మములో సైంధలవణం- ద్రాక్షపండు - మిరియాలు- యివిఅనుపానంచేసి ఉష్ణోదకములో సేవించిన సర్వ అజీర్ణములున్ను హరించును.

డిటో అభ్రకభస్మం- తామ్ర భస్మము- కరకాయచూర్ణం- వీటిని మాదీఫల రసమున - అనుపానము చేసి యిస్తే సర్వశూలలు- హరింపజేసును.

డిటో అభ్రకభస్మమునకు- సమముగ రససింధూరమును-స్వర్ణ భస్మమును- అల్లపురసములో కలిపి ౧ మండలం పుచ్చుకొంటే క్షయం- క్షయపాండువు - ఆతక్షయం- కుంభకామిల- వీటిని స్వస్త పరచును.

డిటో అభ్రకభస్మము - కరకాయ చూర్ణం - గోమూత్రముతో ౧ మండలం సేవిస్తే (పంచపాండురోగములను) హరించును.

డిటో అభ్రకభస్మము ౨ భాగములు, కరకాయ చూర్ణం - ౧ భాగం, కలిపి సేవిస్తే పాండువులు హరించును.

డిటో అభ్రకభస్మము ౩ భాగములు, కరకాయచూర్ణం- ౧ భాగం, కలిపి గోమూత్రములో సేవించిన శోభపాండవులు- కుంభకామిలలును- హరించును. (పత్య భోజనము చెప్పవలయు. వ్యాధియేజింగి.)

డిటో అభ్రకభస్మములో లోహభస్మముచేర్చి లవంగాలు - తేనె- అనుపానము చేసియిస్తే పురుషుడు- వీర్యవృద్ధి గలవాడై వెయ్యి స్త్రీలతో రమింప గలవాడౌను.

డిటో అభ్రక భస్మములో దాసానపువ్వు - కుంకుమపువ్వు -



మల్లెపువ్వు-కుకవామిటిపువ్వు- వీటిరసముల- ప్రత్యేక ప్రత్యేకముగా పూరవేసి, యీభావనప్రకారం అయిదునూరు భావనలుచేసి అందులో ౧ భాగానికి ౨ భాగాలు కుంకుమపువ్వు, ౩భాగాలు సురాకారం, ౪భాగాలు శ్రీగంధం, ౧౦ భాగములు కస్తూరిని కలిపి శీతోదకముతో మర్ధనచేసి ౪ బియ్యాపు గింజల ప్రమాణం మాత్రలు చేసి ౧ మాత్ర తేనెతో ప్రతిదినము యివ్వవలెను (యిందుకు యథేష్టభోజనము) పాలు- ద్రాక్ష- ఖర్జూరం- పంచదార- మొదలగువానిని ప్రతిదినము ఆలస్యము చేయక భుజించుటేగాక పాదము మొదలు శిరస్సువరకు పైకనుపరచినమాత్రను-శీతోదకముచేచాది పూసుకొంటే సంతోషమున్ను సర్వ పిత్తరోగము హరింపజేసి, రక్తపుష్టిన్ని దేహపటుత్వం కలుగును.

మరియొకవిధం. అభ్రక భస్మమున్ను - వజ్ర భస్మమును - సమముగాజేర్చి, కస్తూరినీళ్లతో మర్ధించి (మాషప్రమాణమనగా) ఉద్ది గింజల ప్రమాణం పుచ్చుకొంటే మృత్యువుని- మదిమిని- సర్వరోగముల హరింప చేయుటేగాక బలవీర్యంబులును గలుగును.

సద్గురువే,— స్వర్ణ భస్మమువలన ఫలమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

స్వర్ణభస్మము- ముత్యాలభస్మము- పగడభస్మము - స్వర్ణ మాక్షికభస్మము- రజితభస్మము- తామ్ర భస్మము- వైక్రాంతభస్మము- వీటికన్నిటికి సమముగ అభ్రకభస్మమును కలిపి దాసానిపువ్వు- జాజిపువ్వు- కుసుమపువ్వు- మల్లెపువ్వు- కుకవామిటిపువ్వు - యీరసములచేత భావనచేసి మాష ప్రమాణం అల్లపు రసమున-

అనుపానము చేసి యివ్వను. సర్వ రోగములు హరింప
జేసును. ఈ యోగము (కరుణాకరసంబనిచెప్పబడును.)
వీనిని తేనెతో యిస్తే శ్లేష్మరోగాలు మానును. ఆముద
ములో యిస్తే వాతరోగాలు మానును. పంచదారతో
యిస్తే పిత్తరోగాలు మానును. నేతితో యిస్తే శోభ
పాండువులు, బహుమూత్రం మొదలైనవి మానును.

సద్గురువే,— ప్రదర, రక్త పిత్తాలకు పత్యము లెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

పెసలపప్పు- గోధుమపిండి - ఆరునెలలపంట వడ్లబి
య్యం- గోరువంకపిట్టమాంసం- పండు గుమ్మడికాయ-
పొన్నగంటికూర- పొట్లకాయ-చిత్రికూర- ద్రాక్షపండు-
ఖర్జూరపుపండు- దానిమ్మపండు- ఉసిరికెపండు- నెయ్యి-
తేనె- యివి ప్రదర రక్త పిత్తహరాలు.

సద్గురువే,— వీటికి పత్యమున కానివి యెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

కారం- పులుసు- ఉప్పు- మత్స్యాలు- (మద్యం) అనగ
సారాయి- మినుములు- యెండిన మాంసం- నువ్వులు-
ఉలవకట్టు- వెల్లుల్లిపాయలు- పెరుగు- యివి రక్తపిత్తా
లకు వర్జితములు.

సద్గురువే,— శ్వాసకాసలకు పత్యములెవ్వి.

శిష్యా,— చెప్పెద వినును.

పొట్లకాయ- సదాపకూర- లేతఅరటికాయ- కొండిశ
కాయ- ముదురు గుమ్మడికాయ- చక్రవర్తికూర- యివి
శ్వాసకాసాలకు హితమైన పత్యములు.

శ్వాసకాసాలకు అపత్యములు,—

మత్స్యమాంసం- ఆవుపాలు- సొరకాయ- వంకా
య- కందగెడ్డ- పులుసు- నూనె- బచ్చలికూర- ఆవాలు-
పెసలకట్టు- యివి శ్వాసకాసాలకు వర్జితములు.



సద్గురువే,— వ్యాధులెల్ల తెలియ చేయవలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

ఆమాతిసారం- జ్వరాతిసారం- అతిసారం- గ్రహ
ణి- పార్శ్వరోగము- క్రిమిరోగము- రక్తపిత్తము- అసృ
గ్దరము- కామిల- హలీమకము - పాండుక్షయము- గు
ల్మము- జఠరరోగము- అరిశరోగము- విద్రధి- మూత్ర
కృచ్ఛ్ర- అశ్మరి- ప్రమేహము- వృద్ధిరోగము- ఉపదం
శము- శ్వాసము- కాశము- మొదలగు శ్లేష్మరోగము
లు- వెక్కిళ్లు- చర్ది- తృష్ణం- హృద్రోగము- శూల- ఉ
దావర్తం- అనాహము- వాతరోగము- రక్తవాతము-
కుష్టువు- విసర్పి- శోభ- శ్లీపదము- మదాత్యయము- తు
ని- ప్రతితుని- అష్ఠీలా- ప్రత్యష్ఠీలా- సోమరోగము- కర్ణ
రోగము- నాసిక రోగము- కంఠమాల - గళరోగము-
ముఖరోగము- శిరోరోగము- నేత్రరోగము- మడి- ఛా
కరముడి- వదపుగ్రంథము- దంతరోగము- చనుమాంద
ము- జంతుకవ్రణము- మురికిసొన్నారి- సూతిపుండు-
కరపాదరోగము- అస్త్రిస్రవము- మొదలగు నానావ్రణ
ములు- భగంధరము- గ్రంథి-అర్బుదము-క్షుద్రరోగము-
కాలస్ఫోటకము - విషస్ఫోటకము - గుహ్యరోగము -
వంధ్యాదోషము- గర్భదోషము- మరణరోగము- ఆమ
రోగము- ఉదరరోగము- ప్లీహము- అకూర్మము- స్థౌ
ల్యరోగము- మర్కటరోగము- అగ్నిమాంద్యము- అజీ
ర్ణము-కాయదోషము- జ్వరములు- సప్తవిధదోషములు-
(అష్టధాతునిదానము.) మూత్రపరీక్ష-త్రయోదశ సన్ని

పాతములు- ప్రసూతిరోగములు- బాలరోగములు-ఉన్మాదము- ఉన్మాదాతిసారము- మదము-మూర్ఛ- యింద్రలుప్తము- వలీరోగము - ఛాయా - పిరంగి రోగము- గ్రహదోషము- సన్యాసమూర్ఛ- స్వరభంగము- యాతవ్రణము- చతుర్వింశతి పిత్తములు- యెనభైనాలుగు వాతంబులు- యేకవింశతి శ్లేష్మంబులు- సర్ప విషంబులు- యెలుక విషంబులు- శునక విషంబులు- వృశ్చిక స్థావర జంగమ విషంబులు- అశుద్ధపారదపాషాణ దోషములు- రస లోహ శుద్ధ్యాదులు- నవలోహభస్మ తద్గుణంబులు సర్వరోగ పరిపాకంబులు- రోగసాధ్యా సాధ్యములు- చికిత్స అనుపాన పత్యాపత్యంబులు సర్వరోగ పరిపాకంబులు మొదలగువాని నన్నిటిని తెలిసి వైద్యముచేయవలయును.

సద్గురు వే,— పాదరస ప్రభావం బెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

ఆయుర్వేదంబున జెప్పిన ప్రకారం పాదరసప్రభావము వివరించెద.

ఎండుకట్టెల సమూహములను అగ్నిహోత్రుడు దహించినట్టు సప్తధాతువుల దహింపజేయును, గనుక యీరసమును దర్శించుటవలన బ్రహ్మహత్యజేసిన దోషం నివర్తించును, దానిస్పర్శమువలన గోహత్యదోషంబు నిస్సంశయముగ పోగొట్టును,దానిసేవవలన స్వర్గాదిపరమపదములు గలుగజేయును, దోషరహితమైన రసము బ్రహ్మస్వరూపము, మూర్ఛ చెందింపబడిన రసము విష్ణుస్వరూపము,భస్మముజేయింపబడిన రసముర్ద్రస్వరూపము,బంధింపబడినరసము మహేశ్వరస్వరూపము,



దేహముల లోహములచే వేదింపబడిన రసము సదాశివస్వరూపము ఇట్లున్నది గనుక రసానికి సప్తవిధదోషంబులు గలవు. వాటిదోషములు వేరేవేరే వివరించెద.

సద్గురు వే,— అవి యెట్టివనిన.

శిష్యా,— చెప్పెద వినుము వివరముగ.

నాగమనిన్ని- వంగమనిన్ని- మలమనిన్ని- అగ్నిఅనిన్ని- విషమనిన్ని- గిరియనిన్ని- చపలమనిన్ని- యీసప్త విధదోషంబులుగలవు. అందు నాగమనేదోషం పండ్లురాలును. వంగమనేదోషం కుష్టురోగాలును పుట్టించును. మలమనే దోషం వలన కంఠమాల కలుగును. విషమనేదోషం వలన మరణము కలుగును. అగ్నిఅనే దోషంవలన దాహమోహం కలుగును. గిరియనే దోషంవలన మహాజాఢ్యములు కలుగును. చపలమనే దోషంవలన వీర్యనష్టం కలుగును.యివిరసానికి- సప్తవిధదోషములని తెలుసుకోనేది.

సద్గురు వే,— రసం శుద్ధిచేసే క్రమమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

పాదరసం- ౧౦౦ పలాలుగాని- ౫౦ పలాలుగాని- ౨౫ పలాలుగాని- ౧౨ పలాలుగాని- ౫ పలాలుగాని- ౧ పలిమెయుగాని- పూజచేసిన రసం- కల్వములోవుంచి రసమునకు ౧౬ రవభాగం ఇటికెపొడిని- చేర్చి నిమ్మపండ్లరసాన- ౧ దినం తప్త కల్వములో మర్దించి కలినీళ్లలో కడిగిన రసం- నాగదోషాని పోగొట్టును, రసానికి- ౧౬ రవభాగం పాపర వేరుచెకక- వూడుగవేరుచెకక- నిమ్మపండ్ల రసాన మర్దించి కలినీళ్లలో కడిగితే వంగమనేదోషము పోవును, శేలవేరుచెకక- నిమ్మపండ్లరసాన మర్దించి కలితో కడిగిన మలమనే దోషంపోవును,

చిత్రమూలపు వేరుచెక్క- నిమ్మపండ్లరసముతో మర్దించి కలితో కడిగిన అగ్నిఅనేదోషం పోవును, నల్లవుమ్మెత్తవేరుచెక్క- నిమ్మపండ్లరసములో మర్దించి కలితో కడిగితేను, చపలమనే దోషంపోవును, త్రిఫలచూర్ణం- నిమ్మపండ్లరసాన మర్దించి కలితో కడిగితే విషమనేదోషం పోవును, త్రికటుకచూర్ణం- నిమ్మపండ్ల రసాన మర్దించి కలితో కడిగితే గిరియనేదోషం పోవును, పల్లేరువేరు-చూర్ణం నిమ్మపండ్లరసాన మర్దించి కలితో కడిగితే అసహాగ్నిదోషం పోవును, యీప్రకారం శుద్ధిఅయిన రసాన్ని- అవుషధాలలో కూర్చుకోనేది.

సద్గురువే,— గంధకం శుద్ధిచేసే క్రమమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

నేతికుండలో ఆవుపాలుపోసి- దానిమూతికె వస్త్రం కట్టి- దానిపై నెల్లికాయ- గంధకం- పొడిచేసి పైగడ్డనీదవుంచి మూతికి మూకుడుమూసి- చీలమన్నుచేసి- ఎండించి పైమూతివఱకు నేల గుంటలోపూడిచి ఆపైయేరుపిడకలుగప్పి- లఘుపుటంబిడిన గంధకము- కరిగి పాలలో స్రవించును, దానిని సాంగశీతలాన - తీసియెత్తి మరల యీప్రకారమె వేరేవేరె చెప్పుచున్నాను, నిమ్మపండ్లరసం- పెద్దగుమ్మడికాయరసం- చెరుకురసం- కాచాకురసం- ఆవు పెరుగు- ఆవు నెయ్యి- యెళనీరు- టెంకాయపాలు- తేనె- పై చెప్పిన ప్రకారమే వేరేవేరె పుటములు- వేసి శుద్ధిఅయిన గంధకం- వుంచుకోనేది.

మరియొకవిధము,— నెల్లికాయ - గంధకం - యినపగరిటెలో వేసి ఆముదం పోసి కరిగించితే శుద్ధిఅవును అవుషధములలో కూర్చుకోనేది.



మరియొకవిధము,— నెల్లికాయ- గంధకం- వుమ్మెత్తాకు రసానగాని - మొగిలిచన్నులరసానగాని- లింగపొట్ల రసానగాని- కలబందరసానగాని- చిత్తిమూర రిసానగాని- ఆవుపాలతోగాని- ఆవునెయ్యితోగాని- తేనెతోగాని- భూయంత్రమున పక్వముచేసి- యెత్తినగంధకం- సర్వయోగములకును- వుపయోగించు కోనెది.

సద్గురువే,— వసనాభి శుద్ధిచేసేక్రమంబెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

వసనాభి- పోకవొత్తితోకత్తరించి- కరక- తాండ్రి- ఉశిరికె- కషాయాన- ౨ దినములు భావనచేసి తరువాత ఆవు పంచితాన ౧౦-దినములు వూరపెట్టితే నాభి శుద్ధి అవును.

సద్గురువే,— నేపాళము శుద్ధిచేసేక్రమం బెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

నేపాళంపైపొట్టుతీసినపప్పు- చెఱుకురసానగాని లేక బెల్లపురసానగాని- వుడకపెట్టితే శుద్ధియగును.

సద్గురువే,— ఆముదపుగింజలు- దంతివిత్తులు- శుద్ధిచేసే క్రమంబెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

ఆముదపుగింజలు- దంతివిత్తులు- పైపొట్టుతీసి- యెళనీరులో ఝామువండితే శుద్ధిఅవును.

సద్గురువే,— ముష్టివిత్తులు శుద్ధిచేయువిధంబెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

ముష్టివిత్తులు- తునకలుగాకత్తిరించి- అడవిచిత్తివేళ్ల కషాయమున- మూడుదినములు వండితే- శుద్ధిఅవును- యీప్రకారం- శుద్ధిఅయిన- గింజలు వుపయోగపరచుకోనేది.

సద్గురువే,— ఇంగిలీకము శుద్ధిచేయుక్రమం బెట్టిది.
శిష్యా,— చెప్పెద వినుము.

ఇంగిలీకము- చనుపాలలోగాని- నిమ్మపండ్ల రసానగాని- ౧ ఝాము మర్ధన చేస్తే శుద్ధిఅవును, ఔషధాదులలో కూర్చుకొనేది.

సద్గురువే,— తాళకం శుద్ధి క్రమం బెట్టిది.
శిష్యా,— చెప్పెద వినుము.

తాళకంగాని- మణిశిలగాని- ఆవుపంచితాన- డోలాయంత్రం గట్టి- ౩ ఝాములు వండితే- శుద్ధి అవును.

తాళకముశుద్ధి మరివొకవిధ క్రమం బెట్టిది,— పత్రతాళకం రేకులుగా వొలిచి- దానికి ౧౦ యవభాగము నాటువెలిగారం కలిపి- నిమ్మపండ్లరసముతోను- కలితోను కడిగి ౪ మడతలుగ బట్టమడిచి- యీతాళకం- వుంచి మూటగట్టి కడుగుసీళ్లు- సున్నపుసీళ్లున్ను- బోసి ౧ దినం డోలాయంత్రాన-వండి- మరల గుమ్మడికాయ రసములో- ౧ దినం నువ్వుల నూనెతో- ౧ ఝాము వండి- పిమ్మట- త్రిఫలరసముతో- ౧ ఝాము చొప్పున ౩ దినాలు భావనచేసి డోలాయంత్రాన వండి- యీప్రకారం ౧౨ మారులు చేసిన తాళకం- అవుషధాలలో ప్రయోగించు కొనేది.

సద్గురువే,— మనోశిల శుద్ధియెట్టిది.
శిష్యా,— చెప్పెద వినుము.

మనోశిలను తునకలుచేసి- బట్టనుమూటగట్టి- మేకపంచితాన- ౩ దినములు డోలాయంత్రాన వండితే- మనోశిల శుద్ధి అవును, అవుషధాలలో కూర్చుకొనేది.

సద్గురువే,— గౌరిపాషాణం శుద్ధిచేసే క్రమమెట్టిది.
శిష్యా,— చెప్పెద వినుము.



గౌరిపాషాణం- ౨ పలాలు, నిమ్మపండ్లరసానమర్ధించి ముద్ద చేసి బట్టనుమూటగట్టి- సున్నపు నీళ్లతో డోలాయంత్రమున- ౨ ఝాములు వండితే- గౌరిపాషాణం- శుద్ధి అవును, అవుషధాలలో కూర్చుకొనేది.

సద్గురువే,— ఉల్లిపాషాణం శుద్ధిచేసే క్రమ మెట్టిది.
శిష్యా,— చెప్పెద వినుము.

ఉల్లిపాషాణం- చూర్ణముచేసి జీనిలి- బట్టను మూటగట్టి- డోలాయంత్రమున-సున్నపుసీళ్లలో- ౧ ఝాము వండితే- శుద్ధి అవును, అవుషధాలలో చేర్చుకొనేది.

సద్గురువే,— దొడ్డిపాషాణం శుద్ధిచేసే క్రమమెట్టిది.
శిష్యా,— చెప్పెద వినుము.

దొడ్డిపాషాణం- చూర్ణముచేసి జీనిలి- బట్టన మూటగట్టి- ఆవు పంచితములో- డోలాయంత్రమున- ౩ దినములు వండితే- శుద్ధి అవును.

సద్గురువే,— విమలశుద్ధి క్రమం బేలాగు.
శిష్యా,— చెప్పెద వినుము.

విమిలను- పగలగొట్టి- అడ్డసరపాకు రసం- గలిజేరాకు రసం- వావిలాకు రసం- యీరసాలలో- డోలాయంత్రాన- ౧ దినము వండితే- శుద్ధి అవును, అవుషధాలలో కూర్చుకొనేది.

మరిన్ని విమలశుద్ధి,— విమిలను- పగలగొట్టి- బట్టతో మూటగట్టి- గోపంచితానగాని - కలితోగాని - ప్రత్యేక ప్రత్యేకముగ ౪ ఝాములు వండితేను- శుద్ధి అవును, అవుషధాలలో కూర్చుకొనేది.

రాజమహేంద్రవరము. చెవిటి భాష్యకారుల స్వామివారికి రత్నకిరీటి వేకాంగుల స్వామివారు ఉపదేశించిన వింశతి మేహముల ఆమదము.

శివనారివేము- సమూలం, ౨ వీశెలు, తెల్లవుప్పివేరు- ౨ వీశెలు, నల్లవుప్పివేరు- ౧ వీశ, వేపపట్ట- ౧ వీశ, తెల్ల గలిజేరువేరు- ౧ వీశ, పేముగడ్డ- ౨ వీశెలు, చిత్రమూలంవేరు- వీశకాలు, నాగమల్లివేరు- వీశకాలు, బిల్వవేరు వీశ అర, గంగరావిపట్ట- ౧ వీశ, బాడిశపుపట్ట- ౧ వీశ, యీదినుసులు సన్నగాక త్తిరించి బానలో వేసి ౨౫ పళ్లు- నీళ్లుపోసి కషాయంకాచి ౫ పళ్లుగాదించి వడియగట్టి, వల్లారాకు రసం, నేల గోలుముడాకు రసం, కాచాకురసం, చెప్పుతట్టాకురసం, నేలవుసిరికె రసం, బాగడతరపాకు రసం, గచ్చాకురసం, నేలకడం బాకురసం, తెల్లవుప్పి ఆకురసం, నల్లవుప్పి ఆకురసం, మొగబీరాకురసం, కుప్పమణిఆకురసం, ఆడబీరాకురసం చిన్నిఆకురసం, సహదేవి ఆకురసం, గంగరావి ఆకురసం, బాడిశపాకురసం, నాతనారాయణఆకురసం, బుడ్డ కాకరాకురసం, నల్లవావిలాకురసం, శంగుప్పిరసం, తైదారాకురసం, విష్ణుక్రాంతిరసం, వెలుమసంధిఆకురసం సాంబ్రాణాకురసం, తులశాకురసం, నేలతుళసిరసం, గుంటగలగర రసం, తెల్ల గలిజేరాకురసం, కూతురు బుడుమరరసం, అడ్డసరపాకురసం, ఘోటాచూళిరసం, బిల్వాకురసం, ములు గోరంటిరసం, జుట్టుపాకు రసం, చెలిది నారాయణపాకు రసం, కలబందరసం, వగకు, ౧ ఆళాకు రసం వంతున, వడియగట్టిన కషాయములో పోసి ఆవుపాలు, ౫ పళ్లు, యెళనీరు- ౫ పళ్లు, కలబందరసం ౨ పళ్లు, వేసి కాచివడిచిన ఆముదం ౫ పళ్లు, యివిఅన్నియు కూడాకషాయములోపోసి, పొయ్యిమీద వుంచి, ఆకాశ గరుడగడ్డ, వీశకాలు, భూచక్రగడ్డ, వీశకాలు, కన్యాకొమారిగడ్డ వీశకాలు, బలురాకాశి



గడ్డ- వీశకాలు, నేలతాటిగడ్డ- వీశఅర, నేలగుమ్మిడి గడ్డ- వీశకాలు, చల్లగడ్డ- వీశకాలు, ఫుల్లిగడ్డ- ౨ వీశెలు, యీదినుసులు మెత్తగా నలియగొట్టి- చమురులో వేసి- ( కలకద్రవ్యాలు. ) కరకాకాయతోలు- కాలు వీశ, తాండ్రికాయ తోలు- పరకవీశ, రాతినార- పరకవీశ, మాశికాయ- రెండున్నర పలం, రాతిపువ్వు రెండున్నరపలం, పరంగిచెక్క- ౫ పలాలు, పెన్నేరు గడ్డ- ౫ పలాలు, వోమం- ౧౦ పలాలు, కురాసాని వోమం- ౫ పలాలు, గ్రంధితగరం- రెండున్నర పలం, నల్లజిలకర- రెండున్నరపలం, యీదినుసులు నలియగొట్టి- కాచెడు చమురులో వేసిమైనపక్వానదించి- వడియగట్టి- దూపదీప నైవేద్యములతో- పొరిమావు పిండిపెట్టి- ఆరాధనచేసేది. దృఢవ్రతు లయినవారు- ౧ మండలం పుచ్చుకొంటేదీనివల్లమానేరోగాలు. మధుమేహం- యిక్షుమేహం- సురామేహం- సర్పిమేహం- బహుమూత్రరోగం- శరకరమేహం- రక్తమేహం- శుక్లమేహం- తంతిమేహం- తెలుపు మేహం- వ్రణమేహం- శిలామేహం- దుర్గంధమేహం- దధిమేహం- మూత్రగదామేహం- కుష్టుమేహం- గ్రంధిమేహం- అండమేహం- యీ చెప్పబడిన ౨౦ మేహాలును, మానును. సకల సౌఖ్యములున్ను, కలుగును, ( గర్భము నిలుచును. )

సద్గురువే,— గుల్మ వాయువులకు యింద్రవారుణ నూనె యెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

యేటి వుచ్చకాయరసం- అరపడి, ఆవుపాలు- అరపడి, ఆవాలు- పలం ౧, నుంచివుప్పు- పలం ౧, యివి అన్నియు కలియబోసి పొయిమీద వుంచి- మైనపక్వాన

కాచి వడియగట్టి- పూటకు అరపలం, ఆముదం- పుచ్చుకొంటే, వడిశెగెడ్డలు- అండవాయువులు, గుల్మవాయువులు, పక్క-శూలలు, రొమ్ము నొప్పులు, సూతకవాయువులు, మానును. పులుసు వర్జితం.

సద్గురువే,— ఇంద్రవారుణ నూనె యెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

యేటిపుచ్చకాయరసం- ౧ పడి, గుంటగలిజేరురసం- ౪ అరపడి, విళిది ఆకురసం- ౪ అరపడి, జుట్టుపాకు రసం- ౪ అరపడి, కలబందరసం- ౪ అరపడి, యెళనీరు- ౪ అరపడి, ఆవుపాలు- ౪ అరపడి, చిట్టాముదం ౨ రెండు పళ్లు, యివి అన్నియు కలియబోసి పొయిమీదవుంచి కల్క-ద్రవ్యములు పరంగిచెక్క- మానిపసుపు- వాయువిళంగాలు- కటుకరోహిణి- కొడిశపాలవిత్తులు- బావంచాలు కరకాయతోలు- యేలకులు- నల్లజిలకర- పెన్నేరుగెడ్డ- కురాసాని వోమం- మయూరశిఖి- వాలుడివిత్తులు- సదాపవిత్తులు- కూరపసుపు- యీదినుసులు వగకు అరపలం, వంతున, నలియగొట్టి- కాగే చమురులోవేసి మైనపక్వానదించి, వడియగట్టి- పూటకు ౪ అరపలం, పుచ్చుకొనేది, దీనివల్ల మానేరోగాలు, మేహవాయువులు, పట్లు, బొడవాళ- సూచికా వాయువులు, బగంధరం, అడ్డగెడ్డ- పీనసరోగాలు, గుల్మరోగం, రొమ్ము నొప్పి, పక్క-శూల, మొదలయిన సకల రోగాలు మానును. వ్యాధికి తగిన పత్యం. ఇవ్వవలయును.

సద్గురువే,— గర్భవ్రణాలకు చలవ ఆముదం యేలాగు.

శిష్యా,— చెప్పెద వినుము.

చిట్టాముదం- ౧ పడి, ఆవుపాలు- ౧ పడి, యెళనీ



రు- ౧ పడి, యేట్టు అరటిపండ్లు ౨, రస్తాళి అరటిపండ్లు ౪, పేవాళ పండ్లు- ౮ యివి అన్ని కలియబోసి పొయిమీదవుంచి- పరంగిచెక్క- రేప్పాలవిత్తులు- జాజికాయ- యేలకులు- వెదురుప్పు- పెన్నేరుగెడ్డ- నేలతాటిగెడ్డ- మెంతులు- నాగకేసరాలు- వగకు, కాలుపలం, వంతున, చూర్ణంచేసి కాగెడుచమురులోవేశి, మైనపక్వానదించి- అందులోకలకండ- పలాలు- ౫, కుంకుమపువ్వు- కాలువరాయెత్తు, గోరోజనం- ౨- గురిగింజలయెత్తు, యివి చూర్ణముచేసి- చమురులోవేశి, పూటకు పరకపలం వంతున, రేపుమాపు పుచ్చుకొంటె- గర్భ కారికాలు- గర్భవ్రణాలు- గుండెఅతురాలు- నాలుకవ్రణం- నోరుకంపు- యివి మానును. దేహం పుష్టి యిచ్చును- నీరుధారమంట చురుకు మానును.

సద్గురువే,— పుండ్లకు ఆముదం యేలాగు.

శిష్యా,— చెప్పెద వినుము.

గుంటగలిజేరాకురసం- అరపడి, అముదం- అరపడి, యీ రెండున్ను- కాచి మైనపక్వానదించి- పూటకు- అరపలం- వంతున, ౩- దినములు పుచ్చుకొంటేను- పుండ్లు- మాందాలు మానును. ఉప్పు పులుసు వర్జితం.

సద్గురువే,— రసకర్పూరం నూనె యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పరంగిచెక్క- చూర్ణం- ౮- పలాలు, ౧౦- పలాల ఆముదంలోవేశికాచి వడియగట్టి, అందులో రసకర్పూరం- వరాయెత్తు, యాలకులు- వరాయెత్తు, లవంగాలు- కాలువరాయెత్తు, శుద్ధిచేసిన నేపాళంపప్పు- వరాయెత్తు, యీదినుసులు- కల్వములోవుంచి- కాటుకవలె- పొడిచే

సి- వడిచిన చమురులోకలిపి- పూటకు- ౧- రూపాయ యెత్తు, పుచ్చుకొంటె- తెలుపు- నీరుచురుకు- వడికెగడ్డలు- కొరుకు, (మేహవాయువు పట్లు,) కడుపునొప్పులు- గుల్మవాయువు- కురుపులు- గ్రంధిమేహం- అజీర్ణ మాంద్యం- రొమ్మునొప్పులు- నడుమునొప్పులు- మొదలైనవి- మానును. పత్యం పులుసు వర్జితం.

సద్గురువే,— గుజ్జుపు గోడిశల తైలం యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

గుజ్జుపుగోడిశలు- కాలువీశె, పుల్లనీళ్లలో- ౩ దినాలు పూరవేశి- ఒకదుత్తలోవేశి- పైనమూకుడుమూసి- చీలమన్ను చేసి- దిగువసన్నరంద్రంచేసి- చిన్నదుత్తరంధ్రము వద్దనొకటిపెట్టి చీలచేసి- గుంటత్రొవ్వి- ఈపిడతకానరాకపూడ్చి పైకుండకు పిడకలుపరచి- పుటంవేస్తె- అడుగుపిడతలో- తైలందిగును యీతైలం- ౨- చుక్కలుమస్తుగాపిల్- అరిశి పిండిచేసి- వరాయెత్తు- పిండిలో రెండుబొట్లుపోసి- రేపుమాపు పుచ్చుకొంటె- మూర్ఛవాయువులు- కాకిసోమాల మానును.

సద్గురువే,— శివనారివేంబు తైలం యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

యీశివనారివేంబు తైలం- పైచెప్పిన ప్రకారం- దించి- ౪- చుక్కలు- వరాయెత్తు- నాటుశక్కరలోవేశి- రేపుమాపు- యిరవై దినములు- పుచ్చుకొంటె- మేహవాయువులు- కాళ్లుచేతులుపట్లు- నడుమునొప్పులు- పక్కశూలలు- రొమ్మునొప్పులు- అండవాయువులు- గుదివాతం- యిరువాతం- మొదలైన ౮౪ గు వాయువులు మానును. పులుసు వర్జితం.



సద్గురువే,— అత్రేయ మహామునిచెప్పిన భృంగామలకతైలం జెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

గుంటగలిజేరాకు రసం- ౧- పడి, నెల్లికాయరసం ౧- పడి, ఆవుపాలు- ౧- పడి, మంచినూనె- ౧- పడి, యివిఅన్నికలియ బోసి- (ద్రవ్యాలు,)మంజిష్టవేరు, శ్రీగంధం, తుంగముస్తలు, కరకాకాయతోలు, తాండ్రికాయతోలు, ఉశిరికాయి,అగరుచెక్క, కటుకరోహిణి, సుగంధపాల, దేవదారు- జాజికాయ- లవంగపట్ట- లవంగపత్రి- యాలకులు- అతిమధురం- వట్టివేరు- నల్లకలువగడ్డ- యీదినుసులు- వగకు- ౩- వరహాలయెత్తు- వంతున నలియగొట్టి- కాగెడు చమురులో వేశి- మైనపక్వానదించి-వడియగట్టి- కన్నులబెట్టి- చెవిలోవిడిచి- అభ్యంజనము చేయగా- నరపిత్తమున్ను- శిరోరోగాలున్ను- నేత్రరోగాలున్ను- నిద్రా భంగమున్ను- మానును.

ఇచ్చాపత్యం.

సద్గురువే,— అశ్విని దేవతలుచెప్పిన లఘుచందనాది తైలంజెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నేలవుసిరికెరసం- ౧ పడి, చిన్నపిండి కొండాకు రసం- ౧ పడి, గుంటగలిజేరాకు రసం- ౧ పడి, కూతురు బుడమ ఆకురసం- ౧ పడి, సహాదేవిఆకురసం- ౧ పడి, బిల్వాకురసం- ౧ పడి, పొన్నగంటి ఆకురసం- ౧ పడి, మొగిలిచండ్లరసం- ౧ పడి, ఆవుపాలు- ౧ పడి, మంచినూనె- ౪ పళ్లు, యివిఅన్నియు కలియబోసి- పొయిమీదవుంచిన- తర్వాత అందులో చేర్చవలసిన ద్రవ్యాలు- శ్రీగంధపుచెక్క- ౧౬- పలాలు, వట్టివేరు- ౩ పలాలు, కురువేరు- ౩ పలాలు, సీమకేచ్చిలిగడ్డ- ౨

పలాలు, రాతిపువ్వు- ౧ పలం, కస్తూరి పసుపు- ౨ పలాలు, కారుబోగ విత్తులు- ౨ పలాలు, కొట్టిచాందు- ౨ పలాలు, దేవదారు- ౨ పలాలు, పచ్చాకు- ౩ పలాలు, మంజిష్టవేరు- ౧ పలం, అతిమధురం- ౨ పలాలు, మిరియాలు- ౨ పలాలు, జిలకర- ౩ పలాలు, అగరుచెక్క- ౧ పలం, బిల్వపండు గుజ్జు- ౪ పలాలు, బిల్వవేరుపట్ట- ౪ పలాలు, పచ్చి తుంగగడ్డలు- ౨ పలాలు, పచ్చి పర్పాటకం- ౨ పలాలు, యీదినుసులు మెత్తగా నలియగొట్టి- కాచెడు చమురులో వేసికాచి పక్వానదించి వడియగట్టి- అభ్యంజనము చేయను యిందున మానే రోగాలు- శిరోపిత్తం- కండ్లమంటలు- కండ్లపువ్వులు- శిరోవాయువులు- సాలేశ్వరం- నేత్రవ్యాధులు- వొంటి తలనొప్పులు- దేహమంటలు- అరుచి- కర్ణశూలలు- అజీర్ణవాయువులు- మతిభ్రమ- వానీరు- అన్నద్వేషం- మూర్ఛవాయువు- గుండెమంట- అరికాలు- అరచెయ్యి- మంటలు- పీనసరోగాలు- మొదలైనవి మానును.

సద్గురువే,— సూతక జన్నులకు కరాటక తైలం జెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

కొయ్యతెలకెర- ౫ పలాలు, పచ్చి మావిలింగపట్ట- ౫ పలాలు, చిత్రమూలంవేరుపట్ట- ౫ పలాలు, ఒంటితెల్లపాయలు- ౨ పలాలు, ఆరుదొండవేరుపట్ట- ౫ పలాలు, తిప్పతీగగడ్డలు- ౫ పలాలు, యీదినుసులు అన్నిని నలియగొట్టి- ౨౪ పడి, నీళ్లుపోసి, అరపడిగాదించి, నల్లవావిలాకు రసం- ఆశాకు, వామిటిఆకురసం- ఒకఆశాకు, అల్లపురసం- అర ఆశాకు, ఆవుపాలు- కాలుపడి, నాటు నంద్రకాయలరసం- అరపడి, మంచి



నూనె- ౧ వీశ, యివిఅన్నియు కలియబోసి పొయిమీద ఉంచినతర్వాత ( ద్రవ్యాలుచేర్చేది, ) పచ్చాకు- సీమకిచ్చిలిగడ్డ- శొంఠి- పిప్పళ్లు- మిరియాలు- అతిమధురం- కోష్టం- కస్తూరి- పసుపు- డికామల్లి- కాకి వెదురుగడ్డ- యీదినుసులు వగకు- అరపలం- వంతున, చూర్ణం చేసి కాగే చమురులో వేసి- తైలపక్వానదించి పూటకు అరపలం, తైలం, సూర్యోదయానకు, స్నానంచేస్తేను, యిందున మానేరోగాలు, సూతకజన్నులు, ౧౮ వొంటి తలనొప్పులు, దంతరోగాలు, మెడనగుంజటం- చెవిపోటు, చెవిలో చీముకారడం, నేత్రరోగాలు, శిరోవాయువులు, మానును.

సద్గురువే,— భూనాగ తైలం బెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

భూనాగం- ౫ పలాలు, గుంట గలిజేరాకురసం- ౫ పలాలు, ఆవాలు- ౧ పలం, వేపవిత్తులు- అరపలం, నిమ్మపండ్లరసం- రెండున్నరపలం, సాంబ్రాణి- అరపలం, కూరపసుపు- కాలుపలం, యీదినుసులు పొడిచేసి అరపడి మంచినూనెలో వేసి కాచి పక్వానదించి పూటకు- అరపలమెడు తైలం, సూర్యఉదయం కాకమునుపే స్నానం చేస్తేను, పురాణజ్వరాలు- సన్నిపాతజ్వరాలు- పార్శ్వ వాయువులు- శోభవాపులు- పీనసరోగాలు- చెవిపోటు- దంతవాయువు- చెవిలోకారేది- నేత్రవాయువులుసహా మానును.

సద్గురువే,— వ్రణములకు తైలంశెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రావిపట్ట- అరపలం, వట్టిగిచెక్క- అరపలం, మై

లుతుత్తం- అరవరాయెత్తు, శీస సింధూరం- ౧ పలం, ముదారుసింగు- కాలుపలం, పాలతుత్తం- కాలుపలం, తెల్లగగ్గిలం- కాలుపలం, యీ దినుసులు పొడిచేసి- ౫ పలాలు, మంచినూనెలో వేసి- అరఆళాకు, కానుగపాలుపోసి కాచి వడియగట్టి, వ్రణాలకుచరిమితే మానును.

సద్గురువే,— చెవిలో చీముకారేటందుకు యేలాగు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఓమం- సాంబ్రాణి- మైలుతుత్తం- పరంగిసాంబ్రాణి- సురుళుచెక్క- యాలకులు- బూనాగం- కత్తకాంబు- మైల్కొణ్ణెపువ్వు- సముద్రనురుగు- ముదారుసింగు- అడవిజిలకర- యీదినుసులు వగకు- కాలుపలం వంతునను, బూనాగం- ౧ పలం, కానగపాలు- ౧ పలం, అన్నిపొడిచేసి, ఆళాకు, మంచినూనెలో వేసి, కాచిపక్వానదించి, ఉంచుకొని, చెవిలోవిడిస్తేను, చెపిపోటు, చీముకారడం, మండ్లకరప్పాణి, కరప్పాణి, యివి మానును.

సద్గురువే,— ఎందునమానని తెలుపులకు చిత్రకావి నూనె యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

యఱ్ఱచిత్రమూలం వేరుపట్ట ౪ పలాలు, తెల్లజిలకర ౨ పలాలు, ఆవుపాలు ౨ ఆళాకులు, మంచినూనె ౨ ఆళాకులు, యివిఅన్నికలియబోసి పాలు యిగరకాచి దించి- వడియగట్టి పూటకు ఒకటిన్నరపలం, నూనెఉదయాన ౩ దినాలు పుచ్చుకొంటె అగ్నితెలుపులున్ను తెలుపున్ను మానును. పత్యం వేడినీళ్లఅన్నం ౩ దినాలు ౪ దినాలు వేంచినవుప్పు చేర్చుకొనేది పులుసు వర్జితము.

సద్గురువే,— జన్ని తైలం ఎట్లు.

శిష్యా,— చెప్పెదవినుము.



మావిలింగపట్ట- మునగపట్ట- సాంబ్రాణి- కస్తూరి పసుపు- మిరియాలు- కరుపుగగ్గిలం- మైసాక్షి వెపపత్తులు- అళియాలు- ఇంగువ- కారింగువ- శదగుప్పిపత్తులు- ఆవాలు- తెల్లపాయలు- యీదినుసులు నలియగొట్టి కానగనూనె- వేపనూనె- మంచినూనె- కాగపెట్టి- పైకొట్టిన ముద్దవేశి కాచి వంచుకొని- వాయువు నొప్పులకును- సూత జన్నులకును- యీడు పులకును- పార్శ్వవాయువులకును- తైలంపూశి- పైపిప్పిమందుగుడ్డమూటగట్టి- నిప్పుశగకుచూపి- ఒత్తడంవేశేది శాలింతపోడలు గట్టుకుంటెను పండ్ల నొప్పులకున్ను- దనుర్వాయు వులకున్ను తైలంచరిమి వొత్తడంవేశేది తలకుపెట్టి కవాటంకట్టేది.

సద్గురువే,— అత్రేయమహర్షి చెప్పిన అశ్వగంధాది లేహ్య మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

గోజిహ్వాఆకు- సన్న పల్లేరుకాయలు- కాచికాయలు- పన్నీరుమొగ్గలు- పుశరికాయలు- తెల్లగలిజేరుకేరు- చల్లగెడ్డలు- యీదినుసులు వగరు- ౨ పలాలవంతున, నలియగొట్టి- రెంపున్నరపడి నీళ్లుపోసి, అర్ధడుగకాచి వడియగట్టి- అందులో ౨ శేర్లు నాటుచక్కెర వేసి, పాగుకాచిన- తర్వాత శొంఠి, పెద్దజీలకర, లవంగపట్ట, లవంగపత్రి, యాలకులు, చంగల్వకోష్టం, సుగంధపాలవేళ్లు, వాయువిళంగం, తుంగముస్తలు, శ్రీగంధం, తెగడ, చిఱ్ఱివేళ్లు- పెన్నేరుగెడ్డ, భూచక్రగెడ్డ, నేలగుమ్మిడిగెడ్డ, జిలకర, తవాక్షీరి వెదురుప్పు, పొన్నగంటివేళ్లు నేలతంగేడు- కిచ్చిలిగెడ్డలు- ద్రాక్ష- ఖర్జూరం- నాగకేసరాలు- అతిమధురం- పిప్పళ్లు- మిరియాలు- పుష్కరమూలం-వగకు-కాలుపలంవంతున,చూర్ణంచేసి,కాగేడు

పాగులో వేశి ౬ పలాలు ఆవునెయ్యిపోశి, లేహ్య పాకా నవించి పూటకు-గొంకుపోక ప్రమాణం రేపుమాపు-పుచ్చుకొంటె- దీనివలన మానెమరోగాలు- నవవాయువులు-శిరోవైశ్యం-భ్రమ- అన్నద్వేషం-నేత్రపిత్తములు-శోభ పాండువు, కామిల, మహోదరం, మూలవ్యాధులు-రొమ్మునంటలు, మూత్రవ్యాధులు, ఆలస్యం, మొదలయినవి మానును.

సద్గురువే,— శ్వాసకాసలకు దశసారపిప్పలి లేహ్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము

ములుముస్తె ఆకురసం- తులశాకురసం- జుట్టుపాకురసం- నల్లేరురసం- నెలవేమురసం- అడ్డసరపురసం-నల్లతీటకశివిందరసం- గుంటగలిజేరాకు రసం- నూగుదోసాకురసం- తెల్లగలిజేరాకురసం- యీ రసాలువేరే వేరే వగకు అశాకు రసం వంతునపిడిచి, వడియగట్టి-అందులో తెల్లమిరియాలు ౨ పలాలు, పిప్పళ్లు- ౨ పలాలు, చూర్ణంచేసి వేసి, పొయిమీదవుంచి, ఆవునెయ్యి ౬ పలాలు వేసి, కాచి లేహ్య పక్వానదించి, పూటకు, చిన్నగింజ ప్రమాణం, రేపుమాపు, అరమండలం పుచ్చుకొనేది. శ్వాస కాసమున్ను, క్షయ రోగములున్ను, మానును.

సద్గురువే,— పెరుంబాడికి అతివడియాది లేహ్యమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

నాటుఅతివస- 3 పలాలు, పెద్దజిలకర- ౧ పలం, అడవి లవంగపట్ట- ౧ పలం, యీ దినుసులు వేరేవేరె నెయ్యిబోసి, బంగారుఛాయగా వేంచుకొని వేడినీళ్లు పోసి- కాటుకవలె నూరి, ౬ పలాలు మంచిబెల్లంవేశి



నూరినముద్దవేశి ౨ పలాలు నెయ్యి పోసి లేహ్యపక్వము గ దించి పూటకు గెచ్చకాయ ప్రమాణం రేపుమాపు పుచ్చుకొంటె పెరుంబాడి గర్భిణి రక్తస్రవం బాలింత రక్తస్రవం కుసుము మానును.

సద్గురువే,— నెత్తురుబంకకు కట్వాది లేహ్యమెట్లు.

శిష్యా, చెప్పెద వినుము.

తంగేడుపట్ట-కాలుపలం, పోస్తకాయ- కాలుపలం, కరకాయపువ్వు- కాలుపలం, పిందెకరకాయ- కాలుపలం, మోడీ - కాలుపలం, అడవిలవంగపట్ట- కాలుపలం, పెద్దజిలకర- కాలుపలం, మాచికాయ- కాలుపలం, బాకిణికాయ ౧ పలం, యీదినుసులు వేరెవేరె నెయ్యివేశి బంగారు చాయగవేచి వేడినీళ్లుపోసి కాటుకవలెనూరి ౫ పలాలు బెల్లంపాగుచేసి యీనూరినముద్ద వేశి ౧ పలం-నెయ్యిపోసి వండి లేహ్యపక్వానదించి పూటకు గెచ్చకాయ ప్రమాణం రేపుమాపు పుచ్చుకొంటె నెత్తురుబంక మానును.

సద్గురువే,— మాతులుంగార్ధక లేహ్యమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

మాదీఫలం- ౫ పలాలు, నిమ్మపండ్లరసం- ౫ పలాలు, నార్దపు పండ్ల రసం- ౫ పలాలు, అల్లపురసం-రెండున్నర పలం, శర్కర- ౨ శేర్లు, యివి అన్నియు కలియబోసి, పొయ్యిమీద వుంచి- లవంగాలు- లవంగపట్ట- లవంగపత్రి- యాలకులు- నాగకేసరాలు- జిలకర-తనాక్షీరి- జాజికాయ- జాపత్రి- మంజిష్టవేరు- శొంఠి-పిప్పలి- మిరియాలు- మేద- మహామేద- పెన్నేరు గడ్డ-కర్కాటకశృంగి - చంగల్వ కోష్టం - విషబుద్ధి - విళం

గాలు- వగకు- అరపలం వంతున నలియకొట్టి- వస్త్రఘాళితం చేసి కాగే పాగులోవేసి, కుంకుమపువ్వు- అరవరహాయెత్తు, గోరోజనం- కాలువరహాయెత్తు, యీ రెండున్ను, పొడిచేసి వేసి- కూడా కలిపి, లేహ్యపక్వానదించి, పూటకు- వరహా యెత్తు వంతున రేపు మాపు పుచ్చుకొంటే అపస్మారం- అన్నద్వేషం- అరుచి- వాకర- పుష్ణవాయువు- రొమ్మునొంట- యివిఅంతయు మానును.

సద్గురువే,— ఖండాద్రిక లేహ్యం బెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పైబరుడు తీసిన అల్లము - ౧౬ పలాలు, సన్నగా తరిగి యెండించి నెయ్యిలోవేసి యఱ్ఱధాతువుగ వేచి యాలకులు - తవాక్షీరి - వెదురుప్పు- ద్రాక్షపండు- కర్జూరపుకాయ- యిప్పపువ్వులు- లొద్దుగచెక్క- మేద- అతిమధురం- విళంగం- శొంఠి- పిప్పలి- మిరియాలు- పిప్పలిమూలం- శ్రీగంధం- దేవదారు- శవ్యం- గజపిప్పలి- కచోరం- ముస్తులు- అతివస- కోష్టం- లవంగపట్ట- లవంగపత్రి- నాగకేసరం- తకోలం- విషబుద్ధి- వట్టివేరు- కురివేరు- సుగంధపాల- జటామాంసి- పెన్నేరుగెడ్డ- బారంగి - కృష్ణాగరు - గ్రంధితగరం- చలవమిరియాలు- యీదినుసులు వగకు- ౬ వరహాల యెత్తున, కొట్టి వస్త్రకాయం చేసి- నాటుశర్కర- ౨౦ పలాలు, పాగుచేసి, చూర్ణంవేసి నెయ్యి పదిపలాలుపోసి లేహ్యపక్వముగ దించి, తేనె- ౮ పలాలు పోసి, కలియనెత్తి పూటకు గెచ్చకాయ- ప్రమాణం రేపుమాపు- పుచ్చుకొంటే, అజీర్ణం- భేధులు - అగ్నిమాంద్యం- అన్నద్వేషం- అరుచి- హృదిమంట- (నొప్పి) గుల్మరోగాలు- వా



నీరు- తల తిరుగుట- చీముమూలం- మూర్ఛవాయువు- వెక్కిళ్లు- సూచిక వాయువులు- శూలలు- మొదలైనవి మానును.

సద్గురువే,— సూచికవాయువులకు లఘుసౌభాగ్యశొంఠిలేహ్యంబెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

యాలకులు- వాలుడుపిత్తులు- వాయువిళంగాలు- మిరియాలు- పిప్పళ్లు- వోమం- జీలకర- కరిబోళం- యీదినుసులు, వగకు- ౧ పలం, కొత్తిమల్లి ౩ పలాలు, సదాపవిత్తులు ౫ పలాలు, శొంటి ౮ పలాలు, శర్కర- ౨౫ పలాలు, నెయ్యి ౨౫ పలాలు, తేనె ౨౫ పలాలు, ఆవుపాలు ౧పడి, యివి కలియబోసి, పాగుకాచి అందులో పైచెప్పిన ద్రవ్యాలుకొట్టి వస్త్రఘాళితంచేసి, పాగులోవేసి, పూటకు గెచ్చకాయ- ప్రమాణం రేపు మాపు పుచ్చుకొంటే, సూతికా వాయువులు- కడుపునొప్పులు, సూచి సప్తవిధ దోషాలు మానును.

సద్గురువే,— శ్వాస కాసలకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

తెల్లపాయలు- త్రిఫలము- త్రికటుకం- మోడి- కండంకత్తిరి లేక వ్రాకుడుపిత్తులు- తాళిశపత్రి- పంచలవణము- సదాపవిత్తులు- వోమం- యింగువ- అప్లకారం- సబ్బుకారం- నువ్వులు- ఆవాలు- జీలకర- వగకు- ఒకపలం వంతున- ఇవి యన్నియు నలియగొట్టి వస్త్రఘాళితముజేసి ౫ పలాల శర్కర పాగుపెట్టి పైచూర్ణము వేసి- ౫ పలాల నెయ్యియుంచి- కలియబెట్టి రేపుమాపు గచ్చకాయ ప్రమాణము పుచ్చుకొనేది. ఇందునమానెడు రోగములు ఉష్ణవాయువు సంభందమైన వ్యాధులెల్ల

మానును.

సద్గురువే,— సంతాన కల్యాణ ఘృతం జెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

పెద్దపాపర- కరకకాయ- తాండ్రికాయ- ఉసిరికాయ- మామిడిపప్పు- దేవదారు - కూతురు బుడమ - ముయ్యాకుపొన్న- దురదగొండి విత్తులు- కూరపసుపు- మానిపసుపు- సుగంధపాలవేళ్లు- పెద్ద సుగంధపాలవేరు- మదవ గొండివిత్తులు- తెగడవేరు- నల్ల కలువగెడ్డ- యాలకులు- మంజిష్ఠవేరు - దాడిమచిగుళ్లు - వాయువిళంగాలు- పిల్లపిచ్చర- చెంగల్వకోష్టం- శ్రీగంధం- లవంగపత్రి- తాళీశపత్రి- పెద్దములుక- చిన్నములుక- జాజిపువ్వు- యీదినుసులు వగకు- కాలుపలం వంతున నీళ్లుబోసి నూరి వడియగట్టి - అందులో చేరవలసిన ద్రవ్యములు , అరపడి ఆవు నెయ్యి , అరపడీ పంచదార , ౫పలాలు తేనె,యివిఅన్నియు కలియబోసి, ఘృతపాకమునవండి, రేపుమాపు, పూటకు అరరూపాయయెత్తు, పుచ్చుకొంటేను, దీనివలన మానెడురోగాలు, అపస్మారము, జ్వరము, కాసశ్వాసము, శోష, అగ్నిమాంద్యము, క్షయం, వాతరక్తము, పీనసరోగము, చాతుర్థికజ్వరం, మూత్రకృచ్ఛములు, విసర్పి, తాపం, దురద, పాండురోగం, ఉన్మాదము, వింశతి మేహములు, భూతావేశములు, చింత, చిత్తవిభ్రమము, స్వరభంగము, కామమువలన కలిగెడు రోగములు, వీటినన్నిటిని హరించును. దీనివలన ఆయుర్వృద్ధిన్ని, బలమున్ను, కలుగజేసును. అభాగ్యము, పాపము, బ్రహ్మరాక్షసిసహా దొలంగును. వంధ్యాస్త్రీలకు గర్భముధరించును.యీకల్యాణఘృతము. సేవచేసినందువలన గర్భిణిస్త్రీలకు సంతానము కలిగి త్రిలోకములయందున్ను మేలుకలుగును.



సద్గురువే,— మృత వంధ్యత్వమునకు.

శిష్యా,— చెప్పెద వినుము.

వేణుతురువేళ్ల రసములో మంచినూనె కలిపి తైలపక్వముగ కాచి సేవించినను - వేణుతురు వేళ్ల రసములో ఆవునెయ్యికలిపి ఘృతపక్వముగ కాచి యేడవమాసమున పుచ్చుకొంటె మృతవంధ్యత్వము హరించును.

వేణుతురుచెక్క- పెద్ద మానిచెక్క-చాతరాశివీటిరసములలో మంచి నూనె కలిపి- కాచి సేవించిన మృతవంధ్యా స్త్రీసంతానము జీవించును తొలుత ప్రసవించి తర్వాత కొంతకాలము గర్భము దరించనిస్త్రీ కాకవంధ్యతయనబడును అందుకుచికిత్స విష్ణుక్రాంతం సమూలం నీడనుయెండించి చూర్ణంచేసి బఱ్ఱెపాలతో భావనచేసి బఱ్ఱెవెన్నతో ౭దినములు ఋతుకాలమునందు కాకవంధ్యముగలవారు పుచ్చుకొంటె సంతానం కలుగును పలుమారు గర్భం ధరించును.

సద్గురువే,— వంధ్య రోగములకు మంజిష్టాది ఘృతం జెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

మంజిష్టాదివేరు- అతిమధురం- నల్లకలువగెడ్డ- చిన్నములుక- పెద్దములుక- రేణుకలు- పెన్నేరుగెడ్డ- తిప్పతీగెగెడ్డ- చేదుపొట్ల- వెలగపండు- యింగువ- గ్రంధితగరం- చెంగల్వకోష్టం- పసుపు- తామరతూండ్లు- జిల్లేడుపువ్వు-గచ్చపప్పు- కొజ్జ్పెర-అడ్డసరం- నేలగుమ్మిడిగెడ్డ- కాకిదొండగెడ్డ- యీదినుసులు వగకు- కాలుపలం, వంతున, వేరేవేరె నూరి ౧ పలం, వంతున, రసము పిడు

చుకొని కలియబోసి, యిందుకు సమం ఆవు నెయ్యిపోసి ఘృత పక్వానవండి- రేపుమాపు, ౧ మండలం సేవించి తే వంధ్యత్వము, మృత వంధ్యత్వము, హరింపజేసి, పు త్రులను కనును. యిది సిద్ధం.

సద్గురువే,— వంధ్యారోగములకు కూష్మాండ ఘృతం చెప్పేది.

శిష్యా,— చెప్పెద వినుము.

పెద్ద గుమ్మిడికాయరసం- ౧ పడి, నెల్లికాయరసం- ౧ పడి, అడ్డసరపాకు రసం- ౧ పడి, చల్లగెడ్డరసం- ౧ పడి, నేలగుమ్మిడి గెడ్డరసం- ౧ పడి, చెరుకు రసం- ౧ పడి, ఆవుపాలు- ౧ పడి, ఆవునెయ్యి- ౧పడి, యివి అన్నియు కలియబోసి, పొయిమీదవుంచి శొంఠి-పిప్పళ్లు మిరియాలు- జాజికాయ- తవాక్షీరి- యిప్పపువ్వులు - నల్లజీలకర- వాయువిళంగం- జటామాంసి - చెంగల్వ కోష్టం- రాతిపువ్వు-శ్రీగంధం- సుగంధపాల- వట్టివేళ్లు సదాప- చిట్టాముట్టివేరు- పేరాముట్టివేరు- నాగమల్లి వేరు- వగైరు- కాలుపలం వంతున, చూర్ణంచేసి, కాగే నేతిలోవేసి, మైనపక్వానదించి పూటకు కాలుపలం వం తున, రేపుమాపు, ౧ మండలం పుచ్చుకొంటే మూత్ర ఘాతం, ప్రమేహం, రొమ్మునొప్పి, రక్తగుల్మం, యో నిశూల, లింగశూల, రజోదోషం- యివియెల్లమానును. గొడ్డురాలు బిడ్డకనును.

సద్గురువే,— కుసుమ రోగాలకు యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రాగులపిండి- యెనుము జున్నులో, తడిపి కుడుము లుకాలిచ్చి, ఆవునెయ్యి, రాపురి చక్కెరను కలుపుకొని ౫ దినాలు తింటే, కుసుమరోగం మానును.



శుద్ధిచేసినకర్పూరశిలాజిత్తు, పంచదార,యీ రెండు న్నుమాడయెత్తు, సిలాజిత్తున్ను,చక్కెరవరహాయెత్తునూరి బియ్యపు కడుగులో కలిపి తాగను, కుసుమరోగములు మానును. నేతిబీరాకురసములో రాపురి-శర్కర- జీలకర చూర్ణంవేసి కలుపుకొని తాగను కుసుమముమానును.

తామరచిగుళ్లు- లొద్దుగచెక్క- యీ రెండునునూరి ఆవువెన్న - పంచదారలో కలిపి యిస్తే కుసుమరోగం మానును.

ఆరె చెక్కరసం - శర్కర - జాజికాయ - నంచి నూనె- ఆవునెయ్యి- యివి అన్నియు వండితింటే- కుసు ములు అన్ని మానిపోవును, మోదుగబంక- శొంఠి- పి ప్పలి - మిరియాలు వగైరు వరహాయెత్తు చూర్ణము చేసి కొని- లేహ్యాభాగముచేసి యిచ్చిన మానును.

సద్గురువే,— గర్భిణిస్త్రీల పదినెలలవరకు కడుపు నొప్పులకు చికిత్స చేయు క్రమమెట్టిది.

శిష్యా— చెప్పెద వినుము.

పచ్చి విష్ణుక్రాంతం-సమూలం- యెనుము పాలతో నూరినముద్ద గొంటుపోక ప్రమాణం కాలు ఆతాకు యెనుము పెరుగులో కలిపి, ఋతుకాలాన రేపుమాపు, ౭ దినములు తాగించేది. గర్భంధరించిన పదినెలల వరు కున్ను, కడుపు నొప్పులు రాదు.

మొదటినెల గర్భం నొప్పికి,— వట్టివేరు- శ్రీగంధం- గ్రంధితగరం- వ గైరు- వరహాయెత్తున, చల్లనీళ్లుబోసి- కాటుకవలె నూరి ఆవుపాలతో కలిపి రెండు పూటలు యిచ్చేది. ౫ దినా లు ఇచ్చాపత్యం మొదటినెల గర్భంనొప్పి మానును.

రెండోనెల గర్భం నొప్పికి,— నల్లకలువగెడ్డ- కురివేరు- యీ రెండును

వగకు- వరహాయెత్తు వంతున, చన్నీళ్లుపోసి, కాటుక వలెనూరి ఆవు పాలలో కలిపి ౩ దినాలు రేపుమాపు, యిచ్చేది, ౨ డో నెల గర్భం నొప్పి మానును.

మూడో నెల గర్భం నొప్పికి,— సుగంధ పాలవేరుపట్ట- శ్రీగంధం- సీమకిచ్చిలిగెడ్డ- యీదినుసులు పూటకు అరవరహాయెత్తు, వంతున, చన్నీళ్లుపోసి, నూరి ఆవుపాలలో కలిపి ౫ దినములు రేపుమాపు, యిస్తె ౩ నెలల గర్భం నొప్పి, మానును.

నాలుగో నెల గర్భం నొప్పికి,—సన్నపల్లేరుకాయలు- కలువగెడ్డ- వోమం- యీదినుసులు పూటకు వరాయెత్తున,చన్నీళ్లుపోసి కాటుకవలెనూరి ఆవుపాలలో కలిపి, ౩దినములు రేపుమాపు పుచ్చుకొంటే నాలుగోనెల గర్భం నొప్పులు మానును.

అయిదో నెల గర్భం నొప్పులకు,— చంగల్వకోష్టం- సన్నపల్లేరుకాయలు- కలువగెడ్డ- తామరతూండ్లు వోమం- యీదినుసులు వరహాయెత్తు వంతున, చన్నీళ్లుపోసి, కాటుకవలె నూరి ఆవు పాలలో కలిపి, రేపుమాపు, ౩ దినములు యిచ్చేది.

ఆరో నెల గర్భం నొప్పులకు,— సారెపప్పు- ద్రాక్షపండు- కలువదుంప- గోగువిత్తులు యీదినుసులు పూటకు అరవరాయెత్తు, వంతున, కలిపి రేపుమాపు, ౨ దినములు యిచ్చేది.

ఏడో నెల గర్భం నొప్పులకు,— వెలగాకు- పలంకాలు, కాచు- అరవరాయెత్తు, పేలప్పిండి- కాలుపలం, శర్కర- కాలుపలం, చల్లనీళ్లుపోసి, కాటుకవలె నూరి ఆవుపాలలో కలిపి, రేపుమాపు, ౫ దినములు పుచ్చుకొనేది.

ఎనిమిదో నెల గర్భం నొప్పులకు,— కొత్తమల్లి విత్తులు- కలువదుంప-



పిప్పళ్లు- తామరపువ్వు- తీటకసివిందవేరు- వగకు అరవరహాయెత్తు, వంతున, నీళ్లుపోసి, కాటుకవలెనూరి ఆవు పాలలో కలిపి, యిరుపూటలు యిచ్చేది.

తొమ్మిదోనెల గర్భం నొప్పులకు,— పిప్పళ్లు- వట్టివేరు- సుగంధపాలవేరు- యీదినుసులు వగకు- వరాయెత్తున, చన్నీళ్లుపోసి కాటుకవలె నూరి ఆవుపాలలో కలిపి, ౨ దినములు రేపుమాపు, యిచ్చేది.

పదో నెల గర్భం నొప్పులకు,— కలువగెడ్డ- పలంకాలు, తేనెలో నూరి ఆవుపాలలో కలిపి, ౩ దినములు రేపుమాపు, యిస్తే మానును. ఇచ్చాపత్యం, గర్భపాతం కానేరదు.

సద్గురువే,— గర్భిణి జ్వరాలకు చికిత్స లెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

సుగంధపాల- విషబుద్ధి- కురివేరు- తుంగగెడ్డలు- శొంఠి- యీదినుసులు వగకు- వరహాయెత్తు, వంతున, నలియగొట్టి- కషాయం కాచి వడియగట్టి- రేపుమాపు పుచ్చుకొంటే, గర్భిణి జ్వరాలు మానును.

మరియొకవిధం. గుమ్మిడివేరు- ౪ పలం, తిప్పతీగె- పలంకాలు, యీరెండు నలియగొట్టి- కషాయం కాచి అరఆళాకుగా, వడిచి, తేనె- శర్కర- గూర్చియిచ్చేది. రేపుమాపు- ౩ దినాలు యిస్తే, గర్భిణి జ్వరాలు మానును. ఇచ్చాపత్యం.

సద్గురువే,— గర్భిణి అతిసారమునకు యేట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అడ్డసరపు వేరుపట్ట- కాలుపలం, తుంగగెడ్డలు- పలంకాలు, మానిపసుపు- పలంకాలు, దేవదారు చెక్క- పలంకాలు, యీదినుసులు నలియగొట్టి కషాయం కాచి

రేపుమాపుయిస్తే, గర్భిణి అతిసారం, జ్వరం మానును.

గర్భిణిస్త్రీ అతిసారమునకు,— మానిపసుపు- అతిమధురం- తుంగగెడ్డలు- గుమ్మిడివేరు- సుగంధపాల వేళ్లు- చిట్టాముట్టివేళ్లు యీదినుసులు పూటకు వరహాయెత్తు, వంతున, నలియగొట్టి- కషాయం కాచి రేపుమాపు, ౫ దినములు యిస్తే, గర్భిణిస్త్రీకి అతిసారం మానును.

గర్భిణి సర్వాతి సారాలకు,— కలినీళ్లు, కాచి తాగితేను సర్వాతిసారాలు మానును. దీపనం కలుగును.

సద్గురువే,— గర్భిణిస్త్రీల శోభలకు కషాయం, బెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అడ్డసరపు యీనెలు- తిప్పతీగె- పిల్లపిచ్చర వేళ్లు చిట్టిపొల్ల వేళ్లు- వగకు- కాలుపలం, వంతున, నలియగొట్టి- కషాయం కాచి రేపుమాపు, ౭ దినములు యిస్తే, గర్భిణి శోభమానును.

గర్భిణి శోభలకు,— గుంటగలిజేరువేరు- అరపలం, అల్లం- ముక్కాలుపలం, యివి నలియగొట్టి- కషాయం కాచి అరఆశాకుగాదించి, సమం ఆవుపాలు- కలిపి, యిచ్చేది. యీప్రకారం రేపుమాపు, ౭ దినములు యిస్తె గర్భిణి శోభలు మానును.

గర్భిణి శూలలకు,— అల్లపు కషాయాన- పాలు- నెయ్యి- బెల్లంవేసి- కలిపి, పిప్పలి- పొడివేసి, తాగను. గర్భిణి శూలలు మానును.

గర్భిణి శ్వాసకాసాలకు,— అతిమధురం- వట్టివేరు- గంటుబారంగి- కటుకరోహిణి- యీదినుసులు వగకు- కాలుపలం, వంతున, నలియగొట్టి- కషాయం కాచి రేపుమాపు, కాలుపలం, బెల్లంవేసి, యిస్తే, గర్భిణి శ్వాసకాసాలు



మానును.

మిరియాలు- ౧ పలం, వేయించి చూర్ణంచేసి, శరకర- రెండున్నర పలం, పాగుకాచి- అందులో చూర్ణం వేసి, ౧ పలం, నెయ్యి- ౨ పలాలు, తేనెలో లేహ్యాపక్వానదించి, గచ్చకాయ- ప్రమాణం రేపుమాపు, పుచ్చుకొంటే గర్భిణి శ్వాసకాసము మానును.

గర్భిణి వాకరకు,— మాదీఫలపు స్వరసం- అరఆశాకు, పిప్పళ్లు- పలం అర, యిందుప్పు- అరపలం, యీదినుసులు స్వరసం చేసి, కలకంబెట్టి- తాగను. గర్భిణి చర్దులున్ను, శ్వాసకాసమున్ను, రొమ్మునొప్పిన్ని, మానును.

గర్భిణి వాకరకు,— బిల్వపండు- చిట్టాముట్టివేరు- వగకు- పలంవంతున, నలియగొట్టి- కషాయం కాచి పాలు- శరకర- కలిపి యిస్తె గర్భిణి- చర్దులు- మానును. లేదా కొత్త వడ్లు- ౧ పలం, నలియగొట్టి- బియ్యపు- కడుగుపోసి, కషాయం కాచి శరకర- కలిపియిస్తే, గర్భిణి చర్ది మానును.

సద్గురువే,— గర్భిణి నీరుకట్టుకు.

శిష్యా,— చెప్పెద వినుము.

చిట్టాముట్టివేరు- కషాయంబెట్టి- యిచ్చేది. పల్లేరు- సమూలం కషాయంబెట్టి- యిస్తే, సకలమూత్ర దోషాలు మానును.

గర్భిణిస్త్రీల కడుపు యీడువుకు,— గరికవేళ్లు- పూటకు ౧ పలం, సన్నగా తరిగి, చట్టిలోవేసి, బిల్వాకు- ౧ పలం, వేసి, 3 ఆశాకులనీళ్లుపోసి, కాచి ఆశాకుగాదించి అందులో తాటికలకండ- అరపలం, ఆవువెన్న- అరపలం, వేసియిస్తే, కడుపు యీడుపున్ను, నీరుకట్టున్ను, వంగరాక వుం

డడమున్ను, కడుపుమంటలున్ను, నీరుకట్టున్ను, మానును.

సద్గురువే,— యోని దుర్గంధమునకు.

శిష్యా,— చెప్పెద వినుము.

కలువకెం జలకం- తామరకెం జలకం- చంగల్వకోష్టం- వీటితైలంతీసి, బిడ్డకన్నదాని గర్భమునకు పూస్తే- దుర్గంధ మణిగిపోవును. మరిన్ని కరకాయ- ఫుల్లఖండము- యీ రెండున్ను, నూరి బిడ్డకన్న స్త్రీయోనికి ధూపంవేస్తే, దుర్గంధ మణిగిపోవును. వేపచెక్క- నీళ్లలో వేసి, కాచి ఆనీళ్లతో బిడ్డకన్నదాని యోనికడిగితే దుర్గంధము మానును.

జాజిపువ్వు- అతిమధురం- పంచపల్వములు- అనగా రావి- అత్తి- మర్రి- జువ్వి- వావిలి- యీడినుసులు వేసి, నూనెలో- వూరవేసి, బిడ్డకన్నదాని యోనికి పూస్తే, యోనిదుర్గంధం- అణగిపోవును.

ఆరుద్రపురుగులు- కాకరవేరు- యీ రెండున్ను నూరి నూనెలో కలిపి, బిడ్డకన్నదాని యోనికిపూస్తే, యోని బిగువు యిచ్చును.

తామరవిత్తులు- పొడిచేసి, పాలతో- తాగితే బిడ్డకన్నదాని చన్నులయందు, పాలుచేపును.

మరిన్ని తామరతూండ్లు- ౭ దినాలు భక్షించితే, చన్నులయందు పాలు వుండును.

జాజివేరు- నూరి చల్లతో తాగితే బిడ్డకన్నదాని కడుపు చిన్నది అవును.

పసుపు- నెయ్యి- నెల్లికాయలు- యీదినుసులు నూరి, తేనెతో- తాగితే కడుపు చిన్నదౌను.



దేహ దుర్గంధమునకు,— దాడింబచెట్టు పప్పు- మామిడిచిగుళ్లు- నల్లకలువ పువ్వులు- శంఖ సున్నం- యీ దినుసులు కలియనూరి- దేహమునకు- నలుగుపెట్టితే- దుర్గంధ మణగిపోవును.

సద్గురువే,— ఋతుశూల పాప నిధానము పాప ప్రాయశ్చిత్తములకు చికిత్సలు యెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

నువ్వులు- వట్టివేరు- వెల్లులిపాయలు, పులిమిరివేరుపట్ట- కూరపసుపు- తెల్లగుగ్గిలం- సదాపవిత్తులు- విషబుద్ధి- దేవదారు- శొంఠి- పిప్పలి- మిరియాలు- యింగువ- వోమం- లవంగాలు- కొడిశపాలవిత్తులు- మానిపసుపు-యీదినుసులు వగకు- ౨ పలాలువంతున చూర్ణంచేసి ౨ పలాలు శంఖద్రావకం పోసి- ౨ ప్రస్థాలు బెల్లం వేసి కలియనెత్తి సుదర్శనరసమున- అనుపానంచేసి పూటకు ౨ వరహాలయెత్తు, రేపుమాపు ౨౦ దినములు పుచ్చుకొంటెను ఋతుశూల మానును.

సద్గురువే,— సమర్తఅయ్యే టందుకు యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మగతాటి చెట్టునందు పుట్టే- మోసునొకటి కాల్చిదగ్ధముతోతగ త్రిదినములు ద్రావగ, మగువకు ఋతువుదయమగును మాన్యులు మెచ్చగ.

ఇంటికి దూరం యెందున కానందుకు,— నీరగ్ని వేంద్రపాకు- నూరిన ముద్ద గొంటుపోకంత, అరచేతి గుంటెడు మంచినూనెలోకలిపి రేపుమాపు, ౩ దినములు పుచ్చుకొంటె ముట్టు అవును.

గ్రహం విడుచుటకు.

విఘ్నేశో.

| | | | |
|---|---|---|---|
| ౧౯ | ౨౬ | ౨ | ౭ |
| ౬ | ౩ | ౨౩ | ౨౨ |
| ౨౫ | ౨౦ | ౮ | ౧ |
| ౪ | ౫ | ౨౧ | ౨౪ |

త్రిపురసుందరి.

సంతానము కలుగుటకు.

విఘ్నేశో.

| | | | |
|---|---|---|---|
| ౨౮ | ౩౫ | ౨ | ౭ |
| ౬ | ౩ | ౩౨ | ౩౧ |
| ౩౪ | ౨౯ | ౮ | ౧ |
| ౪ | ౫ | ౩౦ | ౩౩ |

రాజమాతంగి.

ఈయంత్రం వ్రాసి ఆలు మొగుడు తల క్రిందపెట్టుకొని ౪౦ దినములకు వెనక తాయితలోవేసి మెడలో కట్టుకొంటె మంచిది.

బిచాణ పత్యంలేదు.

సద్గురువే,— స్త్రీలకు గర్భం నిలవకపోవడం మెందువల్ల.

శిష్యా,— చెప్పెద వినుము. ౬- విధములైన వ్యాధులు గలవు. అవి యెట్లాఖె.

స్త్రీలకు పువ్వుతోలగితే- మణినిలవదు, ౨ డోది వాయువుమించితే మణినిలవదు, ౩ వోది మావిమీదకొవ్వు, పొరగప్పితే మణినిలవదు, దుర్మాంసంపెరిగివుంటె మణిలవదు, ౪ గోది గొడ్డు పురుగువుంటే మణినిలవదు, ౫ దోది వుష్ణ మధికమైతే శుక్లం రక్తమైపోవును, ౬ ది గ్రహంసోకితె మణినిలవదు.

సద్గురువే,— వీటికి నిదానం ఎట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

(౧) కమల ముఖమందు- కొవ్వు పొరగప్పి యుండును. (౨) కమలముఖమందు- దుర్మాంసం- పెరిగివుండును. (౩) గొడ్డుపురుగు వుండును. (౪) జలపురుగు వుండును. (౫) వాయువు నిండియుండును. (౬) దుస్వప్నాలు అవును.



సద్గురువే,— రోగములు తెలిసే విధమెట్టిది.

శిష్యా,— దానిలక్షణం చెప్పెద వినుము.

పురుషుడు కూడినవెనుక కమలం నొప్పి యనిచెప్పితే కొవ్వు- పొరగప్పిందని తెలిసేది, ఛాత్తికడుపు- యోని- నొప్పి యనిచెప్పితే వాయువు అనితెలిసేది. రొమ్ములు బరువైన నొప్పిగలిగితే పైత్యవాయువని తెలిసేది, కీళ్లకీళ్లకు నొప్పికలిగితే ఉష్ణవాయువని తెలిసేది, నడుము నొప్పియని చెప్పితే కమల ముఖమందు దుర్మాంసము పెరిగి యుండునని తెలిసేది, కమలం ముకుళించియుంటె తలనొప్పి కలిగి యుండును జలపురుగు గొడ్డుపురుగు యుంటె పిక్కలు తీసును.

సద్గురువే— వీటికి చికిత్స లెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

గొడ్డుపురుగుకు- తెగడవేరు- చూర్ణంచేసిరాత్రికి ఆవుపాలతో పూరవేసి తెల్లవారి యెత్తి నూరి గొంటుపోక ప్రమాణం ఆవుపాలలో కలిపి పుచ్చుకొంటె లెస్సగావిరేచన మవును భేది అధికమయితే నల్లతుమ్మచెక్క కషాయం పెట్టుకొనేది. నేల వుశిరి కెవళ్లు నూరి ఆవుపాలలో కలిపి యిచ్చేది.

గొడ్డు పురుగుకు మరివొక క్రియ,— పాపర వేరు- పాపర కాయలు ౧ శేరు. ఉప్పు ౧ శేరు, యీ రెండున్ను తొట్టి- గోమూత్రములో వుడకబెట్టి బుతువైన ౩ మూడోదినం మొదలుకొని ౧౫ దినములు పూటకు కాలుఅళాకువంతున రేపుమాపు యిస్తె కమలములో వున్న గొడ్డుపురుగుచచ్చును లేకుంటె మలముతో పడిపోవును.

మరిన్ని గొడ్డుపురుగునకు,— అర శేరు, మంచి నూనెలో- కుప్పమణి

ఆకు- నూరినముద్ద నిమ్మకాయంత యీ రెండున్ను వుడక బెట్టి రజస్వలఅయిన ౩ డో దినం మొదలుకొని ౩ దినములు రేపుమాపు, ౬ పూటలు యిస్తె గొడ్డుపురుగు చచ్చి పడిపోవును. ముట్టుకుట్టు మానును.

యోని ముకుళించియుంటె,— పత్తి విత్తులు - పలుకులుచేసి, నీరుకోడి పిచ్చు- యీ రెండున్ను, మర్ధించి దూదినచరిమి- కమల ముఖమందు- లెస్సగా తాల్చి, రజస్సు అయిన ౩ డో నాడు కమలముపైన వత్తివేస్తె, కమలం వికసించును.

వాయువు నిండియుంటె,— ద్రాక్షపండు- నూనెతోనూరి, ౨ వరహాలయెత్తు, దూదినపట్టించి- కమలంపైన కొంచంకొంచం చరిమి కమలములో వత్తివేసేది.

దుర్మాంసం పెరిగియుంటె,— యేనుగగోరు- జిలకర- ఆవు నేతితో నూరి, దూదినపట్టించి- రజస్సు, అయిన నాడు కమల ముఖమందుచరిమి వత్తివేస్తె, దుర్మాంసం కరిగిపోవును.

జలపురుగుకు గొడ్డు పురుగుకు,— సజ్జలు- వరాయెత్తు, కరకాయ- సైంధలవణం- యీ ౩ దినుసులు సమభాగం కూర్చి సారాయితో మర్ధించి దూదిన తడిపి కమలముఖమందు- లెస్సగా పట్టించి వత్తి యోనిలో వేస్తె, పురుగు చచ్చిపోవును.

ఉష్ణ వాయువులకు,— పెన్నేరుగెడ్డ- కానగనూనె- జిలకర- యీదినుసులు సమముగా నూరి యోనికి చరిమి లోపలికి వత్తివేస్తె, వుష్ణవాయువు హరించును.

పైత్య వాయువులకు,— గోరింటవిత్తులు- నూరి, నూనెలోవండి యోనికిచరిమి యోనికి వత్తివేస్తె, రజస్వలయిన మూడోదినం చేయవలసినది.

గొడ్డు పురుగుకు,— కాకరాకు రసం- చారెడు, ముసురు టెంకాయ



తురిమి పిండినపాలు- చారెడు, యీ రెండున్ను, రజస్వలయిన నాలుగో దినం మొదలుకొని మూడు దినములు యిచ్చేది.

పైచెప్పిన ప్రకారం మణి నిలువకుంటె అందులకు చికిత్స,— తెల్లజిలకర- మిరియాలు- ఆనాలు- నూనెలో- నూరి, పువ్వుకు పూసి సంగమముళాయ గర్భం నిలుచును.

అయిదో క్రమం,— సంగమానికి వెనక కీళ్లు పిక్కలు, నొప్పికలిగితే, చౌకారం నూరి పువ్వుకు పట్టించి సంగమం చేయను గర్భం ధరించును.

ఆరో క్రమం,— సంగమాత్యములో యీగుణాలు లేకుంటె భూతలక్షణమని యెఱిగేది.

సద్గురువే,— ఇందులకు చికిత్స చేసేక్రమం యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మామిడాకు, దానిమ్మాకు, చాయపసుపు, కస్తూరి యీదినుసులు ముద్దగానూరి బట్టను క్రిందపఱచి ఆబట్ట మీద స్త్రీనినిలువబెట్టి నూరినమందు ముద్ద ఆపాద మస్తక పర్యంతముపూసి ఆరినతర్వాత శరీరమాద్యంతమున- పట్టించిన మందు అంతా పొడిగా తాలిచి ఆపొడియెత్తుకొని తూరుపు చూచిన యింటికి యెదురుగా ఆపొడిని పూడ్చి పెట్టి అందుమీద స్త్రీని నిలువబెట్టి స్నానం చేసి వొకచుట్టు బట్టను కట్టించి మిగిలిన కోక శరీరం నిండా కప్పుకొని ఆడెయాలున్న అగరున్ను పొగవేసి శరీర మంతా పొగపారనిచ్చి ఆవెనక కస్తూరిన్ని- కుంకుమపువ్వున్ను, నూరి శరీరమంతా పూశి అకడనే సంతాన యంత్రం వ్రాశి ఆలు మొగనికి కూడ కట్టేది. గర్భం నిలుచును నాలుగో స్నానంచేసేనాటికి పత్తిపు

సంతాన యంత్ర చక్రము.

| | | | |
|---|---|---|---|
| ౨౯ | ౩౩ | ౬ | ౦ |
| – | ౩ | ౩౦ | ౩౦ |
| ౨౫ | ౩౦ | ౮ | ౧ |
| ౪ | ౪ | ౩౦ | ౩౫ |

వ్వులవలె పూసె తుత్తిరిఆకు నూరిన ముద్దని వెలగకాయంత, అత్తికొనలు నూరినముద్ద నిమ్మకాయంత, మున౯ ఆకు నూరిన ముద్ద నిమ్మకాయంత, పిడికెడు పచ్చిబియ్యం యివి అన్నియు ముద్దగా నూరి నెయ్యిబోసి, వండి 3 దినాలు పుచ్చుకొంటె గర్భం ధరించును.

— { బ్రంహ్మి ఘృతం జేసి మండలం పుచ్చుకొంటే భూతగ్రహాలు విడిచి సంతానం కలుగును. } —

మరియొకక్రియ,— మొగవస- వెల్లుల్లి- యీ రెండున్ను రెండు పోకలంత నూరి-మడితుమ్మకూర రసం-అరపడి కూడా కలిపి ముట్టు అయిన 3 దినాలుతాగను గొడ్డుపురుగు చచ్చును.

మరియొకక్రియ,— పైడితంగేడు రసం- ౧ అళాకు, ఆవుపాలు- ౧ అళాకు, కూడాకలిపి ముట్టైననాలుగోదినం మొలబొడుగు నీళ్లలో నిలుచుకొని తాగితే గొడ్డుపురుగుచచ్చును.

మరియొకక్రియ,— ఎఱ్ఱఉలునూరి పోకంతముద్ద ఆవువెన్నెలోపొదిగి ముట్టు అయిన ౪ వ దినం స్నానంచేసి మింగితె గొడ్డుపురుగుచచ్చును.

సద్గురువే,— గర్భోత్పత్తికి చికిత్స యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఋతువైననాడు- నాగకేసరాలు చూర్ణం- వరహా యెత్తు, నేతిలో కలిపి, భక్షించి, ఆవుపాలు తాగితే, గర్భోత్పత్తి- అవును. యీప్రకారం 3 మునకలుకు,



అనగా (ప్రతిమునకకు) 3 దినాలు భక్షించేది.

గర్భోత్పత్తికి,— పుత్రజీవిసమూలం- కాలుపలం, నెమలిజుట్టు- ౧ పలం, యీ రెండున్ను, చూర్ణంచేసి, ఒకవర్ణం ఆవుపాలతో 3 దినములు భక్షించితే, గొడ్డుపోతైనా గర్భోత్పత్తి అవును.

డిటో లక్ష్మీభంజివేరు- ౭ మారులు నీళ్లలో ముంచి ఆనీళ్లచేత వండిన అన్నంతింటె గర్భోత్పత్తి అవును.

డిటో గోస్తని- ద్రాక్షపండు- ముణుగు తామర సమూలం- దండోత్పలం- విష్ణుక్రాంత- యివి సమభాగముగ ఆవుపాలుపోసి- నూరి, బహిష్టి అయి- స్నానంచేసిన దినం భక్షించి, పాలు తాగేది. యీప్రకారం 3 దినములు యిస్తే, గర్భం ధరించును.

గర్భశూలకు,— పాలు- పంచదార- యాలకులు- గోపాద ధూళి-రెల్లుక్షారం- యివి అన్ని సమభాగం నూరి, నేతిలో తాగితే, గర్భశూల, రక్తముల హరింప జేసును.

డిటో తామరదుంప- నల్లకలువదుంప- రేగుసుంప- తేనె - సైంధలవణం- వెన్న- యెద్దునాలిక వేరు- యివి అన్నిసమభాగం నూరి భక్షించిన, రక్తం హరించును.

గర్భస్రావముకు,— పావురపుతోకయీకెలు- పుష్యమినక్షత్రము లోకూడిన ఆదివారదినమందు తెచ్చి స్త్రీయొకొ- వెన్నుపూసకు కట్టి పాలుతాగితే. గర్భ స్రావమును హరింపజేసును.

డిటో పంచదార- నల్లకలువదుంప- నల్లతీగె- లొద్దుగపువ్వు శ్రీగంధం- యివి సమభాగం నూరి కడుగులో కలిపి, తాగితే గర్భస్రావము హరించును.

సద్గురు వే,— సుఖ ప్రసవమునకు యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

గురిగింజవేరు- ౨ తునకలుచేసి, ౨ పేటలువేసి, పేడిన చారముచేత స్త్రీ వెన్ను పూసకు కట్టితే, సుఖప్రసవ మవును.

గర్భ స్రావలక్షణం,— నల్ల కోకిలవేరు- నమిలి, గర్భిణి స్త్రీయొక్క- గర్భమునకు- గాలిపారేటట్టు వూదితే, గర్భం స్రవించును.

డిటో నల్లముత్తో పులగం వేరుతో- గంటెన వేరు- రుద్రజడ వేరు- యీ ౩ న్ను, నూరి స్త్రీ గర్భములో- పెట్టితే, గర్భం స్రవించును.

గర్భిణి యోనిశూలకు,— గలిజేరు వేరు- వెంపలి వేరు- దూసరి వేరు- యీ ౩ న్ను, కలయనూరి, బిడ్డనుకనిన స్త్రీయొక్క- భగమున పూస్తె, యోనిశూల మానును.

డిటో పత్తిగింజలరసం- పక్క-వేరురసం- యీ రెండున్ను, మాషమాను తైలములో- కలిపి, బిడ్డను కన్నదాని యోనికిపూస్తె, యోని శూల- హరించి, పురుగులు- హరించును.

డిటో ఆవుపేడ రసం- ఆవు పంచితం- యీ రెండున్ను, పక్కి-చెట్టు- ఆకులో నూరి- నేతిలోకలిపి, బిడ్డ కన్నదాని యోనికి పూస్తె, పురుగులు- హరించి శూలలు మానును.

సద్గురు వే,— బాలగ్రహ దోషములకు చికిత్సలు, అందుకు బలియిచ్చే క్రమం బెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మొదటి దినం, మొదటి నెల, మొదటి యేడు, శిశువునకు,—

నందన అనే దేవతసోకును. దానిలక్షణంజ్వరంవచ్చు



ను, వాంతి చేసును, కడుపుపారును, కాకస్వరాన యేడ్చును. చన్నుతాగదు,

యిందుకు బలి, కాలవ ఆవల యీవల మన్ను దెచ్చి, ఆడదేవతను చేసి, తెల్లని వస్త్రంకట్టి, వంటకం, పెరుగు, బెల్లం, వుండ్రాళ్లు ౧౦, కుడుములు ౫, కూరలు ఉప్పులేక ౫, రెండు వగల పండ్లు, దీపాలు ౩, గంధం- అక్షతలు- నారికేళం- పువ్వులు- తాంబూలం- దూపదీపం సహా- కొత్తపెంకులో బెట్టి- సంధ్యకాలాన- ౫ రాత్రులు చేసేది ఇందుకు మంత్రం ( ఓం న్నమో రావణాయ నందన దేవతబలి గ్రహాతు బాలకు మంచి మంచి స్వాహా, ) అని ముమ్మారు దిగదుడిచి తూర్పు దిక్కు-న బలియిచ్చేది.

౨ వ దినం, ౨ వ నెల, ౨ వ యేడు, శిశువునకు,—

సునందన అనే దేవతసోకును. ఇందుకు లక్షణం జ్వరం వచ్చును, కడుపుపారును, కన్నులు తెరవదు, వాంతులు అవును, కాళ్లు చేతులు ఆడించును, చన్నుతాగదు, బల్లివలెయేడ్చును బడుగౌను,

యిందుకుబలి కాలవ ఆవల యీవల మన్నుదెచ్చి, ఆడదేవతను చేసి, పసుపు వస్త్రం కట్టి, వంటకం, పెరుగు, బెల్లం, నువ్వులవుంటలు ౨, తాళికెలు ౨, నువ్వులు వేసిన కూరలు ౨, దీపాలు ౨, వర్ణగంధం- వాసన కలిగిన పువ్వులు- అక్షంతలు- తాంబూలం- దూపదీపం సహా- కొత్త పెంకులో పెట్టి- సంధ్యాకాలాన- ౫ రాత్రులు చేసేది ఇందుకు మంత్రం ( ఓం న్నమోరావణాయ సునందన దేవత బలిగ్రహాతు బాలకు మంచి మంచి స్వాహా, ) అని ముమ్మారు దిగదుడిచి అగ్నిమూల ౫

రాత్రులు బలియిచ్చేది.

౩ వ దినం, ౩ వ నెల, ౩ వ యేడు, శిశువునకు,—

పూతనఅనే దేవతసోకును. ఇందుకు లక్షణం జ్వరం వచ్చును, మెడ ఆడించును, కుతిక యెండును, కడుపుపారును, చన్నుతాగదు, తుమ్మును, వెంట్రుకలు నెట్టుకొని యుండును, బలహీనముగా యుండును,

ఇందుకుబలి కాలవ ఆవల యీవల మన్ను దెచ్చి, ఆడ దేవతనుచేసి, వన్నెవస్త్రంకట్టి, వంటకం, పెరుగు, బెల్లం, వేయించిన అలసందులు, వేయించిన పువ్వులు, గంధం- అక్షంతలు- తాంబూలం- ధూపదీపం- సహా- కొత్తపెంకులోబెట్టి- సంధ్యాకాలాన- ( ఓం నమోరావణాయ పూతన అనేదేవత బలిగ్రహాతు బాలకు మంచి మంచి స్వాహా, ) అని ముమ్మారు దిగదుడిచి ఉత్తరాన ౫ రాత్రులు బలియిచ్చేది.

౪ వ దినం, ౪ వ నెల, ౪ వ యేడు, శిశువునకు,—

ముఖండలి అనే దేవతసోకును. దానిలక్షణం జ్వరం వచ్చును, కన్నులు మూస్తు తెరుస్తు వుండును, తల నొచ్చును, శరీరం నొచ్చును, వాంతి చేసును, చన్నుతాగదు, చేతులు ముష్టిచేసును, కడుపు పారును,

యిందుకుబలి, కాలవ ఆవల యీవల మన్నుదెచ్చి, ఆడదేవతనుజేసి, నల్లనివస్త్రంగట్టి, వంటకం, పెరుగు, బెల్లం, నువ్వులుంటలు ౧౩, దీపాలు ౨, పటాలు ౪, అక్షంతలు, పువ్వులు, గంధం- తాళికెలు ౨, తాంబూలం- ధూపదీపం సహా- జిల్లేడాకు- కొత్తపెంకులోబెట్టి- సంధ్యాకాలాన- ( ఓం నమోరావణాయ ముఖండలి దేవత బలి గ్రహాతు బాలకు మంచి మంచి స్వాహా, )



అని ముమ్మారు దిగదుడిచి వాయుమూల ౨ రాత్రులు బలి యిచ్చేది.

౫ వ దినం, ౫ వ నెల, ౫ వ యేడు, శిశువునకు,—

నిరాళి అనేదేవత సోకును. దానిలక్షణం జ్వరం వచ్చును, కన్నులు మూసుకొని వుండును, మెడ విరుచుకొనును, దవడలు కరుచును, చన్నుతాగదు, వాంతిజేసును, వొళ్లు చిక్కును,

యిందుకు బలి కాలవ ఆవల యీవల మన్నుదెచ్చి, ఆడ దేవతను చేసి, వర్ణ వస్త్రం గట్టి - వంటకం - పెరుగు- బెల్లం- నువ్వులపిండి వేసిన వడలు - కూరలు ౩, నువ్వులువేసినకజ్జాయం ౧, దీపాలు౨, పటాలు౪, మల్లెపువ్వులు - గంధం- అక్షంతలు- తాంబూలం- ధూపదీపం- సహితం- కొత్తపెంకులోబెట్టి- సంధ్యకాలాన ( ఓం నమోరావణాయ నిరాళి దేవత బలి గ్రహాతు బాలకు మంచిమంచి స్వాహా, ) అని ముమ్మారుదిగదుడిచి యీశాన్య దిక్కున ౩ దినములు బలియిచ్చేది.

౬ వ దినం, ౬ వ నెల, ౬ వ యేడు, శిశువునకు,—

సంటిన దేవతసోకును. ఇందుకు లక్షణం జ్వరం వచ్చును, కన్నులు తెరవదు, కడుపుపారును, వాంతి జేసును, దగ్గు,వుబ్బసమయి వుండును, చన్నుతాగదు, వొళ్లు చిక్కును,

యిందుకుబలి కాలవ ఆవల యీవల మన్నుదెచ్చి, ఆడ దేవతను చేసి, నల్లని వస్త్రం గట్టి, వంటకం , పెరుగు, బెల్లం, నువ్వులు వేసిన వడలు ౪, కూరలు ౨, దీపాలు ౨, పటాలు ౪, వాసన కలిగిన పువ్వులు, గంధం- అక్షంతలు- తాంబూలం- ధూపదీపం- సహా-

కొత్త పెంకులోబెట్టి-సంధ్యాకాలాన ( ఓంన్నమోరావణాయ సంటినదేవత బలిగ్రహాతు బాలకు మంచి మంచి స్వాహా, ) అని ముమ్మారు దిగదుడిచి ౫ రాత్రులు నైరుతిమూల బలియిచ్చేది.

౭ వ దినం, ౭ వ నెల, ౭ వ యేడు, శిశువునకు,—

ఝుంకాళి అనే దేవతసోకును. దానిలక్షణం జ్వరం వచ్చును, వాంతి జేసును, చన్ను తాగదు, లోజ్వరం వుండును, వొళ్లువిరుచును, యేడ్చును,

యిందుకు బలి కాలవ ఆవల యీవల మన్ను దెచ్చి, ఆడ దేవతను జేసి, యఱ్ఱని వస్త్రం గట్టి, వంటకం, పెరుగు, బెల్లం, దీపాలు ౩, అరటి పండ్లు ౩, టెంకాయ ౧, పువ్వులు- అక్షంతలు- గంధం- తాంబూలం- దూపదీపం సహా- కొత్త పెంకులో బెట్టి - సంధ్యాకాలాన ( ఓం న్నమో రావణాయ ఝుంకాళి దేవత బలి గ్రహాతు బాలకు మంచి మంచి స్వాహా, ) అని ముమ్మారు దిగదుడిచి యింటికి వుత్తరం ౩ రాత్రులు బలియిచ్చేది.

౮ వ దినం, ౮ వ నెల, ౮ వ యేడు, శిశువునకు,—

డ్వాంచ అంబిక అనే దేవతసోకును. దానిలక్షణం జ్వరం వచ్చును, కన్నులు తెరవదు, వొళ్లు విరుచుకొనును, చేతులుముష్టి జేసును, మెడకుంగును, కడుపుపారును,

యిందుకుబలి కాలవ ఆవల యీవల మన్ను దెచ్చి, ఆడదేవతను చేసి, తెల్లని వస్త్రం గట్టి, వంటకం, పెరుగు, బెల్లం, వుండ్రాళ్లు ౬, నూనెబూరెలు ౭, దీపాలు ౬, పటాలు ౪, తెల్లనిపువ్వులు, గంధం- అక్షంతలు- తాంబూలం- దూపదీపం. సహా- కొత్తపెంకులోపెట్టి



సంధ్యాకాలాన- ( ఓం న్నమోరావణాయ డ్వాంచ అంబిక- అనేదేవత బలిగ్రహాతు బాలకు మంచి మంచి స్వాహా, ) అని ముమ్మారు దిగదుడిచి అగ్నిమూలలో ౯ రాత్రులు బలియిచ్చేది.

౯ వ దినం, ౯ వ నెల, ౯ వ యేడు, శిశువునకు, —

అతికాయి అనేదేవత సోకును. దానిలక్షణం జ్వరం వచ్చును, కడుపు పారును, వాంతి జేసును, బడగౌను,

యిందుకుబలి కాలవ ఆవల యీవల మన్ను దెచ్చి, ఆడదేవతను జేసి, పచ్చవస్త్రంగట్టి, వంటకం, పెరుగు, బెల్లం, నువ్వులు వేసిన- తాళికెలు ౪, వులవలు వేసిన- కజ్జాయం ౪, పటాలు ౪, వాసన కలిగిన పువ్వులు, గంధం- అక్షంతలు- తాంబూలం- దూపదీపం- సహా- కొత్తపెంకులో బెట్టి- సంధ్యాకాలాన- ( ఓం న్నమో రావణాయ అతికాయి అనేదేవత బలిగ్రహాతు బాలకు మంచి మంచి స్వాహా, ) అనిముమ్మారు దిగదుడిచి పడమర దిక్కున ౭ రాత్రులు బలియిచ్చేది.

౧౦ వ దినం, ౧౦ వ నెల, ౧౦ వ యేడు, శిశువునకు,—

రేవతి అనేదేవత సోకును. దానిలక్షణం జ్వరం వచ్చును, సారెసారెకు యేడ్చును, కడుపు పారును, క్లేశపడును, మెడకుంగును,

యిందుకుబలి కాలవ ఆవల యీవల మన్ను దెచ్చి, ఆడదేవతను చేసి, కొత్తవస్త్రంగట్టి, వంటకం, పెరుగు, బెల్లం, నువ్వులు వేసిన, తాళికెలు ౧౦, అరిశెలు ౧౦, వడలు ౧౦, నూనెబూరెలు ౧౦, దీపాలు ౪, పటాలు ౪, వాసన కలిగిన పువ్వులు, అక్షంతలు, గంధం- తాంబూలం- దూపదీపం సహా- కొత్తపెంకులో

బెట్టి- సంధ్యకాలాన- ( ఓం న్నమోరావణాయ రేవతి అనేదేవత బలిగ్రహతుబాలకు మంచి మంచి స్వాహా, ) అని ముమ్మారు దిగదుడిచి ౩ రాత్రులు బలియిచ్చేది.

౧౧ వ దినం, ౧౧ వ నెల, ౧౧ వ యేడు, శిశువునకు,—

పిసాళి అనేదేవత సోకును. దానిలక్షణం జ్వరం వచ్చును, మెడ విరుచుకొనును, కకుర్తును, పారును, చన్ను తాగదు, మతిభ్రమించును,

యిందుకుబలి కాలవ ఆవల యీవల మన్నుదెచ్చి, ఆడదేవతను చేసి, తెల్లని వస్త్రంగట్టి, వంటకం, పెరుగు, బెల్లం, నువ్వులు వుంటలు ౩, సలిపిండి, దీపాలు ౨, పటాలు ౨, కూరలు ౨, వాసన కలిగిన పువ్వులు, గంధం- ఆక్షంతలు- తాంబూలం- దూపదీపం సహా- కొత్త పెంకులోబెట్టి- సంధ్యాకాలాన- ( ఓం న్నమోరావణాయ పిసాళి అనేదేవత బలిగ్రహతు బాలకు మంచి మంచి స్వాహా, ) అని ముమ్మారు దిగదుడిచి వరుణమూల బలియిచ్చేది.

౧౨ వ దినం, ౧౨ వ నెల, ౧౨ వ యేడు, శిశువునకు,—

కదలంబి అనేదేవత సోకును. దానిలక్షణం జ్వరం వచ్చును, చన్నుతాగదు, నిద్రపట్టదు, చేతులు ఆడించును, శరీరం బిగుసుకొని వుండును, దుస్వప్నమవును, భ్రమయును, మూర్ఛనొందును, తల- రొమ్ము బరువైయుండును,

యిందుకుబలి కాలవ ఆవల యీవల మన్నుదెచ్చి, ఆడబొమ్మనుచేసి, నీలి వస్త్రంగట్టి, వంటకం, పెరుగు, బెల్లం నువ్వులువుంటలు ౧౫, కుడుములు ౨౦, దీపాలు ౪, నారికేళం ౧, కూరలు ౫, గంధం- అక్షంతలు-



తాంబూలం- దూపదీపం సహా- కొత్త పెంకులోబెట్టి- సంధ్యాకాలాన- ( ఓం న్నమోరావణాయ కదలంబి అనేదేవత బలిగ్రహతుబాలకు మంచి మంచి స్వాహా, ) అని ముమ్మారు దిగదుడిచి ౫ రాత్రులు యీశాన్యాన బలియిచ్చేది.

యీ ౧౨- సంవత్సరాల బాలగ్రహాలకు ఆడశిశువులైతేను, బ్రహ్మఘృతం చేసి, యివ్వవలెను.

సద్గురువే,— బాల జ్వరాలకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రాజినబియ్యము- వెంపలిచిగురు యీరెంటిని నూరి చనుపాలలో కలిపి యిచ్చిన యెడల రాత్రికే జ్వరము నిలుచును.

డిటో వెల్లుల్లి- కానుగగింజలు- చనుపాలతో నూరి బోసిన యెల్ల జ్వరములు మానును.

సద్గురువే,— బాల జ్వరాలకు దూపంబెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

తగశిపసుపు- వస- చనుపాలలోనూరి ముద్దను నిప్పులపైగవేసి- ధూపమిచ్చిన జ్వరములు మానును.

డిటో వేపాకు- కోష్టం- లేక ఆవుపాలు-వస- కురునావిలి- యివి నూరి ధూపము వేసిన తక్షణమునజ్వరముపోవును.

సద్గురువే,— బాల జ్వరకాసలకు యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ద్రాక్షకాయ చనుపాలతోనూరి- చనుపాలలోకలిపి పోసినయెడల- ఉబ్బసము- జ్వరము-శ్వాసకాసలు విడుచును- తేజస్సు- పుష్టి-కలుగును.

సద్గురువే,— పసిబిడ్డల కూనలకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మంచినూనెలో- సన్నకుంకం- వరాయెత్తు, గుడ్డలో మూటగట్టి- మంచి నూనెలో- అద్దిపిడిచి- బిడ్డనికాళ్ల మీద వేసుకొని యీ నూనె- కండ్లకు విడిచి, యిట్లా మూడు మారులు, కండ్లకు విడిచితే, అన్ని కూనలు మానును.

సద్గురువే,— చవల శిశువులకుయెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

సుగంధపాల వేరు పట్ట- కాలుపలం, జాజికాయ వరాయెత్తు, జాపత్రి- వరాయెత్తు, తెల్లజిలకర- పలం కాలు, వసబొగ్గు- పలంకాలు, నల్లజిలకర- పలంకాలు, యాలకులు- పలంకాలు, యీదినుసులు చూర్ణంచేసి- చూర్ణమునకు సమం- తెల్లశర్కర- గూర్చి, ౫ పలాలు- ఆవునేతితో వండి- పూటకువరహాయెత్తు, వంతున, రేపు మాపు శిశువులకు యిస్తె చవల పక్షిదోషం- బాలగ్రహదోషం- ముట్టుదోషం- కక్కు- వాయువు జ్వరం, కక్కు-పారేది మానును.

సద్గురువే,— చిక్కిన బిడ్డలకు యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

తెల్ల వెలికి వేరు పట్ట- ౨ పలాలు, మంచినూనె - ౪ పలాలు, యీ ౨న్ను, యిగరకాచి దించుకొని పూటకు కాలుపలం, వంతున, ౨౦ దినములు లోనికియిచ్చి వొడలిపైన పూస్తె, చిక్కిన బిడ్డలు బలిసి యుందురు.

డిటో చీకరేణి ఆకురసం- ౧ అశాకు, మంచినూనె ౧ అశాకు, యీ రెండున్ను కలియబోసి కాచి పక్వానదించి నేలపెట్టక వుట్టిమీద వుంచుకొని పూటకు కాలుపలం వంతున, ౧ మండలంపోస్తె చిక్కినబిడ్డలు బలియుదురు ఇచ్చాపత్యం.



సద్గురువే,— ఉలికిపడే బిడ్డలకుదూపం యెట్లు.

శిష్యా,— చెప్పెదవినుము.

వస- వెల్లుల్లిపాయలు- మష్టిబొగ్గు- మొగబీరాకు- యివి అన్ని నిప్పులమీద వేసి పొగబట్టితే పలుమారు ఉలికిపడేది మానును. గుంట గలిజేరువేరు- వుత్తరేణువేరు- నూరి తలకంటితే పలుమారు వులికిపడేది మానును.

సద్గురువే,— పసిబిడ్డలు కక్కు- పారేటందుకు యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వెప్పాలవిత్తులు వేరు- లవంగపట్ట- అతిమధురం- వగకు- వరాయెత్తు, వంతున, కషాయం కాచి యిస్తేను, కక్కు-పారేది నిలుచును. జిలకర- కరక్కాయపువ్వు- అతివస- పిప్పళ్లు- యీదినుసులు వరాయెత్తు, వంతున, వెచ్చచేసి- చూర్ణించి, తేనెతో కలిపి, యిస్తె, కక్కు-పారేది మానును.

సద్గురువే,— పసిబిడ్డలకు కడుపు పారేటందుకు యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శొంఠిపై బరుడు చివ్వి, నిమ్మపులుసున నూరి దోసకాయలో పెట్టి పుటంవేసి పెరుగులో కలిపియిస్తె, కడుపు పారేది నిలుచును. రెడ్డివారి నానబియ్యపు ఆకు నూరి, పెరుగులో యిచ్చేది.

సద్గురువే,— పశిబిడ్డల మోవితొలగి నందుకు యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పెద్దమానిచెక్క- వరాయెత్తు, ఆవుపాలుపోసి

నూరి వడియగట్టి కడుపుకు పోస్తె, మోవితొలగిన దిన్ని వుదరమున్ను మానును.

సద్గురువే,— పసిబిడ్డలకు కడుపు వుబ్బసం కక్కు-పారేటందుకువెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మద్దిచెక్క- అత్తిచెక్క- నల్లవుప్పిచెక్క- తెల్లవుప్పిచెక్క- బలచవేరుచెక్క- కొండిశెచెక్క- గూడపాలవేరు- గారచెక్క- జిలకర- మిరియాలు- వెల్లి- యివి అన్ని వగకు- అరవరావెత్తు, వంతున, నీళ్లుపోసి నూరి వడియగట్టిన- రసం- రేపుమాపు, కడుపుకు పోస్తె, జ్వరం కడుపు వుబ్బసం- వాకర- కడుపు పారేదిన్ని, మానును.

సద్గురువే,— ౧౨ విధముల చెవ్వలకు ఆముదంచేసే క్రమం యెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

వాయువిళంగం- చిత్రమూలం- వొలిచిన వెల్లులిపాయలు- వస బొగ్గు- వోమం- దురదబచ్చలిగడ్డ- వగకు- ౧ పలంవంతున, నలియగొట్టి విశింగిఆకురసం- ౧ పడి, ఆముదం- ౧ పడి, యివిఅన్నిన్ని- కలియబోసి కాచి మయినపక్వానదించి వడియగట్టి శిశువులక్కు పోస్తె ౧౨ విధాల చెవ్వలు మానును. పత్యంతల్లికి పులుసువర్జితం.

నల్లచెవ్వలకు ఆముదం,— నల్ల వావిలిరసం- ఆకుజముడు రసం- బాడిశపాకు రసం- కాడజెముడు రసం- వగకు- అరఆళాకు, ఆముదం అరపడి, యివి అన్ని కలియబోసి, పోయిమీదవుంచి వామం- నల్లజిలకర- తెల్లపాయలు- నల్లవుప్పిపట్ట- వేపట్ట- నులివడ- వగకు- అరపలం, నలియగొట్టి కాగే నూనెలోవేసి పక్వాన కాచిదించి పూటకు కాలుపలం, వంతున, బిడ్డలకు పోసిన ౧౨ విధాల చెవ్వలు మానును.



బిడ్డలకు కరిచెవ్వలకు ౬ విధాల ఆముదము,— శెలదినారాయణ పాకురసం- చీకుమ ఆకురసం- బుడ్డకాకరాకురసం- వాతనారాయణాకురసం- బాడిశపు ఆకురసం- వడిచిన ఆముదం వగకు- అరపడి వంతున, కలియబోసి పోయిమీదవుంచి నులివడకాయ, పోడపత్రి- గంటుబారంగి- చిత్రమూలం- గారవేరు- ఆకుచిత్రివేరు- జాజివేరు- వేపపట్ట- బిల్వవేరుపట్ట- కానుగవేరుపట్ట- కరకాయ- తాండ్రికాయ- మాశికాయ- జాజికాయ- కటుకరోహిణి- వాయువిళంగం- ఈశ్వరివేరు- వోమం- నల్లజిలకర- సదాపాకు- యాలకులు- వగకు- కాలుపలం, వంతున, నలియగొట్టి కాగేచమురులో వేసి కాచిపక్వానదించి వడియగట్టి- పూటకుచిన్న బిడ్డలకు వరహావెత్తు, పెద్ద బిడ్డలకు కాలుపలం, వంతున, యిచ్చేది ౬ విధాలశెవ్వలు మానును.

సద్గురువే,— కరప్పాణికి ఆముదము యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పరంగిచెక్క-చూర్ణం- ౧ పలం, ౫ పలాలు వండిన ఆముదములో వేశి కాచి వడియగట్టికొని అందులో శుద్ధి చేసినరసకర్పూరం-అరవరావెత్తు, లవంగాలు-పరకవరావెత్తు, యివి అన్ని కల్వములో వుంచి చూర్ణంచేసి వడియ గట్టిన ఆముదములో కలిపి వుంచుకొని పూటకు బిడ్డలకొద్ది చూచి కాలుపలం, యిస్తెను, యీ ఆరువిధముల చెవ్వలు కరప్పాణి మానును.

కరప్పాణి కురుపులుకు,— శిలారసు- కాలుపలం, సంపంగినూనె- ౧ పలం, కలిపి పైకురుపులకుపూస్తె కురుపులుమానును.

ఎండుమోదుగాకు కాల్చినబూడిదె-కాలుపలం, సు

రుళుచెక్క-చూర్ణం- కాలుపలం, యాలకులు-కాలుపలం, కరప్పాంపుఁడు కాలిచిన బూడిదె కాలుపలం, ఆకాశతామర కాల్చిన బూడిదె కాలుపలం; చిన్నయేటిపుచ్చకాయవేళ్లు కాలిచినవి కాలుపలం, గాడిదెగడప ఆకుసమూలం కాలిచిన బూడిదె ౧ పలం, పొట్టికాకర వేళ్లు మాడిచినబూడిదె- కాలుపలం, వెంపలివేళ్లు- మాడిచినబూడిదె- కాలుపలం, కపిలి పిండి ముదారుసింగు- నీరుపివిత్తులు- యీదినుసులు చూర్ణంవేసి, మంచినూనెలో వేసిరంగరించి, కురుపులకు పట్టిస్తేను, కరప్పాణి చెవ్వకురుపులు- మానును. పులుసుకారాదు.

కరప్పాణికి వల్లారిఘృతం,— వల్లారాకురసం- ౨ ఆళాకు, మేకపాలు ౧ ఆళాకు, ఆవునెయ్యి- ౧ ఆళాకు, యీమూడున్ను, కలియబోసి పొయిమీద వుంచి అందులో వుంచెడు దినుసులు నులివడ- జాజికాయ- కారుబోగ పిత్తులు- యాలకులు- గ్రంధితగరం- పొడపత్రి-గారవేరుపట్ట- చారంగి, చిట్టినేరు- చిత్రమూలం- కటుకరోహిణి- వాయువిళంగం- మాచికాయ- కరకాయ- తాండ్రికాయ- వుసిరికాయ- యీశ్వరివేరు- వామం- నల్లజిలకర- సదాపాకు కూరపసుపు- యీదినుసులు వగకు- అరవరాయెత్తు, వంతున, చూర్ణంచేసి కాగే నేతిలోవేసి, మైనపక్వానదించి పూటకు కాలుపలం, వంతున, రేపుమాపు, అరమండలం- యిస్తేను, కరప్పాణి- లోజ్వరం- బాలవాయువులు- కికుర-వాయువులు- గణమాందం- గుండె అక్షరాలు- బాలగ్రహాలు- మానును. శరీరం పుష్టియిచ్చును.

మండ కరప్పాణులకు తైలం,— వస- ౬ కాసుల యెత్తు, మిరియాలు- ౨ కాసులయెత్తు, సపెడా- ౨-కాసులయెత్తు, నులివడ



కాయ- ౨ కాసులయెత్తు, తెల్లవుప్పివేరుపట్ట- ౯ కాసులయెత్తు, సాంబ్రాణి- ౨ కాసులయెత్తు, కొడిశచెక్క- ౯ కాసులయెత్తు, యీదినుసులు చూర్ణంచేసి, ౮ పలాలు- మంచినూనెలో వేసి కాచి వడియగట్టి- యీతైలం తలకు అంటేది, మండ కరప్పాణులకు పైకన్ని పూసేది ఇచ్ఛాపత్యం.

సద్గురువే,— పసిబిడ్డలకు మాంద మాత్రలు చేయు విధము యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

యీశ్వరివేరు- పొడపత్రి- తాండ్రికాయ- మాశికాయ- వుత్తరేణి పిత్తులు- జుట్టుపవేరుపట్ట- జిలకర- నల్లజిలకర- తాబేటిచిప్ప కాలిచినభస్మం- కూరపసుపు - చిత్రమూలం- వగకు- కాలుపలం, కుంకుమపువ్వు- కాలువరాయెత్తు, గోరోజనం- పరక వరాయెత్తు, యీదినుసులు కల్వములోవుంచి, తుళశాకురసం- కర్పూరవల్లి ఆకురసం విడిచి రెండు ఝాములు మర్దించి, పెసలగింజల- ప్రమాణం మాత్రలుచేసి- ౧ మాత్ర అనుపానమున యిస్తే, సకల మాంద్యములును మానును.

సద్గురువే,— పశిబిడ్డల మాంద కషాయం యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

యీశ్వరి- విషబుద్ధి- మిరియాలు- వస- కాడిఅన్నం- ఆవాలు- గుంటగలగర - ములువెంపలి - యీదినుసులు భస్మంచేసి, అందులో వోమం- నల్లజిలకర- లవంగాలు చిట్లించి, లవంగపట్ట - వాయువిళంగం - పర్పాటకం - సంపంగిమొగ్గలు- శొంఠి- యీదినుసులు నలియ గొట్టివేసి కషాయం కాచి అరపాలెడు, కషాయముతో పైచెప్పిన మాంద్యమాత్రను ౧ టి చాది రేపుమాపు, ౩ దిన

ములు యిస్తే- బిడ్డలమాంద్య జ్వరాలు- అల్లుసూంద్యం- భేదులు- మొదలైనవి మానును. పులుసువర్జితం.

సద్గురువే,— బాలగ్రహ దూపం బెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నాగపాము- కుసుము- నెయ్యి- కోష్టు- ఆవాలు - వస- ఆవుకొమ్ము- ఆవుగోడిశ- తెగడ- పత్తిగింజలు-దేవదారు- భుజుపత్రి- కూరపసుపు- వేపాకు- యీదినుసులు- ముమ్మారు దిగదుడిచి దూపంవేస్తే బాలగ్రహ బాధలు మానును.

సద్గురువే,— మసూరికెలు ౧౧ విధములెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

౧ పనెమగిరిఅమ్మ, ౨ పాలమ్మ, ౩ వరగుదులమ్మ, ౪ ఉలవలమ్మ, ౫ కల్లుదరమ్మ, ౬ ఆవాలమ్మ, ౭ మెంతులమ్మ, ౮ మిరియాలమ్మ, ౯ ఉప్పమ్మ, ౧౦ పైరమ్మ, ౧౧ కరింబిసెచమ్మ.

సద్గురువే,— వీటి గుణములు చెప్పవలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

౧ పనెమగిరమ్మగుణం,— మితజ్వరంవచ్చును- శరీరం పోట్లుగలుగును- కండ్లుమెరుపుయిచ్చును- తుండుతుండుగా వాపుయిచ్చును- నెత్తురు కనిపించును. వాంతిజేసును- జన్నిపుట్టును- ౩ వ దినం శిరస్సునముత్యంలేచును- ౧౧ వ దినం ౧౫ వ దినం దిగిపోవును ౧౨ వ దినం స్నానం చేయించేది.

౨ పాలమ్మగుణం,— జ్వరం వచ్చిన- ౩ వ దినం శిరస్సున ముత్యం లేచును. శరీరంనొచ్చును. ౨ వ దినం నీరుకట్టును. ౯ వ దినం దిగిపోవును. ౧౧ వ దినం స్నానం చేయించేది.

౩ వరగుదులమ్మగుణం,— జ్వరం గంభీరముగావచ్చును- ౩వ దినం శిరస్సున ముత్యంలేచును. నోటనెత్తురుపడును ౨ వ దినం నీరుకట్టును ౧౧ వ దినం దిగిపోవును తరువాత నీరుదారలో నెత్తురుపడును- ౧౩ వ దినం స్నానంచేయించేది.



౪ ఉలవలమ్మ గుణం,—జ్వరంవచ్చి పిచ్చిచేసును- జన్నిపుట్టును- శరీరం నొచ్చును- ౩ వ దినం శిరస్సున ముత్యం లేసును- ౫ వ దినం నీరుకట్టును యీ ప్రకారం కలిగితె- ౧౩ వ దినం దిగి పోవును తోడుతో స్నానం చేయించేది.

౫ కల్వుదరమ్మగుణం,—జ్వరం గంభీరముగావచ్చును- వాంతిన్ని భేదిన్ని అవును- ౩ వ దినం శిరస్సున ముత్యం లేచును- వుప్పి పండ్లవలెఅవును- ౨వ దినం నీరుకట్టును- ౧౦వ దినందిగిపోవును- ౧౫ వ దినం స్నానం చేయించేది.

౬ ఆవాలమ్మ గుణం,—జ్వరంవచ్చిన ౩ వ దినం ఆవగింజలవలె ముత్యం లేసును- శరీరం వాపుయిచ్చును- గొంతుకట్టును- బేది అవును- ౯ వ దినం దిగిపోవును స్నానం చేయించేది.

౭ మెంతులమ్మగుణం,— జ్వరము గంభీరముగవచ్చును, కండ్లు మూసుకొనును, ౫ వ దినం దిగును, లేక మరణ మవును.

౮ మిరియాలమ్మ గుణం,— మితజ్వరం కాచును, శరీరంపోట్లుకలుగును వీపువంగదు శరీరం వాపుయిచ్చును మూర్ఛ వచ్చును, ౭ వ దినం చంపివేసును.

౯ ఉప్పుదఅమ్మ గుణం,—జ్వరంవచ్చిన ౩ వ దినం శిరస్సున ముత్యం లేసును- శరీరం వుప్పులు పూసినట్టు వుండును- ౫ వ దినం నీరుకట్టును- ౭ వ దినం దిగి పోవును- ౧౧ వ దినం స్నానం చేయించేది.

౧౦ పైరమ్మగుణం,— జ్వరంవచ్చి భ్రమపెట్టును ౩ వ దినం శిరస్సున ముత్యం లేచును ౭ వ దినం నీరుకట్టును ౯ వ దినం దిగి పోవును ౧౫ వ దినం స్నానం చేయించేది శరీరం ఒరు

వు యిచ్చును అప్పుడు ఆవుమజ్జిగె అన్నం పెట్టేది యీ ౧౧ విధాలపేళ్లున్ను వాటిగుణాలు చెప్పినాను యిదిగాక విచ్చిరిప్పుఅమ్మ! అనిన్ని నీరుకుళిగె అనిన్ని తవళైఅమ్మ అనిన్ని వీటిగుణాలు చెప్పడానకు భగవంతుని ధ్యానం చెప్పి చెప్పడానికె శక్తిలేదు, అయితే విచ్చిరిప్పు అమ్మ గుణం.

౧౧ కరింబనిచ్చెమ్మగుణం,—జ్వరంవచ్చిన ౪ వ దినం శిరస్సునముత్యం లేచును- చేతులు పట్టరాని పోట్లుకలుగును- నలువుపారును లోనికి దించుకొనును. భేది అధికమై మూర్ఛ వచ్చును, మలజలం కట్టితే ౧౩ వ దినం దిగిపోవును.

సద్గురువే,— ఈకరింబినిచ్చె అమ్మగుణం (అసాధ్యంఅందురే.)

శిష్యా,— చెప్పెద వినుము.

అమ్మ దిగకమునుపే వొళ్లంతా విరుచుకొనును పురుగులు పడును ప్రజ్ఞలేకవుండును శ్వాసం కలుగును. ౨౧ దినం స్నానం చేసేది దేవుని కటాక్షం వల్ల బ్రతుకునని తెలిసేది.

సద్గురువే,—విచ్చిరిప్పుఅమ్మ,నీరుకుళిగెఅమ్మ, తవళైఅమ్మ,వీటిగుణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

విచ్చిరిప్పు అమ్మగుణం,— జ్వరం వచ్చును కండ్లు మెరుపు యిచ్చును. స్పర్శమాత్రంలో వాంతి అవును. భేది అవును ౩ వ దినం శిరస్సున ముత్యం లేచును శరీరం వుమకవలె. అవును మళ్లీమానిపోవును ౭ వ దినం స్నానం చేయించేది తరువాత కడుపు నొప్పి కలుగును.

నీరుకుళిగె అమ్మగుణం,— జ్వరం వచ్చిన ౩ వ దినం పుప్పి పండ్లవలె అవును ౭ వ దినం దిగిపోవును ౯ వ దినం స్నానం చేయించేది.



తవళై అమ్మగుణం,— జ్వరం వచ్చును నడవనియ్యదు శూలకలుగును. ఆహారం వొల్లదు దోగాడును ౭ వ దినం దిగిపోవును ౯ వ దినం స్నానం చేయించేది యీఅమ్మ వచ్చిన వారికిని, కరింబినిచ్చె అమ్మవచ్చిన వారికిని, గర్భం గలగను అమ్మ దిగిన వెనుక జ్వరం వస్తే, అందులకు చికిత్సలు చెప్పెదము.

మెళనీరుకాయ చిప్పి వుడకబెట్టి ఆమెళనీరులో వొక్కచిల్లగింజ ౧ తుంగగడ్డలు అరవరామెత్తు, జిలకర, దుగ్గాణి గోరోజనం, యివి అన్ని తేనెలో కలిపి రేపుమాపు ౩ దినాలు యిచ్చేది.

పేదరసం, బూనాగం- ౫ వరాలమెత్తు, జిలకర- ౧ వరాలమెత్తు, నూరియిస్తే జ్వరంవిడుచును.

శుకాకాంకల్లి- దుప్పికొమ్ము- గండామృగం నెత్తురు నూరి యిస్తెజ్వరం విడుచును.

అమ్మభేదికి,— వృక్షిఆకుమాడ్చి కూటినీళ్లుపోసి కాచియిచ్చేది.

మరిన్నివకక్రియ,— శొంఠి- కురువేరు- వేపయీనెలు- కూటినీళ్లు కాచి యిచ్చేది.

మరివొకప్రయోగం,— ముశిముశివేరు- లవంగాలు- వేపయీనెలు- దోరగిల వాడిచి, కూటినీళ్లుపోసి కాచియిస్తే, భేది నిలుచును.

సద్గురువే,— మరివొకక్రియమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

అత్తివేరుపట్ట- నీరుల్లిగడ్డ- జిలకర- మేకపాలతో యిస్తెను అమ్మభేది మానును.

ఎఱ్ఱపత్తికాయలు- అత్తిపిందెలు. జాజికాయ- జిలకర- యీదినుసులు మెఱ్ఱధాతువుగా వేయించి మజ్జిగ

తో యిచ్చేది. ఎఱ్ఱపత్తిగింజెలు- కుమ్మునకుక్ర- యెత్తి గసగసాలు వేయించి యీరెండున్ను నీళ్లుపోసి నూరి వడియగట్టి పొంగించి యిచ్చేది.

సద్గురువే,— మసూరికిమల జలం కట్టుకుంటె చికిత్స యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వేపయీనెలు- చింతయీనెలు- నెల్లియీనెలు- యీ మూడు దినుసులున్ను- బంగారు చాయగా వేయించి- వోమం- వాయువిళంగం- నలియగొట్టి- కషాయంగాచి యిస్తెనీరుదిగును. మలంజారును అరపలం, చిట్టాముదములో కూటినీళ్లుపోసి కలిపి యిస్తె మలందిగును.

మసూరివాయుఘలకు,— అరపలం, వేపచెక్క- రసములో అరగురిగింజయెత్తు రసకర్పూరం వేసి యిస్తె మసూరి వాయువులు మానును.

గొంతుకమ్ముకొని శ్లేష్మంకట్టితె,—మిరియాలు- వరాయెత్తు,సీమనెలవేము- హరాయెత్తు, యీరెండు భస్మముచేసి అందులో వోమం- నల్లజిలకర- వేళ చిల్లించి కషాయంగాచి అందులో బియ్యపుగింజ యెత్తు, లింగపతంగం పెట్టియిచ్చేది.

సద్గురువే,— మసూరికెలకు చికిత్సలెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

మంచిబెల్లం నిమ్మపులుసున కలిపి మసూరి పుట్టేటప్పుడు యిస్తె శాంతి బొందును, రుద్రాక్షం ఆవుపాలరాచి తాగితే మసూరికలు మానును.

మసూరి జ్వరాతి సారాలకు,— మఱ్ఱివూడలు- తుంగగెడ్డలు- యీరెండు పాలతోగానీ నీళ్లతోగాని నూరితాగితే మసూరికలు మానును.



మసూరికలకు పెన్నేరు ఆకురసములో, పావెత్తు పాదరసం వేసి కలుపుకతాగితే మసూరి మానును.

నీరుపిప్పలి- నెల్లికాయల రసముతోనూరి, తాగేది, లేకుంటె పల్లేరాకురసాన, శర్కర వేసి తాగితే మసూరికలు మానును.

మునగాకు- రసముతో- నెయ్యి కలిపి మసూరికలకు పట్టించితే మసూరికలు మానును.

చెమటతో దాహంతో కూడిన మసూరికలకు వట్టివేళ్ల కషాయాన- శరీరానకు పట్టించితే కొంచం పారేది నిలుచును. శ్రీగంధం- సుగంధపాల- మోదుగచెక్క- వట్టివేరు- తామరగెడ్డలు- అతిమధురం- అత్తిచిగుళ్లు- బిల్వపండు- పెన్నేరుగెడ్డ- కలువదుంప- యీ దినుసులు పాలతోదంచి కచ్చా ౨ శేరుల నెయ్యిపోసి కాచి రేపుమాపు చిన్నగరిటెడు పుచ్చుకొంటేను అష్ట మసూరులు మానును.

వాత గుల్మములకు,— శొంఠి- పిప్పళ్లు- మిరియాలు- వామం- సైంధలవణం- జీలకర- నల్ల జిలకర- యీదినుసులు వగకు- ౧ పలం, ౮ దిలో వాకుపాలు- యింగువ- యివి అన్నిన్ని గ్రాహిచేసి చూర్ణంచేసి వాకవరహాయెత్తు, చూర్ణం మొదటి కబళములో వేసి నెయ్యివేసి పుచ్చుకొంటే వాతగుల్మము మానును.

వాత గుల్మములకు అష్టచూర్ణం,— శొంఠి- పిప్పళ్లు- మిరియాలు- వోమం- సైంధలవణం- జీలకర- నల్లజిలకర- వగకు- ౧ పలం, ఇంగువ- పరక పలం, యీ దినుసులు అన్నియు నలియగొట్టి- వస్త్రఘూళితం జేసి పూటకు ౧ వరహాయెత్తు, చూర్ణం మొదటి కబళంలో వేసి ౧ వరహాయె

త్తు, నెయ్యిపోసి పుచ్చుకొనేది యీ ప్రకారం రేపుమాపు ౨౦ దినములు పుచ్చుకొంటే గుల్మము మానును.

గుల్మాలకు క్షారాదిచూర్ణం,—— సముద్ర లవణం, సౌవర్చ లవణం- సైంధలవణం- యవాక్షారం- వామం- పిప్పళ్లు- శొంఠి- చిత్రమూలం- ఇంగువ- పెట్లుప్పు- యీదినుసులు సమభాగం గ్రాహించేసి చూర్ణంచేసి ౧ వరహాయెత్తు, చూర్ణం మొదటి కబళంలో వేసి నెయ్యి పోసి రేపుమాపు, పుచ్చుకొంటే గుల్మరోగాలు మానును.

గుల్మాలకు దావాగ్నిచూర్ణం,—— వామం- ఇంగువ- వాయు విళంగం- సముద్రలవణం సౌవ్వర్చలవణం- సైంధలవణం- కాచలవణం- బిడాలవణం- కరకకాయ- కూరపసుపు- శొంఠి- పిప్పలి- మిరియాలు- శెవ్యం- పిప్పలిమూలం- తుంగముస్తు- చేదుపొట్ల- చిత్రమూలం- జీలకర- నల్లజీలకర- కటుకరోహిణి- చెంగల్వకోష్టం- వ్రాకుడు- ములుక- తెగడ-ఏనుగపిప్పళ్లు- కూరపాలవేరు- యీశ్వరివేరు-గంటుబారంగి,సద్యాక్షారం- యవాక్షారం-నల్లవస- అతివస- యీదినుసులుసమభాగం- చూర్ణంచేసి ఆచూర్ణానికిసమం మంచి బెల్లం చేర్చి పూటకు గచ్చకాయ - ప్రమాణం రేపుమాపు, పుచ్చుకొంటే గుల్మరోగాలుమానును.

అవిపత్తిచూర్ణం,—— నెల్లికాయలు- వాయువిళంగం- లవంగపట్ట- లవంగపత్రి- యాలకులు- శ్రీగంధం- తుంగముస్తు- శొంఠి- పిప్పలి- మిరియాలు- కరకకాయ ఇవి వగకు- ౧ పలం, శుద్ధిచేసిన తెగడ- ౩౩ పలాలు, ఇవి అన్ని కొట్టి- వస్త్రఘాళితం చేసి, చూర్ణానికి సమం నాటు శరకర గూర్చి పూటకు ౨ వరహాలయెత్తు, పుచ్చుకొంటే సకలవ్యాధులు మానును.



కృష్ణాగ్ని చూర్ణం,—— పిప్పళ్లు- చిత్రమూలం- శొంఠి- తుంగముస్తు- జీలకర- దేవదారు- కరకకాయ- తెల్లసారవళివేరు- పసుపు- మానిపసుపు- ఏనుగ పిప్పళ్లు- జటామాంసి- ఈ దినుసులు సమభాగం చూర్ణంచేసి, పూటకు ౧ వరహాయెత్తు, చూర్ణం వేడినీళ్లతో రేపుమాపు, పుచ్చుకొంటే శోభవాపు తీరును.

శ్వాసకాసకు శృంగాదిచూర్ణం,—— కర్కటకశృంగి- శొంఠి- పిప్పలి- మిరియాలు- కరకకాయ- తాండ్రికాయ- వుసిరికాయ- వ్రాకుడు- గంటుభారంగి- పుష్కరమూలం-జటామాంసి- పంచలవణాలు ఇవి సమభాగం గ్రాహిచేసి- చూర్ణించి సమం శరకర గూర్చి పూటకు వరహాయెత్తు, రేపుమాపు, వేడినీళ్లతో పుచ్చుకొంటే ఎక్కిళ్లు- శ్వాసకాసలు మానును.

మూలభేది చూర్ణం,—— బంగిఆకు- పిప్పలిమూలం- పిప్పళ్లు- ఏనుగపిప్పళ్లు- చిత్రమూలం- పుష్కర మూలం- జటామాంసి- ద్రాక్షపండు- యవాక్షారం- వోమం- సైంధలవణం- రాములుక- మంచిములుకవేరు- అతిమధురం- యీదినుసులు సమభాగం చూర్ణంచేసి పూటకు వరహా యెత్తు చూర్ణం మొదటి కబళములో వేసి నెయ్యివేసి రేపుమాపు పుచ్చుకొంటె మూలభేదిమానును.

భుక్తద్వేషానకు వజ్రవల్ల్యాది చూర్ణం,—— చాగగెడ్డలు- చిత్రమూలం- అడవికంద- నల్లేరు- జీలకర- సైంధలవణం- శొంఠి- మిరియాలు- నిమ్మతోళ్లు- యీదినుసులు- సమభాగం చూర్ణం చేసి పూటకు అర వరహాయెత్తులో, అరవరహాశరకర కలిపి రేపుమాపు, వేడినీళ్లతో పుచ్చుకొంటే అజీర్ణ వాయువులున్ను- అగ్ని- మాంద్యమున్ను- వాకరను

మానును.

కరవ్యాపక పిత్తానికి అంకోలచూర్ణం,— తెల్ల పూడుగపట్ట- రేలపట్ట- యాలకులు- కరక్కాయ- తాండ్రికాయ- నెల్లికాయ- వట్టివేరు- తుంగముస్తలు- తిప్పతీగ- పెద్ద గుమ్మడివేళ్లు- అడవి గుమ్మడివేళ్లు- శొంఠి- పిప్పలి- మిరియాలు- లవంగపట్ట- సుగంధపాలవేళ్లు- ఈ దినుసులు సమభాగం చూర్ణంచేసి, చూర్ణమునకు సమం శర్కర గూర్చి సాయంత్రం రెండు వరహాలయెత్తు, చూర్ణం వేడినీళ్లతో పుచ్చుకొనేది. కరవ్యాపక పిత్తమున్ను అరచేతుల బద్దలుబాయుట మంటలున్ను మానును.

పాదవ్యాపక పిత్తానికి త్రిఫలాది చూర్ణం,— కరక్కాయ- తాండ్రికాయ- వుసిరికాయ- కటుకరోహిణి- తెల్ల పూడుగపట్ట- రేలపట్ట- తిప్పతీగగడ్డ- కోష్టం- కూరపసుపు- పిప్పళ్లు- ఈ దినుసులు సమభాగం చూర్ణంచేసి, చూర్ణమునకు సగం శర్కరచేర్చి పూటకు రెండు వరహాలయెత్తు, ప్రాతఃకాలం వేడినీళ్లతో పుచ్చుకొంటే పాదవ్యాపక పిత్తం- బద్దలు బాయుట మానును.

జ్వర పిత్తాలకు ద్రాక్షాదిచూర్ణం,— ఖర్జూరపుకాయ- శొంఠి- పిప్పలి- మిరియాలు- యాలకులు- లవంగపట్ట- లవంగపత్రి- చలవమిరియాలు- నాగకేసరాలు- తక్కోలాలు- జాజికాయ- ద్రాక్ష పండు- వెదురుప్పు- తిప్పసత్తు- శ్రీగంధం- కర్పూరశిలాజిత్తు- వేపపట్ట- కురివేరు- దేవదారు- తుంగముస్తలు- కరక్కాయ- తాండ్రికాయ తోలు- వుసిరికాయ- పుదీనా- వాయువిళంగం- నేలతాటిగడ్డ- జటామాంసి- కొత్తమల్లి- పన్నీరుపువ్వు- పులిచంచలి- నిమ్మతోళ్లు- అగరుగంధం- కొఱ్ఱబొరుగులు- వడ్లబొరుగులు-



ఈ దినుసులు సమభాగం కొట్టి వస్త్రఘాళితం చేసి, సమం శర్కరగూర్చి పచ్చకర్పూరం మాడ యెత్తుచేర్చి- పూటకు వొకటిన్నర వరాయెత్తు, రేపుమాపు పుచ్చుకొంటే జ్వరపిత్తం- రొమ్ముమంటలు- విదాహం- ఛర్ధి- బహుమూత్రం-అరుచి-మేహవ్రణాలు- శోభపాండువ- కామాల- అన్నద్వేషం-అగ్నిమాంద్యం మొదలైన చతుర్వింశతి పైత్యాలు మానును.

మహా మేలాది చూర్ణము,— యాలకులు- నాగకేసరం- తామరపువ్వు- శ్రీగంధం- లవంగపట్ట- లవంగపత్రి- జటామాంసి- శొంఠి- పిప్పలి- మిరియాలు- కొత్తమల్లి- దేవదారు- రాతిపువ్వు- తాళిశపత్రి- జాజికాయ- ఖర్జూరపుకాయ- అగరు కచోరం- అతిమధురం- ద్రాక్షపండు- నేలతాటిగడ్డ- తెల్లగలిజేరువేరు- చల్లగడ్డ- పెన్నేరుగడ్డ- తిప్పతీగగడ్డ చేదుపొట్ల- జాజివేరు- సుగంధపాల- గ్రంధితగరం- పల్లేరు- పెద్దజిలకర- గంటుబారంగి- తుంగముస్తలు-యీ దినుసులు సమభాగంచేసి సమంశర్కర గూర్చి- పూటకు వొకటిన్నర వరహాయెత్తు, నేతిలో రేపుమాపు పుచ్చుకొంటె శోభం, పిత్తం, పాండు, కామిల- రాజరోగం, గుదంకురం, గుల్మం- అర్శరోగవ్రణం, శ్వాసకాసం, మూత్రం, ప్రమేహం, రక్తపిత్తం, అక్షిరోగం, హృద్రోగం, జీర్ణజ్వరం, (హిక్కా అనగా) ఎక్కిళ్లు, అరోచకం, కుష్టు, తీక్ష్ణం, వున్మాదం, కాయాగ్నిసందీపనం, సర్వవ్యాధులు మానును.

గ్రహణ్యాతిసారానికి గంగాధర చూర్ణం,— పెద్దమానిచెక్క- చిత్రమూలం- శొంఠి- ఆరెపువ్వు- లొద్దుగ చెక్క- బిల్వపండు- రెప్పాలవిత్తులు- బూరగబంక- అతివస- తుం

గమస్తైలు- విషబుద్ధి- చింతగింజల బొబ్బర- మామిడి పప్పు- యీదినుసులు సమభాగం గ్రాహించేసి చూర్ణం చేసి వరహాయెత్తు చూర్ణం, తేనెలో రేపుమాపు పుచ్చుకొని బియ్యంకడిగిన కడుగు వక్క-గుక్క- తాగిస్తే గ్రహణ్యాతిసారాములు మానును.

అశ్వగంధాది చూర్ణం,— లవంగం- ౧ వరహాయెత్తు, నాగకేసరం- ౨ వరాలయెత్తు, యేలకులు- ౪ వరాలయెత్తు, మిరియాలు ౮ వరాలయెత్తు, పిప్పలి- ౧౬ వరాలయెత్తు, శొంఠి- ౩౨ వరాలయెత్తు, పెన్నేరుగడ్డ- ౪ వరాలయెత్తు, యీదినుసులు చూర్ణంచేసి వీటికి సమం శర్కర గూర్చి పూటకు ౨ వరహాలయెత్తు చూర్ణం, నెయ్యి- తేనె- గూర్చి, రేపుమాపు పుచ్చుకొంటే అరోచకం అగ్నిమాంద్యం శ్వాసకాసంకరపాదవిదాహం మొదలైన వ్యాధులు మానును.

కాకవంధ్యమునకు ద్రాక్షాది చూర్ణం,— ద్రాక్ష- తియ్యదాడిమపండు- ఖర్జూరం- లవంగాలు- లవంగపట్ట- లవంగ పత్రి- యేలకులు- శొంఠి- పిప్పలి- మిరియాలు- తవాక్షీరి- కొబ్బర- శ్రీగంధం- అతిమధురం- వుసిరికాయ- సారెపప్పు- వట్టివేరు- కురివేరు- జాపత్రి- నేలగుమ్మడి- సన్నపల్లేరు- అరటిగడ్డ- దురదగొండి- జాజికాయ- తక్కోలం- కోష్టం- మినుములు- నువ్వులు- వెదురు బియ్యం- యవలు- ఒద్దుగపట్ట- ముస్తలు- సుగంధపాల- జనపవిత్తులు- జిలకర- నల్ల జిలకర- వోమం- మెంతులు- తాళిశపత్రి- యిందుప్పు- కొత్తిమల్లి- గంటుబారంగి- కరకపువ్వు- గుంటగలగర- గుంటగలిజేరువేరు- జీడిపప్పు- మామిడిపప్పు- అభ్రికశింధూరం- యీదినుసులు వగకు వొక్కొ-



కు- వరహాయెత్తు వంతున, చూర్ణంచేసి చూర్ణానికి రెట్టింత శర్కరగూర్చి పూటకు కాలుపలంవంతున, ఆవునేతితోగాని- లేక ఆవుపాలతోగాని రుతుకాలం మొదలు ౪ గు మాసములు రేపుమాపు పుచ్చుకొంటె సూచికావాయువులుమాని గర్భం నిలుచును.

ఇందుమానెడు రోగాలు- క్షయం- ప్రమేహం- కసుమరోగం- రక్తపిత్తం- పాదపిత్తం- ఉదరరోగం- మధుమేహం- మూత్రఘాతం- మూత్ర కృచ్ఛ్రం- అత్యుగ్రమైనవాంతి- అరుచి- శ్వాసకాసం- అంతర్గత జ్వరం- భ్రమ- త్రయోదశపీనసలు- ఆమ్లపైత్యం- అంగదాహం శిరోదాహం- యివియన్నివ్యాధులుమానుటయేగాక వీర్యనష్టం- ముదిమి - మూలరోగం - పాండువు - కామిల- రొమ్మునొప్పి - శిరోభారం - మహోదరం - దురద- మలమూత్రబద్ధకం- హరింపజేయును- దీనిసేవవలన వృద్ధులకు సహపుత్రోత్పత్తి గలుగును మృతగర్భముగల స్త్రీలకు సర్వసుగుణయుక్తుడై రోగవిహీనుడై నూరుసంవత్సరములు జీవింపదగిన- పుత్రుడైన వార్లను గందురు గొడ్రాలుకు సహాసంతానం కలుగును బలమున్ను ధైర్యమున్ను గలుగును.

వీర్య వృద్ధికి,— అతిమధురం- పెన్నేరుగడ్డ- నేలగుమ్మడిగడ్డ- సన్నపల్లేరుకాయలు- నేలతాటిగడ్డ- వుద్దులు- చల్లగడ్డ- ద్రాక్షపండు- నెల్లికాయలు- బూరగబంక- యీ దినుసులు సమభాగం చూర్ణంచేసి వొకటిన్నర వరహాయెత్తు చూర్ణం, వొకటిన్నర వరహాయెత్తు శర్కర, గూర్చి పగటి పూట- తేనెతోను- మాపటివేళపాలతోను పుచ్చుకొనేది యిందున సుఖమున్ను ధాతువృద్ధిన్ని కలుగును.

పంచశరచూర్ణం,—— ద్రాక్షపండు- కోష్టం- అభినీనుందు- నేలగుమ్మడిగెడ్డ- సన్నపల్లేరు- కుంకుమపువ్వు- నల్ల దురదగొండి విత్తులు- నీరుగొబ్బివిత్తులు- మరాటిమొగ్గ- సారెపప్పు- వుటుకణాలు- రేగువిత్తులు- గంజాయివిత్తులు- గలిజేరు వేళ్లు- లవంగాలు- లవంగపట్ట- లవంగపత్రి- యాలకులు- యీదినుసులుసమభాగం చూర్ణంచేసి- చూర్ణానికిసమంశర్కరగూర్చి, పూటకు- ౧ వరామెత్తు, రేపుమాపు పుచ్చుకొంటే- షండత్వం పోగొట్టును- సుఖము నిచ్చును.

మానినీమకరధ్వజచూర్ణము,—— చంగల్వకోష్టం- లవంగపట్ట- లవంగపత్రి- యేలకులు- తుంగముస్తెలు- నీరుగొబ్బివిత్తులు- చల్లగెడ్డలు-యష్టిమధుకంగెడ్డ- పెన్నేరుగడ్డ- నేలగుమ్మిడి-జిలకర-శ్రీగంధం- ఉసిరికాయ- తవాక్షీరి- పొన్నంగంటి- భూచక్రగెడ్డ- యీదినుసులు సమభాగం చూర్ణంచేసి, రేపటివేళ వరామెత్తు, చూర్ణం తేనెలో పుచ్చుకొనేది రాత్రివూట పాలలోపుచ్చుకొనేది అథవా నీళ్లతోనైన, పుచ్చుకొంటే సర్వమంత్ర దోషములు మానును. ప్రమేహం- కాళ్లు చేతుల మంటలు- కండ్లుమంటలు- శరీరమంటలు మేహవ్రణములు తాపం నీరుకట్టు యోని లింగదోషములు నష్టవీర్యం మేహజ్వరాలు దండవృద్ధిన్ని శుక్లవృద్ధిన్ని కలుగ జేసును.

ధాతువృద్ధికి,—— పాలగుమ్మడి సన్నపల్లేరు- దురదగొండివిత్తులు- నేలతాటిగెడ్డలు- చల్లగెడ్డలు- బూరగబంక- యీదినుసులు సమభాగం చూర్ణంచేసి శర్కర-ఆవునెయ్యి-తేనె- యివి చూర్ణానికి వేరేవేరెకలిపి పూటకుమూడు వరాలయెత్తు రేపుమాపు పుచ్చుకొంటె ధాతువృద్ధి కలుగును.

ధాతుపుష్టికి,—— జాజికాయ- మరాటిమొగ్గలు, లవంగాలు- శొంఠి-త



కోరలాలు- కుంకుమపువ్వు- పిప్పళ్లు- అగరు- శ్రీగంధం యీదినుసులు సమభాగం చూర్ణంచేసి వరయెత్తు, పుచ్చుకొంటే విశేషకామను కలుగను.

( నారికేళపు నీళ్ల నానిన మినుములు ఆనారికేళ్లపు నీళ్లరుబ్బి వడములుగాజేసి పాలతోడ చాది పూసిన శశినంబు గెడ్డపార రీతి యుండు. )

మహా మదనకామేశ్వరం,—— ఆవుపాలు- ౧ పడి, జాపత్రి- ౨ పలాలు, యళనీరు- ౧ పడి, ఆవునెయ్యి- ౧ పడి, శర్కర- ౫ శేర్లు, (ద్రవ్యాలు-) పత్తివిత్తులు- అత్తివిత్తులు- బుఱ్ఱవిత్తులు- సూర్యకాంతి విత్తులు- పెద్ద గుమ్మడివిత్తులు- మదనగొండివిత్తులు-సన్నపల్లేరుకాయలు-రావివిత్తులు-మనగవిత్తులు- తుత్తివిత్తులు- కురాసాని వోమం- పిల్లపిచ్చర- మల్లంగివిత్తులు- తుంగముస్తలు- లవంగాలు- ధుష్టికొమ్మభస్మం- వాయువిళంగం- గలిజేరువిత్తులు- కచోరం వుటంగణాలు- ఫల్లివిత్తులు- కోడిశపాలవిత్తులు- నల్లదురదగొండివిత్తులు- దోసవిత్తులు- చిట్టాముట్టివేరు- పేరాముట్టివేరు- శ్రీగంధం- అతిమధురం- అకరాలకర- యలకులు- కొత్తమల్లి- జాజికాయ- జాపత్రి- రానగెడ్డ- తామరవిత్తులు- అల్లివిత్తులు- వోమం- లవంగపట్ట- లవంగపత్రి- నాగకేసరాలు- కర్జూరం- ద్రాక్షపండు- నేలగుమ్మడిగెడ్డ- తిప్పసత్తు- ఉద్దులు- కోష్టం- చందనం- చాగగెడ్డ- సారెపప్పు- అరటిగెడ్డ- పిప్పళ్లు- శొంఠి- వెలగపండు- వెలగబంక- సముద్రపాలవిత్తులు- గంటుబారంగి, దేవదారు, పుత్రజీవివిత్తులు, జటామాంసి, పర్పాటకం, కరకపింద, అభిని, చల్లగెడ్డ, నేలతాటిగెడ్డ, భూచక్రగెడ్డ,కన్యాకుమారిగెడ్డ, రేగువిత్తులు, పరంగిచెక్క,

అశ్వగంధి, సుగంధపాల, నల్లవుప్పి, తెల్లవుప్పి, నీరుగొ ద్దిపిత్తులు, పత్తిపిత్తులు, బిల్వపండు, వట్టివేరు, బూరగబంక, కుంకుమపువ్వు, కస్తూరి, యీదినుసులు వగకు- ౩ వరాలయెత్తు, చూర్ణంచేసి లేహ్యపాక ప్రకారంచేసి పుచ్చుకొంటె సకల వ్యాధులు మాని సకలేంద్రియాలకువృద్ధి గలుగును.

దండవృద్ధికి,— మినుములు, వెలిగారం, మణిశిల, జాజిఆకు, వుదకం, మంచినూనె, యిదినూరి ౨ దినాలు దండమునకు పూస్తె వృద్ధియగును.

డిటో నల్లేరు, కరుపూపం, జీడిగింజలు, సైంధలవణం, తామరపువ్వులు, మొల్లలు, ములుకచెక్క యివినూరి తీసి దండమునకుపూస్తె దండమువృద్ధి యగును.

డిటో ములుక పండ్లరసం, తెల్లఆవాలు, నూనె, దాడింబచిప్ప, జీడిగింజలు, నూరి రసంతీసి దండమునకుపూస్తె వృద్ధిఅగును.

డిటో కాంచు, ఎనుమువెన్న, కోతిపియ్యి, గాడిదెపేడ, గాడిదెనెయ్యి, గాడిదెపెరుగు, పెన్నేరుగెడ్డ, జీడిగింజలు గోమూత్రం, సైంధవం, యివినూరి దండమునకుపూస్తె వృద్ధియగును.

డిటో తేనె, తగరం, తెల్ల ఆవాలు, ఉత్తరేణిపిత్తులు, కోష్టం, మిరియాలు, నువ్వులు, పిప్పలి, పెన్నేరుగెడ్డ, ములకపండు, మినుములు, సైంధవం, యివిఅన్నిన్నినూరి, మెడ బుజములు దండము చన్నులు చెవులు దేహాము వీట్లయందుపూస్తె దండము వృద్ధియగును.

డిటో జీడిగింజలు, మూలగ చిగురు, దాడింబ చిప్ప, ఆవనూనె యివిఅన్నియునూరి దండమునకు పూస్తె వృద్ధియ



గును.

తామరరేకులు, జీడి, నువ్వులు, పిప్పలి, యిది కుండలో వేసి భస్మంచేసి, ములుక పండ్లరసం, గాడిదెపేడ, కలిపి దండమునకుపూస్తె వృద్ధి యగును.

అపస్మారాలకు ధూపం,— నెయ్యి, శంఖ పువ్వు, సాంబ్రాణి, సుగంధపాలవేళ్లు, పిల్లపిచ్చరవేళ్లు, గుమ్మిడివేళ్లు, యివిఅన్ని అపస్మారపు పక్షి రెక్కలచేత ధూపంవేశేది.

అపస్మారమనగా వాతపైత్యాధిక్యమైన వాయువు ఇందుకుఅంజనం,— ఆవు, సింహం, గుఱ్ఱం, పక్షి, యేనుగ, ముంగిస, పిల్లి, వుడుము, మంచిపాము, వీటిపిచ్చులచేత, కరక, తాండ్రిక, వుశిరికె, శొంఠి, పిప్పలి, మిరియాలు, కానుగ గింజలపప్పు, వొలిచిన వెల్లులిపాయలు, వీటిచేత నస్యం చేసేది.

లోపలికిపంచగవ్యఘృతంచేసి యిప్పించేది,— ఆవుపాలు- మూడుఆశాకులు- ఆవునెయ్యి- ఆవుపెరుగు- ఆవుపంచితం- ఆవుపేడరసం- యివి అన్ని పైచెప్పిన ప్రకారం కలియబోసి పొయ్యిమీదవుంచి- చిత్రమూలం- వాయువిళంగం- అతిమదురం- కూరపసుపు- మానిపసుపు- మంజిష్టవేరు- విషబుద్ధి- కటుకరోహిణి- కరకకాయ- తాండ్రికాయ- వుశిరికాయ- అతివస- ద్రాక్షపండు- యీదినుసులు, వగకు- వరహాయెత్తు వంతున, చూర్ణంచేసి కాగెడునేతిలో కాచి మైనపక్వానదించి వడియగట్టి పూటకు ౨ వరాలయెత్తు, వంతున, రేపుమాపు యీపైదినములుపుచ్చుకొంటె దీనివల్ల మానె రోగాలు అపస్మారం, వున్మాదం, పైత్యవాయువులు శిరోభ్రమ, యోనిశూల, లింగశూల, యివిఅన్ని మానును. భూతగ్రహాలు విడు

చును సంతానం కలుగును కాంతికలుగును వీర్యవంతమ
వును ఆయుష్షువృద్ధి కలుగును.

కడివి కారములకు,— పచ్చిముష్టిపండ్ల విత్తులు- ౧౪ పలం, రసభస్మం
పరక పలం, వసనాభి- ౧౪ పలం, నెల్లికాయ- గంధ
కం- ౧౪ పలం, వెలిగారం- ౧౪ పలం, పటికారం-
౧౪ పలం, యివిఅన్నిన్ని శుద్ధి చేయకుండ కల్వంలో
వుంచి నిమ్మపండ్ల రసాన ఝాము మర్దనచేసి గెచ్చకా
యంతప్రమాణం మాత్రలుచేసి యెండించి నిమ్మపండ్ల
రసానరాచి శరీరపొడలకు పూయ మేహపొడలు దుర
ద మెంగిలిపొడలు చర్మకుష్టు మొదలైనవి మానును.

కాళ్ల పగుళ్లకు,— నువ్వులు- యిందుప్పు- కూరపసుపు- తుంగగెడ్డలు
యీదినుసులు ఆవుపంచితం బోసి ౨ రాత్రులు నానని
చ్చియెత్తి యెనుమువెన్నబెట్టి కాటికవలెనూరి పగుళ్లకు
పట్టించితె కాళ్లపగుళ్లు చేతిపగుళ్లు మాని పశిబిడ్డకాళ్ల
వలె అవును.

తొడవాళె గెడ్డకు,— అనుములు- మెంతులు - నువ్వులు- చిట్టాముదపు
గింజలు- గోధుమజవులు- యివిఅన్ని ఆవుపాలుపోసి కా
టుకవలెనూరి- వుడకబెట్టి గెడ్డకుపెట్టి కట్టితే కరిగి పో
వును.

చంక గెడ్డలకు,— పచ్చి తుత్తి ఆకునలిచి పోన్నకాయంత, గుడ్డనుమూ
టగట్టి మొగవాండ్లకు కుడిసంకలో వస్తె యెడమపక్క
మొలతాడులో కట్టేది, యెడమ సంకవస్తే కుడిపక్క క
ట్టేది కరిగిపోవును ఆడ వాండ్లకున్ను యీలాగ కట్టేది.

దంత వాయువు లిగురు కట్టితే,— అభినిమందు- పటికారం- వెలిగారం-
కాచు- పళింగిసాంబ్రాణి- కస్తూరిపసుపు- డికామల్లి-
యీదినుసులు. నిమ్మపండ్లరసాన కాటికవలెనూరి నిమ్మ



పండ్లరసంపోసి వుడకపెట్టి దవడకుపూసి నిప్పునశగచూ
పితే ౨౮ దంతరోగాలు మానును.

నేత్రవాయువులకు,— మైసాక్షి, కస్తూరిపసుపు- పళింగిసాంబ్రాణి.
వాయువిళంగం- గోధుమపిండి- యివిఅన్ని వగకు వరా
యెత్తు, అభినిమందు కాలువరాయెత్తు యివిఅన్ని, కల్వ
ములోవుంచి కోడిగుడ్డు తెలుపుపోసి కాటికెవలెనూరి-
కండ్లచుట్టుపట్టువేసి నిప్పుశగను కాచితేను నేత్రవాయు
వున్ను పోట్లున్ను, నీరు కమ్ము పోట్లు మొదలైనవి మా
నును ౩ పట్లువేశేది.

చను కురుకు,— కాకిబొంతరాయి- ౨ పలాలు వేపబంక- ౪ పలం
యీరెండున్ను వెట్టిచెరుకురసం బోశి కాటుకవలెనూరి
వుడకపెట్టి పట్టువేస్తె చనుకురు మానును.

నడుము నొప్పికి,— తెల్లమిరియాలు- ౧ పలం, జిల్లేడుపాలుపోసి కాటి
కవలెనూరి బిళ్లచేసి నడుమునపెట్టి కట్టితె నడుమునొ
ప్పులు మానును.

నేత్ర వ్యాధులకు,— కూరపసుపు- వేపాకు శంకు- నాభి- మనోశిల-
గారకాయపప్పు- కానుగపప్పు- పిప్పళ్లు- మిరియాలు-
దిరిశనపువిత్తులు- యివిఅన్నిన్ని సమభాగం కల్వంలోవుం
చి నల్లమేక పిచ్చు విడిచి ౩ దినాలు మర్దించి మాత్రలు
చేసి నీడనుయెండబెట్టి నిమ్మపండ్లరసానగాని, తమలపా
కురసానగాని, చనుపాలగాని రాచి కన్నులకుబెట్టను,పొ
రలు, కండ్లపువ్వులు, దురద, దుర్మాంసం, నీరుకమ్మటం,
పుసికట్టుటమానును, సన్నిపాతాదులున్ను, పాముకరిచి
మూర్ఛిల్లిన వారికి, సూదిమొనతో కన్నులవేస్తె లేచికూ
ర్చుందురు సందేహము లేదు వుప్పు పులుసు కూడదు.

కండ్లకట్టుకు మంత్రము,—ఓంన్నమో భగవతీ స్తాపనీ స్వాహా అనిము

మ్మారు మంత్రించి కన్నులు కడిగితే కండ్లకుట్టుమానును.

రేచీకటికి,— తెల్లగెంపెన విత్తులు- సముద్రఫేనం- దేవదారు-యీతగింజలు- మనిషితలచిప్ప- కోడిగుడ్డుచిప్ప- మనోశిల- పందికొమ్ము- యీదినుసులు సమభాగం కల్వములో వుంచి నీళ్లుపోసి ౧ జాము మర్దించి కోపులుచేసి నీడనుయెండించి నీళ్లతోచాది కన్నులకు పెట్టుకొంటె రేచీకటిమానును.

కన్నుపువ్వులకు,— తెల్లగెంపెన విత్తులు- కల్వంలో గాచి కన్నులకు పెట్టితే కన్నులపువ్వులు మానును.

నేత్రవాయువులకు,— శ్రీగంధం- మానిపసుపు- అతిమధురం- కోష్టం- పాలతుత్తం - యీదినుసులు- సమభాగం కల్వములో వుంచి నిమ్మపండ్ల రసాన ౧ ఝాము మర్దనచేసి గురిగింజల ప్రమాణం మాత్రలుచేసి నీడనారనిచ్చి నిమ్మపండ్లరసానరాచి కన్నులపెట్టితే మంటలు మానును, యెరువు శగరు చనుపాలరాశి పెట్టేది.

నవనీతాంజనం,— చింతపండు పై గుజ్జుగీచుకొన్నది ౪ పలం, సీలాంజనం ౪ వరాయెత్తు, పాలతుత్తం ౪ వరాయెత్తు, గంబూరం- ౪ వరాయెత్తు, యివిఅన్ని కల్వంలోవుంచికానుగపాలుపోసి ౨ ఝాములు మర్దనచేసి బరిణలో వుంచుకొని కన్నుల వేయును దుర్మాంసం పొలగు-నొప్పులు - పోట్లు- మంటలు యివి యన్నియు మానును.

కన్నుల పోటుకు,— మైలుతుత్తం- కాల్చి నిమ్మపండ్లపులుసున నూరి బట్టకుచరిమి యెండించి చనుపాలతడిపి కన్నులు మూసుకొని ఆర ఆర పాలుతడిపేది.

మరిన్నివొక విధం,— అభినిమందు- ౪ వరాయెత్తు, పిడతలోవేశి అందులోనిప్పులు వేసి ముసురు వేసుకొని ఆపొగపట్టను కన్నులపోటు నిలుచును, యీతీరుననె కొయ్యలెక్క- పొడి



చేసి నిప్పులువేసి పొగపట్టితే కన్నులపోటు మానును.

ఇంగిలీకపటానికి,— సోమదాకురసం - కుప్పమణిరసం - చింతాకురసం- శొంఠి- పిప్పలి- మిరియాలు- వగకు- పరక పలం, వుప్పిడిబియ్యం- కరకాయ- సైంధలవణం- వగకు మూషు వరాలయెత్తు, పసురులు బోసి కాటుకవలె నూరి వుడకబెట్టి కన్నులపై పట్టు వేశేది యీప్రకారం మళ్లీమళ్లీ తుడిచి తుడిచి వేశేది.

పసుమూడుపీనసలకు,— గుంటగలిజేరురసం- ౧ పలం, వాయువిళంగం ౧ వరాయెత్తు, అతిమధురం ౧ వరాయెత్తు, చెవ్యం- ౧ వరాయెత్తు, కోష్టం- ౧ వరాయెత్తు, శొంఠి- ౧ వరాయెత్తు, అన్నిన్నీ నలియగొట్టి ఆవువెన్న-౫ పలాలు వేశి- యిగరకాచి వడియగట్టి ముకుటాన ౬ బొట్లు విడిస్తేను ౧౩ పీనసలు మానును యిచ్ఛాపత్యం.

పీనసరోగాలకు,— పచ్చ చామంతి పువ్వుల రసం- ౨ దినములు ముక్కున పిండితే పీనసలు మానును.

పీనసలకు,— ఉత్తరేణి సమూలం తొక్కినరసం పిడిచినది- ౧ పలం, మిరియాలపొడి- ౧ వరాయెత్తు, నస్యంచేసేది, కుప్పమణిఆకురసం నస్యంచేస్తేను పీనస మానును.

బీరకాయ రసమున్ను మేకపాలున్ను గూర్చి నస్యం చేస్తే, దగ్గు, పీనస, జలపీనస, రక్తపీనస, పకుటపీనస, చీముపీనస, మొదలైన ౧౩ పీనసలు మానును.

నిమ్మపువ్వులు- మునగ పువ్వులు- ౨ న్ను రసంపిండి చనుపాల గలిపి స్వచ్ఛంద భైరవిమాత్రలు నస్యంచేస్తే సకలమైన పీనసలు మానును.

జుట్టుపాకురసం- మునగ పువ్వులరసం- వస- మిరియాలు- వెల్లులిపాయలు- యివిఅన్ని చనుపాల మర్దిం

చి నస్యంచేయను సకల పీనస రోగాలున్ను మానును.

**ఎక్కిళ్లు,——** శొంఠి తెల్లపాయలు- నిర్విషం- యింగువ- సైంధవసంయుతం- చూర్ణంచేసి- తేనెలోకలిపి- గండౌషధంచేయ ఎక్కిళ్లుమానును.

మిరియాలు- జీలకర- కరివేపాకు- వెల్లుల్లి పాయలు- వుప్పు- మిరపకాయ- చింతపండు- యివి అన్ని నలియగొట్టికషాయం కాచియిస్తే ఎక్కిళ్లు మానును.

తలవెంట్రుకలుగాని- నల్లకంబళిగాని - నెమలిఈకగాని- భస్మంచేసి కషాయం కాచి యిస్తే ఎక్కిళ్లు మానును.

**వాకరకు,——** యాలకులు- లవంగాలు- లవంగపత్రి- నాగకేసరం- వట్టబోరుగులు- తుంగముస్తలు- శ్రీగంధం- మునతీటవిత్తులు యీదినుసులు సమభాగం చూర్ణంచేసి తేనెలోకలిపియిస్తే వాకరలు మానును.

యాలకులు- పేలాల పిండి- శరకర- యీదినుసులు చూర్ణంచేసి తేనెలోకలిపి రెండు ఘడియల కొకసారి యిస్తేను వాకరలు మానును.

పత్తిగింజలు వేయించినపప్పు- యాలకులు- జీలకర- యీ 3 దినుసులు చూర్ణంచేసి. యీచూర్ణానికి సమం నాటు శరకరగూర్చి తేనెలోకలిపి యిస్తేసకల చర్దులు మానును.

**వాకరకు,——** శొంఠి- పైబెరుడు చిప్పి- బిల్లలుగా కత్తిరించి జీలకర- ఆవుపాలుపోసి, మెత్తగానూరి మంచిబెల్లంవేసి, లేహ్యపాకంజేసి, వూటకు నెల్లికాయ- ప్రమాణం రేపుమాపు, పుచ్చుకొంటే చర్దులు మానును.

బిల్వచెక్క- వట్టబోరుగులు- శొంఠి- పచ్చపెసలు-



యివి కషాయం- పెట్టి- చక్కెర- వేసియిస్తే, చర్దులు మానును.

మాదీఫల పుష్పరసం- యిందుప్పు- నెయ్యి- యీ 3 దునున్ను, కమ్మగా కాచి యిస్తేను వాకరమానును.

అత్తిపండ్లు- శ్రీగంధం- పిప్పళ్లు- యాలకులు- వట్టబోరుగులు- లవంగపట్ట- తక్కోలం- వట్టివేరు- కొత్తమల్లి- యీదినుసులు సమభాగం చూర్ణంచేసి సమం శరకర- గూర్చి తేనెపోసి కలిపి పుచ్చుకొంటే చర్దులు నిలుచును. బలం కలుగును అయాసం తీరును.

**వాకరకు రజిత పంచామృతం,——** యాలకాయలు- కాలుపలం, విత్తులేని ద్రాక్షపండు- ౧ పలం, ఖర్జూరపుకాయ- ౪ పలం, యీదినుసులు కల్వములో వుంచి ౧౦ వెండి రేకులువేసి, తియ్యదాడింబ పరబత్తుపోసి, కాటుకవలెనూరి ౨ ఘడియలకు వొకొక్కసారి నాలుకమీద చరుమతూవస్తే సకల చర్దులు మానును.

వట్టివేరు- కురివేరు- గరికవేరు- శ్రీగంధం- బిల్వపండు- తిప్పతీగ- ద్రాక్షపండు- ఖర్జూరపుకాయ- వరి పేలాలు- యీదినుసులు వరావెత్తు, వంతున చూర్ణం చేసి సమం శరకర కలిపి తేనెతో గూర్చి యిస్తే సకల చర్దులు మానును.

అరోచికం- శిరోభ్రమ- ఆయాసం- మూర్ఛ- విదాహం మానును. యీదినుసులే కషాయంలో వేసి యిస్తే పైచెప్పిన వనిన్ని మానును.

**అరోచకాలకు,——** శొంఠి- మోడి- బిల్వవేరు- తుంగముస్తలు యీదినుసులు సమభాగం కషాయం కాచి సైంధలవణం పొడిజేసి, యివ్వను గుల్మవాయువులు అరోచికములు, అగ్ని మాం

ద్యం యివియేల్ల మానును.

అరుచికి,— అల్లపు రసమునగాని- శొంఠి రసానగాని- తేనె కలిపి తాగను అరుచి మానును.

నాగకేసరాలు- మాదీఫలం- శొంఠి- పిప్పళ్లు- మిరియాలు- సైంధలవణం- యీదినుసులుచూర్ణంచేసి, తేనె కలిపి నోట్లో పెట్టుకొంటే అరోచికములు మానును.

మెడనొప్పికి,—. ఆవాలు- వెల్లులిపాయలు- జిల్లేడుమొగ్గలు- యీ౩ దున్ను, కాటుకవలె నూరి చరిమితే మెడనొప్పి తీసును.

కాళ్లుపగుళ్లకు,— జిల్లేడుపాలు- మేకపాలు- మంచినూనె- సమముగా కలిపి, యిందుప్పు వేసి, కాచి చరిమితే పగుళ్లుమానును.

సైంధలవణం-మంగకాయ- వట్టివేరు- గుగ్గిలం యీ దినుసులు చూర్ణంచేసి నెయ్యి- తేనె- కలిపిపట్టీస్తే కాళ్ల పగుళ్లు మానును.

మునగకాయ- కల్లుప్పు- వేన్నీళ్లు- పోసి నూరికాళ్లపగుళ్లకుపట్టిస్తే కాలిపగుళ్లు మానును.

పాదాలశూలకు,— మంగవేరుపట్ట- ౨ వరాలయెత్తు, పిప్పళ్లు- ౩ వరాలయెత్తు, యాలకులు ౧ వరాయెత్తు, యీ దినుసులు చూర్ణం చేసి నేతిన ప్రతిపాకం బెట్టి పాదాలకు పట్టిస్తే పాదాలశూలలు మానును.

పాదాల మంటలకు,— ఇప్పిపిండి- సత్తుపిండి- యీ రెండున్ను మేకపాలుపోసి, కాటుకవలె నూరి ఆవున్నెయి వేసి, కలహంచేసి పాదాలకు బూయ పాదాల మంటలు మానును.

పేనుకొరికినందుకు,— జలగనెత్తురు చరిమేది వేపాకుపసురు పట్టించేది, నీరు-అగ్నివేంద్రపాకు కాటుకవలెనూరి పేనుకొరికివెంట్రుకలు రాలినచోట పూస్తే వెంట్రుకలు మొలుచును.



బల్లలకు చికిత్స,— అడవికంద- బిళ్లలుగా తరిగి వుప్పువేసి- ౮ దినములు ఊరబెట్టి - యెండించి- చూర్ణంచేసి- పూటకు- ౧ వరహాయెత్తు, వంతున, రేపుమాపు- ౧౦ దినములు- నేతితో అనుపానంచేసి - పుచ్చుకొంటె - కడుపులోని బల్లలు కరిగిపోవును.

బల్లలకు మరివకప్రయోగం,— వుప్పు- ౧ శేరు, నువ్వులగానుగపిండి- ౧ శేరు, చిత్రమూలంవేరుపట్ట- ౧ శేరు, ఒలిచిన వెల్లులి- ౧ శేరు, యీనాలుగున్ను పొడిచేసి, నిమ్మపండ్లరసాన ౨- ఝాములు కాటుకవలెనూరి ముద్దచేసి రేపుమాపు పూటకు మంగకాయ ప్రమాణం అరమండలం పుచ్చుకొంటె బల్లలు కరిగి పోవును యిందుకుపత్యం జల సమ్మంధం, కాకరకాయ- అవిశాకు- ఆవాలు, మంచినూనె- గుమ్మిడి కాయ- యివి కారాదు, తియ్యని కూరలు- నెయ్యి అన్నంతినేది, పులుసు వర్జితం.

అన్నిపాముల విషాలకు ఒకటే మంత్రము, చికిత్సలు వేరేవేరె,—

ఆదివారం రోజున కరచిన పాముపేరు అనంతుడు, కరచిన దాపట విషముండును, వుప్పు- మంచినూనె- వేపచెక్కరసం- యీ ౩ న్ను కలిపి (అంతకా హేలిహేలి విజయస్వాహా) అనిముందు ౮ మిది మారులు మంతరించి యీ అవుషధం ౩ దినాలు తాగించేది.

సోమవారం కరచిన పాముపేరు వాసుకి అదికరచిన వలపట చోటవిషం వుండును అవుషధం సోలెడునేతిలో ౫ కరకాయలు- పొడిచేసివేసి కాచి ౮ మారులు పైన చెప్పిన మంత్రం మంత్రించేది యీ అవుషధం తాగించేది. [పైమేలుకు.]

మంగళ్వారం కరచిన పాము పేరు తక్షకుడు కర

చిన, దాపల విషంవుండును అవుషధం వేపవేరు చెకర-
కలితో నూరి ౮ మారులు మంత్రించి యీ ఆవుషధం
తాగించేది. [పైవేఅకు.]

బుధవారం కరచిన పాముపేరు కర్కోటకుడు కర
చిన, దాపటవిషంవుండును [అవుషధం] పెన్నేరుగెగడ్డ-
మిరియాలు- వుప్పు- కాటికవలె నూరి ౮ మారులు మం
త్రించి లోనికి యీఅవుషధం తాగించేది. [పైవేఅకు.]

బృహస్పతివారం కరచిన పాముపేరు పద్మకుడువ
లపట విషం వుండును పెన్నేరుగెడ్డ- నూరుకొని ౮ ది
మారులు మంత్రం చెప్పి యీ అవుషధం తాగించేది.
[పైమేఅకు.]

శుక్రవారం కరచిన పాముపేరు పద్మకుడు, కరచిన
దాపట విషముండును పాత చింతపండు నీళ్ల కలిపి ౮
మారులు మంత్రం చెప్పి తాగించేది. ఆమీద, రేలవేరు-
గంధంతీసి- లోనికి యిచ్చేది. ఆగంధం కొరికిన కాటున
పట్టించేది.

శనివారం కరచిన పాముపేరు శంకుపాలకుడు క
రచిన వలపటవిషంవుండును యిందుకు అవుషదం మో
దుగచెకకరసం, మిరియాలు నూరియిచ్చేది గొడ్డుకా
కరగెడ్డ నూరి యిచ్చేది. కరచిన చోట వూడగ వేరు
పట్ట- గంధం నూరి పట్టించేది. పై చెప్పిన మంత్రం శిర
స్సు నుండి పాదాలదాక మంతరించేది. [పైవేఅకు.]

పసుపువర్ణంపాము కరిస్తె అందుకు అవుషధం,— చేమబీర సమూలం
కషాయంకాచి అందులో తేనె- నెయ్యి- గూర్చియిస్తె,
శాంతి అవును. విషం దిగును తెల్ల గలిజేరువేరు- నూరి
నేతితో యిస్తె, విషం దిగును పాలతో యిస్తె, నెత్తికె



ఎక్కిన విషం దిగును, కోష్టంతో యిస్తె, మాంసములో
ఎక్కినవిషందిగును, పసుపుతోయిస్తె, యెముకకు ఎక్కి-
న విషం దిగును.

[ అన్ని విషములకున్ను గాడిదెగడపవేరు నూరితా
గించితే సకల విషాలు మానును. ]

పాము విషాలకు,— వూడగవిత్తులు- పెన్నేరుగెడ్డ- నీలి ఆకు- యీ
శ్వరివేరు- దీని స్వరసం తీసి, నల్లమేక పంచితాన కలిపి
నస్యం చేయను విషం దిగును.

తెల్ల జిల్లేడువేరు- తగరిశవేరు- గుంట గలిజేరువేరు-
మంచి పగడాలు- తెల్లపాయలు- కోష్టం- యీ దినుసులు
స్వరసంతీసి, నస్యంచేసేది. ఉచ్చిన కత్తివాట్లువేసి యీ
చెప్ప పొమ్మే మందు యిప్పించేది.

పాకరవేళ్లు- వామిటివేళ్లు- నీలివేళ్లు - నల్లకాచాకు
వేళ్లు- యివి అన్ని కలిసీళ్లుపోసి- కాచి త్రాగను పాము
విషాలు దిగును.

సకలపామువిషాలకు అవుషదం,అంజనం,— పాదరసం- నేపాళంపప్పు
మైల్తుత్తం - కూకుడి పంపు- యీ ౪ దినుసులు సమ
భాగం గూర్చి కుప్పునుణి ఆకురసాన కాటుకవలె నూరి
టెంకాయనేతితో కలిపి సన్నపు మంటను వండి నెమలి
రెక్క- వర్ణముకాగానె తీసిబరిణలో వుంచుకొని విషమె
క్కినవారికి ముందునడినెత్తిన కత్తివాట్లువేసి గురిగింజం
త, వూరికె చరిమేది నువ్వుగింజంత కన్నులకు పెట్టేది-
విషందిగి పోవును [ ఇది పరమరహస్యం అని తెలిసేది.]

పెట్టు మందుకు,— రేలచిగుళ్లు- నమటాకు- యీ రెండున్ను, నూరి కొల్ల
మున పొదిగి రాత్రి భోజనం చేసిన వెనక పావు శేరు,
నూనెలో- కలిపి, 3 రాత్రులు యిస్తేను, మందు పడి

పోవును.

ఆడది పెట్టిన మందుకు,—— ఊమగపండ్లు- ౭ దినాలుగాని, ౧౦ దినాలుగాని, నమిలితింటె ఆడదిపెట్టిన మందు విరిగిపోవును.

కాకి సోమాలకు,—— ఒద్దిపట్ట- కలినీళ్లుపోసి దంచి రసం పిడిచినది ౪ పలం కడుపుకు తాగించి యించుక ముక్కుకు నస్యం చేసేది యీప్రకారం ౭ దినాలు యిచ్చేది పత్యం చప్పిడి అన్నం తినేది, ౮ వ దినం ఉదయమున కోడి చారు యిప్పించేది, ఆవల ఆవుపేడ రసముతో తలకు అంటి స్నానము చేయించి కోడిచారు రసముతో అన్నం పెట్టేది కాకి సోమాల మానును.

మూర్ఛ వాయువులకు,—— పక్కిచెక్క- తపసిచెక్క- చిత్ర మూలం- వగకు- కాలుపలం వంతున, నలియగొట్టి కషాయంకాచి యిరు పూటలు ౧౦ దినాలు యిచ్చేది యిందుకుపత్యం పులుసు వర్జితం.

తియ్యని కూరలు- ఆవు మజ్జిగ [అవును] అగ్ని చికిత్స చేసేది, ముక్కుకు నస్యం వేసేది, కంటికి అంజనం వేసేది, కడుపుకు అవుషధం చెప్పెదము.

ఆముదపు ఆకులు ౨, మిరియాలు ౪ వరాయెత్తు, తెల్లపాయలు- ౧ వరాయెత్తు, యీ ౩ న్ను, కాటుకవలె నూరి ౮ వుంటలు చేసి ఆదివారం సూర్య ఉదయాన స్నానంచేసి తూర్పు ముఖంగా కూర్చుండబెట్టి ౧ వుంట దిగమిడిచి తూర్పు దిక్కున విశిరి పారవేసి తతిమ ౩ వుంటలు మింగింప చేసేది యీప్రకారం ౩ ఆదివారములు యిచ్చేది యింమకు పత్యం గోదుమ పిండి, శరకర, నెయ్యి, ఆవుపాలు, యివి ఒంటిపూట యిచ్చేది



ఆవుపాలు ఒక్కటే పూట తాగించేది, సోమవారం మొదలుకొని అన్నిన్ని భోజనము చేయవచ్చును, మళ్లిట్లు ఆదివారమే యీవ్రతం.

చెవుడు చికిత్స,—— గువ్వ గుత్తికె ఆకు- రసం చెవిలో విడిస్తే చెవుడు మానును.

గచ్చాకు రసంలో మిరియాలు చాంది ౨ దినాలకు ఒక్కసారి చెవిలో విడిస్తె చెవుడు మానును.

గోపుర తాంగి ఆకురసం చెవిలో పోస్తె చెవుడు మానును.

యిట్టుపత్తాకు రసంలో మంచి ఉప్పు కలిపిపోస్తె చెవుడు తీరును.

చెవి కూతకు,—— గాడిదె గడపఆకు రసములో మంచి నూనె సమంగా పోసి కాచి రంగరించి యెండలోబెట్టి ౮ దినాలు చెవిలో విడిస్తే - చెవికురుపు, మోత, చీము, చెవుడు మానును.

చెవి పోటుకు,—— చేదుబీరాకు రసం విడిస్తెను చెవిపోటు మానును.

మైల్‌తుత్తం- మంచి నూనెలో వేశి కాచిపోస్తె చెవిపోటు చీమున్ను పోవును.

నల్లతుమ్మాకు రసం- చెవిలో విడిస్తెచెవిపోటు మానును.

తేలుమణి ఆకురసం చెవిలో పోస్తె చెవిపోటుమానును.

అభినిమందు మంచి నూనెలో వేసి కాచి పోస్తె చెవి పోటున్ను చీముకారడ మున్ను మానును.

చెవిపోటు చీము కారేటందుకు,—— పళింగి సాంబ్రాణి- పరంగి సాంబ్రాణి- వామం-లవంగాలు- తెల్లగుగ్గిలం- మైలుకోస్తెపు

వ్వు-మైలతుత్తం- పాలతుత్తం- కత్తకాంబు-ముదారిసిం గు-సీసభస్మం- సముద్రపునురుగు- సురుళుచెక్క- యాలకులు- యీదినుసులు సమభాగం మంచి నూనె, కానగ నూనె- ౨ డేసి ౨ డేసి పలాలలో పై చెప్పిన దినుసులు పొడిచేసివేసి కాచి చెవిలోవిడిస్తె, చెవిపోటు, మోత, చీముకారడం, చెవుడు మొదలైనవి మానును.

కుంపిటిలో యినప వూదుగొట్టం పెట్టి అందులో మిరియాలు వేసి ఆపొగ చెవికి పట్టితేను చెవిపోటుమానును.

అండ వాయువుకు,— గెచ్చకాయపప్పు- అరపలం, యింగువ- కాలుపలం, యీ రెండున్ను, కల్వంలో వుంచి వేడినీళ్లు పోసి ౧ ఝాము మర్ధనచేసి వుస్తకాయ ప్రమాణం వటకాలు చేసి, ౧ వటకం గెచ్చకాయంత అరటిపండులో పొదిగి మింగి వేసేది. యీ ప్రకారం రేపుమాపు ౭ దినాలు యిస్తె, అండవాయువుబ మానును.

యిందుకు పత్యం వుప్పు పులుసు వర్జితం వ్యాధి బలం యెరిగి ౨వ సారి ౭ దినాలు ఇచ్చాపత్యముగాఇచ్చేది.

జ్ఞాన పైత్యానికి,— నిమ్మాకు- అరవీశె, కొత్తకుండలో సగమాకు వేసి, పైన, పడమటి కందిపప్పు- ౨ ఆళాకులు, కుండలో వేసి ఆసగం నిమ్మాకుపప్పు పైనవేసి పడినీళ్లుపోసి పొయిమీద వుంచి సన్నపుమంటన ఇగరవండి దించి యెండలో వేసి యెండిన వెనక ఆయాకు చెరిగి వేసి పప్పు యెత్తుకొని పూటకు వరాయెత్తు, వంతున, రేపుమాపు ౧ మండలం నమిలి తినిపించేసి జ్ఞానపైత్యాలు మానును.

ఇచ్చా పత్యాం.

నీరుకట్టుకు,— పావుశేరు వేట మాంసం నున్నగా నూరి ౧ పలం, నాటు వెలిగారమునకు యీ నూరిన ముద్ద కవచమిచ్చి పిడ



తలో వుంచి పైన ప్రమిదె మూసి చీలమన్ను చేసి ౧౦ పిడకలలో పుటంబెట్టి యెత్తి కల్వాన మెత్తగా నూరి అరవరాయెత్తు, పూటకు తేనెలో పుచ్చుకొంటే నీరువిగును. యిచ్చా పత్యం.

దనియాలు-౧పలం, నెయ్యి-అరపలం, ఈ రెండున్ను, పిసికి చట్టిలో వేసి పైన యెఱ్ఱమన్ను నూరి గడ్డకుచరిమియాగుడ్డను పైన కప్పి కరుకుచేసి నీళ్లుపోసి కషాయం కాచి వడియగట్టి అందులో తాటి కలకండ వేసి తాగించితే నీరు దిగును.

బంగిఆకు కాలుపలం, మిరియాలు- కాలుపలం; యీ రెండున్ను, తెల్లగా భస్మముచేసి అందులో చింత గింజల పైబరుడు కాలుపలం, వేసి తవ్వ నీళ్లుపోసి అర ఆళాకుగా దించుకొని కాలువరాయెత్తు, వెలిగారభస్మం వేసి యిస్తె, నీరుదిగును.

నీరుకట్టుకు పట్టువేయుక్రమం,— సోపు- యెఱ్ఱమన్ను- పెట్లుప్పు- రేలపండు- ఈదినుసులు నున్నగానూరి వుడికించి కడుపుమీద పట్టువేస్తె, నీరు దిగును.

రక్తమూత్రానికి,— తెల్లమంచారపుపట్ట- ౧పలం, దంచి ఆవు మజ్జిగ పోసి పిసికి వడియగట్టి పూటకు ఆళాకు వంతున, రేపుమాపు ౩ దినాలుపుచ్చుకొంటే రక్తమూత్రంమానును. ఇందుకు పత్యం ఆవుమజ్జిగ అన్నం.

ఎళనీరుకాయను రాత్రి కుండలో వేసినీళ్లుపోసి వుడకబెట్టి రంధ్రంచేసి అందులో ౨వరాలయెత్తు, చిల్లగింజలు నలియగొట్టి, నేలవుసిరికె వేళ్లు ౨ వరాలయెత్తు, నలియగొట్టి యీ రెండున్ను, రంధ్రం చేసిన కాయలో వేసి పైనమూతగట్టి తెల్లవారినవెనుక నీరువంచుకొని అందు

లోవున్న వేళ్లున్ను గింజలున్ను మెత్తి కాటుకవలె నూరి ఆనీళ్లలోకలిపి యిస్తేను, రక్తమూత్రం మానును. రేపు మాపు ఈ ప్రకారం ౩ దినాలు ఇచ్చేది. ఇచ్ఛాపత్యం.

కొయ్యలెక్క- ౧ పలం, మిరియాలు- పరకపలం, యీ ౨ ఘన్ను, మేకపాలు పోసి నున్నగా నూరి మేకపాలులో కలిపి- ౩ పూటలు యిస్తేరక్తమూత్రం మానును. యిచ్ఛా పత్యం.

నీరుకట్టుకు,— రాతిసున్నం- విరియబోసిన పైతేటనీళ్లు- ౧ పలం, పన్నీరు- ౧ పలం, కలబందరసం- ౧ పలం, యీ ౩ న్ను, కలియబోసి పావెత్తు, వెలిగారం బొరుగుచేసి కలిపియిస్తే నీరుకట్టు దిగును.

చల్లగెడ్డలు కొట్టి పిడిచిన రసం- ౧ పలం, తెల్లచక్కెర- అరపలం, వంగభస్మం- గురిగింజయెత్తు, కూడా చేర్చి యిస్తేను, నీరుదిగును.

వెణితురు ఆకు నూరి గోరోజనం- చక్కెర చేర్చి యిస్తేను, నీరుదిగును. మెనుము పెరుగుతో యిచ్చేది.

బాలింతలకు చనుపాలు పడేటందుకు,— రావిచెట్టు మొగ్గల చిగుళ్లు నూరిన ముద్ద ౪ పలాలు, పెన్నేరుగెడ్డ- నూరినముద్ద నిమ్మకాయంత, పచ్చిబియ్యం పిండి ౧ అళాకు, మంచిబెల్లం- ౭ పలాలు, పాగుచేసి యీదినుసులు పాగులోవేశి ముద్దచేసి నూరు అతిరసాలుగ నేతిలో కాలిచి వుంచుకొని పూటకు వొక్క అతిరసం వంతున, రేపుమాపు ౪౦ దినములు పుచ్చుకొంటె పాలు పడును నాలుగు బిడ్డలకు యియ్యవచ్చును.

తామరవిత్తులు పొడిచేసి పాలతో తాగితే బిడ్డకన్నవాని చన్నులయందు పాలుచేపును.



మరిన్ని వొక క్రియ,— తామర తూండ్లు ౭ దినాలు, రేపు మాపు భక్షించితే బిడ్డకన్నదాని చన్నుల యందు పాలుపడును.

బిడ్డకన్నకడుపు చిన్నదయ్యే టందుకు,— జాజివేరునూరి చల్లతో తాగితే బిడ్డ కన్నవాని కడుపు చిన్నదవును.

మరిన్ని వొకక్రియ,— కూరపసుపు- నెల్లికాయ- నెయ్యి- యీదినుసులు నూరి తేనెతో తాగితే బిడ్డకన్నదాని కడుపు చిన్నదవును.

శోభపాండువులకు,— తెల్లవుప్పివేరుపట్ట- ౪ పలాలు, నీరుముళ్లిసమూలం యెండినది ౪ పలాలు, ములు గోరింట వేళ్లు- ౩ పలాలు, సన్నపల్లేరు- సమూలం యెండినది- ౩ పలాలు, గుంట గలిజేరు సమూలం యెండినది ౨ పలాలు, తొళసివేళ్లు యెండినది- ౨ పలాలు, అడవి చిట్టివేళ్లు యెండినది- ౨ పలాలు, చేకొండతిఆకు యెండినది- ౨ పలాలు, కరకకాయ లోలు- ౨ పలాలు, తిప్పతీగె- ౧ పలం, చేదుపొట్ల- ౧ పలం, పాతయినుము ( అనగా చిట్టము ) ౩ పలాలు, నీలివేళ్లు- ౨ పలాలు, యివి అన్ని నలియగొట్టి ౮ పళ్ల నీళ్లుపోసి ౧ పడిగా కాచి నవివడియగట్టి పూటకు అర అళాకు కషాయములో కాలుపలం, తేనెపోసి హయద్రావకం ౬ బొట్లు విడిచి యిస్తేను, ౭ దినాలకు శోభపాండు, కామాల యివి యెల్ల మానును. పులుసు వర్జితం.

బహుమూత్రానికి,— వరగోగు చెక్క- ౧ పలం, సుగంధపాల- ౧ పలం, పరంగిచెక్క- ౧ పలం, తంగేడుపట్ట- ౧ పలం, జిలకర- ౧ పలం, తంగేడు విత్తులు- ౨ పలాలు, తంగేడు పువ్వు- ౪ పలాలు, సారపేళ్లు- అరపలం, కర్పూర శిలాజిత్తు- అరపలం, చిల్ల గింజలు- అరపలం, శొంఠి-

కరకాయ- ౧ పలం, యీదినుసులు అన్ని నలియగొట్టి వూటకు అరపలం, వంతున కషాయం కాగబెట్టి యెత్తుకొని అభ్రక శింధూరం అరగురిగింజెత్తు పెట్టి ౭ దినాలు రేపుమాపు యిస్తే బహుమూత్రం మానును.

పట్లనొప్పులకు,— మైనపుతీగె -౨ పలాలు, పరంగిచెక్క- ౨ పలాలు, నన్నారివేరు- ౧ పలం, వాయువిళంగం- ౧ పలం, మిరియాలు- ౧ పలం, పెన్నేరుగడ్డ- ౧ పలం, శొంఠి- ౧ పలం, యీదినుసులు- నలియగొట్టి- వూటకు- అరపలం వంతున- కషాయంకాచి- కషాయములో భల్లాతి లేహ్యం వరాయెత్తు, చేర్చియిచ్చేది- రేపుమాపు ౭ దినములు యిచ్చేది పట్లనొప్పులు మానును. పులుసు వర్జితం.

సద్గురువే,— సన్నిపాతము కలుగుటకు కారణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

సన్నిపాతము,— విశుకటముగా కారమును, సేవించుట వలన పిత్తము, మధురమును, సేవించుట వలన వాతము, పులుసు సేవించుట వలన శ్లేష్మము, ప్రకోపించును, మరియును దానిని సంకరముగా సేవించుట వలన ధాతువులకు ద్వంద్వరూపము గలుగు సర్వరసములను, వికుకటముగ సేవించుట వలన సన్నిపాతములు, జనించును మరియు ఋతుదోషము, గ్రహము సోకుట, విష సంబంధము, పాలదోషము, జన్మనక్షత్రపీడ, సూర్యాది గ్రహపీడ, అతి పాపము గర్భస్రావము వీని వలన సన్నిపాతము జనించును.

సద్గురువే,— సన్నిపాత నిదానమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.



సన్నిపాత నిదానము,— పులుసు- స్నిగ్ధోష్ణము, కారముగల పదార్థసేవన, మద్యము, వగరు, వీనిసేవ వలనను కామోద్రికము వలనను- అతిరూక్ష, కడు జడత్వముగల పదార్థ సేవవలనను - అఖండ మాంస భక్షణము, శీతపదార్థ సేవన- శోకము, శ్రమ, చింత పిశాచబాధ అత్యంత స్త్రీ భోగము యీ మొదలగు వానివలనను చైత్రము వైశాఖము ఆశ్వయుజము కార్తికము- శ్రావణము బాద్రపదము అతిఋతుదోషముల వలనను మనుజులకు తరుచుగా సన్నిపాతములు ప్రకోపించును.

పిశాచ పీడ- కోపము- చింత- భీతి- తిరస్కారము మొదలగు వాని వలనను సూర్యాది గ్రహ సంబంధము వలనను భయపడుట వలన సన్నిపాతము జనించును.

కోపక్రోధమువలన పైత్యము ప్రకోపించును, శాపము, అభిచారము వీనివలన భయంకరము లయిన సన్నిపాతమను జ్వరము జనించును- యీ రెండును అసాధ్యములు.

సద్గురువే,— సన్నిపాత లక్షణములను తెలియచేయ వలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

సన్నిపాత లక్షణము,— రాత్రి మేల్కొని యుండుట పగలు కృశించి యుండుట మూర్ఛ, శరీరమునందు కడుదాహము వాతము ప్రకోపించి యుండుట చలి బెట్టుట చెమట బట్టుట అసంగతముగ మాటలాడుట రొమ్ము నొచ్చుటలేక రొమ్ములో మండుట శ్వాసకాసలు విదాహించుట శరీరముచల్లనైయుండుట జ్వరము, దప్పి, శిరస్సు, నొచ్చుట, నాలుక పిడక వలెయెండి, కృశించి యుండుట శరీరము గగుర్పొడుచుట యీలక్షణములు గలది సన్నిపాత జ్వర

మని తెలియ వలయును.

సన్నిపాత లక్షణము,—— కీళ్ల యెముకలు- తలనొచ్చుట- దాహము- శైత్యము- తంద్రము- అరుచి- దబ్బర లాడుట- హీన స్వరము- చెవులు ఘడియలుపడుట, కన్నుల మొనలుయెఱ్ఱనైయుండుట, నేత్రములు క్రుంగియుండుట, నెత్తురు వమియుట, మూర్ఛ, దప్పి, రాత్రులయందు నిదురబట్ట కుండుట, నాలుక కాలినట్టుగ బిరుసుగ నల్లగ ఎఱ్ఱగనుండుట, శరీరముబద్దగించియుండుట, ఈలక్షణములు గలది సన్నిపాత లక్షణమని తెలియ వలయు, మఱియు నీసన్నిపాత జ్వరము ముదిరిన శరీరమునకు మరుపు గలుగు.

జ్వరములలో వాతపిత్త శ్లేష్మ సాంకర్య లక్షణములు గలిగి యుండిన సన్నిపాత జ్వరమని తెలియ వలయును.

సద్గురువే,—— వాని లక్షణము లెవ్వి.

శిష్యా,—— చెప్పెద వినుము.

ప్రతిక్షణమున, దాహము, ప్రతిక్షణమున శీతలము, ఎముకల కీళ్లు- శిరస్సు వీనియందు శూల, కండ్లయందు నీరు కారుట, నేత్రములు కలకబారియుండుట, నేత్రము లెఱ్ఱనై యుండుట, నేత్రములు క్రుంగియుండుట లేక నిక్క బొడిచి కొని యుండుట, చెవిలో శబ్దము పోట్లు, కుతికెలో ముండ్లు బారినట్లుండుట, తంద్ర మోహము, వదరుట, శ్వాసము, కాస, అరుచి, భ్రమ, నాలుక కాలిన, బొగ్గువలె నల్లనై బిరుసై ముండ్లు బారియుండుట, శరీరము మిక్కుటముగా ప్రేలుట, రక్తమిశ్రిత, లేక పిత్తమిశ్రిత, కఫము స్వల్పముగా వమియుట, తలపిసరుట, దప్పి, నిదురబట్టకుండుట, రొమ్ములలో వేదన, దీర్ఘ కాలము మీద



చెమటమాత్రముబట్టుట, మలముకొంచముగా వెడలుట, శరీరమధికముగ కృసింప కుండుట, కడు హీనస్వరము, మండలాకారంబై నలుపు యెరుపు వర్ణము గల దద్దులు శరీరమున నగుపడుట, మందముగ, మాటలాడుట, లేక మాటలాడకనే యుండుట, చెవులు వినర కుండుట, నేత్రములకు దృష్టిలేకుండుట, ఆకలి లేకుండుట, వాతపిత్త శ్లేష్మములు దీర్ఘ కాలముమీదపక్వంబులగుట, యీలక్షణములు గలది సన్నిపాత జ్వరమని తెలియ వలయును.

శరీరమునందు వేదన శిరసునందు పోట్లు సర్వాంగములు నేత్రములుమండుట నేత్రము లెఱ్ఱగ లేక పచ్చగనుండుట మూర్ఛ భ్రాంతి వదరుట రొమ్మునొచ్చుట డగ్గుత్తిక బడుట, ఎక్కుళ్లు, దగ్గు, గగుర్పొడచుట, యీ లక్షణములు గలది భయంకరమైన సన్నిపాత జ్వరమని వైద్యుడు తెలిసికొనవలయును.

సద్గురువే,—— లక్షణములు సరే నాడి యేవిధముగ నుండును.

శిష్యా,—— చెప్పెద వినుము.

నాడీ లక్షణము,—— పదుమూడు సన్నిపాతములలోను, సప్తవిధదోషములలోను నాడి కప్పైలమోపు నడుమ చుంచు బారినటులను, కుటిలముగను, తెగినటుల ఖండఖండ ములుగను, మందముగను సూక్ష్మముగను చపలముగను నడచుచుండిన రోగిమృతి జెందునని తెలియ వలయును.

సద్గురువే,—— మృత్యునాడెట్లుండును.

శిష్యా,—— చెప్పెద వినుము.

మృత్యునాడిలక్షణము,—— నడిమివ్రేలికింద, కడపటివ్రేలికింద, నాడిడమరుకమువలె నడచుచుండిన రోగి వొక దినములోగాని, 3 దినములలోగాని మృతి జెందును.

సద్గురువే,— వీటికి పరిమాణములున్నవా.

శిష్యా,— చెప్పెద వినుము.

పరిమాణము,— పిత్తాదిదోషములును, మలాదిదోషములు, బద్ధగించుట, జఠరాగ్నినసించుట, వాతాదులయొక్క సర్వదోషములు సంపూర్ణముగానుండుట, యీలక్షణములు గల సన్నిపాత జ్వరము అసాధ్యం బనియు, దోషప్రవృత్తి నొకింత అగ్ని దీపనము, సర్వలక్షణములతో కొన్ని లక్షణములు మాత్రము కలిగి యుండిన కష్ట సాధ్యంబనియు, తెలియ వలయును. సన్నిపాతము ౭, ౧౦, లేక ౧౨ దినములకు కడువుగ్రంబై శాంతిచెందినను చెందును లేకజంపినను జంపును. అటుకాదేని ౧౪, ౨౦, ౨౧, దినములకు శాంతి చెందినను చెందును. లేక జంపినను జంపును.

సద్గురువే,— సన్నిపాత సాధ్యాసాధ్యంబుల నామములు మరల తెలియ చేయవలెను.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. తంద్రిక.
౨. తాంద్రిక.
౩. చిత్తవిభ్రమ.
౪. జిహ్వక.
౫. ప్రలాప.
౬. రుగ్దాహ.
౭. కంఠకుబ్జ.
౮. కర్ణిక.
౯. రక్తష్ఠీ.
౧౦. అంతక.
౧౧. భగ్ననేత్ర.



౧౨. శీతాంగ.
౧౩. అభిన్యాస.

సద్గురువే,— యిట్లు ౧౩ చెప్పితిరి సరే సాధ్యాసాధ్యంబు తెప్పి.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. తంద్రిక సన్నిపాతలక్షణం,— వాపు, శరీరము వాత పూరితముగ నుండుట, తరుచుగపొర్లుట, శ్లేష్మప్రకోపము, సంతాపము, సత్వముతక్కుయించుట, నిదురబట్టకుండుట, యీలక్షణములుకలిగి పూర్వరూప, జనిత, శూలతోగూడి అంగములు శోభించి యుండునది, తంద్రికసన్నియని తెలియ వలయును.

డిటో ఎల్లప్పుడునోరు- శ్లేష్మపూరితముగ నుండుట, శూల- నాసికములోకడు వేదన, కన్నులయందు- నీరుకారుట, యీలక్షణములు గలది సందిక సన్నియని- తెలియవలయును, యిందు, శుభకరనాడులు- కలిగియుండిన- సాధ్యము, అశుభకరనాడులు- కలిగియుండిన- అసాధ్యము అశుభాశుభకరనాడులు- అష్టదాతువు- నిదానము వలన తరుచుగా నెరుంగ వలయును.

సద్గురువే,— తాంద్రిక సన్ని లక్షణము యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

౨. తాంద్రికసన్నిపాతలక్షణం,— తంద్ర, శూల, జ్వరము, శ్లేష్మము, దప్పి, వాంతులు, మెడవాచియుండుట, బొంగు పోయినటుల మాటలాడుట, అన్నమునం దిచ్ఛలేకుండుట, శ్వాసము తెమర వెడలుట యీలక్షణములుగలిగి, తంద్ర విడువకుండునది తాంద్రిక సన్నియని తెలియవలయును.

డిటో అధికముగా తంద్ర శూలజ్వరము తెమర వెడలుట, దప్పి వలన రోగి కడుపీడి తుడుగ నుండుట, నాలుక

నల్లనై దళమై కఠినమయి ముండ్లుబారి యుండుట, అతిసారము శ్వాస బడలిక శరీరము మండుట చెవిటిదనరాకుండుట మిక్కుటముగా కంఠమునందు జడత్వము శేయం బగలు పరుండి యుండుట యీలక్షణములు గలిగి తంద్ర విడువ కుండునది తాంద్రిక సన్నియని తెలియ వలయు ఇది యసాధ్యము.

డిటో వదరుట తంద్ర నాలుక నల్లనై ముండ్లుబారి కఠినమయి ద్రవము లేకుండుట శరీరము పుష్టించుట తాపము, అతిసారము, శ్వాస, శరీరమునందు దురద నేత్రములు విశాలమయి పెద్దవిగ నుండుట, కన్నులయందు నీరుకారుట, తీవ్రజ్వరము యీలక్షణములుగలిగి తంద్ర విడువ కుండునది తాంద్రిక సన్నియని యెరుగవలయు.

సద్గురువే,— చిత్తవిభ్రమ సన్నిలక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

౩. చిత్తవిభ్రమసన్నిలక్షణం,— శరీరమున, మద మెక్కుట, మోహము, భ్రమ, తాపమగుట, పాడుట, వదరుట, ఆడుట, శరీరము గురు తెరుగకుండుట, శరీరపీడ వెఱ్ఱిచూపులు తెలివిగలవానివలెనుండుట, యీ లక్షణములు గలది చిత్తవిభ్రమ సన్నియని తెలియ వలయును.

డిటో సర్వాఅవయవములు వైకల్యమును జెంది యుండుట, వాతపిత్తమును ప్రకోపించుట, భ్రమ, ప్రలాపము కనుబొమలు ముడుచుకొనుట, పాడుట, ఆడుట, వదరుట, యీలక్షణములు గలది కడుభయంకరమైన చిత్తవిభ్రమ సన్నియని తెలియ వలయును.

సద్గురువే,— జిహ్వాక సన్నిలక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.



౪. జిహ్వాకసన్నిలక్షణం,— శ్వాసకాసలు, సంతాపము, మతి చాంచల్యము, నేత్రములుమూతలుపడుట, నోటకఫము వెడలుట, నిట్టూర్పు, వాతము వెడలుట, చెవుడు, మూగతనము ఈ లక్షణములు గలిగ నాలుకకఠినమై ద్రవములేక ముండ్లు బారియుండుట జిహ్వాక సన్నియని తెలియ వలయు ఇది రోగిని జంపును.

డిటో ఊర్ధ్వ శ్వాసము, తాపము, దగ్గు, నాలుక కఠినమై నల్లనై ముండ్లు బారియుండుట, స్వల్పముగ మాటలాడుట, లేకమాటలాడక నేయుండుట, చెవుడు, జడత్వము యీ లక్షణములు గలది జిహ్వాక సన్నియని తెలియ వలయు ఇది యసాధ్యము.

సద్గురువే,— ప్రలాప సన్నిలక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

౫. ప్రలాప సన్నిలక్షణం,— శరీరము వణుకుట, ప్రలాపించుట, సంతాపము, కుత్తికనొచ్చుట, శోష, శరీరము వాతపూరితముగనుండుట, గాలిని కోరుట, ప్రజ్ఞావిహీనతచే శరీరము గుఱ్ఱెరుగ కుండుట, అధికముగ వదరుట యీలక్షణములు గలిగి యేడ్చుచు వదరుచుండిన ప్రలాప సన్నియని తెలియ వలయు ఇది గలవాడు శీఘ్రముగా పితృ లోకమున కేగును.

డిటో శరీరమువణుకుట, వదరుట, సంతాపము శరీరము నొచ్చుట, దగ్గు, ఎక్కుళ్లు, తాపజ్వరము యీలక్షణములు గలది ప్రలాప సన్నియని తెలియ వలయును.

సద్గురువే,— రుగ్దాహ సన్నిలక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

౬. రుగ్దాహ సన్నిలక్షణం,— మోహతాపము, వదరుట, కుత్తికపగిలి

నొచ్చుట, శరీరము చక్రాకారముగ తిరుగుట, బడలిక, పొరలుట, కడుదప్పి, శరీరజాడ్యము- శ్వాస, యీలక్షణములుగలిగి,(కుతుకపగిలి నొచ్చునది,)రుగ్దాహసన్నియని తెలియవలయు.

డిటో వదరుట, తాపము, మోహము, కుతికపగిలినొచ్చుట, శరీరము దిరుగుట, పొరలుట, కడుదప్పి, కాసము శరీరభారము, శరీరకంపము, మొరబెట్టుట, లలాటము,కుతిక, వీని యందు చెమట యీ లక్షణములు కలిగ కుతికపగిలి నొచ్చునది రుగ్దాహ సన్నియని తెలియ వలయు.

సద్గురువే,— కంఠకూర్జ సన్నిలక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

౭. కంఠకూర్జసన్నిలక్షణం,— తలనొచ్చుట, మెడకువియబడుట, దాహము, మోహము, వణుకు, జ్వరము,రక్తవాతసంబంధపీడ, చెక్కిళ్లు కిట్టుకొనుట, సంతాపము, వదరుట, మూర్ఛ, యీ లక్షణములు గలది కంఠకూర్జ సన్నియన వలయు ఇది కష్టసాధ్యము.

డిటో మోహము, దాహము, తలవణకుట, మెడ కుదియబడుట, మూకత్వము, విలపించుట, తాపము, మూర్ఛ, శరీరము శైదిల్యము చెందుట, దగ్గు, వాంతి, ఎక్కిళ్లు, డగ్గుత్తికబడుట, తల నొచ్చుట, యీలక్షణములు గలది కంఠకూర్జసన్నియని తెలియ వలయు.

సద్గురువే,— కర్ణిక సన్ని లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెదవినుము.

౮. కర్ణిక సన్ని లక్షణము,— వదరుట, చెవుడు,కుతికబట్టుకొని నట్లుండుట, శరీరమునందు వ్యేధ, శ్వాస,దగ్గుట,జొల్లుకారుట, జ్వరము, సంతాపము, చెవిచెక్కిళ్లు వీనిమధ్యయందు వాపు యీలక్షణములుగలది కర్ణికసన్నియని తెలియ వలయు దీనినిపండితులు కష్టసాధ్యమని వచించెదరు.



కర్ణిక సన్నిలక్షణం,— వదరుట, నాలుకపగిలియుండుట,ఎక్కిళ్లు,దగ్గు, శరీరకంపము, చెవికొనలువాచుట, తాపము, పలుమారు లేచుట, ఈలక్షణములుగలది కర్ణికసన్నియని తెలియవలయును.

డిటో పైచెప్పబడిన ఆరు సన్నిపాతములలో నాడిస్థానము విడనాడకను నిర్మలముగను కౌటిల్యరహితంబుగను- సూక్ష్మతావిహీనంబుగనుండిన- యీసన్నిపాతములు- సాధ్యములని తెలియ వలయును.

డిటో రుగ్దాహము, అంతకము,భగ్ననేత్రము, కంటకూర్జము,రక్తష్ఠీవి, శీతాంగము, అభిన్యాసము, అనునీయేడు సన్నిపాతములు- అసాధ్యంబులు- అట్లగుటచే- వానికి తటుమగాచికిత్స- చేయంజనదు.

సద్గురువే,— రక్తేష్ఠి సన్నిలక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

౯. రక్తేష్ఠి సన్నిలక్షణం,— రక్తముగ్రక్కుట, జ్వరము, వాంతి, దప్పి, మూర్ఛ, శూల, అతిసారము, ఎక్కిళ్లు, కడుపు ఉబ్బరము, శరీరము చక్రాకారముగ దిరుగుట, సంతాపము, శ్వాస తెలివిలేకుండుట, నాలుకనల్లగాగాని, యెఱ్ఱగాగాని మండలములుగగాని నుండుట, ఈలక్షణములు గలది రక్తేష్ఠిసన్నియని తెలియవలయు ఇదిప్రాణహానిని చేయుటయందు ప్రసిద్ధిచెందినది.

డిటో నాలుక, పెదవులు పగిలి తీవ్రముగా రక్తముగారుట, జ్వరము, దప్పి, మోహము, మూర్ఛ, ఎక్కిళ్లు, అతిసారము, తబ్బిబ్బులాడుట, తలతిరుగుట, వణుకుట,

నాలుక నల్లనై నల్లుండుట, ముండ్లు బారియుండుట, యీలక్షణములు గలది రక్తేష్ఠి సన్నియని తెలియవలెను. ఇది కడుభయంకరమైనది.

సద్గురువే,— అంతక సన్నిపాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

౧౦. అంతక సన్నిపాత లక్షణం,— దాహము, మోహము, శిరఃకంపము, ఎక్కిళ్లు, దగ్గు, శరీరము వణఁకుట, ఆత్మకు సంతాపము, ఈలక్షణములు కలిగి కడుపులో కడుతాపము కలిగియుండునది. అంతక సన్నియని తెలియ వలయు ఇది యసాధ్యము.

డిటో దాహము, మోహము, సంతాపము, తలవణఁకుట, వదరుట, వాంతి, ఎక్కిళ్లు, జ్వరము, యీలక్షణములు గలది అంతక సన్నియని తెలియ వలెను ఇదియసాధ్యం.

సద్గురువే,— భగ్ననేత్ర సన్నిలక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెదవినుము.

౧౧. భగ్ననేత్ర సన్నిలక్షణం,— జ్వరమువలన జలక్షయము, చెవులు వినరాకుండుట, నిట్టూర్పులు విడుచుట, నేత్రములు కృంగియుండుట, మోహము, వదరుట, శరీరము తిరుగుట, శరీరకంపము దుఃఖించుట, యీలక్షణములు గలది భగ్ననేత్రసన్నియని తెలియవలయు ఇదియసాధ్యంబగుటచే రోగికడు శీఘ్రముగ ప్రాణములు విడుచును.

డిటో నేత్రములు కృంగి యుండుట, నేత్రములయందు ఎల్లప్పుడు నీరుకారుట, నేత్రములకు చూపు లేకుండుట, వదరుట, భ్రమ పడుట, వణఁకుట, యీలక్షణములు గలది భగ్ననేత్ర సన్నియని తెలియ వలయును. ఇది యసాధ్యము.



సద్గురువే,— శీతాంగ సన్నిలక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

౧౨. శీతాంగ సన్నిలక్షణం,— శరీరం, మంచువలె చల్లగనుండుట, శరీరం, వణఁకుట, శ్వాస, ఎక్కిళ్లు, సర్వాంగములు శిథిలములైయుండుట, స్వరభంగము ప్రలాపము, అనాయాసముగ, శ్రమతో ఉగ్రసంతాపము, దగ్గు, వాంతి, అతిసారము, దుఃఖము, యీలక్షణములు గలది శీతాంగ సన్నియని తెలియ వలయు. దీనియందు శరీరము, శీతలముగా నుండుటచే త్వరలో మరణమునకు, హేతుకరంబగును.

డిటో సర్వాంగములు చంద్రునివలె చల్లగనుండుట, కాస శ్వాసలు, ఎక్కిళ్లు, సర్వాంగములు, శైథిల్యము, వాంతి, సంతాపము, మూర్ఛ, అతిసారము, శరీరకంపము యీగుణములు గలది శీతాంగసన్నియని తెలియవలయు.

సద్గురువే,— అభిన్యాస సన్నిలక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

౧౩. అభిన్యాససన్నిలక్షణం,— వాతపిత్తశ్లేష్మనాడులు, ప్రకోపించినలు మా రెగి రెగిరినడుచుట, ముఖమునిగనిగలాడుట, నిదురబట్టకుండుట, చేష్ట లుడిగియుండుట, కడుకష్టముమీద మాటలాడుట, బలిమి కొరవడుట, శ్వాసాదులు, వెడలక బిగబట్టుట, యీ లక్షణములు కలది అభిన్యాస సన్నియని తెలియ వలయు. ఇది మృత్యుతుల్యముగ నుండును.

డిటో వాతపిత్త శ్లేష్మనాడులు, కలసి ప్రకోపించుట, జ్వరము, శ్వాస, ముఖము మెఱయుట, అధికనిద్ర, అంగములయందు నొప్పి, తాపము, బలము, క్షయించుట, దప్పి, జాడ్యము, యీలక్షణములు గలిగి భయంకరము

గ నుండునది, అభిన్యాస సన్ని లక్షణమని తెలియ వల

యు. ఇదియసాధ్యము.

సద్గురు వే,— సన్నిపాత భేదమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

సన్నిపాత భేదం,— సన్నిపాతములు, దాహశీతాది భేదములచేద్వివి ధములు, అందు దాహాది లక్షణములతో గూడిన సన్ని పాతములు ఆరు, శీతాది లక్షణములతో గూడిన సన్ని పాతములు ఆరు, అభిన్యాసంబన నొకటియు గూడి సన్నిపాతములు ౧౩.

సద్గురు వే,— శీతాదిసన్నిపాత వివరమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శీతాది సన్నిపాతం,— తంద్రిక, తాంద్రిక, జిహ్వాక, కర్ణిక, ప్రలా ప, చిత్తవిభ్రమ, అనుఆరున్న, సన్నిపాతములు, శీతా ది లక్షణయుక్తంబులై శ్లేష్మ వాత ప్రకోపములు గల విగ నుండును అట్లగుటచే యవినసాధ్యంబులు.

సద్గురు వే,— దాహాద్యుగ్ర సన్నిపాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

దాహాద్యుగ్ర సన్నిపాత లక్షణములు,— భగ్ననేత్ర, రక్తష్ఠీవి, శీతాం గ, అంతక, కంఠకూర్జ, రుగ్దాహ, ఈ ౬ సన్నిపా తములు, దాహాది లక్షణముతోగూడి కేవలపిత్తాధిక్యము గలవైయుండు యీఆరు సాధ్యములు వాతపిత్త శ్లేష్మ ములు మూడును ప్రకోపించి సమానంబులై చేష్టా వి హీనంబులై మనస్సుతో గలసి క్రమమును దప్పి యుం డునది, అభిన్యాస సన్నియని తెలియవలయు. ఇది నిశ్చ యముగా మనుజుని జంపును.

సద్గురు వే,— సన్నిపాత దినప్రమాణమెట్టిది.



శిష్యా,— చెప్పెద వినుము.

సన్నిపాత దినప్రమాణము,— తంద్రిక సన్నికి ౭ దినములు, అంతక సన్నికి ౧౦ దినములు, రుగ్దాహ సన్నికి ౩౦ దినములు, చిత్తవిభ్రమసన్నికి ౨౧ దినము, శీతాంగసన్నికి ౧౫ దిన ములు, తాంద్రిక సన్నికి ౨౫దినములు, లేక ౭దినములు, కంఠకూర్జ సన్నికి ౧౩ దినములు, కర్ణిక సన్నికి ౩ మాస ములు, భగ్ననేత్రసన్నికి ౮ దినములు, రక్తష్ఠీవి సన్నికి౧౦ దినములు, ప్రలాపసన్నికి ౧౮ దినములు, జిహ్వాకసన్నికి ౧౬దినములు, అభిన్యాస సన్నికి ౧౬ దినములు, కాలప్ర మాణంబు. అట్లగుటచే తంద్రికము, తాంద్రికము, ప్ర లాపము, చిత్తవిభ్రమము, జిహ్వాకము, కర్ణికము, అను నాఱు అసాధ్య సన్నిపాతములు, పైచెప్పబడిన కాలక్ర మముగా నివర్తించినను నివర్తించును- లేక చంపినను చంపును. అంతకము, రుగ్దాహము, శీతాంగము, కంఠకూ ర్జము, అభిన్యాసము, రక్తష్ఠీవి భగ్ననేత్రము, అను నే డు అసాధ్య సన్నిపాతములు, వాని వాని కాలక్రమము గా తలుచుగ చంపును.

సద్గురు వే,— త్రయోదశ సన్నిపాత విశేషములు యెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

త్రయోదశ సన్నిపాత విశేషములు,— వాతాధిక్యముగల సన్నిపాత ము, పిత్తాధిక్యము గల సన్నిపాతము, శ్లేష్మాధిక్యముగ ల సన్నిపాతము, వాతపిత్తాధిక్యముగల సన్నిపాతము, వాతశ్లేష్మాధిక్యముగల సన్నిపాతము, పిత్తశ్లేష్మాధిక్య ముగల సన్నిపాతము, వాత పిత్తశ్లేష్మాధిక్యముగల స న్నిపాతము, వాతము వృద్ధిజెంది పిత్తము సమముగ క ఫము క్షీణముగనుండు సన్నిపాతము, వాతము సమము

గ పిత్తము వృద్ధిజెంది కఫము క్షయించియుండు సన్నిపాతము, వాతము క్షయించి పిత్తము వృద్ధి యయిన కఫము సమముగానుండు సన్నిపాతము, వాతము వృద్ధిజెంది పిత్తము క్షయించి కఫము సమముగా నుండు సన్నిపాతము, వాతము సమముగ పిత్తము క్షయించి కఫము వృద్ధి జెందియుండు సన్నిపాతము, యిటుల సన్నిపాతములు ౧౩ విధంబులుగ నుండును, విస్ఫారకము, ఆశుకారి, కంపనము, బభ్రు, శీఘ్రకారి, భల్లము, పుటపాలకము, సమ్మోహకము, పాలకము, యామ్యము, క్రకచము, కర్కటకము, వైదారికము , అని నామంబులు గలవు.

సద్గురువే,— విస్ఫారక సన్నిపాతలక్షణమెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. విస్ఫారక సన్నిపాతలక్షణము,— శ్వాసము, కాసము, భ్రమ, మూర్ఛ, పలవరింత మోహము, వణుకు, పక్క శూల, ఆవలింత, నోరువగరుగ నుండుట, యీలక్షణములు వాతాధిక్యము గల సన్నిపాతము నందు, కలిగి యుండును.

సద్గురువే,— ఆశుకారి సన్నిపాతము ఎట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

౨. ఆశుకారి సన్నిపాతము,— అతిసారము, భ్రమ, మూర్ఛ, ముఖపాకము, శరీరమునందుర క్తబిందువులుచూపుట, సర్వాంగములయందు అధిక తాపము, ఇవి పిత్తాధిక్యము గల సన్ని పాతమునందు కలిగి యుండును.

సద్గురువే,— కంపన సన్నిపాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

౩. కంపనసన్నిపాతలక్షణం,—జాడ్యము, గద్గద భాషణము, గాత్రుల



యందు, నిద్రించునపుడు నేత్రములు స్తంభవముగ నుండుట, నోరు తియ్యగనుండుట, యీలక్షణములు కఫాధిక్య సన్నిపాతమునందు కలిగియుండును.

సద్గురువే,— బభ్రుసన్నిపాత లక్షణమెట్టివి.

శిష్యా,— చెప్పెదవినుము.

బభ్రుసన్నిపాతలక్షణము,— వాత పిత్తాధిక్యముగల సన్నిపాతమునందు, జ్వరము, మదము, దప్పి, నోరుయెండుట, తంద్ర, కడుపు వుబ్బరము, అరుచి, శ్వాసకాసములు, భ్రమ, శ్రమము, ఇవికలుగును, బభ్రు సన్నిపాతములని బుషులు చెప్పుదురు.

సద్గురువే,— శీఘ్రకారి సన్నిపాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శీఘ్రకారి సన్నిపాత లక్షణమెట్టివి,— శీతజ్వరము, మూర్ఛ, ఆకలి, దప్పి, పార్శ్వములయందుపట్టు, శూల, చమట లేకుండుట, తంద్ర, శ్వాసము, ఇది వాత శ్లేష్మాధిక్యముగల సన్నిపాతమునందు కలిగియుండును, శీఘ్రకారి సన్నిపాతమనబడును, చికిత్సయందసాధ్యము ఒక అహోరాత్రములోపల మనుజుని చంపును.

సద్గురువే,— బల్లసన్ని పాతలక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

బల్లసన్నిపాత లక్షణము,— శరీరము యొక్క లోభాగమునందు విశేష తాపము, పైభాగమునందుశీతము, విశేషదప్పి, కుడి పార్శ్వమునందు పోట్లు, రొమ్ము, శిరము, కంఠము, వీనియందుపట్లు, శ్లేష్మపిత్తముచే కారి వమియుట, కంఠమునందునొప్పి, మలబంధము, శ్వాసము, ఎక్కిళ్లు, తంద్ర, పిత్త శ్లేష్మాధిక్యము గల సన్ని పాతము నందు కలిగి

యుండును.

సద్గురువే,— కూటపాలక సన్నిపాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

కూటపాలక సన్నిపాత లక్షణము,— వాతాది త్రిదోష ప్రకోపాధిక్యముగల సన్నిపాతమునందు, ప్రకోపించి యుండు వాతాధి త్రిదోషముల, లక్షణములన్నియు కలిగి యుండును, ఇది, అన్నివ్యాధులకంటె మిగుల దారుణమయినది, దీనియందు పెద్దయూపిరి, విశేషదప్పి, అవయవములు, నేత్రములు, ఇవి స్తంభనగతమైయుండుట, ఈ లక్షణములుకలిగి యుండును, ఇదిమూడు దినములలోపల రోగియొక్క ప్రాణమును హరింపచేసును, ఈసన్నిపాతముకలిగియుండు వానినిచూచి కొందరుమూఢులు, అకాలములో, సంచరించునట్టి, రాక్షస గ్రహములు, సోకినవనియు, కొందరుపిశాచగ్రహము సోకినవనియు, కొందఱు యక్షగ్రహము వలన జనించిన దనియు, మరి కొందరు మారణాది వుపయోగమువలన జనించిన దనియు వచించెదరు.

సద్గురువే,— సమ్మోహ సన్నిపాత లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

సమ్మోహ సన్నిపాత లక్షణము,— వాతము వృద్ధినై, పిత్తము సమముగ కఫము క్షయించినదిగా నుండు సన్నిపాతము నందు, పలవరింత, ఆయాసము, మోహము, వణుకు, మూర్ఛ, తంద్ర, భ్రమ, ఒక పార్శ్వమునందు శూల, ఇవి జనించి యుండును.

సద్గురువే,— పాలక సన్నిపాతమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.



పాలకసన్నిపాతము,— వాతముసమముగనుండి పిత్తమువృద్ధిచెంది, కఫము క్షయించియుండు సన్నిపాతము నందు, మూర్ఛ, పలవరింత, మోహము, తలనొప్పి, కాసము, శ్వాసము, భ్రమ, తంద్ర, ప్రజ్ఞహాని, రొమ్మునొప్పి, నేత్రేంద్రియ ద్వారములనుండి రక్తము వెడలుట, నేత్రములు నెఱ్ఱగ స్తబ్ధముగ నుండుట, యీలక్షణములుగలుగును, ఇది మూడు దినములలోపల మరణమును కలుగజేయును.

సద్గురువే,— యామ్య సన్నిపాత మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

యామ్య సన్నిపాతం,—వాతహీనమై, పిత్తము ప్రవృద్ధియై, కఫముసమముగనుండు సన్నిపాతమునందు, హృదయమున మంట, యకృత్తు ప్లీహమున అంత్రము, ఊర్ధ్వాధోమార్గముగా, చీము, రక్తము వెడలుట, దంతములు రాలిపడుట యీ లక్షణములు కలిగియుండును, శీఘ్రము మరణము కలుగును.

సద్గురువే,— క్రకచ సన్నిపాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

క్రకచ సన్నిపాత లక్షణము,— వాతము, పవృద్ధియై, పిత్తము క్షయించి, కఫము సమముగా నుండు సన్నిపాతమునందు, పలవరింత, ఆయాసము, మోహము, వణకు, మూర్ఛ, భ్రమ, ఇవికలుగుటయేగాక, మరణము సంభవించును.

సద్గురువే,— కర్కట సన్నిపాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

కర్కటసన్నిపాత లక్షణము,— వాతము సమముగా, పిత్తము క్షయించినదిగా, కఫము వృద్ధిజెందినదిగానుండు సన్నిపాతమునందు మిగుల దారుణమై ముఖము, విశేషముగ నెఱ్ఱగ

నుండుట, యెంత కారియుమిసినను కఫము, వెడల కుండుట, హృదయము, బాణముచే కొట్టబడినట్టు విశేషనొప్పిలో గూడి యుండుట, కండ్లు చెక్కుకొనిపోవుట, ఎక్కుళ్లు, అడుకడుక్కు చెందు చుండుట, నాలుక నిప్పుతో కాల్చ బడినట్టును, కఠినస్పర్శము గలదిగ నుండుట, కంఠము, ముండ్లచే కప్పబడినట్లుండుట, శ్వాసము వెడలు నపుడు, పావురపిట్ట శబ్దమువలె కంఠము నందు ధ్వనిగలుగుట, నోరు కఫముచే పూరింపబడి లోవౌడ, పెదవి, ఇవి యెండి రక్తవర్ణముగ నుండుట, తంద్ర, అధిక నిద్ర, మాటలు బయిటికి రాకుండుట, శరీరము నందు కాంతి తగ్గి యుండుట, ఎల్లప్పుడు వుత్సాహము లేకుండుట, అపథ్య వస్తువులయందు విశేషముగా యిచ్ఛ గలుగుట, కారి యుమియు నపుడు రక్తము స్వల్పముగ పడుట కర్కట సన్నిపాత లక్షణము.

సద్గురువే,— వైదారిక సన్నిపాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

వైదారిక సన్నిపాత లక్షణము,— వాతముక్షయించి పిత్తము సమమై కఫము వృద్ధిజెంది యుండు సన్నిపాతమునందు, స్వల్ప శూల, నడుమునొప్పి, రొమ్మునందు శూల, భ్రమ, విశేషముగాబడలిక, శిరము అస్తి, పెడతల, పెద్ద నరము, హృదయము, నోరు వీనియందు శూల, తంద్ర, శ్వాసకాసములు, ఎక్కిళ్లు, జడత్వము, ప్రజ్ఞ లేకుండుట, ఈ లక్షణములు కలిగి యుండును, ఇదిజనించిన తోడనే చికిత్స చేయించిన, ఒకానొకప్పుడు, శమించును, శమించిన తోడనే, కర్ణ మూలమునందు దారుణ మయిన, పిటిక జనించును, దీనిచేత ప్రాణాత్యమయిన కష్టము కలుగును,



దీనియందు మూడు దినములకు పైన చికిత్స చేయుట నిష్ఫలము.

సద్గురువే,— సప్తవిధ దోషములని చెప్పితిరే వాటిని వివరముగ తెలియ చేయవలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

సన్నిపాత సప్తవిధ దోషమారకోపద్రవములు,— అతి తీవ్ర జ్వరము లేక శరీరమునకు శీతలము, లేక స్వల్పజ్వరము, నేత్రాంతరములు, రెప్పలు, పాదములు, హస్తములు, నఖములు, వీనియందు రక్తము లేకుండుట, నేత్రములు కాంతి హీనములై యుండుట, చెవులలో సముద్రపు ధ్వని, వినరాకుండుట, చమటలేని జ్వరము, లేక ఆరని చమట ముఖమున కాంతి లేకుండుట, నేత్రములు క్రుంగియుండుట, నేత్రములు కృశించి సూక్ష్మములై యుండుట, బొడ్డు, హృదయము, నాసిక, కాళ్లుచేతులు, కడు చల్లనై యుండుట, కడుతీవ్రమయ్యిన శిరోరోగము, ఎగవూపిరి ధనుర్వాతము, ఎక్కుళ్లు, శరీరమంతట వణుకు, తల వణుకు, అపస్మారము, కుతికలో శ్లేష్మము అడ్డపడుట, పరిమళ ద్రవ్యముల వాసన; నాసికకు తెలియకుండుట, మలము కపిల వర్ణముగ వెడలుట, నాడి మూడు వ్రేళ్ల క్రింద, ఖండ ఖండములుగనేని లేక చపలముగ మెఱుపు వలెనేని లేక కుటిలమై వేగముగనేని నడచుట, వాతపిత్త శ్లేష్మనాడులు, మూడును గలసి తంతివలె నేకముగ నడచుట, నాడిముందుగ పిత్తగతి, వెనకవాతగతి, దానికి వెనక శ్లేష్మగతి, గలదై నడచుట, పలుమారు చక్రము వలె తిరుగుట, మందగతిగా నడచుట, ఈదుర్గుణములలో నొకటి, రెండు, మూడు, సర్వసన్నిపాతములోను, స

ప్తవిధదోషములలోను, జనించిన వానితోడ పైజెప్పిన వికారములును గూడియుండిన, అసాధ్యం బగుటచే ఆరోగి మరణము జెందు అట్లగుటం జేసి సన్నిపాత సప్తవిధ దోష సాధ్యాసాధ్యముల నెఱిగి చికిత్స చేయవలయును.

డిటో నేత్రములు, రక్తోద్రిక్తములై యుండుట, శరీరము కృశింపకుండుట, రొమ్మునొచ్చుట, ఎల్లప్పుడు శ్వాసము వెడలుట, ఆరనిబంక, చమట, సత్వము లేకుండుట, అగ్నిమాంద్యము, ఈ లక్షణములు పదుమూడు సన్నిపాతములలోను సప్తవిధ దోషములలోను గలిగి యుండిన ఆరోగి, మరణము జెందునని, యెఱింగి చికిత్స చేయం జనదు.

డిటో నాలుకనల్లగనుండుట, నోరు కంపుచేసుట, నేత్రములు పగిలి క్రుంగియుండుట, తలమీదపక్షిదన్నినట్లుండుట, యీలక్షణములు పదుమూడు సన్నిపాతములలోను సప్తవిధ దోషములలోను కలిగినది, ఆరోగి బ్రతుకడని నెరిగి చికిత్స చేయం జనదు.

సద్గురువే,— నిత్యనాడి యెట్లుండును.

శిష్యా,— చెప్పెద వినుము.

నిత్యనాడి,— శీతల ద్రవ్యాహారముల గోరుట, రోమకూపములు మూసికొనుట, పులుసు మీద అభిలాష గలుగుట, యీలక్షణములు యేరోగమందు గలిగినను ఆరోగి బ్రతుకడని తెలియును.

సద్గురువే,— రోగారిష్ట తిథివార నక్షత్రములు యెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

రోగారిష్ట తిథివార నక్షత్రములు,— ఆశ్లేష, శతభిష, ఆర్ద్ర, స్వాతి, మూల, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి,



మఖ, విశాఖ, ఆదివారం, మంగళ్వారం, శనివారం, పాడ్యమి, నవమి, చవితి, ద్వాదశి, షష్ఠి, యీతిథి వార నక్షత్రములు మూడునుగూడిన దినమునం దెవనికి జ్వరం వచ్చునో వానికి కాలమృత్యువు అసన్నమైనదని తెలియవలయును.

సద్గురువే,— సన్నిపాత జ్వరము ఉత్పత్తియగు శుభాశుభ నక్షత్ర పరిమాణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

సన్నిపాత జ్వరము ఉత్పత్తియగు శుభాశుభ నక్షత్ర పరిమాణము,—

కృత్తికా నక్షత్రమున కలిగిన జ్వరాదులు తొమ్మిది రాత్రులును, రోహిణియందు మూడు రాత్రులును, మృగశీర్షయం దైదు రాత్రులును పీడించును. ఆర్ద్రయందు ప్రాణభయమును గలుగజేయును. పునర్వసు, పుష్యమి, నక్షత్రముల జనించిన జ్వరాదులు, ఏడురాత్రులును, ఆశ్లేషా నక్షత్రమున తొమ్మిదిరాత్రులు పీడించును. మఖా నక్షత్రమున జనించిన, జ్వరాదులు మరణమును గలుగజేయును. పుబ్బా నక్షత్రమున జనించిన జ్వరాదులు రెండు మాసములును, ఉత్తరా నక్షత్రమున పదిహేను దినములును, హస్తానక్షత్రమున ఒకపక్షమును, చిత్తానక్షత్రమున అర్ధమాసమును, స్వాతీ నక్షత్రమున రెండు మాసములును, విశాఖానక్షత్రమున ఇరువదినైదు దినములును, అనూరాధానక్షత్రమున పదిదినములును, జ్యేష్ఠా నక్షత్రమున పదిహేనుదినములును పీడించును. మూలానక్షత్రమున జనించిన రోగము, పదిహేను దినములలోను, పూర్వాషాఢ నక్షత్రమున, పదిహేను దినములలోను, ఉత్తరాషాఢా నక్షత్రమున, ఇరువదిదినములలో

ను, శ్రవణ నక్షత్రమున రెండు మాసములలోను, ధనిష్ఠా నక్షత్రమున, పదిహేను దినములలోను, శతభిషా, నక్షత్రమున, పదిహేను దినమునలోను నివర్తించును. పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, నక్షత్రముల జనించిన రోగము పదిహేనుదినములును, రేవతీ నక్షత్రమున, ఏడు దినములును, అశ్వినీ నక్షత్రమున ఒకఅహోరాత్రమును, పీడించి, పిదప నివర్తించును. భరణి, నక్షత్రమున నిస్సంశయముగా తత్క్షణమున మరణమును గలుగ జేయును.

సద్గురువే,— సన్నిపాత సప్తవిధదోషసాధ్యలక్షణములున్ననా.

శిష్యా,— చెప్పెద వినుము.

సప్తవిధదోష సాధ్య లక్షణములు,— నేత్రములయందు నల్ల కలువ రేకులవంటి కాంతి, ముఖము చంద్రునితో సమానముగ నుండుట, నాడికి సమగమనము కోకిల స్వరముతో సమానముగ నుండుట, తుమ్ములు, అన్నమునందిచ్ఛ, శరీరము చులకనగ నుండుట, దంతములయందు ముల్లల వంటి కాంతి, నాలుక ద్రవ యుక్తమయి మృదువుగ నుండుట, గంజి త్రాగునపుడు చమట, కర్ణములయందు ఘోషము సమముగ వినుపించుట, ఇరు నాసికలయందు పరిమళ ద్రవ్యముల వాసన సమముగా నెఱుంగవచ్చుట, కాళ్లు చేతులు ఉష్ణముగ నుండుట, నేత్రములు, రెప్పలు, గోళ్లు, హస్త రేఖలు, ఇవి రక్తపూర్ణితముగ నుండుట, యీలక్షణములు పదుమూడు సన్నిపాతములలోను, సప్తవిధదోషములలోను జనించి, నాడి స్వస్థగతిగా నడుచుచుండిన సాధ్యమని నెరిగి చికిత్స చేయవలయును.

సద్గురువే,— అపత్యదోషసన్నిలక్షణము లున్నవా.



శిష్యా,— చెప్పెద వినుము.

అపత్యదోష సన్నిలక్షణములు,— తంద్ర, మూర్ఛ, భ్రమ, మోహము, ప్రలాపము, రొమ్ము అదరుట, ఈ లక్షణములు గలిగినది అపత్యదోషమని తెలిసి కొనవలయును.

సద్గురువే,— స్త్రీ సంగమ దోష లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

స్త్రీసంగమదోషలక్షణం,— తరుణ జ్వరమధ్యములో స్త్రీసంభోగము చేయుటచే దారుణమైన దోషము జనించు, దానియందు అంగవైకల్యము, వణుకు, రొమ్ములోమంట, ప్రలాపము, తాపము, తబ్బిబ్బుమాటలు, హస్త పాదములయందు శైత్యము గలుగును యీలక్షణములు గలది స్త్రీసంగమ దోషమని తెలియ వలయును.

సద్గురువే,— విషమిశ్రదోష సన్నిలక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

విషమిశ్రదోష సన్నిలక్షణం,— జ్వరము, కోపసంతాపము, అంతర్దాహము, మదము, మూర్ఛ గలిగి నాడికుటిలమై, వేగముగ నడుచుచుండిన విషదోషమని తెలియ వలయును.

సద్గురువే,— విషమిశ్ర శీతదోష లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

విషమిశ్ర శీతదోష లక్షణము,— ఒకదినములో, రెండు, మూడు, నాలుగు పర్యాయములు, చలిజ్వరమువచ్చుట, దాహము, మోహము, తలనొప్పి కలుగుట, నాలుక కఠినమై మంగ్లుచారి యుండుట, ఈలక్షణములుగలది, విషమిశ్రశీత దోషమని, వైద్యుడెరుగ వలయు.

సద్గురువే,— పిత్తజిహ్వక సన్నిదోష లక్షణమెట్టిది

శిష్యా,— చెప్పెద వినుము.

పిత్తజిహ్వాక సన్నిదోష లక్షణము,— నాలుక పచ్చగ నుండుట, నాలుకముండ్లు బారియుండుట, చెవుల సందులలో గడ్డలు కట్టుట, జ్వరము, తబ్బిబ్బులాడుట, మూర్ఛ, మూగతనము, డగ్గుత్తికపడుట, ఈలక్షణములు గలది, పిత్తజిహ్వాక సన్నిదోష సన్ని లక్షణమని తెలియ వలయు.

సద్గురువే,— రక్తజిహ్వాక సన్నిదోష లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రక్తజిహ్వాక సన్నిదోష లక్షణం,— నాలుక ఎఱ్ఱగ నుండుట, నాలుక ముండ్లుబారి ద్రవయుక్తముగ నుండుట, జ్వరము దప్పి, శరీర తాపము, యీలక్షణములు గలది, రక్తజిహ్వాక సన్నిదోష లక్షణమని తెలియవలయు.

సద్గురువే,— కృష్ణజిహ్వాక సన్నిదోష లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

కృష్ణజిహ్వాకసన్నిదోష లక్షణం,— నాలుక నల్లనై, కఠినమై ముండ్లు బారియుండుట, తాపము తబ్బిబ్బులాడుట, శ్వాసము, శరీరమున దురద, గురుతెరుగ కుండుట, దప్పి, యీలక్షణములు గలది, కృష్ణజిహ్వాక సన్నిదోష లక్షణమని తెలియ వలయును.

సద్గురువే,— శ్వేతజిహ్వాక సన్నిదోష లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శ్వేతజిహ్వాక సన్నిదోష లక్షణము,— నాలుక తెల్లగ నుండుట, గొంతులో వుడికి పగిలి నట్టుండుట, శరీరము నొచ్చుట, వణుకుట, భ్రమ, చెమట, అతిసారము, ఓకర, చిత్తభ్రమ, ప్రతిలక్షణమునందు మరుపు, మూర్ఛ, ఈలక్షణములుగలది, శ్వేతజిహ్వాకదోషమని తెలియ వలయును.

సద్గురువే,— ఇట్టిసప్తవిధ దోషములకు దినప్రమాణములున్నవా.



శిష్యా,— చెప్పెద వినుము.

సప్తవిధ దోషములకు దిన ప్రమాణములు,— పైచెప్పబడిన సప్తవిధ దోషములకుపదిహేనుదినములుగాని, ఏడుదినములుగాని, కాల ప్రమాణమని, వైద్యుడు తెలిసి కొనవలయును. ఆ కాలము గడచిన పిదప, రోగి జీవించియుండిన చికిత్స చేయవలయును. ఆసప్తవిధదోషములు తరుణమునందు జనించిన ఏడు దినములకు చంపును. ఆతరుణము గతించిన పిదప జనించిన పదిహేనుదినములకు జంపును. అట్లగుటం జేసి ఏడుదినములుగాని, పదిహేను దినములుగాని గతించిన, దైవబలముగల వారు జీవించినను జీవించెదరు.

సద్గురువే,— ఇట్లు చెప్పితిరిసరే వీటికి మారకములుకలవా.

శిష్యా,— చెప్పెద వినుము.

వీటికిమారకములు,— శరీరము రాత్రులయందు తాపయుక్తముగనుండును, పగటియందు చల్లగనుండుట, ధనుర్వాతము, స్వల్పముగా మాటలాడుట, నాలుక నల్లగగాని, కపుయెఱ్ఱగగాని, నుండుటయేగాక ముండ్లుబారి పిడకవలె నుండుట, శిరము నిలవ కుండుట, ఈలక్షణ ములలో ఒకటిగాని కొన్నిగాని సప్తవిధ దోషములలోను పదుమూడు సన్నిపాతములలోను కలిగి యుండిన రోగి జీవించుట దుర్లభమని నెఱింగి చికిత్స చేయవలెను.

సద్గురువే,— వీటికి నాడి లక్షణమెట్లుండును.

శిష్యా,— చెప్పెద వినుము.

పదుమూడు సన్నిపాతములలో నాడి లక్షణం,— పదుమూడు సన్నిపాతములలో సప్తవిధ దోషములలోను నాడి చంచలముగ త్రిదోష సంకరముగ కఠినముగ అతి మందముగ వ్యక్తముగ లేక అతి సూక్ష్మముగ నడచును స్వస్థానమున

విడనాడియుండిన రోగి, యమాలయమున కేగునని తెలియ వలయును.

సద్గురువే,— ఇట్లుచెప్పిన సన్నిపాతములలోసాధ్యాసాధ్యములున్నవా.

శిష్యా,— చెప్పెద వినుము.

సన్నిపాతములలో సాధ్యాసాధ్యములు,— వైద్యుని యందు, ఔషధమునందు శ్రద్ధ, శరీరరుచి, సుఖముగానిద్రపట్టుట, వస్తువులయందాసక్తి, సంతోషము, కార్యములయందు ప్రవృత్తి, పంచేంద్రియములకు పటుత్వము ఈలక్షణములు గల రోగి జీవించునని తెలియ వలయు. మఱియు సౌమ్యదృష్టి, చెవులు బాగుగవినుపించుట, నోరు దోషరహితమైనిర్మలముగ నుండుట, కాళ్లుచేతులు ఉష్ణముగ నుండుట, నాలుక మృదువైద్రవయుక్తముగ నుండుట, బంక, చమటలేకుండెడి జ్వరము, కాసశ్వాసములులేకుండుట, కుతికలో తెమడ లేకుండుట, సర్వాంగముల యందు ఎఱుకగలిగ యుండుట, ముక్కున పరిమళద్రవ్యముల వాసన తెలియ వచ్చుట, కంఠస్వరము చెడక బాగుగ నుండుట, యీలక్షణములు గలిగి నాడి స్వస్థానగతిగా నడచుచుండిన, ఆరోగి నిశ్చయముగాజీవించునని యెరింగి చికిత్స చేయవలయును. మరియు పై చెప్పిన లక్షణములకు విపరీత లక్షణంబులు కలిగి యుండిన ఆరోగి వైవస్వత నిలయంబున కేగునని యెరింగి చికిత్స చేయం జనదు.

సద్గురువే,— ఇట్టి సప్తవిధదోషములకు కాలకూట రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

ఇట్టి సప్తవిధ దోషములకు కాలకూట రసము,— శుద్ధిచేసిన నాభి- ౧౧ భాగములు, శుద్ధిచేసిన పాదరసము- 3 భాగములు, శుద్ధిచేసిన గంధకం- ౫ భాగములు, శుద్ధిచేసిన మణిశిల- ౬ భాగములు, తామ్రభస్మము- ౪ భాగములు, శుద్ధిచేసిన వెలిగారం- ౬ భాగములు, శుదిచేసిన తాళకం- ౯ భాగములు, చిత్రమూలం- ౯ భాగములు, త్రిఫలములు - ౧౦ భాగములు, త్రికటుకములు - ౧౨ భాగములు, ఇంగువ- ౧ భాగము, వస- ౧ భాగము, ఇటుల వీనిని కల్వములోనుంచి అల్లము- చిత్రమూలము- నిమ్మపండ్లు- వెల్లులి- బండి గురుగింజచెక్క- కారుమునగ- జిల్లేడువేళ్లు- చన్న చర్లగడ్డ- హంస పాదియాకు- వావిలాకు- తమలపాకులు- ఊమగవేళ్లచెక్క- వీని రసములచే ప్రత్యేక ప్రత్యేకముగా నొక్కొక్క ఝాము బాగుగమర్ధించి, పిదప పంచకోల కషాయములలో నొకదినము, పంచమూలకషాయములోనొకదినము మర్ధించి, గురిగింజలంతేసి మాత్రలు చేసి యందొకదానిని అల్లపు రసాన పానముతోసేవించిన, అసాధ్యసన్నిపాతములు, సప్తవిధదోషములు, సర్వజ్వరములు, సన్నిపాతసమూహము నశించును. మరియు దీనియందు శీతోదక స్నానము, శ్రీగంధలేపనము, పెరుగన్నమునుభుజించుట, ఖర్జూరాది ఫలభక్షణములు, తాంబూల చర్వణము వీనిని క్రమముగ నాచరింప వలయును. ఇది ఈశ్వరునిచే వచింపబడిన కాలకూట రజితము దీనిక్రమము నెరిగి వైద్యము చేయు వారలు ప్రయోగించిన సన్నిపాతాది రోగ సమూహము నసింప జేసును.

సద్గురువే,— సన్నిపాత భైరవమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

సన్నిపాత భైరవం,— శొద్ధిచేసిన తాళకం- గంధకము- రసము- ఇవి సమభాగములు, వీనికి సమము నాభి- మణిశిల- వెలిగార

ము- ఇవి తాళకముతో సమము, వీనికన్నిటికి సమము ఇంగిలీకము- వీటిని చిత్రమూల- రసముతో ఒకదినము నిమ్మపండ్ల రసములో- నొకదినము అల్లపు రసముతో- నొకదినము మర్ధించి మినప గింజలంత మాత్రలు చేసి అనుపాన విశేషములతో నిప్పించిన త్రిదోషాతి సారములు, కఫపాండువు- అరోచికము-కుత్సుశూల- ఉదావర్తము- సన్నిపాతములు - ఇవి హరించును. ఇది సన్నిపాత భైరవము.

సద్గురువే,— అపుటాగ్ని కుమారమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అపుటాగ్ని కుమారం,— శుద్ధిచేసిన పాదరసము- ౪ భాగములు, వంగ భస్మము- ౮ భాగములు, మిరియాలు- ౪ భాగములు, శుద్ధిచేసిన గంధకము- ౪ భాగములు, శుద్ధిచేసిన వసనాభి- ౩ భాగములు, పటిక- ౧౨ భాగములు, ఇటుల వీనిని కల్వములో నునిచి అల్లపు రసముతో మర్ధించి గురిగింజ లంతేసి మాత్రలు చేసి, అల్లపురసాన సేవించిన ౧౩ సన్నిపాతములు, సప్తవిధదోషములు నసించును.

సద్గురువే,— వాలుక యంత్రమున రాజాగ్ని కుమారమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

వాలుక యంత్ర రాజాగ్ని కుమారము,— శుద్ధిచేసిన రసము- గంధకము-వసనాభి- ఇవి సమభాగములు, త్రిక్షారములు-మేడి- వీనిని పై చెప్పిన వస్తువులకు సమ భాగముగ గ్రహించి కల్వములో నునిచిహంసపాదిరసముచే మూడు దినములు మర్ధించి, గాజుకుప్పెలో బెట్టిచీలమన్ను చేసి వాలుకా యంత్రమున మృద్వగ్నిచే ౧౨ ఝాములు వండి, సాంక శీతలమునతీసి, నూరి చూర్ణముచేసి మాష ప్రమాణం



అల్లపు రసముతోనిచ్చిన సన్నిపాత జ్వరములు సమస్త రోగములు హరించును.

సద్గురువే,— వాలుక యంత్ర అగ్ని కుమారమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

వాలుకయంత్ర అగ్ని కుమారం,— శుద్ధిచేసిన పాదరసము- వసనాభి- వీనిని సమ భాగములుగ గ్రహించి, చిత్రమూలపు వేళ్ల కషాయముచే నూరి, గుటికలుచేసి మూసలోబోసి వాలుక యంత్రమునందు పెట్టి ఒక దినము భూమిలో పుటమువేసి సాంక శీతలమున తీసి, శొంఠి- పిప్పలి - మిరియాలు- వీనిలో తైలము తీసి దానిచే మర్ధించి ఔషధమునకు నాలవపాలు నాభి చేర్చి, నీలియాకు రసముచే మర్ధించి రెండు గురిగింజల ప్రమాణము నిచ్చిన సమస్త సన్నిపాతములు హరించును.

సద్గురువే,— సన్నిపాత ఆనందభైరవి మాత్ర లెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

సన్నిపాత ఆనందభైరవిమాత్రలు,— శుద్ధిచేసిన ఇంగిలీకం- శుద్ధిచేసిన నాభి- త్రికటుకములు- మిరియాలు- శుద్ధిచేసిన వెలిగారం- పిప్పళ్లు- వీనిని సమ భాగములుగ, కల్వములో వుంచి, మాదీఫల రసముచే, నాలుగు ఝాములు బాగుగ మర్ధించి, గురిగింజలంత మాత్రలు చేసి, యందొకదానిని అల్లపు రసముతో సేవించిన కాసశ్వాసములు, క్షయములు, గుల్మములు, ప్రమేహములు, విష జ్వరములు, దప్పి, గ్రహిణి రోగము, అజీర్ణము, అను ౧౩ సన్నిపాతములు, సప్తవిధదోషములు నసించును.

సద్గురువే,— సన్నిపాత శీతాంకుశ రస మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

సన్నిపాత శీతాంకుశ రసము,— శుద్ధిచేసిన నేపాళము- మనోశిల శుద్ధిచేసిన తాళకము- ఇవి దినుసు కొక్కొక్క- భాగము, త్రికటుకములు- ౨ భాగములు, ఇటుల వీనిని కల్వములో వుంచి వేపచెక్క రసముతో బాగుగ మర్ధించి ౨ గురిగింజలంత మాత్రలు చేసి యందొక దానిని తేనె, కరక్కాయ చూర్ణము- ఉష్ణోదకము- అల్లపురసము- వీటి యనుపానముతోడ సేవించిన శీత జ్వరములు సన్నిపాత పాండువు- కామిల- అయిదుగుల్మములు- సమస్త కాసశ్వాసలు- ఉదరరోగపూర్వరూపములు- సన్నిపాతములు- వాంతి- ఎనభై వాతములు, నలువదిపిత్తరోగములు, శూల-శూకరోగము-పరిణామశూల-నాభికుక్షుల యందు జనించెడి బల్లలు- కడుపుబ్బరము- అనాహ వాతము- విష్టంభము- తాపము- సర్వాంగముల దాహము స్థావర జంగమ విషములు,ఎక్కిళ్లు- అగ్నిమాంద్యము- శోభ- భ్రమ- మూర్ఛ - తిమిరోగము హరించు, మరియు దీనినే వేపాకు రసముతో చాది లేపనము చేసిన, గజచర్మము- విసర్పి- మండ కుష్టము, శరీరమున పొట్టువలె చర్మము వూడెడి రోగము హరించును. వేప రసములో నూరి దంత రోగములయందు లేపనము చేసిన, దంతరోగములు,జిహ్వారోగములు, నేత్రరోగములు, హరించును. జిల్లేడాకు రసముతో నూరి చెవిలో బోసిన కర్ణరోగములు, వావిలాకు రసముతో నూరి నస్యము చేసిన, అపస్మారము మానును. మాష ప్రమాణము అల్లపు రసముతో నొసంగిన ౧౩సన్నిపాతములు, సమస్త విధదోషములు, కామిలలు, శీతజ్వరములు, ధనుర్వాతము, భూతచేష్టలు, ప్రబలరోగములుహరింపజేయును.



సద్గురువే,— సన్నిపాతములకు అమృత సంజీవిని రసమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన యింగిలీకము- ౪ భాగములు, నేపాళము- 3 భాగములు, వెలిగారము- ౨ భాగములు, వసనాభి- ౧ భాగము, వీని నన్నిటిని సన్నగ నూరి యెండించి అల్లపురసముచే- ౧ ఝామము మర్ధించి, త్రికటుకములు- చిత్రమూలము- సైంధలవణము. వీనిచే ౨ ఝాములు మర్ధించి మిరియపు గింజ ప్రమాణము మాత్రలు జేసి నొకమాత్ర యిప్పించిన తాపము నివర్తించును. పచ్చకర్పూర సహితముగా చందన లేపనము, కంచువిసనకఱ్ఱతో విసరుట, మజ్జిగ సైంధలవణము- వీనితోడ శాల్యన్న భోజనము యీ మొదలగు వానిని చేయించ వలయు దీనిని, దారుణమైన సన్నిపాతము, త్రిదోషజ్వరము, ఆమవాతము, వాతగుల్మము, శూల, ప్లీహము, జలోదరము, శీతపూర్వ జ్వరము, విషమ సంతత జ్వరము, అగ్నిమాంద్యము, వాతము వీనియందు, ప్రయోగించ వలయును.

సద్గురువే,— పాండురోగ విషయమయి తెలియచాయ వలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

పాండురోగములు, వాత, పిత్త, శ్లేష్మ, సన్నిపాత, మృత్పాండువులన, నైదువిధములు మిక్కుటముగ, సంచారాదులు చేయుట వలన, ఉప్పు, పులుసు, కడుతీక్ష్ణ ద్రవ్యములు, మృత్తిక, కల్లు, అనువానిని మిక్కుటముగ సేవించుట వలన పగటి నిద్ర వలన, రక్తము దుష్టంబై, చర్మము పాండు వర్ణముగనగు అందున భుజించిన యన్నము జీర్ణముగాక విరేచనంబులగుట మలమూత్రము,

లు పచ్చగ వెడలుట, అధికముగ మన్ను దినుటయం దిచ్ఛ గలుగుట, కారి వ్రుమియుట, శరీరము నిండి చర్మము వ్రూపుట, లేక శరీరము గాఢమైయుండుట, యీ లక్షణములు ముందుకలుగ పోవ్యేడి పాండు రోగమునకు పూర్వ రూపంబులు.

సద్గురువే,— ఇట్లు అయిదు విధములు గల పాండురోగములు చెప్పితిరే వాటిని వేరువేరుగ తెలియ చాయవలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

వాత పాండురోగము,— చర్మము, మూత్రము, నేత్రములు, మొదలగునవి రూక్షగనేని, నల్లగనేని, ఎఱ్ఱగనేని నుండుట, వ సూదులచే బొడుచు నటుల వేదన, కడుపు వుబ్బరము, భ్రమ, మొదలగునవి గలుగుట యీ లక్షణములు గలది వాత పాండువని తెలియ వలయు.

సద్గురువే,— పిత్త పాండురోగ విషయమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పిత్త పాండురోగము,— మూత్రము, మలము, నేత్రములు, పచ్చగ నుండుట, దాహము, దప్పి, జ్వరము కలుగుట, అధికముగ మలము వెడలుట, శరీరము కడు పచ్చగ నుండుట, ఈలక్షణములు గలది పిత్త పాండువని తెలియ వలయు.

సద్గురువే,— శ్లేష్మ పాండు రోగమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శ్లేష్మపాండురోగము,— తెమడ వెడలుట, వాపు, తంద్ర, ఆలస్యము, కలుగుట, శరీరముకడుబలుపుగనుండుట, చర్మము, మూత్రము, నేత్రములు, తెల్లగ నుండుట, యీలక్షణములు గలది శ్లేష్మ పాండువని తెలియ వలయు.

సద్గురువే,— సన్నిపాత పాండురోగ విషయమెట్లు.



శిష్యా,— చెప్పెద వినుము.

సన్నిపాత పాండురోగము,— జ్వరము, అరుచి, ఓకర, దప్పి, వాంతి, బడలిక, కలుగుట, పైచెప్పబడిన, వాతపిత్తశ్లేష్మ పాండురోగ లక్షణంబు లన్నియు గలిగి యుండుట, శరీరము క్షయించుట, ఇంద్రియములు, విషయ గ్రాహక శక్తివిహీనంబులుగనుండుట, ఈలక్షణములు గలది సన్నిపాత పాండువని తెలియ వలయు ఇదిగల రోగికి, చికిత్స చేయంజనదు, అయినను, చక్షు యింద్రియములకు, స్వశక్తి విషయ గ్రాహక శక్తిగలిగి యుండిన, చికిత్స చేయ వలయును.

సద్గురువే,— మృత్పాండు రోగ విషయ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

మృత్పాండురోగము,— మిక్కుటముగ, మన్ను భుజించుట వలన, పాండురోగము జనించును, అందు పురుగులు, కష్టువు, అతిసారముకలుగుట, ఒకానొకప్పుడు, తెమడ వెడలుట, కనురెప్పలు, చెక్కిళ్లు, కనుబొమలు, హస్తములు, తొడలు, పాదములు, నాభి, దేహముబ్బియుండుట, శరీరము తెలుపుబారియుండుట, శరీరము మండుట, వాంతులు, మూర్ఛ, దప్పి గలుగుట, ఈలక్షణములు గలది మృత్పాండువని తెలియ వలయు. ఇది అసాధ్యము.

సద్గురువే,— పాండురోగ లక్షణములను తెలియ చేయవలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

పాండురోగలక్షణములు,— నేత్రములు తెల్లగనుండుట, చెమట, శరీర జాడ్యము, వాపుగలుగుట, వమనంబగుట, శరీరమువాత పూరితముగ నుండుట, శరీరము శోషించుట, అతిసారము, అరుచిగలుగుట, పిరుదులయందు జాడ్యము కలుగు

టు, దగ్గు, నిదుర, కడుపైత్యము, అలసట కలుగుట, శరీరము దిరుగుట, కపుదాహము కలుగుట, యీపదహారు లక్షణములు గలది పాండురోగమని తెలియ వలయును.

సద్గురువే,— పంచ పాండువుల యందు మారక లక్షణముల తెలియ చేయ వలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

తంద్ర, దాహము, అరుచి, వాంతులు, మూర్ఛ, కడుపు ఉబ్బరము, అతిసారము కలుగుట, దంతముల చిగుళ్లు, నేత్రములు, గోళ్లు, పాండు వర్ణముగ నుండుట, సర్వ వస్తువులు, పాండు వర్ణముగ నగుబడుట, యీ లక్షణములు పై చెప్పిన పంచవిధపాండు రోగములలో నేనియందు గలిగి యుండినను ఆపాండు రోగిని వర్జింప వలయును.

సద్గురువే,— పాండు రోగికి రస సింధూర మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన పాదరసము- సింధూరము- వీనిని దినుసు కొకొక్కటి పలము చొప్పున కల్వమున ఉంచి అడ్డసరపు రసముచే నొకర్యామము మర్ధించి అరచేతిలో బిళ్లచేసి పన్నెండంగుళముల పొడవుగల అపక్వమూసను గ్రహించి దానిలోపల నాలుగు పలములు శుద్ధిచేసిన గంధకమును వైచి, దానిపై యాబిళ్లనునిచి మూసయొక్క మూతిని బలపపు ఓళ్లతో మూసి చీలమన్ను లేపనము చేసి మూసయందలి గంధకము- జీర్ణం బగునంతవఱకు లఘుపుటం బిడి యాబిళ్లను తీసి కల్వమున నునిచి చూర్ణముచేసి దానికి పదింతలు లోహభస్మము కలిపి యీ అవుషధమునకు పదియవ భాగము, వెల్లుల్లిపాయలు- గలి



పి మర్ధించి సెనగ గింజలంతేసి మాత్రలు చేసి అనుపాన విశేషములలో సేవించిన వాతపాండు హరించును.

సద్గురువే,— పిత్త పాండు రోగికి హంస మండూర మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మండూరమును దంచి పృథుక్కుగ చూర్ణము చేసి దానికెనిమిదింతలు గోమూత్రమును బోసి పాకము చేయవలయు. పాక కాలంబున త్రికటుకములు, త్రిఫలములు, తుంగముస్తలు, వాయు విళంగములు, శవ్యము, చిత్రమూలము, మ్రానిపసుపు- దేవదారు అనువానిని సమ భాగములుగ దంచి చూర్ణముచేసి పైమండూరమునకు సనుముగవైచి బాగుగ కలియబెట్టి పాకముచేసి కర్ష ప్రమాణము మాత్రలు చేసి సేవింప వలయు, సేవించిన, యౌషధము జీర్ణంబైన పిదప మజ్జిగ అన్నమును భుజింప వలయు యిటుల జేసిన పిత్తపాండువు- శోభలు- హలీమకము- వూరుస్తంభ వాతము- కామిల రోగము- మూలవ్యాధి శీఘ్రముగ నశించును.

సద్గురువే,— శ్లేష్మ పాండు రోగికి మండూర వటుకము లెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మండూరమును కాటుకవలె చూర్ణము చేసి యామండూరమునకును యీక్రింద చెప్పబడు ద్రవ్యముల చూర్ణమునకును ఎనిమిదింతలు గోమూత్రము బోసి మాత్రలు చేయుటకు పక్వంబగు వఱకు పాకముచేసి అందు పసుపు- మ్రానిపసుపు- లవంగపుచెక్క- శవ్యము- కానుగచెక్క- దేవదారుచెక్క- త్రికటుకములు- అను వానిని సమ భాగములుగ దంచి చూర్ణము చేసి పై మండూరమున కర్ష భాగము కలిపి రేగు బండంత మాత్రలు చేసి

సేవింపుచుండిన పాండువులు- కుష్టువులు- శోభలు- రజ
శ్శూలలు - ఊరు స్తంభవాతము- అరుచి- మూలరోగ
ము కామిల- మేహము- ప్లీహరోగము- హరించును. ఇది
సేవించి యౌషధము జీర్ణంబైనపిదప మజ్జిగ అన్నమును,
భుజింప వలయును.

సద్గురువే,— మృత్పాండు రోగికి స్వయమగ్ని మండూరమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

తొంబైయారు పలముల గోమూత్రములో సూక్ష్మ
ముగ చూర్ణము చేయబడిన పండ్రెండుపలముల మండూ
రమును వైచి పాకముచేసి అందు పంచకోలములు దేవ
దారు, తుంగముస్తలు- త్రికటుకోములు- త్రిఫలములు వా
యువిళంగములు- అనువానియొకటి- చూర్ణము దినుసు
కొకటి-పలముచొప్పున పాకాంతమున వైచి కలియబెట్టి
గచ్చకాయలంతేసి మాత్రలు చేసి యందొకదానిని మ
జ్జిగతో సేవింపు చుండిన మృత్పాండువు- అగ్నిమాం
ద్యము- గ్రహణిరోగము- వాపు- మూలవ్యాధి- హలీమక
ము- ఊరు స్తంభవాతము - క్రిమిరోగము- ప్లీహరోగ
ము- గళరోగము- అసాధ్య మయిన వాపు- దీర్ఘకాల
ముగ జనించియుండు పాండురోగము- నశించు ఇది మృ
త్పాండువులకు కడు ప్రశస్తము.

సద్గురువే,— సన్నిపాత పాండురోగికి సిద్ధ మండూరమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అరవై నాలుగు పలముల గోమూత్రములో సూక్ష్మ
ముగ చూర్ణము చేయబడిన యెనిమిది పలముల మండూ
రమును వైచి, పాకము చేసి, అందు గలిజేరు శుద్ధిచేసిన
తెగడ, త్రికటుకములు, వాయు విళంగములు, దేవదా



రు, పసుపు, పుష్కరమూలము, చిత్రమూలము, నేలదం
తి, శవ్యము, త్రిఫలము, కోడిసెవిత్తులు, చేదుబీరవి
త్తులు, మోడి, తుంగముస్తెలు, అతివస, అనువానియొ
కటి- చూర్ణమును, దినుసుకు, కర్ష ప్రమాణము చొప్పు
న, మండూర, పాకకాలమున, కలిపి, గచ్చకాయలంతే
సి, మాత్రలు చేసి, యందొక దానిని, సేవించిన, పాం
డువులు, వాపులు, ఉదర రోగములు, కడుపు ఉబ్బర
ము, శూలలు, మూల వ్యాధి, క్రిమిరోగము, గుల్మము
లు, హరించును, ఇదియె, సిద్ధమండూర మనంబడు, ఇ
ది సర్వ పాండువుల హరింప జేయు, పైచెప్పిన అయిదు
విధముల పాండురోగ భేదముల, శాస్త్రోక్తముగ నెరింగి,
తగిన యౌషధముల సేవించిన, సర్వ పాండువులు హ
రించును.

సద్గురువే,— పాండువులకు చించాది కషాయమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

చింతాకును దంచి, అందు ఇనుపతునకలగాసి, లే
క చిట్టచూర్ణమును గాని, వైచి కషాయము కాచి, వ
డియగట్టి దానిలో పిప్పలి చూర్ణము కలిపి, సేవించిన,
ముదిరిన పాండువులు, వాపులు, కామిలలు, మొదల
గునవి హరించును.

సద్గురువే,— సర్వపాండు రోగులకు లఘుచించాది లేహ్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

చింతాకునూరుపలములు, ఇనపతునకలు యాభైపలా
లు, యిటుల వీనిని నొకభాండమున వైచి అందు ఎనమం
దుము, ఉదకముబోసి, ఒకతూము శేషించునటుల, చిక్క
గ కషాయముకాచి, వడియగట్టి, అందు బెల్లము యి

రవైయియిదుపలములు, పైబొబ్బరతీసిన అల్లపుతునకలు పదహారు పలములు, తెలుమఃడియాకు రసము, ఒకకుంచెడు, త్రిఫలకషాయము, ఒకకుంచెడు, వైచి, లేహ్యపక్వముగకాచి, యందు శొంఠి, పిప్పలి, మిరియాలు- జీలకర- అనువానిని, దినుసు కొక్కొక్క పలము చొప్పున చూర్ణముచేసి వైచి, అందునాల్గుపలములుసూక్ష్మముగచూర్ణము చేయబడినమండూరమునుకలిపి, పొయ్యిమీద నుండి, దించిచల్లార్చి పదిహేనుదినములు ధాన్యరాశియం దునిచి యందుండి తీసి, అగ్నిబలాను గుణ్యముగ సేవింపుచుండిన, ముదిరిన పాండువులు- వాపులు- గ్రహణిరోగములు- మేహములు- ప్లీహరోగము- కడుపుబ్బరము- హరించును. ఇది అశ్వినీ దేవతలచే చెప్పబడిన లఘుచింతాది లేహ్యము ఇది పాండు- శోభల- హరింపచేయుట యందు కడు ప్రసిద్ధము చెందినది.

సద్గురువే,— సర్వపాండువులకు మహాచించాది లేహ్యమెట్లు.

శిష్య,— చెప్పెద వినుము.

చింతాకు- నూరు పలములు, యినుప రాపొడి- చిత్రమూలము- ఇవి దినుసుకు యాభై పలములు, అల్లము- దేవదారు- గలిజేరువేళ్లు- చిరుబొద్దివేళ్లు- ఇవి దినుసుకు యిరువైయైదుపలములు, ములువెంపలివేళ్లు- కొత్తనర్లు కొడిసెచెక్క- ద్రాక్షపండు- యివి దినుసుకు పదహారు పలములు, చెవ్యము- పిప్పలిమూలము- యివి దినుసుకు నాలుగు పలములు, దశమూలములు- దినుసు వొకటింటికి నాలుగు పలములు, యిటుల వీనిని గ్రహించి వీని కన్నిటికి నాలుగింతలు అనగా వైద్య సంప్రదాయ ప్రకారము ముప్పంమము నీళ్లుబోసి చతుర్థాంశముగ చిక్క-



ముగ కషాయముకాచి వడియగట్టిఅందు నూరుపలముల బెల్లము కలిపి వడబోసి అందుపులి చింతాకు రసము కుంచెడు, మాదీఫల రసము కుంచెడు బోసి, బాగుగ కలిపిలేహ్య పాకముగవండి, అందు వాయువిళంగములు, త్రికటుకములు, జీలకర, ఏలకులు- కచోరములు, దాచినిచెక్క, తాళీశపత్రి, అనువానియొక్క చూర్ణము, దినుసుకొక్కొక్కపలము, మండూరము రెండు పలములు, లోహభస్మము మూడుపలములు, లేహపాకముగవైచి సాంకశీతలమున తేనెకలిపి సేవించిన ముదిరిన పాండువు, శోభలు హరించును.

సద్గురువే,— పాండురోగమున హలీ మఖము కలిగిన యెడల యారోగి నిదానమెట్లుండును.

శిష్యా,— చెప్పెద వినుము.

పాండు మధ్యమున, శరీరము ఆకుపసుపు వర్ణము, కపిలవర్ణము, లేకపసుపు గలదై, బలము, ఉత్సాహము, అనునవి నశించి, తంద్ర, అగ్నిమాంద్యము, స్వల్పజ్వరము, స్త్రీసంభోగమునందిచ్ఛ లేకుండుట, ఒడలు నొప్పి, దాహము, దప్పి, అన్నద్వేషము, భ్రమ, అనునవి గలిగియుండిన వాతపిత్తములచే జనించిన హలీమఖమని తెలియవలయు.

సద్గురువే,— పాండు రోగములకు త్రిఫలాది చూర్ణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కరక, తాండ్రిక, యుసిరికలు, కానుగచెక్క, నెమలిచెక్క, చిత్రమూలము, నల్లవుప్పిచెక్క, వీనినిసమభాగములుగ చూర్ణముచేసి, యందు తగుమాత్రము, లోహభస్మముకలిపి, మజ్జిగతో, ఒకమండలము సేవించిన,

పాండువు, శోభలుహరించును.

సద్గురువే,— కాలవిధ్వంసన రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసినరసము- మూడుభాగములు, శుద్ధిచేసినగంధకము- మూడుభాగములు, ఇటుల వీనిని ఏకముచేసిమర్ధించి, మూకళ్లలోనునిచి, బాగుగ చీలమన్నుచేసి, ఒకర్షూముపండి, సాంకశీతలమున, చూర్ణముచేసి, యంచు, తిప్పసత్తు- ఏడుభాగములు, కలిపి, తేనెతోమర్ధించి, మాత్రలుచేసి, అడ్డసరపాకులోనునిచి బంధించి, తేనెకుండయందునిచి, యందొక్కొక్క మాత్రచొప్పునప్రతి దినము ఉదయ సాయంకాలముల, సేవింపుచుండిన, శుష్క-పాండువు అసాధ్యశోభలు, హరించును.

సద్గురువే,— శుష్క-పాండు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పాండు రోగములలో శరీరము ఎండి యుండిన శుష్క- పాండువని తెలియ వలయు.

—[ శుష్క- పాండువులకు త్రైలోక్య సుందర మెట్లు. ]—

శుద్ధిచేసిన పాదరసము- నాలుగుభాగములు, శుద్ధిచేసినగంధకము- అయిదుభాగములు, నేలతాటిగెడ్డలు, కరక, తాండ్రిక, యుసిరికెలు, శొంఠి- పిప్పలి- మిరియాలు- బూరుగబంక, తిప్పసత్తు, అనువాని చూర్ణము, దినుసుయొకటింటికిఅయిదుభాగములు, అభ్రకసిందూరము- ఆరుభాగములు, లోహభస్మము. యెనిమిది భాగములు ఇటుల వీనినెల్ల కల్వమున వైచి చూర్ణముచేసి త్రిఫలకషాయముచే అరవైనాలుగుభావనలు- గుంటగలిజేరాకు



కషాయముచే, ముప్పదిరెండుభావనలు- మునగవేళ్లరసముచే, పదియారుభావనలు- చిత్రమూలము- కలబంద- అల్లము, అనువాని రసములచే, ప్రత్యేకప్రత్యేకముగ ఎనిమిదేసి భావనలు జేసి పిదప పది, లేక పన్నెండు, వల్లముల ప్రమాణము మాత్రలు చేసి యందొక దానిని తేనె, పంచదార, ఘృతము, అనువానితోనేని, చింతాకు రసము, పిప్పలితోనేని, సేవింపుచుండినశుష్క-పాండువు, క్షయములు, వాపులు హరించును.

సద్గురువే,— పాండురోగములయందు పత్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరమున కనుగుణ్యముగ లంఘన భోజనము, పాతవడ్లు, యవలు, గోధుమలు, పెసలు, జాంగలమాంసము, ఆవుపాలు, బర్రెనెయ్యి, అడ్డసరము, పొట్లకాయ, పర్పాటకము, తోటకూర, ద్రాక్షపండు, దాడిమ్మపండు, ఖర్జూరపండు, ఉసిరికెపండు, మారేడు, నెల్లికూర, గుమ్మడి, దుందిలము, కలిగొట్టు, నదీ జలము, వాతాది సర్వపాండు రోగముల యందు, పత్యకరము.

సద్గురువే,— పాండు రోగములయందు అపత్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

గురుద్రవ్యములు, విదాహకరవస్తువులు, సుప్పులగము, ఊరబచ్చలికూర, మాంసములు, ఇవి, పాండు రోగములయందు, అపత్యకరంబులు, సర్వపాండు రోగములయందు బర్రెనెయ్యి హితకరము, యిటుల పాండు రోగములయందుపత్యాపత్యంబులెరింగిచేయవలయు.

సద్గురువే,— శోభపాండు నిదానమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

సర్వకారణముచే దుష్టమయినవాతము రక్తపి

ముల దోష యుక్తంబులుగ జేసి బైటనిరల జెందునటు
లంజేయు, పిదప వాతము పూర్వోక్త,రక్త,పిత్త,కఫము
లచే నడ్డగింపబడినదై, త్వకుల,మాంసముల యందున్న
తముగ,కఠినముగనుండు వాపులు గలుగజేయు మఱియు
ప్రారబ్ధ కర్మము వలన, వ్యాధిచే జనించెడి కృశత్వము
వలన, అత్యుష్ణము- లవణము- కారము- ఉష్ణము- శీతల
ముగల పదార్థసేవన వలన,శోకము- నిద్ర- కడు మద్య
పానము- కడుమాంస భక్షణము- అనువాని సేవనవల్ల,
కోరికల వలన, శరీరశ్రమవలన, అధికముగ భారమును
మోయుటవలన, వాతము నిరలయొక్క ఊర్ధ్వ, అధో
ప్రదేశములయందు పూర్వోక్త,రక్త, పిత్త, కఫములచే
నడ్డగింపబడుటం జేసి ప్రకోపించినదై శరీరమంతట వ్యా
పించి,ఉన్నతమైన శోభను కలుగంజేయు, మఱియెవనికి
పాదములయందు వాపుదిగి, గట్టినై వేదనసుగలుగం జే
యుచు నరల గొడలయందు వ్యాపించుచుండెడినో,అట్టి
వానిని వైద్యుడు వర్జింప వలయును.

సద్గురువే,— శోభ రూపభేదములను తెలియ చేయ వలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

వాపు,కారణ భేదజనిత, కార్య భేదముల వలన,వాత
పిత్త, శ్లేష్మ, శ్లేష్మవాత- సన్నిపాత- అభిఘాత- విష
సంబంధము వలన తొమ్మిది విధంబులగును.

సద్గురువే,— శోభపాండువు కలుగుటకు కారణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వమన విరేచకాది శోధనము, జ్వరాది, రోగములు,
విరుద్ధ భోజనము ఉపవాసము ఈమొదలగు వాని వలన
కృసించిన వారలు మరియు సత్వక్షయము గలవారలు
ఉప్పు- పులుసు - కారము - ఉష్ణము- జడము గల పదా



ర్థముల సేవించుట వలనను, పెరుగు- అపక్వ ద్రవ్యము
లు,మృత్తిక, ఆకుకూరలు, క్షీరమత్స్యాది విరుద్ధ పదార్థ
ములు,దుష్టాన్నము,విష సంబంధము గల అన్నము, ఈ
మొదలగు వానిని సేవించుటవలన మూలవ్యాధి, సంచా
రాదులు సేయకుండుట, వమనవి రేచనములచే శోధనా
ర్హంబగు దోషముల శోధింప కుండుట, హృదయాది
మర్మస్థలముల దోషములకు హితంబగుటచే ఉపఘాత
ముగలుగుట ఆమగర్భ ప్రసవము, విరుద్ధప్రసవము వమ
నాది కర్మములయందు విరుద్ధోప చారంబులు సేయుట,
ఈ మొదలగువాని వలనను వాపు జనించును.

సద్గురువే,— వాతశోభ పాండులక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

వాపు చంచలముగ చర్మము పలచగ కఠినముగ ఎ
ఱ్ఱగ,లేక నల్లగనుండుట స్పర్శజ్ఞానము లేకుండుట, జిలజి
లయను వేదనగాని ,గగుర్పాటు గాని, గలిగి కారణము
లేకనే శమించుట అణచిన తక్షణమున పైకిలేచుట, పగ
టియందు వాపు, ప్రాబల్యముగ నుండుట ఈలక్షణము
లుగలది వాతశోభ పాండుయని తెలియ వలయు.

సద్గురువే,— పిత్తశోభపాండు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

మృదువుగ,యొకింత గంధయుక్తముగ,నల్లగ,పసుపు
గ- ఎఱ్ఱగ నుండుట, భ్రమ- జ్వరము- చెమట- దప్పి- ఉ
న్మాదము- తాపము గలుగుట, తాకిన నొచ్చుట, నేత్ర
ము లెఱ్ఱగ నుండుట, కషమంటలు గలుగుట,ఈ లక్షణ
ములు గలది పిత్తపాండు శోభయని తెలియవలయును.

సద్గురువే,— శ్లేష్మశోభ పాండు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

జడముగ, స్థిరముగ, పాండు వర్ణముగ నుండుట, అన్నద్వేషము గలుగుట, జొల్లుకారుట, నిద్ర, ఓకర, అగ్నిమాంద్యము గలుగుట, చిరకాలము మీదట, ఉత్పత్తి నాశనముల జెందుట, అణచిన పైకి లేవకుండుట, కఫము రాత్రుల యందు వృద్ధిని జెంది నాడులనడ్డగించి రోగికి దేహక్లేశమును చేష్టావిహీనతను గలుగం జేయుట వలన వాపు బలవత్తరముగ నుండుట, పగటియందుకఫమునకు బలము లేకుండుటం జేసి స్రోతస్సులకు ప్రతిబంధము చేష్టావిహీనత లేకుండుట, ఈలక్షణములు గలది శ్లేష్మపాండు శోభయని తెలియ వలయును.

సద్గురువే,— ద్వంద్వసహిత సన్నిపాత శోభపాండు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రెండు దోష వికారములుగల లక్షణములు గలిగి యుండిన ద్వంద్వ శోభయని, వాతాది సర్వదోష లక్షణములు గలిగి యుండిన సన్నిపాత శోభపాండు యని తెలియ వలయును.

సద్గురువే,— అభిఘాత శోభపాండు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

కాష్టాదులచే ప్రహరించుట, శస్త్రాదులచే నరుకుట, బ్రద్దలు సేయుట, లేక గాయపఱచుట, చలిగాలి- సముద్రపుగాలి- జీడిగింజలరసము- దురదగొండి రసము- ముల్లు అనువాని సంబంధము వలన, శరీరమున వాపు జనించి కడుదాహము- ఎఱుపు వర్ణము- తఱుచుగ పిత్తశోభ లక్షణములు గలిగి యుండుట, ఈలక్షణములు గలది అభిఘాత శోభపాండు యని తెలియ వలయును.



సద్గురువే,— విషమ శోభపాండు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

విషజంతువులు శరీరము పై బరుగిడుటచే నేని, లేక వాని మూత్రము శరీరముపై బడుటచే నేని, లేక విషవిశిష్టమైన జంతువుల యొక్క- కోరలు, లేక దంతములు- నఖములు- అనువాని అభిఘాతముచే నేని, లేక విషప్రాణుల యొక్క- మల మూత్ర శుక్లములచే తడిచిన వస్త్రమును ధరించుటచే నేని, లేకవిషవృక్ష-విషవాత- స్పర్శచే నేని, లేక విష సంబంధముగల వస్తువును శరీరముపై పూయుటచే నేని, విషశోభ పాండు జనించు, ఆశోభ, మృదువుగ, చంచలముగ, స్రేలునదిగ, శీఘ్రోత్పత్తి, దాహము, పీడగలదిగ, నుండును.

సద్గురువే,— వాతపిత్తశ్లేష్మము వలన శోభ, ఉత్పత్తి కారణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాత, పిత్త, శ్లేష్మములు, ఆమాశయ గతంబులై ఱొమ్ము పై భాగమున, పక్వాశయ గతంబులైన ఱొమ్ము- పక్వాశయము- అనువానికి, మధ్యభాగము, వాపునుగలుగజేయు, మఱియు, మలాశయగతంబులైన, పక్వాశయము మొదలు పాదపర్యంతము వాపును గలుగం జేయు, మఱియు శరీరమంతట వ్యాపించి సర్వాంగముల, వాపును గలుగ జేయును.

సద్గురువే,— అసాధ్య శోభలక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శ్వాసము, దప్పి, ఓకర, దౌర్బల్యము, జ్వరము అన్నద్వేషముగల, శోభరోగిని వర్జింప వలయు.

సద్గురువే,— మారక ఉపద్రవము లెట్టివి.

శిష్యః,— చెప్పెదవి నుము.

పాండు,క్షయరోగములలో,జ్వరాతి సారంజేని,శోభయేని,మురిరినను లేక ముఖము, కాళ్లుచేతులు శుష్కించి,యోని,శరీరమువాచియుండినను, ఆపాండు,క్షయరోగులు,మరణము జెందుదురని తెలయ వలయు మరియు, అనేకోపద్రవ ములతో గూడి యుండు, శోభలు, అసాధ్యంబులనియు, తక్కినవిసాధ్యంబులనియు తెలియ వలయును.

సద్గురువే,— శోభాది రసమెట్టిది.

శిష్యః,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము- వీనిని సమముగ కల్వమున నునిచి కజ్జలిగమర్ధించి యందు తామ్రభస్మము- కాంతభస్మము- రాజావర్తపురాయి భస్మము- రజిత భస్మము- అభ్రక భస్మము- శుద్ధిచేసిన మణిశిల- శుద్ధిచేసిన తాళకము- శుద్ధిచేసినవసనాభి- త్రికటుకములు, గంటెన, శుద్ధిచేసిన ముష్టిగింజలు, చిత్రమూలము- అనువానిలో ప్రతిదానీ చూర్ణమును, పాదర సమునకు సమముగవైచి, గుంటగలిజేరాకు రసముతో రెండుదినములు మర్ధించి పెసల గింజలంతేసి మాత్రలుచేసి యెండించి తేనెతోసేవించిన స్థూలరోగము, అరుచి, అగ్నిమాంద్యము, శోభ, పాండువులు, ప్లీహరోగము, గ్రహణిరోగము, మూలరోగము, కడుపు ఉబ్బరము, ఎక్కిళ్లు, శ్వాస, కఫరోగము, వాతరోగము, క్రిమిరోగము, యకృద్రోగము- శూల- అజీర్ణ జ్వరము- సమస్తవాత కఫములచే జనించిన రోగములు త్రిదోషజనిత రోగములు, కడుశీఘ్రముగ హరించును.



సద్గురువే,— శోభలకు రసభూపతి యెట్లు.

శిష్యః,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసినగంధకము- శుద్ధిచేసిన వసనాభి- ఉక్కు భస్మము- తామ్రభస్మము- వీనిని సమభాగములుగ గ్రహించి కల్వమునవైచి, హంసపాది ఆకురసములో, మూడుదినములునుర్దించి, గాజుకుప్పెలో నునిచి, చీలమన్ను లేపనముచేసి, వాలుకాయంత్రమున పండ్రెడు ఝాములు సూక్ష్మాగ్నిచే వండి, సాంకశీతలమునతీసి చూర్ణముచేసి యందు మాష ప్రమాణమును అల్లపురసాన పానముతో నొసంగిన, సర్వశోభలు హరించు ఇదియు, అగ్నికుమారమని, రస భూపతి యని, చెప్పబడును.

సద్గురువే,— పాండు కామిల లక్షణ మెట్టిది.

శిష్యః,— చెప్పెద వినుము.

పాండురోగమందువాతపిత్తశ్లేష్మలక్షణములన్నియు కలిగియుండుట, ముఖము- నేత్రములు- మూత్రము- మలము, పసుపు చారియుండుట, దాహము కలుగుట, అన్నము జీర్ణముకాకుండుట, దౌర్బల్యము, అరుచి గలుగుట, యీలక్షణములుగలది కామిల యని తెలియవలయు. ఇది దీర్ఘకాల ముండుటచే, కుంభకామిలన పరిణమిల్లు.

సద్గురువే,— పాండు కుంభకామిల లక్షణమెట్టిది.

శిష్యః,— చెప్పెద వినుము.

మలము నల్లగ- మూత్రము పచ్చగ వెడలుట- తంద్ర- మోహము- వాంతి- దాహము- అరుచి- కడుపుబ్బరము- జ్వరము కలుగుట, నేత్రము లెఱ్ఱగ నుండుట, శ్వాసకాసలు గలుగుట, ఈలక్షణములు గలది కుంభ కామిలయ

ని తెలియ వలయు. [ యిది అసాధ్యము. ]

సద్గురువే,— అందలి సాధ్య అసాధ్య లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పిత్తోద్రేకమువలన, రక్త మాంసములుడికి, శరీరము దిరుగుచు, దప్పి, తాపము గలిగి, కామిల రోగమని తెలియ వలయు. అది వుపేక్షచేసినయెడల ప్రబలమై నేత్రములయందుపసుపువర్ణమును, శరీరమున శోభనుగలుగంజేసిన, కుంభకామిలయని చెప్పంబడు. అందు నేత్రములు, మూత్రము ఎఱ్ఱనై అగ్నిదీపనము లేకుండిన,రోగి జీవింపడని నెరింగి, చికిత్స చేయం జనదు. మఱియు పై దుర్గుణంబులు లేకుండిన రోగము సాధ్యమని నెరింగి చికిత్స చేయ వలయును.

సద్గురువే,— పాండు కామిలకు పంచాస్య రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రస భస్మము- అభ్రక భస్మము- కాంత భస్మము- తామ్రభస్మము- లోహభస్మము- శుద్ధిచేసిన తాళకము- హేమాక్షిక భస్మము- వీనిని సమభాగములుగ గ్రహించి, కల్వమున నునిచి ఒకదినము దేవదారుచెక్క రసముతో మర్ధించి, కుప్పెలో నునిచి, వాలుకా యంత్రమున మూడు దినములు దీపాగ్నిచే వండి, స్వాంక శీతలమైన దీసి కల్వములో నునిచి అందు తిప్పతీగ- కలువగడ్డలు- తామరగడ్డలు- అను వాని చూర్ణమున కలిపి, పాలు- అతిమధుర కషాయము వీనితో ఒక ఝాము మర్ధించి మాషప్రమాణ మంతేసి మాత్రలు చేసి తేనె- పంచదారతోగాని, నల్లగంటెనవిత్తుల చూర్ణముతోగాని, గలిజేరు వేళ్లరసము- మిరియములు- పంచదార- అను వాని



తోగాని- తెల్లగంటెన రసము- పాలు- అను వానిలోగాని- కుప్పింటాకురసము- పెరుగు- అను వానిలోగాని సేవించిన,పాండు,కామిలహరించును. ఇదియు పంచాస్య రస మనంబడును.

సద్గురువే,— పాండు, కుంభకామిలకు వటుకములు యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన శిలాజిత్తు, మండూరము, హేమాక్షికభస్మము, లోహభస్మము, వీనిని సమభాగములుగ గోమూత్రముతో మర్దించి, నిష్క్రప్రమాణము, మాత్రలు జేసి సేవించిన కుంభకామిల హరించును.

సద్గురువే,— కామిలకు మంత్రమున్నవా.

శిష్యా,— చెప్పెద వినుము.

శ్లో॥ అగ్రతో నారసింహశ్చ పృష్ఠతో వాయునందనః ।
ఉభయో ర్బాహుధన్వంతౌ సహితౌ రామలక్ష్మణౌ॥

ఈమంత్రముచే, కామిలరోగినిమంత్రించుచు క్రొత్త కంచుగిన్నెలో పుడిసెడి నీళ్లు బోసి యందు ఛాయను జూచునటులంజేసి అట్టితరి రెండు సూదులుదెచ్చి వానికొసలబట్టుకొని పైకంచుగిన్నెలోముంచుచు నీమంత్రమును ముమ్మారుజెప్పుచు వానిముఖము మొదలుకొని పాదముల పర్యంతము దిగదుడిచి యందలినీరును పదిలముసేయవలయు, మరియు, కామిలరోగము హరించువరకు, దిగుపెద్దున మంత్రింపుచుండవలయు, ఆగిన్నెలోని నీరు విరుగకుండిన కామిలమానుననియు, విరిగినమాన దనియు తెలయవలయు.

సద్గురువే,— పాండు హలీమకు కులాంత రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన పాదరసము- శుద్ధిచేసిన వసనాభి_ శుద్ధిజేసిన గంధకము- శుద్ధిజేసిన హరిదళము- శుద్ధిజేసిన మణిశిల- వీనిని సమభాగములుగా గ్రహించి కల్వమున నునిచి అడ్డసరము, చంగ్ర, ఉమ్మెత్త అనువానిరసముచే ప్రత్యేక ప్రత్యేకముగా ఒక్కొక్క దినము మర్దించి భావనజేసి కుప్పెలో నునిచి ఒకఝాము వాలుకా యంత్రమునవండి స్వాంకశీతలముగ దీసి ఖల్వములో నునిచి చేప, కారుబట్ట, నెమలి, అడవిపంది, మేక, అనువాని పిచ్చులచే భావనజేసి, గురిగింజలంతేసి మాత్రలుజేసి శొంఠి- పిప్పలి, మిరియాలు, కరక, తాండ్ర, ఉసిరికెలు, అంతరదామర, తెల్లగంటెన, ఉత్తరేణి, మంచితులసి, వావిలి, అనువానిని దినుసు వకటింటికి కర్ష ప్రమాణముచొప్పున గ్రహించి వుదకముబోసి అష్టావశేషముగ కషాయముకాచి దీనిచే అవుషధంబును సేవించిన వాతహాలీమకము, కామిల, పాండువులు, శోభ, మొదలయినసర్వ రోగములు హరించును.

సద్గురువే,— ౮౦ విధముల వాతములని చెప్పుచున్నారే వాటిని వేరు వేరుగ విశదపరచ వలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

ఊర్ధ్వవాతము, శిరోవాతము, పక్షఘాత వాతము, పార్శ్వవాతము, అర్ధాంగవాతము, కంపవాతము, ఊరుస్తంభవాతము, కకరసవాతము, రక్తవాతము, ఆమ్లవాతము, కఫవాతము, సాధ్యవాతము, ధనుర్వాతము, తిమిరివాతము, కంఠవాతము, కాకవాతము, శీతవాతము, నయనవాతము, ఉదరనాతము, నానావాతము, ముఖనాతము, అవయవాంగనాతము, జిహ్వాంగవాత



ము, కరవాతము, కర్ణవాతము, ఆమవాతము, త్వగ్వాతము, అణువాతము, అంగభ్రమణవాతము, మలబద్ధవాతము, గుల్మవాతము, మూత్రబద్ధవాతము, బాహుకంపవాతము, స్కంధవాతము, ఆస్యవాతము, ధూమవాతము, విధూమవాతము, భోగవాతము, కటివాతము, శుక్లవాతము, పాంశువాతము, సంధివాతము, గురుధ్రవాతము, గుల్ఫవాతము, మండవాతము, జానువాతము, జంఘవాతము, పాదనాతము, కంధరవాతము, అంగుళీవాతము, అనలోమవాతము, విలోమవాతము, సుప్తవాతము, కోష్ఠవాతము, వస్తివాతము, శుషరవాతము, స్థానవాతము, కుక్షివాతము, అస్థివాతము, మజ్జావాతము, యేకాంగ వాతము, క్షీణవాతము, వసావాతము, మధువాతము, క్షుతవాతము, శృంఖలవాతము, విస్ఫోటవాతము, స్నాయుకవాతము, ప్రసూతివాతము, అజీర్ణవాతము, ఆతపవాతము, అగ్నివాతము, స్వర్వాపస్వనవాతము, ఖంజావాతము, కళావాతము, దండవాతము, క్షతవాతము, పంగువాతము, దధివాతము, ఉన్మాదవాతము, అనివాతరోగంబులు ఎనుబది విధంబులు.

సద్గురువే,— వాతము మొదలుగాగల వాటిచే రోగ భేదములున్నవా.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతము ప్రకోపించక శూలలేదు, శ్లేష్మము ప్రకోపించక దురదలేదు, పైత్యము ప్రకోపించక వాంతిలేదు, అజీర్ణములేక జ్వరముగలుగదని, తెలియవలయు.

సద్గురువే,— వాతరోగ నిదానములను తెలియచేయవలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

రూక్షశీలము, అల్పప్రమాణము, లఘుత్వముగలయ

న్నమునుభుజించుట, కడు మైథునము, జాగరణ, విషమోపచారములసేయుట [దోషములనగా] కఫపిత్తమలమూత్రాదులును, రక్తమును స్రవింపంజేయుట, దాటుట, నములయందీదుట, మిక్కుటముగ మార్గము నడుచుట, కడు ఆయాసముజెందుట, దుమకుట మొదలగు, కడువిరుద్ధచేష్టలు చేయుట, రసరక్తాది ధాతువులు క్షయించుట చింత, దుఃఖము, రోగము అనువానిని జెందుట, మిక్కుటముగ కృశించుట, మలమూత్రముల బంధించుట, అమమున రసధాతువు దుష్టంబై వాతమార్గము నడ్డగించుట, కాష్టాద్యభిఘాతము జెందుట, ఉపవాసము జేయుట, హృదయాది మర్మములయందు ఘాతముగలుగుట, ఏనుగ, ఒంటె, గుఱ్ఱము మొదలగు వానిపైనుండి, భూమిపైబడుట, ఈమొదలగు కారణములవలన వాతము ప్రకోపించి బలిష్ఠమై శరీరమునందలిరక్తము, నాడులయందు పూరింపంజేసి సర్వాంగమునేని, లేకయేకాంగమునేని, నాశ్రయించినానావిధవాతరోగములజనింపంజేయు, మరియు సంధుల యందు సంకోచము, స్తంభనము అస్థి సంధుల యందు భిన్నంబగునటుల పీడ- గగుర్పాటు- తబ్బిబ్బు మాటలు- చేతులు- వీపు-శిరము- అనువానియందు పట్లు, కుంటితనము- పిచ్చి కుంటితనము- కుబ్జత్వము- అంగములయందు వాపు- నిద్రాభంగము- గర్భముధరించకుండుట, శుక్ర- రజోరక్తములునశించుట, శరీరము వణకుట, శరీరము మొద్దుబారియుండుట, కేశప్రదేశము- కణత- లలాటము- అను వానియందు పగులుట, ఘ్రాణేంద్రియము నశించుట, నేత్రముల దృష్టి లేకుండుట, ఆవులించుచుకొనుట, మెడ స్తంభించుట, పెదవులు- దంతములు- కంఠ



ము మొదలగు వానియందు పగులుట, సూదులచే బాడచునటులపీడ- ఆక్షేపవాతము- మోహము- ఆయాసము గలుగుట, మెడ యీడ్చుకొనుట, శ్వాసము- సర్వాంగములవేదన- పార్శ్వములయందుశూల- భ్రమ, మోహము గలుగుట, ఈలక్షణములు వాత ప్రకోపము వలన గలుగు. కోష్ఠాశ్రిత వాతముదుష్టంబైన మలమూత్రముల నడ్డగించు, మరియు ప్రకోపించిన వాతము, కారణస్థానభేదమువలన, నానావిధ వాతరోగములు గలుగంజేయు, వాతరోగికి కోమలములగు ద్రవ్యములచే శరీరసౌఖ్యములను గలుగంజేయుటయేగాక ఉష్ణములగు స్నేహద్రవ్యపానమును యూషము- తైలము- ఘృతము- పుల్లద్రవ్యములు- స్వరసములు- రసవిశేష ద్రవ్యములు- స్నేహము అను వాని లేపనము- రేచనమును- క్షీరము- వాతారి తైలము- అను వాని సేవనను జేయింప వలయు. ఈ ఉపచారములచే వాతరోగము శమించు, యివియే వాతరోగమునకు సామాన్యోపచారంబులు.

సద్గురువే,— వాతమందు సాధ్యాసాధ్యము లున్నవా.

శిష్యా,— చెప్పెద వినుము.

ఒకపార్శ్వము నాశ్రయించి యుండు వాతము, ధనురాధివాతములు, ద్వంద్వవాతములు, స్థాన, నామానుగుణమువలన లక్షణములు అసాధ్యము లనియు శుద్ధవాతము ( అనగా ఏకదోష జనిత వాతరోగము ) వలన జనించిన పక్షవాతము కష్టసాధ్యమనియు హనుస్తంభము అర్ధితము ఆక్షేపకము పక్షఘాతము అపతానకము అను వాత రోగములు కాలక్రమము మీదట సాధ్యంబులనియు కడుదీర్ఘకాలముండిన అసాధ్యము లనియు తెలి

య వలయు.

సద్గురువే,— జ్వర సహితములు పదనొకొండు వాతములనుచెప్పితిరె అవి వేరు వేరుగా బోధించవలెను.

శిష్యా,— చెప్పెద వినుము.

—[ ధూమవాత లక్షణము. ]—

విషూచి- వాంతులు- శరీరమునవిదాహము- కడుదప్పి- అతిసారము కలుగుట, పిత్తముప్రకోపించుట, మూర్ఛ, భ్రమకలుగుట, ఈలక్షణములతోడ,జ్వరమునుగూడి శరీరము తెలుపుబారియుండిన, ధూమవాతమని, ఆయుర్వేద వేత్తలు వచించెదరు [ దీనియందు పంచవక్త్ర రసమును సేవింప వలయు. ]

సద్గురువే,— ధూమవాతమునకు త్రిఫలాది చూర్ణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

కరక్కాయ- తానికాయ- ఉసిరికెపప్పు- చిత్రమూలము- అతివస- వీనిని సమ భాగములుగా చూర్ణముచేసి ఆముదము- గోమూత్రము- నెయ్యి- అను వానిలో కలిపి ఒకమాసము సేవించిన ధూమవాతము హరించును.

సద్గురువే,— విధూమవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము విదాహించుట, శిరమునొచ్చుట, నేత్రము లెఱుగకుండుట, ఈలక్షణములతోడ, ఉత్కృష్టమైన జ్వరము కలిగి, శరీరమున తెల్లనిపొట్టురాలుటయే విధూమ వాతమని తెలియ వలయును.

సద్గురువే,— విధూమ వాతమునకు వాతాది రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసినపాదరసము- 3 భాగములు, కలిలో మూ



డు దినములు నానబెట్టి ఎండించిన విషముష్టి గింజలు ౮ భాగములు, శుద్ధిజేసిన గంధకము- ౮ భాగములు, శొంఠి- పిప్పలి- మిరియాలు- కరక్కాయలబెరడు- తానికాయలబెరడు- ఉసిరికెపప్పు- చిత్రమూలము- ఆకుపత్రి- తుంగముస్తెలు- వస- పెన్నేరుగడ్డ- రేనుకలు- శుద్ధిచేసిన వసనాభి- చెంగల్వకోష్టు- పిప్పలిమూలం- పాపరవేరుఅనువాని చూర్ణము, దినుసు వకటింటికి వొక్కొక్క భాగము- యిటుల వానినెల్ల గ్రహించి- యందుబెల్లము ౨౮ భాగములు, వుంచి బాగుగమర్ధించి శనగ గింజలంతేసి మాత్రలు జేసి యందొకదానిని ఆవునెయ్యి, మిరియాలచూర్ణము, అనువాని, యనుపానములో సేవించిన విదూమవాతము హరించు- యిదియే వాతారి రసమనంబడును. మరియు, నీరసమే ఎనుబది వాతములు హరింపం జేయు.

సద్గురువే,— ఏకాంగవాత లక్షణమెట్టిది. -

శిషా,— చెప్పెద వినుము.

వాతము ప్రకోపించుట, శరీరము మండుట, శరీరమున వికారముగలుగుట, శరీరమువణకుట, నొచ్చుట, నడుచుటకు శక్తిలేకుండుట, వాంతిగలుగుట, అవయవములు యెండుట, తలదిరుగుట, తుమ్ములుగలుగుట, కారి వుమివేయుట, మలము వెడల కుండుట, కడుపులో మండుట, యీలక్షణ ములతోడ జ్వరమును గలిగి శరీరములోసగము వాతపూరితముగ నుండునదియే ఏకాంగవాతమని తెలియ వలయు.

సద్గురువే,— ఏకాంగ వాతమునకు స్పర్శారి రసమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసినరసము- ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము- ౨ భాగములు, మోదుగవిత్తులు- ౧౨ భాగములు, కలిలో మూడు దినములు నానబెట్టబడిన, ముష్టిగింజలు ౧౨ భాగములు, యిటుల వీనినెల్ల కల్వమునసునిచి చూర్ణముజేసి తేనెలో కలిపి నున్నని క్రొత్త కుండలో నునిచి ధాన్యరాశిలో నొకమాసంబిడి పిదప యందు రెండు గుళికెల చొప్పున ఆరుమాసములు సేవించిన యేకాంగ వాతము హరించును.

సద్గురువే,— కఫవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము వాచుట, శరీరము కృశించుట, హీనస్వరము గలుగుట, శరీరము శూలించుట, యీ లక్షణములతోడ జ్వరము, దగ్గు, కలుగుటయే కఫవాతమని తెలియవలయును.

సద్గురువే,— కఫవాతాది రసమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము, లోహభస్మము, కాంతభస్మము, శుద్ధిజేసిన తాళకము, హేమాక్షిక భస్మము, శుద్ధిజేసిన గంధకము, వీనిని సమ భాగములుగ గ్రహించి కల్వమున నునిచిఆముదపుచెక్క, అల్లము,గుంటగలగర, కాచాకు, తెల్లగంటెన, అను వాని రసములలో ఒక్కొక్క దినము ప్రత్యేక ప్రత్యేకముగ మర్ధించి ముద్దజేసి కుప్పెలో నునిచి చీలమన్ను లేపనము చేసి క్రమప్రకారము మంచాగ్నిలో ఒకదినము వండి సాంక శీతలమున దీసి కల్వములోవైచి చూర్ణము జేసి దానికి సమముగ శొంఠి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము, శుద్ధిజేసిన గంధకము,



శుద్ధిజేసిన నాభి, అడవి కందగెడ్డ, కరక్కాయ, శుద్ధిజేసిన వెలిగారము, అను వాని చూర్ణమును కలిపి బోడతరము, వావిలి, గుంట గలగర, అను వాని రసములతో మూడు దినములు మర్ధించి యెనిమిది గురిగింజ లంతేసి మాత్రలుజేసి యందొకదానిని అనుపాన విశేషములతో, సేవించిన కఫవాతము హరించును.

సద్గురువే,— జిహ్వావాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

దప్పి కలుగుట, తబ్బిబ్బులాడుట, మూగతనము గలుగుట, చెవులు వినరాకుండుట, తాపము గలుగుట, ఈ లక్షణములతోడ జ్వరము కలిగి, నాలుక లోనికీడ్చుకొనుటయే, జిహ్వావాతమని తెలియ వలయును.

సద్గురువే,— జిహ్వాంగ వాతాంకుశమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము- ౫ ఫలములు, తామ్రభస్మము- ౧ ఫలము, శుద్ధిజేసిన గంధకము- ౫ ఫలములు, యిటుల వీనిని గ్రహించి, నిమ్మపండ్లరసముతోను- తమలపాకురసముతోను- మర్ధించి గాజుకుప్పెలో నునిచి చీలమన్ను లేపనముచేసి లఘుపుటం బిడి, సాంక శీతలమున దీసి కల్వమున నునిచి మరల మర్ధించి దానికి సమముగా శొంఠి, పిప్పలి, మిరియాలు, అను వాని చూర్ణమును కలిపి యందు రెండు గురిగింజలయెత్తును, సేవించిన జిహ్వాంగ వాతము, కంపవాతము, నశించును.

సద్గురువే,— స్కంధవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము వెచ్చగనుండుట, నేత్రములు, కగుబడ కుం

డుట, అంగములు హీనమైయుండుట, తలతిరుగుట, శరీరము వణఁకుట, యీ లక్షణంబులతోడ జ్వరము గలిగి, మెడ కొంకులు నొచ్చుటయె, స్కందవాతమని తెలియ వలయు.

సద్గురువే,—— స్కంధవాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

పాదరసము, వసనాభి, గంధకము, వెలిగారము, మణిశిల, వుమ్మెత్తవిత్తులు, వీని నెల్ల శుద్ధిజేసి, సమభాగములుగ ఖల్వమున నునిచి హంసపాదియాకు రసములో మర్ధించి ముద్దజేసి మూకుళ్లలోనునిచి, చీలమన్ను లేపనముచేసి, వాలుకా యంత్రమున నాలుగు ఝామములు వండి సాంకశీతలమున దీసి మరల కల్వమునవైచి, జముడుపాలతోమర్ధించి పిదప చేప, పిచ్చుతోభావనజేసి గురిగింజ లంతేసి మాత్రలు జేసి అనుపాన విశేషములతో సేవింపుచుండిన హరించును.

సద్గురువే,—— పాదవాత లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

మోహము, శరీరమున పోట్లు, తంద్ర, కడుపులో శూల, వణకుగలుగుట, నేత్రములు, చెవులు, శిరము, మర్మస్థలము, మొదలయినవానియందు శూలగలుగుట, ఈ లక్షణములతోడ, జ్వరము గలిగి, పాదములు, శూలించుటయే పాదవాతమని తెలియ వలయు.

సద్గురువే,—— పాదవాతమునకు స్వచ్ఛందనాయ మెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

రసభస్మము, లోహభస్మము, శుద్ధిజేసినగంధకము, శుద్ధిజేసిన తాళకము, హేమమాక్షికభస్మము, కరకా-



య, కర్కాటకశృంగి, శుద్ధిచేసిన వసనాభి, శొంఠి, పిప్పలి, మిరియాలు, సెల్లి, శుద్ధిజేసిన వెలిగారము, వీనిని సమ భాగములుగా కల్వమున నునిచి బోడతరము, నావిలి, అను వాని రసములతో ఒకదినము బాగుగ మర్ధించి రెండు గురిగింజ లంతేసి మాత్రలు చేసి అనుపాన విశేషములతో సేవింపు చుండిన పాదవాతము హరించును. మరియు,నీవాతమున,రసకర్పూరము,ఉప్పి,పరింగిచెక్క, అను వాని యోగమును కూడా సేవింపదగును.

సద్గురువే,—— మధురవాత లక్షణమెట్టిది.

శిష్యా,—— చెప్పెద వినుము.

మధురివాత లక్షణము, శరీరము పాండు వర్ణముగ నుండుట, ఎక్కిళ్లుగలుగుట,ముక్కున, నెత్తురుగారుట, శరీరమున, శిరమున, దురదగలుగుట, దగ్గుగలుగుట, ఈ లక్షణములతోడ, జ్వరముగలిగి, నోరుతీపుగనుండుటయే మధువాతమని తెలియ వలయు.

సద్గురువే,—— మధువాతమునకు అవుషధ మెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

పిప్పలి, మోడి, శుద్ధిజేసిన యింగిలీకము, కర్పూర శిలాజిత్తు, శుద్ధిజేసిన గుగ్గిలము, ఆముదము, వీనిని సమభాగములుగ కల్వమున వైచి, అందు, తేనెగాని లేక బెల్లముకలిపి, మర్ధించి నిమ్మ ప్రమాణ మంతేసి మాత్రలు చేసి యందొకదానిని కరకాయ,శొంఠి,తిప్పతీగ, అను వాని కషాయము పానములో పిప్పలి చూర్ణము కలిపి, సేవించిన మధువాతము హరించును.

సద్గురువే,—— అస్థివాత లక్షణ మెట్టిది.

శిష్యా,—— చెప్పెద వినుము.

అగ్నిమాంద్యము కలుగుట, కడుపులో మండుట, నిదురరాకుండుట, విదాహముగలుగుట, శరీరము మిక్కుటముగ బద్ధగించుట, కడుపు నొప్పులు, తలనొప్పి గలుగుట, తల తిరుగుట, కడుమూర్ఛ కలుగుట, శరీరము కడుచల్లగనుండుట, యీలక్షణములతోడ, తీవ్ర జ్వరము కలిగి, పొత్తికడుపు నొచ్చుటయే అస్థివాతమని తెలియవలయు.

సద్గురువే,— అస్థివాతమునకు స్వచ్ఛంద భైరవమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము- శుద్ధిచేసిన వసనాభి- అభ్రక భస్మము- శుద్ధిచేసిన యింగిలీకము- శుద్ధిచేసిన గంధకము- శుద్ధిచేసిన తాళకము- వీనిని సమ భాగములుగ కల్వములోనునిచి హంసపాది ఆకు కషాయముతో, మూడు దినములు బాగుగమర్ధించి, కుక్కుట పుటంబిడి, స్వాంకశీతలమునదీసి కల్వమునవైచి, చూర్ణము చేసి, చేప, తాబేలు, అడవి పంది, అను వాని పిచ్చులలో ప్రతిదానిచే ఒక్కొక్క దినము చొప్పున మూడు దినములు భావనచేసి మాషప్రమాణ మంతేసీ మాత్రలు చేసి అల్లపురసాన అనుపానములో సేవింపు చుండిన అత్యుగ్రమైన అస్థివాతము హరించును.

సద్గురువే,— క్షుతవాత లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

సత్వము క్షయించుట, అన్నద్వేషము, శరీరమున వికారములు, అగ్నిమాంద్యము, లేక, కడుపులో మంట, దప్పి కలుగుట, యీ లక్షణంబుల తోడ జ్వరము కలిగి తరుచుగ తుమ్ములు గలుగుటయే, క్షుతవాతమని తెలియ



వలయు. పైచెప్పబడిన పదనొకొండును, జ్వరవాతములలో శుభకర నాడులు కలిగి యుండిన సాధ్యమని నెరింగి చికిత్సంప వలయును.

సద్గురువే,— క్షుతవాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసకర్పూరం- ౧ పలం, కల్వములో ఉంచి తెల్ల మిరియాలు- ౪ పలాలు, యీ రెండున్ను పరంగచెక్క- కషాయమున, ఇరవైయేడు ఝాములు మర్ధన చేసి, గురిగింజ ప్రమాణం మాత్రలు చేసి అనుపాన విశేషములతో యివ్వ వలయును.

సద్గురువే,— శృంఖలవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము పాండువర్ణముగ నుండుట, శరీరము కృశించుట, నిద్ర బట్టకుండుట, తల నొచ్చుట, వాంతులు, ఎక్కిళ్లు గలుగుట, యీలక్షణములతోడ శరీరమున, కంతులు కట్టుటయే, శృంఖల వాతమని తెలియ వలయు.

సద్గురువే,— శృంఖల వాతమునకు త్రిగుణాఖ్య మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన వసనాభి- శుద్ధిచేసిన గంధకము- అభ్రక భస్మము- ఆమ్ల వేతసము- వీనినెల్ల, సమ భాగములుగ కల్వములో నునిచి హంసపాది ఆకు రసమున రెండుదినములుమర్ధించి గాజుకుప్పెలో నునిచి, కుక్కుట పుటం బిడి స్వాంక శీతలమున దీసి మరల కల్వములోనునిచి చేప పిచ్చున భావనచేసి రెండు గురిగింజలంతేసి మాత్రలు చేసి యందొక దానిని వస కషాయముతోనేని, వరకొమ్ము చెక్క-రసము, మిరియములు, అ

ను వానితోనేని సేవించిన శృంఖలవాతము హరించు, దీనియందు, పాలు అన్నము, టెంకాయ పాలుతో యన్నము ను భుజించుట పత్య కరంబు.

సద్గురు వే,— విస్ఫోటవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము తిరుగుట, ఎక్కుళ్లు కలుగుట, మిక్కుటముగ తలతిరుగుట, నేత్రములు శూలించుట, కడుపీడగలుగుట, యీ లక్షణములతోడ శరీరమున మంటలు, చెనుట కాయలు-గలుగుటయే, విస్ఫోటవాతమని తెలియవలయు.

సద్గురు వే,— విస్ఫోట వాతమునకు అవుషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పై చెప్పిన శృంఖల వాతమునకు ఇప్పించెడు త్రిగుణాఖ్య మిప్పించ వలయును.

సద్గురు వే,— స్నాయుకవాత లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అంగములు నొచ్చుట, శరీరమున పీడకలుగుట, శరీరము వాచుట, నేత్రములు నొచ్చుట, యీ లక్షణముల తోడ శరీరము పగులుటయే స్నాయక వాతమని తెలియ వలయు.

సద్గురు వే,— స్నాయక వాతమునకు పంచానన కల్ప మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము, శుద్ధిచేసినగంధకము, కాంతభస్మము, అభ్రక భస్మము, శుద్ధ తాంబ్రభస్మము, యీదినుసులు ఒకటింటికి నాలుగేసి తులములు, శుద్ధిచేసిన మైలుతుత్తము అర్ధవిషక్క ప్రమాణము, వావిలిఆకుచూర్ణము, గుంటగలగరఆకు చూర్ణము, చంద్రచక్క చూర్ణము, యివి



దినుసు ఒకటింటికి ౨ ఫలములు యిటులవీనిని నేకముజేసి మర్ధించి నున్నని కొత్తకుండలో నునిచి సాయం ప్రాతఃకాలముల అర్ధనిష్క ప్రమాణము చొప్పున ఉష్ణోదకముతో సేవింపుచుండిన చిరకాలముగా బాధింపుచుండు, వాతకంతులు హరించి శరీరము కుసుము విడిచినపాము వలెనగు వీనియందు, ఉప్పు, కారము, పులుసు, మధురము, మొదలగు వానిని వర్జించి మజ్జిగ అన్నమును భుజించుట పత్యకరము.

సద్గురు వే,— గృద్ర వాతలక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము- వాతపూరితముగ నుండుట, చేతులు కాళ్లు మండుట, చమట, మూర్ఛ, తబ్బిబ్బుమాటలు, దప్పి కలుగుట యీలక్షణములతోడ, యింద్రియము స్ఖలనంబగుటయే, గృద్రవాతమని తెలియ వలయు దీనియందు పూర్ణ చంద్రోదయమునేని, చింతామణి రసమునేని , సేవింపవలయు.

సద్గురు వే,— గృద్రవాతమునకు ద్రాక్షాది మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము,

ద్రాక్షపండ్లు, అతిమధురము, ఖర్జూరపండ్లు, ఏలకులు, లవంగపుచెక్క, ఆకుపత్రి, నాగకేసరములు, తేనె, తంగేడివిత్తులు, శ్రీగంధము, నేలతాటిగడ్డలు, వెలగబంక, వీనిని సమ భాగములుగ గ్రహించి, వానికి సముగ జాజికాయలు పైవానికన్నిటికి యెనిమిదవభాగము, సింధూరము గలిపి, ఖల్వమునమర్ధించి ఆసింధూరములో ప్రాతఃకాలమున చిన్న ప్రమాణము సాయంకాలమున చిన్నప్రమాణంబుండునటుల మాత్రలుచేసి వానిని ఆవు

వెన్నలో ఒకసంవత్సరము సేవించుచుండిన నష్టవీర్యదోషముహరించి, వీర్యవృద్ధి, దండవృద్ధి, నూరుగురుస్త్రీలతో రమించు శక్తిని, గలుగంజేయు, మఱియు దీనిని సేవించునపుడు, ఆవనూనె, పులుసు, స్త్రీసంగమము, ఈ మొదలగువానిని, వర్జించి, మధురాహారములు సేవింపవలయు.

సద్గురువే,— పాంశువాత లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

చేతులుకాళ్లు మండుట, చెమట, మూర్ఛగలుగుట తబ్బిబ్బులాడుట, దప్పిగలుగుట, ఈలక్షణములతోడ,ఆసన, మేఢ్రములవీర్యము, స్రవించుటయే పాంశువాతమని తెలియవలయు.

సద్గురువే,— పాంశువాతమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతగజాంకుశమునేని, సింధూరమును గాని, జిబిలికెవెల్లి రసములో సేవించిన, యిదిహరించు.

టోడి స్త్రీసంగమందు వీర్యము స్ఖలితమై శరీరము, చలువగొనుట, చెమట, మూర్ఛ, బుగులు గలుగుట,శరీరము వణకుట, కాళ్లుతీయుట, ఈలక్షణములు గలది [స్ఖలనతవాతమని తెలియవలయు.] దీనియందు వాతగజాంకుశము, ప్రయోగించ వలయును.

సద్గురువే,— శుక్లవాత లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము మండుట, శరీరమున వికారము గలుగుట, అంతర్వాతము, ప్రకోపించుట, ఈ లక్షణముల తోడ శుక్లము లోనికి ఇంకిపోవుటయే శుక్లవాతమని తెలియ



వలయు.

సద్గురువే,— శుక్లవాతమునకు ఫణిపతి రసమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన పాదరసము- శుద్ధిచేసిన గంధకము- అభ్రకభస్మము- లోహభస్మము- తామ్రభస్మము- వీనిని సమ భాగములుగ కల్వమున నునిచి నిమ్మపండ్లరసముతో రెండు దినములు మర్ధించి ముద్దజేసి గాజుకుప్పెలో నునిచి చీలమన్ను లేపనముచేసి యెండించి వాలుక యంత్రమునునిచి, ఆరుఝాములు వండి, స్వాంకశీతలమున దీసి ఒక గురిగింజంత ఔషధమును, తీట కోవిలవేళ్లచూర్ణముతోనేని లేక, నెయ్యి- మిరియపు చూర్ణముతో నేని సేవించిన శుక్లవాతము హరించును.

సద్గురువే,— సూతికవాత లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరమంతయు నొచ్చుట,శరీరము గగుర్పొడుచుట, దప్పిగలుగుట, శరీరము బరువైయుండుట, కండ్లనీరుగారుట, శరీరమున శోఫగలుగుట, శరీరము కడుచల్లగనుండుట, ఈ లక్షణములు గలిగి జ్వరము కంపమును, గలిగి యుండుటయే సూతికవాతమని తెలియవలయు.

సద్గురువే,— సూతిక వాతమునకు బడబానల మాత్రలెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము- ౧ భాగము, తామ్రభస్మము ౧ భాగము, శుద్ధిజేసిన గంధకము- ౨ భాగములు, త్రికటుకములు- ౩ భాగములు, చిత్రమూలము- ౧ భాగము, చెంగల్వకోష్టు- ౧ భాగము, యిటుల వీని నెల్ల కల్వమున నునిచి, నమలి చెక్కరసమున ఒకదినము మర్ధించి, రేగు

గింజలంతేసి మాత్రలు చేసి యందొకదాని మినపకట్టు, వెల్లులిరసము, అనువాని యనుపానములోనేని, లేక తీట కసిందవేళ్లరసాన, అనుపానముతోనేని, లేక ములువెలగచెక్క-రసము, మిరియపు చూర్ణముతోనేని, సేవించిన సూతికవాతము హరించును.

సద్గురువే,— సూతిక వాతమునకు వాతవిధ్వంసక మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము- సీసభస్మము- తగరభస్మము- లోహభస్మము- తామ్రభస్మము- తళుకులు లేని అభ్రకభస్మము- పిప్పళ్లు- శుద్ధిచేసిన వెలిగారము- మిరియాలు- శొంఠి- యివి దినుసు కొక్కొక భాగము, శుద్ధిచేసిన వసనాభి- ౪౪ భాగము, యిటు లవీనిని కల్వమున నునిచి, శొంఠి- మిరియాలు- పిప్పళ్లు- అనువాని కషాయములలో మూడు పర్యాయములు, నేలతాటిగెడ్డలరసము- చిత్రమూలరసము గుంటగలజేరాకు రసము, చెంగల్వకోష్టు కషాయము అనువానితో మూషమార్లును, వావిలిఆకు- అల్లము, అడ్డసరము గంజాయాకు, నిమ్మపండ్లు అనువాని రసములలో, ప్రత్యేక, ప్రత్యేకముగను మర్దించి భావనజేసి గురిగింజలంతేసి మాత్రలు జేసి యందు రెండు గురిగింజ లెత్తు అనుపాన విశేషములతో సేవింపుచుండిన వాతరోగము, శూల, శ్లేష్మరోగము, గ్రహిణి, సన్నిపాతము, మూకవాతము, అపస్మారము, అగ్నిమాంద్యము, శీతపిత్తము, ప్లీహోదరము, హరించును. లేక నక్క-పీటాకురసముతో పిప్పలిని, కలిపి సేవింపుచుండిన సూతికవాతముహరించు, యిదియే శ్రేష్ఠమయిన వాత విధ్వంసనము.



సద్గురువే,— త్వగ్వాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

సర్వాంగములు కాళ్లు పగులుట, చేతులుకాళ్లుమండుట, యీలక్షణములతోడ, శరీము పగులుటయే, త్వగ్వాతమని తెలియవలయు.

సద్గురువే,— త్వగ్వాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెదవి నుము.

రసకర్పూరమునేని, బోడతరపాకు రసముతోనేని, వాతారిరసమునేని, నలువదిదినములు శేవించవలయు.

సద్గురువే,— భోగవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

పులు తేనుపులువచ్చుట, శరీరమువిదాహించుట, శరీరముపులుసుకంపు వేసుట, శరీరము కణకుట, వాయువు ప్రకోపించుట, అంగములునొచ్చుట, నేత్రములు, శిరముశూలించుట, యీలక్షణములు గలిగి శరీరము సర్పమువలె ముడుచుకొనుటయే భోగవాతమని తెలియవలయు.

సద్గురువే,— భోగవాతమునకు యేరండమూల, చూర్ణము, ఎట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

పెద్దాముదపు వేళ్లను దంచి చూర్ణముచేసి కర్షప్రమాణము పాచి నీళ్లలో కలిపి నలువది దినములు సేవించిన, భోగవాతము, సర్వవాతము, హరించును.

డిటో రసకర్పూరము, అమృతతుల్యం బగుటచే ఎనుబదివాతములు హరింపజేయునని సర్వ శాస్త్రములందు చెప్పటం జేసి భోగవాతమునందు సేవింపవలయు.

సద్గురువే,— కిక్కి-సవాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరమంతట శూలించుట, లేక శరీర మంతట పట్టుకొనుట, పాదములునొప్పుట, తలశూలించుట, ముకుళనొప్పుట, ఈలక్షణములు గలిగి, మొలచుట్టు శూలించుటయే, కికిరస వాతమని తెలియ వలయు.

సద్గురు వే,— కికిరస వాతమునకు రసకర్పూర మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసకర్పూరం అమృతసమానం బగుటచే, మెనుబది వాతములను, హరింపంజేయు. అట్లగుటం జేసి, కికిరస వాతమును, హరించుటకై, రసకర్పూరమును సేవించవలయు.

సద్గురు వే,— కటివాత లక్షణ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మొలచుట్టు పగలగొట్టునటుల నొప్పుట, శరీరవికారము, కడుకోపము, అపస్మారము గలుగుట, దుర్భాషలాడుట, ఈలక్షణములుగలిగి మిక్కుటముగ నడుము శూలించుటయే, కటివాతమని తెలియ వలయు.

సద్గురు వే,— కటివాతమునకు వాతకేసరి యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన యింగిలీకము- శుద్ధిజేసిన వసనాభి- కటుకరోహిణి- త్రికటుకములు- వస- వీనిని సమ భాగములుగ కల్వమున నునిచి, చిత్రమూల కషాయముతో మర్ధించి ముద్దజేసి డోలాయంత్రమున ఒక ఝాము వండి సేవన, లేపనముల సేయుచుండిన, కటివాతము హరించు.

సద్గురు వే,— మలబద్ధ వాతలక్షణ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అనొమ్ము, తొడలు మండుట, మూత్రము వెడల కుం



డుట, కడుపుబ్బుట, తలవణకుట, ఈలక్షణములు గలిగి మలము బంధించుటయే మలబద్ధ వాతమని తెలియ వలయు.

సద్గురు వే,— మలబద్ధ వాతమునకు వాకుచాదిచూర్ణ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పావింజి విత్తులు- ౨ ఫలములు, గూడపాల- నల్లనువ్వులు- పెద్దమ్రానుచెక్క- కట్లచెక్క, వీనిని సమభాగములుగదంచి, చూర్ణంచేసి అనేకమారులు వడియగట్టబడిన, మేకమూత్రముతో భావన చేసి ఉష్ణోదకముతో ప్రాతఃకాలమున సేవించిన మలబద్ధవాతముహరించు.

సద్గురు వే,— మూత్రబద్ధ లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము వెలవెల బారుట, మూత్రద్వారము మండుట, మెడపట్టుకొనుట, మూలవ్యాధి గలుగుట, రొమ్ము పట్టుకొనుట, ఈలక్షణములతోడ కడుపుబ్బి, మూత్రము వెడలకుండుటయే మూత్రబద్ధ వాతమని తెలియవలయు.

సద్గురు వే,— మూత్రబద్ధ వాతమునకు, వాతవిద్రావణ మాత్ర లెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- అభ్రకభస్మము- తామ్రభస్మము- లోహభస్మము- తాళకభస్మము- శుద్ధిజేసినగంధకము- గంటుబారంగి- శొంఠి- వస- కొత్తమల్లి- పెద్దగుమ్ముడు- కరక్కాయలు- అతివస- వీనిని సమభాగములుగ కల్వమున నునిచి పర్పాటక రసముతో, ఒకదినము మర్ధించి నిష్క ప్రమాణ మంత, మాత్రలు చేసి సేవించిన మూత్రబద్ధవాతము, సర్వవాతములు హరించును.

సద్గురు వే,— ఊరు స్తంభవాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము పాండు వర్ణముగ నుండుట, మూత్రము పాండు వర్ణముగ వెడలుట, శరీరము వణకుట, నేత్రములు దిరుగుట, శరీరము వికారముగ నుండుట, ఈ లక్షణములుగలిగి తొడలు వదలక శూలించుటయే, ఊరువాతమని తెలియ వలయు. ఇది అసాధ్యము ఈవాతము హరించుటకై రసకర్పూరమును సేవింపవలయు.

సద్గురువే,— ఊరుస్తంభ వాతమునకు వాతగజాంకుశ మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన పాదరసము- ౮ భాగములు, మూడుదినములు కలిలో నానబెట్టిన విషముష్టిగింజలు ౮ భాగములు, త్రికటుకములు- 3 భాగములు, త్రిఫలములు 3 భాగములు, యిటుల వీనిని కల్వమున నునిచి, నిమ్మపండ్లరసముతో బాగుగ మర్ధించి గురిగింజలంతేసి మాత్రలు జేసి యందు మూడుమాత్రలను నెయ్యి, మిరియపుచూర్ణ, మనుపానముతో నొసంగిన ఊరుస్తంభ వాతము మొదలగు యేనుబది వాతములు హరించును.

సద్గురువే,— తిమిరవాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము ఏనుగు చర్మమువలె నుండుట, అంగములు శోషించుట, ఈలక్షణములుగలిగి శరీరమునచీమలు ప్రాకినటుల తిమిరిగలుగుట, తిమిరవాతమని తెలియవలయు.

సద్గురువే,— తిమిర వాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ప్రభావాతి వటుకము లైనను, గంధక పిష్టమైనను యిప్పించ వలయు.



సద్గురువే,— కంపవాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

చేతులు కాళ్ళు వణకుట, శరీరము తిరుగుట, కడు దుఃఖము గలుగుట, నిదుర బట్టకుండుట, జ్ఞానము లేకుండుట, ఈలక్షణములు గలిగి శరీరము వణకుటయే, కంపవాతమని తెలియ వలయు.

సద్గురువే,— కంపవాతమునకు విజయభైరవ మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము, తామ్రభస్మము, వీనిని సమభాగములు ౫ కల్వములో నునిచి, వల్లేరు వేళ్ళ రసముతో మర్ధించి, ఎండింపవలయు. ఇటుల ౨౧ దినము మర్ధించి ఎండించి శనగగింజలంతేసి మాత్రలు జేసి, దుంపరాష్ట్రముతోగాని, నెయ్యి, మిరియపు చూర్ణముతోగాని, ఆరు నెలలు సేవించిన, కంపవాతము హరించు. దీనియందు చప్పిడి పత్యము నాచరించ వలయు.

సద్గురువే,— బాహుకంపవాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము వికారము గలుగుట, ఈయిం బగలు కడు దుఃఖము గలుగుట, ఈలక్షణములు గలిగి, ఒకచెయ్యి వణకుటయే, బాహుకంప వాతమని తెలియ వలయు.

సద్గురువే,— బాహుకంప వాతమునకు మాషతైలమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

౪ శేర్లుమినుములు నొకబాండములో వైచి దాని కెనిమిదింతలు నీళ్ళుబోసి చతుర్ధాంశముగ కాచి అందు పాలకూర, పిన్నసదాప, త్రికటుకములు, దుంపరాష్ట్రము, యష్టిమధుకము, సైంధలవణము, దూలగొండివిత్తు

లు అనువాని చూర్ణము, దినుసుకు పావుశేరు, నూనె ౪ శేర్లు, పాలు ౬ శేర్లు, కలిపి, చిక్కగ కాచి శరీరమునకు మర్ధన చేయుచుండిన వస్తివాతము, అపబాహుక వాతము, బాహుకంప వాతము, హరించును.

సద్గురువే,— శీతవాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

**మూర్ఛ**కలుగుట, నేత్రము- శరీరము- తిరుగుట, మెడ- శిరము- శూలించుట, ఈ లక్షణములు గలిగి, శరీరము కడుశీతలముగ, నుండుటయే, శీతవాతమని, తెలియవలయు.

సద్గురువే,— శీతవాతమునకు అగ్నికుమార మాత్రలెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- తామ్రభస్మము- శుద్ధిచేసిన వసనాభి- యివి దినుసు కొక్కొక భాగము, శుద్ధిజేసిన గంధకము- ౨ భాగములు, త్రికటుకములు- ౧ భాగము, త్రిఫలములు- ౧ భాగము, యిటుల వీనిని కల్వమున నునిచి వావిలాకు- నేల ములక వేళ్లు- చిత్రమూలము- యఱ్ఱ ఆముదపు వేళ్లు- నూసరితీగె- గొడ్డుకాకర- నల్లకాచాకు- పాపట వేళ్లు- అను నాని రసములతో ఇరువదియొకమారు మర్ధించి, భావనచేసి, మినుప గింజలంత మాత్రలు జేసి, అల్లపు రసముతో నొసంగిన సన్నిపాతము, త్రిదోషము, శీతాంగవాతము, వాతపట్లు హరించును. మరియు సన్నిపాత శీతజ్వరముల వలన యమాలయమున కేగుటకు వున్ముఖుండుగ నుండు వానియొక్క నడినెత్తి యందు వెంట్రుకలు తీసి, ఈ యగ్నికుమారమును సూద్యాగ్ర ప్రమాణంబునిచి, నెత్తుటితో గలియువఱకు, వ్రేలితో



బాగుగ రుద్దిన, వాడు జీవించు, యీయగ్నికుమార రసము పరమేశ్వరునిచే పార్వతికి చెప్పం బడియె. మరియు దీనిని నెయ్యి మిరియపు చూర్ణానుపానముతో నేని, లేక శొంఠి- గుడానుపానముతో నేని, లేక చాగు, మునగ గెడ్డ రసానుపానముతో నేని, లేక శొంఠి- వెల్లుల్లి రసానుపానముతో నేని, సేవించినను శీతవాతము హరించును.

సద్గురువే,— సిరావాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

అవయవములు నొచ్చుట, శరీరము దౌర్బల్యముగ నుండుట, శరీరము పాంసు వర్ణముగ నుండుట, యీ లక్షణములు గలిగి నరములు నొచ్చుటయే, శిరావాతమని తెలియ వలయు. దీని యందు వాతగజాంకుశ రసము నేని, రస కర్పూరము నేని, సేవింపవలయు.

సద్గురువే,— శిరావాతమునకు యేరండాది కషాయమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఆముదపు వేళ్లు- వెల్లుల్లిపాయలు- శొంఠి- మ్రానిపసుపు- గలిజేరు వేళ్లు- పిప్పళ్లు- వీనిని సమ భాగములుగ దంచి, కషాయము కాచి సేవించిన, శిరావాతము హరించును.

సద్గురువే,— నయినవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

నేత్రములు అదరుట, తల తిరుగుట, శరీరము వాతపూరితముగ నుండుట, నేత్రములు మండుట, నేత్రముల నీరుకారుట, యీలక్షణములు కలిగి నేత్రములు నొచ్చుటయే, నయిన వాతమని తెలియ వలయు.

సద్గురువే,— నయిన వాతమునకు అవుషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పరంగి చెక్కను- సాయంప్రాతఃకాలముల సేవింపుచు, తీయనికూరలు, అన్నము, కందిపప్పు, వీనిని భక్షింపుచుండినను, లేక రసకర్పూరమును సేవింపుచుండినను, నయన వాతము హరించును.

సద్గురువే,— నాసావాత లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము దుర్బలముగ నుండుట, కఫభయము కలుగుట, తల వణుకుట, శరీరము పిత్తాధిక్యముగ నుండుట, యీలక్షణములు గలిగి నాశికము పూరించి నెత్తురు గారుటయే, నాసావాతమని తెలియ వలయు.

సద్గురువే,— నాసా వాతమునకు నస్య మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పంచదార, నువ్వులు, వీనిని కల్కముగావండి, దానిని బట్టలోనునిచి నస్యము చేసినను, లేక తెప్పతీగను కుమ్మ్మలోకుక్కి యందు రసముదీసి ముక్కులో పిండినను, నాసావాతము శిరోవేదన హరించును.

సద్గురువే,— నాశికయందు రక్తము పడినయెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

బెల్లము, శొంఠి, వీనిని ఉష్ణోదకముతో నూరి కల్కముచేసి నస్యముచేసినను, లేక శొంఠి, పిప్పలి, మిరియాలు, వీనిని గుంటగలజేరుఆకురసములో నూరి నస్యముచేసినను, లేక శిరోమధ్యమున లేపనము చేసినను నాసారక్తము హరించును.

సద్గురువే,— ముఖవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.



శరీరము కృశించుట, శరీరమున దురద, ఉబ్బసము గలుగుట, ఈలక్షణములు గలిగ ముక్కున, నోట, తెమడగారుటయే ముఖవాతమని తెలియ వలయు.

సద్గురువే,— ముఖవాతమునకు చతుర్ముఖ మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము, అభ్రకభస్మము, శుద్ధిచేసినమైలుతుత్తము, రాజావర్తము, శుద్ధి జేసిన శిలాజిత్తు, శుద్ధి చేసిన గుగ్గిలము, శుద్ధి జేసిన మణిశిల, వీనిని సమభాగములు తేనెలో మర్ధించి మాషప్రమాణముం తేసి మాత్రలు జేసి భక్షించిన ముఖవాతము శమించు.

సద్గురువే,— ఉదరవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

చేతులువణుకుట, తలనొచ్చుట, నిదురబట్టకుండుట, శరీరమున పీడ గలుగుట, ఈలక్షణములు గలిగి, కడుపు శూలించి, బంధించుటే, ఉదరవాతమని తెలియవలయు.

సద్గురువే,— ఉదర వాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన పాదరసము, శుద్ధిచేసిన వసనాభి, శుద్ధిచేసిన గంధకము, అజామోదము, త్రిఫలములు, సర్జక్షారము, యవక్షారము, చిత్రమూలము, సైంధలవణము, జీలకర, సౌవర్చలవణము, వాయువిళంగములు, శుద్ధిచేసిన వెలిగారము, త్రికటుకములు, వీని నెల్ల సమభాగములుగ దంచి, చూర్ణముజేసి, దీనికి సమముగ మూషుడినములు, కలిలో కలప బడిన ముష్టివిత్తుల చూర్ణమును గలిపి కల్వమున నిమ్మపండ్ల రసములో, ఒకదినము మర్దించి మిరియపు గింజలంతేసి మాత్రలు జేసి, నెయ్యి, మిరియ

పుచూర్ణము, అనువాని యనుపానములో నొసంగిన, అగ్నిమాంద్యము,కుక్షివాతము, మొదలగు యెనుబది వాతములు, గుల్మము, గ్రహిణి, హరించు. ఇదియే పూజ్యపాదునిచే వచింపబడిన కాలాగ్ని రుద్రరసము.

సద్గురువే,— కుక్షివాతలక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరమువాచుట, శరీరము పాండువర్ణముగ నుండుట, తల, నేత్రములు దిరుగుట, బొడ్డుక్రింద శూలించుట, ఈలక్షణములుగలిగి, కడుపు శూలించుటయే కుక్షివాతమని తెలియవలయు. [ ఉదరకుక్షివాతములకు ఏక చికిత్సం జేయవలయు.]

సద్గురువే,— కుక్షివాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పైచెప్పిన ఉదర వాతమునకు చెప్పిన అవుషధమును యిప్పించ వలయు.

సద్గురువే,— అజీర్ణవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

మలముబద్ధగించుట, అవయవములునొచ్చుట, పిక్కలు మొదలు, పాదములవఱకు, శూలించుట, తలనొచ్చుట, శరీరము మెండుట, అగ్నిమాంద్యము, అరుచి, బడలిక గలుగుట, ఈలక్షణములుగలిగి, భుజించిన అన్నము. అరిగి అరగకుండుటయే, అజీర్ణ వాతమని తెలియ వలయు.

సద్గురువే,— అజీర్ణవాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతగజాంకుశ రసమునైనను, రసభస్మమునైనను, యిప్పించ వలయు.



సద్గురువే,— ఆమ్లవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

అరుచిగలుగుట, అన్నము అరగకుండుట, బొడ్డులో శూలించుట, శరీరము బరువుగనుండుట, శరీరమునొచ్చుట, ఈలక్షణములుగలిగి, పులుతేనుపులు వచ్చుటయే ఆమ్లవాతమని తెలియ వలయు.

సద్గురువే,— ఆమ్లవాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెదవినుము.

అగ్నికుమారమును యిప్పించ వలయు.

సద్గురువే,— విషముష్టి తైలమెట్లు, వాటి ప్రభావమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నాలుగు శేర్ల విషముష్టి విత్తులలో- ముప్పది రెండు శేర్లు, జొన్నలు కలిబోసి, ౧౨ శేర్ల నీళ్లుబోసి కషాయము కాచి, క్రొత్తవస్త్రమున వడియకట్టి, అందు నిమ్మపండ్లరసము ౪ శేర్లు, విషముష్టివిత్తులచూర్ణము ౪ శేర్లు, ఆముదము- ౪ శేర్లు, నువ్వులనూనె- ౪ శేర్లు, కలిపి, తైలపక్వముగా కాచి శరీరమున లేపనము జేయుచుండిన సర్వాంగవాతము, సంధివాతము, అస్థివాతము, ఆమ్లవాతము, కఫవాతము, ఘోరమైన వాతనొప్పులు, విలోమవాతము, అనులోమవాతము, ఊరుస్తంభవాతము, ధనుర్వాతము, మొదలగునవి హరించును.

సద్గురువే,— అనులోమవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శిరము దురద కలుగుట, శరీరము పాండు వర్ణముగ నుండుట, వాంతి, భ్రమ, చెముట, మూర్ఛ, భయము గలుగుట, ధాతువులు శోషించుట, శరీర వికారము,

నగవు, కడునిద్ర, కడుశ్వాసము గలుగుట, ఈలక్షణము లుతోడ వెనకకు వంగ దీసుటయే, అనులోమ వాతమని తెలియ వలయు. [ దీనియందు తీవ్రమయిన తీపు గలిగిన రోగి మృతిజెందును అనియు మెల్లని తీపులు గలిగిన రోగి జీవించును అనియు తెలియ వలయు.

సద్గురువే,— అనులోమ వాతమునకు వాత సమ్మోహన మాత్రలెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన వసనాభి, అభ్రకభస్మము, త్రికటుకములు, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిచేసినవెలిగారము. సైంధలవణము, శుద్ధిచేసిన వుమ్మెత్తవిత్తులు, వీనిని సమభాగములుగ చూర్ణముచేసి, కల్వములోనునిచి, కాకరాకు రసముతో మూడు దినములు మర్ధించి, వజ్రమూసలో గాని, కుప్పెలోగానినునిచి, వాలుకా యంత్రమున రెండు ఝాములు వండి, సాంకశీతలమున దీసి కల్వములో నునిచి, చేప, పిచ్చులో భావన చేసి, మాషప్రమాణ మంతేసి మాత్రలుచేసి, యందొక దానిని తీటకసింద వేళ్లరసముతోనేని, వావిలాకు రసముతోనేని, సేవించిన అనులోమ వాతము హరించు.

సద్గురువే,— విలోమవాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

కడుతంద్ర, కడుశ్వాసముగలుగుట, శరీరము పాండు వర్ణముగ నుండుట, నేత్రములు శూలించుట, చెముట, ఎక్కిళ్లు, వాంతి గలుగుట, ఈలక్షణములు గలిగి, ముందరికి వంగదీసుటయే, విలోమవాతమని తెలియ వలయు. [ మరియు దీని యందు తీపులు తీవ్రముగ నుండిన రోగి మృతి జెందుననియు, మెల్లగనుండిన రోగి జీవించుననియు తెలియ వలయు.



సద్గురువే,— విలోమ వాతమునకు సింహనాద మాత్రలెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసినరసము- శుద్ధిజేసినవసనాభి- శుద్ధిజేసినగంధకము- శుద్ధిజేసిన మణిశిల- శుద్ధిచేసినకఫరి- ఇవి సమభాగములు, వీనికి సమముగ నేలదంతి విత్తుల చూర్ణము కలిపి, కల్వముననునిచి, కాకరాకు రసముతో రెండుదినములు మర్ధించి, ౨ ఝాములు వాలుక యంత్రమునపాకముచేసి, సాంకశీతలమున తీసి, కల్వములో యుంచి చూర్ణము చేసి గురిగింజ ప్రమాణమును వావిలాకు రసముతోనేని, తీటకసింద రసముతోనేని, సేవింపు చుండిన విలోమవాతము హరించును.

సద్గురువే,— ధనుర్వాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

వణుకుట, మూర్ఛ, అగ్నిమాంద్యము, లేక కడుపులోనుంట, ప్రలాపము గలుగుట, మృతి జెందినటుల కనుపించుట, ఈలక్షణములు గలిగి శరీరము విల్లువలె వంగి యుండుటయే, ధనుర్వాతమని తెలియ వలయు. ఇది అసాధ్యము.

సద్గురువే,— వీటికి అవుషధ మున్నదా.

శిష్యా,— చెప్పెద వినుము.

పైచెప్పబడిన ధనుర్వాతము, మహాఘోరముగ నుండును, యిది బ్రతుకుట దుర్లభము.

సద్గురువే,— కంఠవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

ప్రలాపించుట, నెత్తురు, గ్రక్కుట, శరీరము వణుకు

ట, ఈ లక్షణములు గలిగి కంఠము, తల(బద్దలు చేసినటుల నొచ్చుటయే,కంఠవాతమని తెలియ వలయు, ఇది జనించినపుడే రోగినిచంపుగాన,అవుషధమ అనావశ్యము.

సద్గురువే,— పక్షఘాతవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

**శిరముమొదలు** పాదములపర్యంతమును,ఒకపార్శ్వమున శూలించుట, రేయింబగలు శరీరము మిక్కుటముగ నొచ్చుట, ఈలక్షణములు గలిగి, శరీరము యొక్క అర్ధపార్శ్వముపగలగొట్టునటుల నొచ్చుటయే, పక్షఘాత వాతమని తెలియ వలయు.

సద్గురువే,— పక్షఘాత వాతమునకు కాలకంఠ మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసినరసము, శుద్ధిజేసినవసనాభి,శుద్ధిజేసినగంధకము, మిరియాలు, శుద్ధిచేసినవెలిగారము, పిప్పళ్లు, ఉమ్మెత్తవిత్తులు, త్రిఫలములు, వీనినిసమభాగములుగ చూర్ణముచేసి కల్వములో నునిచి, నల్లతుమికె, పెద్దములక, బ్రహ్మమేడి, ధావింజివిత్తులు, వెలగ, అల్లము, గుంటగలిజేరు, అనువాని రసములతో, మూడుదినములు మర్ధించి భావన జేసి ముద్ద జేసి గాజుకుప్పెలోనునిచి, చీలమన్నులేపనముచేసి ఎండించి, వాలుక యంత్రమున రెండుఝాములు మందాగ్నితోవండి, సాంక శీతలముగదీసి, కల్వమునునిచి, అడవిపంది, మేక అనువాని పిచ్చులతో రెండుదినములు భావనజేసి, గురిగింజలంతేసి మాత్రలు జేసి, యంబొకచానిని త్రికటుకములు, త్రిఫలములు, అనువానిని కషాయానుపానముతో, సేవించిన, పక్షఘాతవాతముహరించు. మరియు అవుషధమును ఒకసంవత్స



రంబేని, ఆరుమాసము లేని సేవించిన, ఎల్ల వాతరోగములు హరించు.

సద్గురువే,— అర్ధాంగవాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

బాహువులు వణుకుట, నిదురబట్ట కుండుట, కడుపులోమంటుట, మలముబంధించుట, ఈలక్షణములు గలిగి శరీరములో అర్ధభాగము ఈడ్చుకొని యుండుటయే అర్ధాంగ వాతమని తెలియ వలయు.

సద్గురువే,— అర్ధాంగ వాతమునకు అవుషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పైచెప్పిన పక్షఘాత వాతమునకు చెప్పిన కాలకంఠ మాత్ర యిప్పించ వలయు.

సద్గురువే,— పార్శ్వవాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

ఉన్మాదము గలుగుట, తల్ల దిరుగుట, చెవులు నేత్రములు నొచ్చుట, ఈలక్షణములు గలిగి శరీరములో అర్ధపార్శ్వము చల్లగ నుండుటయే పార్శ్వవాతమని తెలియ వలయు.

సద్గురువే,— పార్శ్వవాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతగజాంకుశమును యిప్పించవలయు.

సద్గురువే,— అతపవాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

నేత్రములు, పాండువర్ణముగనుండుట, శరీరముతిరుగుట, శరీరము వికారముగ నుండుట, ప్రాణహాని, దుఃఖము, మహాసంకటము గలుగుట, పలువిధములు అయి

న ఉపద్రవములు గలుగుట, ఈ లక్షణములతోడ సహించుట, శక్యముకాని తాపముగలుగుటయే, అతపవాతమని తెలియ వలయు.

సద్గురువే,— అతపవాతమునకు వాతశార్ధూల మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన వసనాభి- శుద్ధిచేసిన రసము- అభ్రకభస్మము- శుద్ధిచేసిన గంధకము- అతివస- శుద్ధిచేసిన ఇంగిలీకము- సైంధలవణము- లవంగములు- మోడి- వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, హంసపాది ఆకు రసములో ఒకదినము మర్ధించి, కుప్పెలోనునిచి మూడు ఝాములు కుక్కుట పుటంబెడి - సాంక శీతలమున దీసి చూర్ణముచేసి గురిగింజంత యెత్తును నెయ్యి మిరియపు చూర్ణముతో యిప్పించ వలయు.

సద్గురువే,— అగ్నివాత లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరవికారము, మూర్ఛ, విదాహము, తలనొప్పి, శరీర మాలిన్యము, శరీర కృశత్వము, కోపము, ఆయువృద్ధి, దౌర్భల్యము గలుగుట, శరీరము కాంతివిహీనముగ నుండుట, ఈలక్షణములు గలిగి శరీరము అగ్నివలె మండుచు మనుజుల, పీడింపుచుండునది, అగ్నివాతము.

సద్గురువే,— అగ్నివాతమునకు వీరభద్ర ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము, తామ్రభస్మము, వీనిని కల్వములోనునిచి, పల్లేరు వేళ్ళరసములోమర్ధించిఎండింపవలయు. ఇటుల ఇరువది యొకమారు మర్ధించి ఎండించి శనగగింజలంతేసి మాత్రలుజేసి, సేవించుటయేగాక, అతివస, చిత్రమూలము, అనువానిని సమభాగములుగా, కల్వములో నునిచి, వుదకముతోనూరి, అందుఒకంత ఘృతమునుకలిపి, పాకముచేసి శరీరమునకు లేపనము జేసిన అగ్నివాతము నశించును.



సద్గురువే,— ఆఢ్యవాత లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కడుపులో మండుట, తల వణుకుట, కన్నులుతిరుగుట, కాళ్ళయందు మండుట, చెవిలో పోట్లుగలుగుట, ఈలక్షణములు గలిగి శరీరమున, గాడెలుకట్టుటయే ఆఢ్యవాతమని తెలియ వలయు.

సద్గురువే,— ఆఢ్యవాతమునకు ప్రభావతి మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసకర్పూరము- ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము- ౪ భాగము, వాయువిళంగములు- ౪ భాగము, లవంగములు- జాపత్రి- జాజికాయ- యేలకులు- యివి దినుసు వకటింటికి ఒక్కొక్క భాగము, త్రికటుకములు- ౧ భాగము, ఇటుల వీని నెల్ల గ్రహించి చూర్ణము చేసి, అందు బెల్లము కలిపి, ఒక ఝాము మర్ధించి, మాష ప్రమాణ మంతేసి, మాత్రలు చేసి, సాయం ప్రాతఃకాలములయం దొక్కొక్క మాత్రచొప్పున నాలుగు మాసములు నేతితో సేవింపుచుండిన ఆఢ్యవాతము హరించు.

సద్గురువే,— శుష్కవాత లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము పాండు వర్ణముగ నుండుట, బడలిక, శరీరమున నాలోపద్రవములు, మూర్ఛ, వణుకు, భ్రమ, తాపము, చెమట, దప్పిగలుగుట, చెవులు వినరాకుండు

టు, ఈలక్షణములు గలిగి శరీరము మెండి వుండుటయే, శుష్క-వాతమని తెలియ వలయు.

సద్గురువే,—— శుష్క-వాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

వాతగజాంకుశ మిప్పించవలయు.

సద్గురువే,—— సుప్తవాత లక్షణమెట్టిది.

శిష్యా,—— చెప్పెద వినుము.

భయపడుట, చిత్తవికారము, కోపముకలుగుట, శరీరము యెండుట, చెవికొనలయందు పీడ, మూర్ఛ, వణుకుట, భ్రమ, చెమట గలుగుట, ఈలక్షణములు గలిగి స్పర్శజ్ఞానము లేకుండుటయే,- సుప్తవాతమని తెలియ వలయు.

సద్గురువే,—— సుప్తవాతమునకు కనక సుందర మెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము, తామ్రభస్మము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన వెలిగారము, పిప్పళ్లు, వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, వెలుమసంది వేళ్ల కషాయములో ఒకదినముమర్ధించి, ముద్దచేసి డోలాయంత్రమున ఒక ఝామునుగాఢాగ్నిలో వండి, మాష ప్రమాణము అల్లపు రసముతో సేవించిన సుప్తవాతము హరించు.

సద్గురువే,—— సంధివాత లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

శరీరము, గంధముచే పూయబడునటు లుండుట, వాతప్రకోపము వలన శూలగలుగుట, శరీరమున గాజెలు కట్టుట, గగుర్పొడుచుట, ప్రలాపించుట, ఈలక్షణములు గలిగి అవయవ సంధులు నొచ్చుటయే, సంధి



వాతమని తెలియ వలయు.

సద్గురువే,—— సంధివాతమునకు రత్నగర్భ పోటలి అవుషధమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

శుద్ధిచేసినరసము, శుద్ధిజేసినవసనాభి, శుద్ధిజేసినగంధకము, శుద్ధిచేసిన యింగిలీకము, కటుకరోహిణి, లోహభస్మము, తామ్రభస్మము, మండూరము, శుద్ధిచేసిన తాళకము, శుద్ధిచేసిన మణిశిల, వీనిని సమభాగములుగ కల్వములోనునిచి, జిల్లేడువేళ్ళ కషాయముతో వకదినము మర్ధించి, గాజుకుప్పెలోనునిచి చీలమన్ను లేపనముచేసి, యెండించి వాలుకయంత్రమున మూడు ఝాములు మృద్వగ్నితో వండి, యందొక గురిగింజ ప్రమాణము నెయ్యి, మిరియపు చూర్ణముతోనేని, లేక ఓమము, వస అనువానిని కషాయముతోనేని సేవించిన సంధివాతము హరించు.

సద్గురువే,—— సాధ్యవాత లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

గగుర్పొడుచుట, తల తిరుగుట, శరీరము శూలించుట, చెవులు వినరాకుండుట, అజ్ఞానము కలుగుట, ఈలక్షణములు కలది, అసాధ్యమని తెలియ వలయు.

సద్గురువే,—— సాధ్యవాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

రత్నగర్భ పోటలి అవుషధ మిప్పించ వలయు.

సద్గురువే,—— శిరోవాత లక్షణమెట్టిది.

శిష్యా,—— చెప్పెద వినుము.

జొమ్మునొచ్చుట, రోమములు గగుర్పొడుచుట, శరీరము యెండుట, సర్వాంగములు, నేత్రములు, మండు

టు, ఈలక్షణములు గలిగి, తల నొచ్చుటయే, శిరోవాతమని తెలియ వలయు.

సద్గురువే,— శిరోవాతమునకు అవుషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసకర్పూర మిప్పించ వలయు.

సద్గురువే,— స్వరహీన వాత లక్షణ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము ఉడుకుట, శరీరము వణకుట, తబ్బిబ్బులాడుట, చెవులోశూలగలుగుట, ఈలక్షణములుగలిగి స్వరహీనమైపలుకుటయే స్వరహీనవాతమని తెలియవలయు.

సద్గురువే,— స్వరహీన వాతమునకు కులాంతక తైలమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసము- గంధకము- శిలాజిత్తు- తాళకము- వీనిని శుద్ధిచేసి, సమభాగములుగ చూర్ణముచేసి కల్వములో నునిచి, కలిలో మర్దించి, వస్త్రమునకు లేపనముజేసి ఎండించి వత్తిగజుట్టి నూనెలోతడిపి దీపము ముట్టించి దానిక్రింద నొకపాత్ర నునిచిన యందు నూనెవిడుచును పిదపదానిలో ఆవు నెయ్యి కలిపి తమలపాకుకు లేపనము చేసి, భక్షించిన స్వరహీన వాతము హరించును.

సద్గురువే,— రక్తవాత లక్షణ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నెత్తురు గ్రక్కుట, ఎక్కిళ్లు, మూర్ఛ, దాహము గలుగుట, శరీరము వణకుట, శరీరకాంతినశించుట, చెమట గలుగుట, ఈలక్షణములు గలిగి నెత్తురుగ్రక్కుటయే, రక్తవాతమని తెలియ వలయు.

సద్గురువే,— రక్తవాతమునకు వాతాంతక మాత్రలెట్టివి.



శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము, శుద్ధిచేసినవసనాభి, అభ్రకభస్మము, అతివస, త్రికటుకములు, వీనినిసమభాగములుగ, కల్వములోనునిచి, చిత్రమూల కషాయము, అడ్డసరపాకు రసము, జిల్లేడువేళ్ళ కషాయము, అనువానీతో ప్రతిదానిచే, ఒకొక్క దినంబును, నిమ్మపండ్లరసములో, ఒక దినంబును, మర్దించి ముద్దచేసి, డోలాయంత్రముతో ఒకఝాము పాకముజేసి మాషప్రమాణ మంతేసి, మాత్రలుజేసి, యందొక దానిని, నీరుగొలిమిడి కషాయానుపానముతో నొసంగిన రక్తవాతము హరించును.

సద్గురువే,— క్షీణవాతమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

తలనొచ్చుట, నాశికము, గోళ్లు, శూలించుట, అంగములు నొచ్చుట, తేయుంబగలు, నిదురబట్టకుండుట, కపాలము, నేత్రములు, మిక్కుటముగనొచ్చుట, ఈలక్షణములు గలిగి, శరీరము కృశించుటయే, క్షీణవాతమని తెలియ వలయు.

సద్గురువే,— క్షీణవాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెదవినుము.

రసకర్పూర మిప్పించిన యెడలమానును.

సద్గురువే,— ఖంజా వాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రాత్రులయందు నిదుర బట్టకుండుట, పగలు నిద్రించుట, అన్నము జీర్ణము గాకుండుట, అగ్నిమాంద్యము, లేక కడుపులో మంట గలుగుట, అంగములు నొచ్చుట, శరీరము గురుతెరుగకుండుట, ఈలక్షణములుగలిగి, కుం

టితనముగలుగుటయే, ఖంజావాతమని తెలియ వలయు.

సద్గురువే,— ఖంజావాతమునకు వాతవజ్రమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అభ్రకభస్మము- శుద్ధిచేసిన గంధకము- శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసినవసనాభి- త్రికటుకములు- సైంధలవణము- శుద్ధిచేసినఇంగిలీకము- వాయువిళంగములు- మోడి-చిత్రమూలము- వీనిని, సమభాగములుగ, కల్వములో నునిచి, హంసపాదిఆకు రసముతో, ఒకదినము మర్ధించి, కుక్కుటపుటంబిడి, సాంకశీతలమున దీసి చూర్ణము చేసి యందొకమాషప్రమాణమును, నెయ్యితోటి, సేవించిన ఖంజావాతము హరించు.

సద్గురువే,— కళావాతమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము పాండు వర్ణముగ నుండుట, ముఖము వివర్ణమై యుండుట, నేత్రము లెఱ్ఱగ, నాలుకనల్లగ నుండుట, శరీరము శూలించుట, ఈలక్షణములుగలిగి, స్త్రీ రజస్సును, శుక్రమును, జెరుపు నదియే, కళా వాతమని తెలియ వలయు.

సద్గురువే,— కళా వాతమునకు వాసాది తైలమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అడ్డసరము, తిప్పతీగ, రేల, వీనిని కషాయముగాచి, అందు ఆముదమునుగలిపి, సేవించుటయేగాక, శరీరమునకు లేపనము, సహా జేసిన, కళావాతము హరించు.

సద్గురువే,— అవయవంగ వాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరమంతట నొచ్చుట, శరీర మంతయు మండుట, మలమూత్రములు వెడలకుండుట, నిదురబట్టకుండుట, తలనొచ్చుట, ఈలక్షణములు గలిగి, సర్వాంగములు నొచ్చుటయే, అవయవాంగ వాతమని తెలియ వలయు.



సద్గురువే,— అవయవంగ వాతమునకు విరేచనకల్పమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఆవుపాలు-ఆముదము-వీనిని సమముగజేసి త్రాగినను- లేక కరక్కాయలు- 3 భాగములు, సైంధలవణము- పిప్పళ్లు, ఇవి దినుసుకు ఒక్కొకభాగము, ఇటుల వానినంతయుజేర్చి, ఉష్ణోదకముతో నూరి త్రాగినను శీఘ్రముగ విరేచనంబులై, అవయ వాంగవాతము, సన్నిపాతము, వాతశూల హరించు.

సద్గురువే,— స్త్యానవాతమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతము అధికముగా ప్రకోపించుట, తేయుంబగలు మిక్కుటముగ అంగములు శూలించుట, ఎల్లప్పుడు ఆకలి లేకుండుట, చెమట గలుగుట, ఈ లక్షణములు గలిగి, శరీర సంధులు శూలించి, ఆలస్యమును గలుగం జేయునదియే, స్త్యానవాతమని తెలియ వలయు.

సద్గురువే,— స్త్యానవాతమునకు వాతోన్మాల మాత్రలెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

రసము- వసనాభి-గంధకము- వీనిని శుద్ధిచేసి, వానికి సమముగ శుద్ధిజేసినఉమ్మెత్తవిత్తులచూర్ణమును కలిపి, కల్వములోనునిచి, పంచకోల కషాయముతో, రెండుదినములు మర్ధించి, మూసలో నునిచి, దానిపై మరియొక మూతనుమూసి చీలమన్ను లేపనముజేసి, ఎండించి భూధర యంత్రములో పుటంబిడి సాంకశీతలమునదీసి కల్వ

ములో నునిచి, చూర్ణము జేసి, చేపపిచ్చుతో రెండు దినములు భావనచేసి మర్ధించి గురిగింజలంతేసి మాత్రలు చేసి, పంచకోలకషాయానుపానముతో సేవింపుచుండిన స్త్యానవాతము, సర్వవాతములు, కడుశీఘ్రముగహరించు.

సద్గురువే,— గుల్మవాతమునకు లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము పాండువర్ణముగ నుండుట, మొలచుట్టు మండుట, శిరము, నేత్రములు శూలించుట, శరీరము విదాహించుట, గాత్రులయందు నిదురబట్టకుండుట, ఈ లక్షణములు గలిగి, చీలమండలువాచి కడు శూలగలుగుటయే గుల్మవాతమని తెలియవలయు.

సద్గురువే,— గుల్మ వాతమునకు ప్రాణవల్లభ మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసినరసము, శుద్ధిజేసినవసనాభి, అతివస, అభ్రకభస్మము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన మణిశిల, వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి, పర్పాటకరసముతో రెండుదినములు మర్దించి, వజ్రమూషలో నునిచి, భూధర పుటంబిడి, స్వాంకశీతలమునదీసి ఖల్వములోనునిచి, చేప, మేక, నెమలి, అనువానిపిచ్చుతో ఒకఝాము భావన జేసి, గురిగింజంతేసి మాత్రలుచేసి అల్లపురసానుపానముతో సేవించిన గుల్మవాతము, సర్వవాతములు, కడుశీఘ్రముగ హరించు.

సద్గురువే,— అంగుళీ వాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము మండుట, చేతుల వ్రేళ్లయందు, కాళ్లవ్రేళ్లయందు, మంటలు, పోట్లు గలుగుట, యీలక్షణములు



గలిగి, వ్రేళ్లు కుబ్జత్వమును జెందుటయే, అంగుళీ వాతమని తెలియ వలయు.

సద్గురువే,— అంగుళీ వాతమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసకర్పూర మిప్పించ వలయు.

సద్గురువే,— జాను వాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

మోకాళ్లు మెండుట, శరీరము వణకుట, వాంతులు, మూర్ఛ గలుగుట, తబ్బిబ్బు లాడుట, ఓమ్మలో మండుట, యీలక్షణములు గలిగి, మోకాళ్లు నొచ్చుటయే, జానువాతమని తెలియ వలయు.

సద్గురువే,— జానువాతమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

గజాంకుశ మిప్పించవలయు.

సద్గురువే,— జంఘావాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెదవినుము.

కడుభీతి గలుగుట, శరీరమున పోట్లుబొడుచుట, శరీరము గగుర్పొడుచుట, రెప్పపాటు వేయక చూచుట, కనుబొమల నడుమ శూలించుట, మూర్ఛిల్లుట, ఈలక్షణములు గలిగి, పిక్కలు శూలించుటయే, జంఘావాతమని తెలియ వలయు.

సద్గురువే,— జంఘావాతమునకు లక్ష్మీవిలాస మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసము - వసనాభి - గంధకము- నేపాళము- ఇంగిలీకము- వీనిని సమ భాగములుగ శుద్ధిజేసి, ఖల్వములో నునిచి, ఒకదినము చిత్రమూలకషాయములో మర్దించి,

డోలాయంత్రమున ఒకదినము వండి, సాంక శీతలమున దీసి, మరల కల్వములోనునిచి, చేపపిచ్చులో రెండుఝాములు, బ్రహ్మజెముడుపాలతో ఒక దినము మర్ధించి, రెండు గురిగింజలంతేసి మాత్రలు చేసి- ఆరుమాసములు బోడతరపాకు రసములో, మిరియపుచూర్ణమును కలిపి, సేవింపుచుండిన జంఘూవాతము హరించు.

సద్గురువే,— అస్థివాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము వణుకుట, మూర్ఛిల్లుట, చెమట, తాపము, అగ్నిమాంద్యము, చెవుడుగలుగుట, ఈలక్షణములుగలిగి అస్థులు నికుటముగ నొచ్చుటయే, అస్థివాతమని తెలియ వలయు.

సద్గురువే,— అస్థివాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

గంధక కల్పమైనను, లేక గజాంకుశమైనను యిప్పించవలయు.

సద్గురువే,— కాకవాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

చేతులు, కాళ్ళువణకుట, తల, నేత్రములు దిరుగుట, ఈలక్షణములుగలిగి, తలతిరిగి భూమిపైబడుటయే, కాకవాతమని, [ కాకిసోమాలని, ] తెలియవలయు.

సద్గురువే,— కాకవాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కానుగ విత్తులు- పిప్పళ్లు- చూర్ణము చేసి, రస సింధూరమున కలిపి, యిప్పించ వలయును.

సద్గురువే,— భ్రమణవాతమునకు లక్షణమెట్టిది.



శిష్యా,— చెప్పెద వినుము.

దప్పి గలుగుట, శరీరము వికారముగ నుండుట, అంగములు వాచుట, ఉదర, గుల్మరోగములు గలుగుట, దేహము శుష్కించుట, ఈ లక్షణములు గలిగి, శరీరము తిరిగి మూర్ఛిల్లి బడుటయే, భ్రమణ వాతమని తెలియ వలయు.

సద్గురువే,— భ్రమణ వాతమునకు విష్ణు పరాక్రమ మాత్రలెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము, శుద్ధిచేసిన వెలిగారము, శుద్ధిచేసిన వసనాభి, సర్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, సైంధలవణము, వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, ఉమ్మెత్తాకురసముతో మర్ధించి, మాత్రలు చేసి, కుక్కుట పుటంబిడి సాంకశీతలమునదీసి, మరల కల్వములో నునిచి, చేప-అడవిపంది- అను వాని పిచ్చులతో భావనచేసి, మాషప్రమాణ మంతేసి మాత్రలుచేసి, యందొకదానిని, శీతోదకము, లేక రేలవేరుగంధము, శ్రీగంధము, అనువాని యనుపానములలో దేనితోనేని, సేవింపుచుండిన, సన్నిపాతము, జ్వరము, శ్వాసము, విషమశీతదోషము, అపస్మారము, ధనుర్వాతము, కంపవాతము, భ్రమణవాతము, మొదలగునవి, తత్క్షణమునహరించు, దీనియం, దిచ్ఛాపథ్యము నాచరింప వలయు.

సద్గురువే,— భ్రమణవాతమునకు గంధక కల్పమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన అమరశిల, రస గంధకము- ౬ ఫలములు, త్రిఫలములు, వాయువిళంగములు, శొంఠి, మిరియములు,

పిప్పళ్ళు, అను వాని చూర్ణములు, దినుసు ఒకటింటికి ౬ నిషాములు, చిత్రమూలవుచూర్ణము ౧ ఫలము, ౯ టుల వీని నెల్ల, వస్త్రగాళితంబొనర్చి, యేకముచేసియందొక నిషాప్రమాణంబు నేని, రెండునిషాముల ప్రమాణంబు నేని, ఆవుపాలు, ఆవునెయ్యి, శర్కర, అనువానిలో, తేనిలో నేని, ఆరు మాసములువఱకు సాయం ప్రాతః కాలముల సేవింపుచుండిన, సర్వరోగ విముక్తుండై, సింహముతో సమానమైన, పరాక్రమము, దీర్ఘాయువు, ఏనుగుతో సమానమైన బలము, పగటియందు నక్షత్రముల చూచునట్టిదృష్టి, సుందరమైన దేహము, శరీరముదార్ఢ్యముగలవాడై, ఆకాశమున సంచరించువాడుగ, రాగిని, బంగారును, ఉత్పత్తిచేయతగిన మూత్రపురీషముల, విసర్జించువాడుగ నగు, మరియు నీగంధకకల్ప సేవనవలన ౧౮ కుష్ఠువులు, ౪ విధముల గ్రహణులు, అగ్నిమాంద్యము, అతిసారము, ౮ విధములగుల్మరోగములు, ౮ విధములమూలరోగములు, ౮౦- విధములవాతరోగములు, హరించు. దీనిని మనుష్యులహితార్థంబై పూజ్యపాదుడు వచించె, దీని యందు చప్పిడి యన్నము, ఆవుపాలు, ఆవుచల్ల, అను వానిని సేవించుట పథ్యకరము.

సద్గురువే,— పంగువాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రెండుతొడలు బంధింపబడి, నడుచుటకు శక్తిలేకుండుటయే, పంగువాతమని తెలియవలయు.

సద్గురువే,— పంగువాతమునకు ప్రభావతి మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

పసుపు- మంచివేపాకు-పిప్పళ్లు- మిరియాలు- వాయు



విళంగములు- తుంగముస్తలు- జిలకర- శొంఠి- చిత్రమూలము- సైంధలవణము- చెంగల్వకోష్టు- అతివస- సిరుబొద్ది- కరకాకాయలు- వీనిని సమ భాగములుగ చూర్ణముచేసి, కల్వములో నునిచి, మేకమూత్రముతో నాలుగుఝాములు మర్ధించి, శనగగింజలంతేసిమాత్రలుచేసి, నీడనెండించి యందొకదానిని ఉష్ణోదకముతో సేవించిన, విషూచియు, గోమూత్రముతోనూరి లేపనము చేసిన, లూత- విస్ఫోటక వ్రణములు, నాగురువేరుగంధముతో సేవించిన- సర్ప విషములు, శ్రీగంధముతో సేవించిన- ప్రమేహములును, కుసుమరోగములును, జిల్లేడుపాలతో నూరి లేపనముచేసిన- తేలుకరచిన విషంబును, అరటిగెడ్డ రసముతో నూరి- నేత్రముల కంజనము వేసిన- కంటిపువ్వులును, పటిలములును, నల్లకాచాకు రసముతో సేవించిన- నేత్రములయందు జనించు తిమిర రోగంబును, నీలిఆకు రసముతో నూరి- నేత్రముల కంజనము వేసిన- రక్తోద్రేకమునుగలుగంజేయు, నేత్రదోషంబును, బెల్లముయొక్క- అనుపానముతో సేవించిన- వాతరోగంబులును, గుంటగలిజేరాకు రసముతో సేవించిన- శిరోవాతము, శిరోజనిత, తాపము, పశికడుగుతో సేవించిన- కాసము, మూత్రకృచ్ఛ్రములు, గోమూత్రముతో సేవించిన- ప్లీహరోగంబు, మేకపాలు పెన్నేరుగెడ్డ- చూర్ణము అనుపానితో నలువది దినములు సేవించిన క్షయరోగంబును హరించు. మఱియు దీనినే శిరుబొద్దివేళ్ళ కషాయముతో సేవించిన జ్వరములును, ప్రసూతిరోగములును, బెల్లముతో ఆరుమాసములు సేవించిన పంగువాతము, భ్రమణవాతము, తిమిరవాతమును హరించు.

సద్గురువే,— దండవాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

అగ్నిమాంద్యము, కడుశైత్యము, అపస్మారము, తంద్ర, దగ్గుగలుగుట, శరీరము పాండువర్ణముగ నుండుట, నిదురగలుగుట, ఉదరమున శ్రీగంధము పూసికొని నటులనే, వాసనవచ్చుట, శూలగలుగుట, ఈలక్షణములుగలిగి, శరీరము దండమువలె స్తంభించి యుండుటయే, దండవాతమని తెలియవలయు.

సద్గురువే,— దండవాతమునకు విజయభైరవ మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసినరసము, శుద్ధిజేసినవసనాభి, శుద్ధిజేసినగంధకము, మిరియాలు, శొంఠి, సర్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, కాచలవణము, సముద్రలవణము, పంచ లవణములు, వీనిని సమభాగములుగ గ్రహించి, చూర్ణముజేసి, కల్వములోనునిచి, అల్లపురసముతో ఒకదినముమర్దించి, గాజుకుప్పెలోనునిచి, చీలమన్ను లేపనముచేసి, ఎండించి మూడు ఝామములు మృద్వగ్నిలో వండి, సాంకశీతలమున దీసి, మరల, కల్వములోనునిచి, దానికి,పదియవ భాగము, శుద్ధిచేసిన నాభి కలిపి, బాగుగ మర్దించి, గురిగింజంత అల్లపు రసానుపానముతో, సేవించిన- దండవాతము, ఆమవాతము, అజీర్ణవాతము, హరించు.

సద్గురువే,— మందవాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము పాండు వర్ణముగ నుండుట, తబ్బిబ్బులాడుట, మూర్ఛ, కుతికెయందు చమట గలుగుట, శరీరము తిరుగుట, వాంతి, ఓకరగలుగుట, యీలక్షణములు గలది, మందవాతమని తెలియ వలయు.



సద్గురువే,— మందవాతమునకు కాలకంఠ రసమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము- శుద్ధిజేసిన గంధకము- అభ్రకభస్మము- లోహభస్మము- వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, హంసపాది ఆకు రసముతో ఒకదినము మర్ధించి, గాజుకుప్పెలో నునిచి, చీలమన్ను లేపనము జేసి, ఎండించి, వాలుక యంత్రమున ఆరుఝాములు వండి, సాంక శీతలమున దీసి మాష ప్రమాణము మినుప కట్టు- వెల్లులి రసము- అను వాని అనుపానములో సేవించిన, మందవాతము హరించు.

సద్గురువే,— కోష్ఠవాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరముకృశించుట, శరీరము పసుపువర్ణముగనుండుట, చెమట, అగ్నిమాంద్యము, కడుపులో వికారముగలుగుట, ఈలక్షణములు గలిగి, అల్పముగ మలము వెడలుటయే, కోష్ఠవాతమని తెలియ వలయు.

సద్గురువే,— కోష్ఠవాతమునకు స్వచ్ఛంద భైరవమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము- శుద్ధిజేసిన నాభి- శుద్ధిజేసిన గంధకము- శుద్ధిజేసిన నేపాళములు- అతివస- చిత్రమూలము- వీనిని సమ భాగములుగ కల్వములోనునిచి, జిల్లేడు వేళ్ల కషాయములో ఒకఝాము మర్ధించి, డోలాయంత్రముతో ౧ ఝాము వండి, గురిగింజ ప్రమాణమును సేవించిన, కోష్ఠవాతము, సర్వవాతములు నశించు.

సద్గురువే,— గుల్మవాతమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అన్నము అరగ కుండుట, భోజనమునం దిచ్ఛ లేకుండుట, తల నొచ్చుట, ధాతువులు శోషించుట, శరీరము వికారమును జెందుట, ఈలక్షణములు గలిగి, కడుపులో శూలించుటయే, గుల్మవాతమని తెలియ వలయు.

సద్గురువే,— గుల్మవాతమునకు త్రివిక్రమ మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసినరసము- శుద్ధిజేసిననాభి- తామ్రభస్మము- శుద్ధిజేసిన మణిశిల- శుద్ధిజేసిన తాళకము- శుద్ధిజేసిన గంధకము-చెంగల్వకోష్టం-ముత్తవపులగవెళ్లు-కరకాకాయలు- శుద్ధిజేసిన మైలుతుత్తము- నేలగుమ్మిడిగెడ్డ- వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, ఆముదముతో ఒకదినము మర్ధించి, గురిగింజంత మాత్రలుజేసి యందొకదానిని గల్జేరు రసానుపానములో సేవించిన, గుల్మ వాతము హరించు.

సద్గురువే,— మజ్జావాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

సర్వాంగములు వాచుట, శరీరము వణుకుట, ఎక్కిళ్లు, వాంతి గలుగుట, శరీరము తిరుగుట, శూలగలుగుట, ఈలక్షణములు గలిగి, ఎముకలలోని క్రొవ్వు శోషించుటయే, మజ్జావాతమని తెలియ వలయు.

సద్గురువే,— మజ్జావాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతగజాంకుశ మిప్పించ వలయు.

—[ మరియు వీనియందు అతిజాగ్రతగా వైద్యము చేయవలయు. ]—



సద్గురువే,— క్షతవాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

కడుపుడుబ్బుట, మూత్రము ఒక్కొక బొట్టుగ వెడలుట, అవయవములు మండుట, శరీరము వణుకుట, ఈ లక్షణములు గలిగి, బొడ్డు, కడుపు శూలించుట, క్షత వాతమని తెలియ వలయు.

సద్గురువే,— క్షతవాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఎనుబది వాతములలో, మిగుల శ్రేష్ఠమైనది, రస కర్పూరాది గుళికయేగాని, వేరులేదు గనుక యిట్టిరస కర్పూర మిప్పించవలయు.

సద్గురువే,— వసావాత లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము వాచుట, నేత్రములు ఉబ్బుట, నిదురరాకుండుట, తలనొచ్చుట, ముక్కు, తల శూలించుట, ఈలక్షణములు గలిగి, మాంసములోని క్రొవ్వుశోషించుటయే, వసావాతమని తెలియ వలయు.

సద్గురువే,— వసా వాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతగజాంకుశ మిప్పించ వలయు.

సద్గురువే,— అణువాతమునకు లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము స్వల్పమగుట, కురచతనము గలుగుట, అవయవములు నొచ్చుట, శరీరము విరిచికొనుట, నడచుటకు శక్తిలేకుండుట, ఈలక్షణములు గలిగి, నడుమును లోపలికి వంగదీసుటయే, అణువాతమని తెలియవలయు.

సద్గురువే,— అణువాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతగజాంకుశ మిప్పించవలయు.

సద్గురువే,— దధివాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

నేత్రములు, కర్ణములు, ముక్కు-శూలించుట, తలతిరుగుట, ఎక్కిళ్లు, అతిసారము గలుగుట, ఈలక్షణములుగలది, దధివాతమని తెలియ వలయు.

సద్గురువే,— దధివాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసము, గంధకము, నేపాళములు, వీనిని శుద్ధిచేసి సమభాగములుగ కల్వములో నునిచి చిత్రమూల కషాయముతో ఒకదినము మర్ధించి- డోలాయంత్రమునవండి ఒకగురిగింజ యెత్తును సేవించిన దధివాతము హరించు.

సద్గురువే,— కర్ణవాతమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

చెవులు నొచ్చుట, తేయింబగలు దుఃఖించుట, శరీరము కృశించుట, ఈలక్షణములు గలిగి, చెవులువినరాకుండుటయే, కర్ణవాతమని తెలియ వలయు.

సద్గురువే,— కర్ణవాతము పోవుటకు తైలమెట్లు,

శిష్యా,— చెప్పెద వినుము.

నల్లవావిలి, అమ్లవేతసము, నువ్వులనూనె, ఆముదము, కలబందగుజ్జు, వ్రాకుడు, వీనిని కల్కముగ వండి, చెవిలోవిడిచిన, చెవుడు, శీఘ్రముగ హరించు.

సద్గురువే,— బధిరవాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.



వాతమువలన చెవుడు, చెవులయందుధ్వనిగలిగనేని, బధిరవాతమని తెలియవలయు.

సద్గురువే,— బధిరవాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కర్ణవాత తైలమును ప్రయోగింప వలయు.

సద్గురువే,— ఉన్మాదవాతమునకు లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

వదరుట, కోపగించు కొనుట, దయ్యము పట్టినట్టు దిగంబరుడుగ నుండుట, స్మృతి లేకుండుట, ఉన్మాదము గలిగి యుండుటయే, ఉన్మాద వాతమని తెలియ వలయు.

సద్గురువే,— ఉన్మాదవాత మునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

విజయగుళికలేని, పర్పటీ రసమాత్రలేని, యిప్పించ వలయు.

సద్గురువే,— ఊర్ధ్వవాతమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము బద్ధగించుట, మలము బంధించుట, అన్నమునం దిచ్ఛ లేకుండుట, అగ్నిమాంద్యము గలుగుట, ఈలక్షణములతోడ ఉశ్వాసము లేక శ్వాసకాసలు కలుగుటయే, ఊర్ధ్వవాతమని తెలియ వలయు. ( ఇది అసాధ్యము. )

సద్గురువే,— ఊర్ధ్వవాతమునకు వాతాదిమాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- ౧ మాడయెత్తు, శుద్ధిచేసినగంధకము- ౨ మాడలయెత్తు, కరకకాయలు- ౩ మాడల

యెత్తు, తానికాయలు- ౪ మాడలయెత్తు, ఉసిరికెపప్పు- ౫ మాడలయెత్తు, చిత్రమూలము- ౬ మాడలయెత్తు, శుద్ధిచేసిన గుగ్గిలము- ౭ మాడలయెత్తు, ఇటులవీనినెల్ల కల్వములోనునిచి, ౫ మాడలయెత్తు, ఆముదము బోసి, మర్ధించి పిదప దానికిసమముగ సురపొన్న, నేలములక, ద్రాకుడు, దేవదారు, అనువాని చూర్ణమునుగలిపి, మరల ఒకఝాము వఱకు మర్ధించి కర్ష ప్రమాణ మంతేసి మాత్రలు చేసి, యంబొకదానిని, శొంఠి- ఆముదపువేళ్లు- అనువాని కషాయానుపానముతో సేవనను, ఆముదముతో అభ్యంజనమును, స్వేదస్రావముగలుగునటుల వీపుయందు మర్ధనను చేయించినను, ఊర్ధ్వవాతము హరించు, మఱియునీయౌషధసేవనవలన ఒకమారువిరేచనంబగును పిదప స్నిగ్ధమై ఒకెంత ఉష్ణముగ నుండు భోజనమును భుజింపం జేయ వలయు.

సద్గురువే,— ఆమవాతమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము, మూత్రము పాండు వర్ణముగ నుండుట, దప్పి, వాంతులు గలుగుట, నేత్రములుపచ్చగ, శరీరము ఉష్ణముగ నుండుట, ఈలక్షణములు గలది, ఆమవాతమని తెలియ వలయు.

సద్గురువే,— ఆమవాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము- శుద్ధిజేసిన గంధకము- మిరియాలు- శుద్ధిచేసిన వెలిగారము- పిప్పళ్లు- వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, ఉమ్మెత్త రసముతో ఒకదినము మర్ధించి, ఎండించి రెండు గురిగింజల ప్రమాణమును



జిల్లేడువేళ్ల కషాయము, త్రికటుకచూర్ణము, అను వాని యనుపానముతోడ సేవించిన, ఆమవాతము, సన్నిపాతము, హరించు.

సద్గురువే,— వాతమునకు లక్షణ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరపార్శ్వము, సంకోచమునుజెందుట, శూలగలుగుట, కీళ్లునొచ్చుట, శరీరము చల్లగనుండుట, అంగములు వాచుట, అంగములు బిరుసై, నల్లగనుండుట, నిదురగలుగుట, ఈలక్షణములు వలన, వాతమని తెలియవలయు.

సద్గురువే,— వాతమునకు శమనమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతప్రకోపమును, స్వేదస్రావము, అభ్యంజనము, కారము, క్షారములు, స్నేహము, ఉష్ణాన్నభోజనము, వాతోపయుక్త ఘృతము, రసౌషధములు, ఈమొదలగు వాని వలన, వైద్యుడు పోగొట్ట వలయు.

సద్గురువే,— సర్వవాతములకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- లోహభస్మము-స్వర్ణమాక్షికభస్మము- శుద్ధిజేసిన గంధకము- శుద్ధిచేసిన తాళకము- కరకాయ- నెల్లి- వావిలి- త్రికటుకములు- శుద్ధిచేసిన వెలిగారము- శుద్ధిచేసిన వసనాభి- వీనిని సమభాగములుగ, కల్వములో నునిచి, వావిలాకు రసములో నొకదినము, బోడతరపాకురసముతో ఒకదినము, మర్ధించి, రెండుగురిగింజలంతేసి మాత్రలుచేయ వలయు. ఇదియేస్వచ్ఛంద భైరవమనంబడు, దుంపరాష్ట్రచూర్ణము, తిప్పతీగచూర్ణము, దేవదారు చూర్ణము, శొంఠిచూర్ణము, ఆము

దము మొదలుగాగలవి సమభాగములుగ గ్రహించి, దా
నికిసమముగ శుద్ధిచేసిన గుగ్గిల చూర్ణమునువైచి, అందు
నెయ్యిగలిపి వండి, కర్ష ప్రమాణము చేకొని, దానిలో
స్వచ్ఛందభైరవమును గలిపి, రెండుమండలములు సేవిం
పుచుండిన, సర్వవాతములు హరించు.

సద్గురువే,— ఇట్టి సర్వవాతములకు లక్షణములను జెప్పితిరి సరే అయి
నను,ఇట్టిభీరవాతములకు శాఖోపశాఖలుగయుండునట్లు
[ మీరుఉపదేశించినపై ] గోచర మగుచున్నదిగాన కొం
తలో కొంతవఱకు గోచరమగునట్లు బోధించవలయు.

శిష్యా,— నీవిపుడు అడుగు అంశములు బాగుగ యున్నది. గాన
చెప్పెద వినుము.

అంతరాయామవాతము- బహిరాయామవాతము -
దండకవాతము- అర్ధితవాతము - హనుస్రంభవాతము -
వ్రణీయాలువాతము - జిహ్వాస్తంభవాతము - కళాయ
ఖంజరీవాతము - గృధ్రసీవాతము - విశ్వాచివాతము -
ఖల్లీవాతము- అపతంత్రకవాతము- అపతానకవాతము-
పంగువాతము - ఖంజవాతము - ఊరుస్తంభవాతము -
శిరోగ్రహవాతము- ఆక్షేపకవాతము- పాదదాహవా
తము-కంటకవాతము- అపబాహుకవాతము-క్రోష్టుశీర్ష
వాతము - పాదహర్షకవాతము - పక్షఘాతవాతము -
సర్వాంగవాతము అన నిరువదినైదును, అశీత వాతము
లలో బలవత్తరములని తెలియవలయు.

—[ మఱియు కొంత విశేష హంశములు చెప్పెద వినుము. ]—

వాతము ఱొమ్ము నాశ్రయించి శరీరమును విల్లువలె
వంగతీయునది- అంతరాయామ వాతమనియు, వీపు నా
శ్రయించి- శరీరమును విల్లువలె వంగతీయునది- బహి



రాయామ వాతమనియు- జెప్పంబడు, ఇవి జనించిన పది
దినములకు రోగి మృతిజెందు, అయినను వాని యందు
తీపులు మందముగ నుండిన రోగి జీవించు, శరీరము కఱ్ఱ
వలె స్తంభింపం జేయునది దండకవాత మనంబడు, ఇది
అసాధ్య మగుటం జేసి, దాని యందు వైద్యుడు చికిత్స
చేయం జనదు, వాతము- ముఖము నాశ్రయించి సగము
నోరును వంకెర జేయునది- అర్ధిత వాతమనియు, దవడ
ల నాశ్రయించి వానిని జారునటులం జేయునవి- హను
స్రంభ వాతమనియు, జెప్పంబడు, వ్రణదోషము వలన
శరీరమును లోనికి గాని, వెలుపలికిగాని, వంగదీయునది,
వ్రణీయామ వాత మనంబడును, ఇది అసాధ్య మగుటం
జేసి వైద్యుడు వర్జింప వలయు. వాతము వాగ్వాహినీ
సిరలయందు బ్రవేసించి, నాలుకను దండమువలె స్తంభిం
పం జేయునది, జిహ్వాస్తంభవాతమనియు, శరీర సంధుల
వదలించి, శరీరమును, కాళ్లును, వణికింపుచు ఖంజరీపిట్ట
వలె వంకరగ నడుచు నటులం జేయునది, కళాయ ఖం
జరీవాతమనియు, ఒకపాదముయొక్క సిరలనాశ్రయించి
కదలక బంధింపం జేయునది, గృధ్రసీ వాతమనియు, ఒ
క హస్తముయొక్క స్థూల సిరలయందు బ్రవేసించి, అం
దుండి భుజముల యందు వ్యాపించి, హస్తమును కదలక
బంధింపం జేయునది, విశ్వాచి వాతమనియు, కాళ్ల చే
తుల యందు వ్యాపించి, శూలను గలుగం జేయునది,
ఖల్లివాతమనియు, జెప్పం బడు, వాతము ఊర్ధ్వముఖం
బై లోపలవెలుపల వేదనను, తాపమును గలుగం జేయు
చు శరీరమును వంగ తీయునది, అపతంత్రక వాతమనం
బడు, ఇది గలవాడు పదిదినములకు మృతిజెందు, అయి

నను దాని యందు మెల్లని తీపులు గలిగి యుండిన వాడు జీవించు, అపతంత్రకవాత లక్షణములుగలదే అపతానక వాతమనంబడు, అయిననుదానియందు రొమ్మునొప్పిలే కుండినరోగిజీవించు ఇదిఅసాధ్యము. వాతము రెండురొండ్ల, ప్రవేసించి తొడలయందలి, స్థూలనరంబులకేగి, తొడల బంధింపంజేయునది, పంగువాతమనియు, ఒకరొంటియందు, ప్రవేసించిఒకతొడయందు, వ్యాపించి కుంటితనముగ లుగంజేయునది, ఖంజవాతమనియు. తొడలయందు ప్రవే సించి గుదియవలె స్తంభింపచేయునది ఊరు స్తంభ వాతమనియు, మెడ, తల, వీనిని కదలక బంధింపచేయునది సిరోగ్రహ వాతమనియు, సిరలజొచ్చి యేనుగమీద కూర్చుండువాని శరీరముకదలుభంగి, శరీరమును పలుమారు కదలునటులంజేయునది ఆక్షేపకవాతమనియునడిచినఅర కాళ్లుమండునటులంజేయునది పాదదాహ వాతమనియు నడచినముండ్లునాటునటుల నొచ్చునటులం జేయునది కంటకవాతమనియు, చెయ్యినితలక్రిందుగజేయునది అపబాహుక వాతమనియు, రక్తాస్రితమై మోకాలినడుమ కదునొప్పిని వాపును గలుగం జేయునది క్రోష్టుశీర్ష వాతమనియు, కఫాస్రితమై కాళ్ళయందు గిలిగింతలువలె తిమురును గలుగం చేయునది పాతహర్ష వాతమనియు, అర్థాంగమున ప్రవేసించి సంధి, బంధముల వదలించి శరీరముయొక్క ఒకపార్శ్వమును చేతనా రహితముగ చేయునది పక్షఘాతవాత మనియు విరగగొట్టబడినటుల సర్వాంగములయందు నొప్పిని గలుగం జేయునది, సర్వాంగ వాతమనియు జెప్పంబడును.

సద్గురువే,— వాతములను అవుషధ చికిత్సలెట్టివి.



శిష్యా,— చెప్పెద వినుము.

అంతరాయామము- బహిరాయామము- అపతంత్రకము- అపతానకము- ఆక్షేపకము- అనని అయిదు వాతములయందు, శిరము- లలాటము- కర్ణమూలము- మెడ- నడివీపు- ముడ్డిపూస- రొమ్ము- పిక్కలు- అను వానియందు అర్ధిత వాతమున, మెడకు పైభాగము నందును రక్తవేయ వలయు. హనుస్రంభ వాతము నందు చెక్కిళ్ల మూలముల యందు గాని, లేక పెద్ద చెవిగూబ- మొదటి కుండలోగాని, లేక క్రింది పెదవి కుండలోగాని, రక్తవేయ వలయు, జిహ్వాస్తంభ వాతమునందు చెవికొలుకుల యందును- కళాయఖంజవాతమున కీళ్లయందును- రక్తవేయ వలయును, గృధ్రసీ వాతమున మోకాలియొక్క నాలుగు అంగుళములకు పైనగాని, లేక వెనుకకు గాని, రక్తవేయ వలయు, విశ్వచీవాతమున చెయ్యినడిమి కీలుకు ముందరగాని, లేక వెనుకకుగాని, రక్తవేయ వలయు, ఖల్లి వాతమునందు మోకాళ్లు- మోచేతులు- అను వాని ముందర వెనుక రక్తవేయ వలయు, పంగువాతము- ఖంజివాతము- అను వానియందు తొడల మధ్యము నందును- వాతకంటక వాతమున చీలమండలకు రెండు వ్రేళ్ళ క్రిందను, అపబాహుకవాతమున- భుజశిరస్సులకు రెండు వ్రేళ్ళక్రిందను, క్రోష్టు శీర్షవాతమున మోకాలి చిప్ప తిరుగువారయందును, ఊరు స్తంభ వాతమున, తొడల నడుమను, రక్తవేయ వలయు. పాదదాహవాతమున రక్తవేయం జనదు. శిరోగ్రహ వాతమున మెడతుదను, రక్తవేయ వలయు. పాదహర్ష వాతమున, రక్తవేయం జనదు. పక్షఘాత వాతమున ఇరు ప్రక్కల రక్తవేయ

వలయు. సర్వాంగ వాతమున రక్షవేయం జనదు.

సద్గురువే,— వాతవిషయములలో గొప్పవిషయము లనేకములు జెప్పితిరి అందున నాకుకొంత జ్ఞానము కలిగెనుఅయినను పైత్యవిషయములలో కూడాయిట్లుండునా.

శిష్యా,— చెప్పెద కుశలత గ్రాహివై ప్రశ్నచేయుము.

సద్గురువే,— వాత విషయములో యేమేరకు బోధించితిరో ఆమేరకు పైత్యవిషయములో బోధించవలయు.

శిష్యా,— చెప్పెద వినుము. మనువు చతుర్వింశతి పైత్యంబులని చెప్పితినిగదా వాటినామములు చెప్పెద వినుము.

౧. ఆవర్ణ పైత్యము.
౨. వివర్ణ పైత్యము.
౩. సూర్యవర్ణ పైత్యము.
౪. కామిల పైత్యము.
౫. ఆమ్ల పైత్యము.
౬. రక్త పైత్యము.
౭. స్వేద పైత్యము.
౮. ఉన్మాద పైత్యము.
౯. పౌండ్రక పైత్యము.
౧౦. విసర్పి పైత్యము.
౧౧. కరపాద పైత్యము.
౧౨. శీత పైత్యము.
౧౩. మూర్ఛా పైత్యము.
౧౪. మధుర పైత్యము.
౧౫. కుసుమ పైత్యము.
౧౬. క్రోధ పైత్యము.
౧౭. భ్రంశ పైత్యము.



౧౮. శిరః పైత్యము.
౧౯. క్షుదా పైత్యము.
౨౦. కృష్ణా పైత్యము.
౨౧. మర్భవ పైత్యము.
౨౨. చర్మ పైత్యము.
౨౩. దుర్గంధ పైత్యము.
౨౪. మదన పైత్యము.

— { అన పైత్య రోగములు ౨౪ విధంబులని వైద్య శాస్త్రీను సారముగ పూర్వాచార్యులు వచించిరి. } —

సద్గురువే,— ఆవర్ణ పైత్యమునకు లక్షణమెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము, శిరము, పాదములు మండుట, తలతిరుగుట, మూర్ఛ, భ్రమ, మనస్తాపము గలుగుట, అరొమ్ములో మండుట, కడుపు నొచ్చుట, కుతికె క్రింద చెమట బట్టుట, శరీరము పాండు వర్ణముగ నుండుట, శోష, క్లేశము గలుగుట, పలుమారు భయపడుట, చెవులలో ధ్వనులు కలుగుట. చెవులుగడియలు పడుట, చెవుడుకలుగుట, త్వగింద్రియ దౌర్బల్యమున చర్మము మండుట, శరీరము అదురుట, శరీరము ఉబ్బుట, శరీరమున పొట్టువలెరాలుట, శరీరము పగులుట, శరీరమున దురదకలుగుట, నేత్రేంద్రియ దౌర్బల్యమున నేత్రములుమండుట, నిదుర బట్టకుండుట, దృష్టి మధ్యమగుట, జిహ్వేంద్రియ దౌర్బల్యమున నాలుక పదునులేక బిరుసై యుండుట, వాంతి, అరుచి, ఉమిలుకలుగుట, ఘ్రాణేంద్రియ దౌర్బల్యమున ముక్కున నీరుగారుట, తుమ్ములు గలుగుట, స్వరము బంధించుట, దురదగలిగి కణతలునొచ్చు

ట, వాగింద్రియ దౌర్బల్యమున, వాక్కు, జడత్వము, ఆవలింతలు గలుగుట, తేనుపులు వచ్చుట, వాగేంద్రియ దౌర్బల్యమున కాళ్లయందు సత్వము లేకుండుట, కాళ్ళుతీసుట, కాళ్లుకృశించుట, పాణింద్రియ దౌర్బల్యమున చేతులు మండుట, తర తర లాడుట, యింద్రియ దౌర్బల్యమున బొడ్డు, గుండె, వీనిమధ్యమున గుబులు జనించి, కడుపు, కుతికె, వీని యందు మెదలుట, ఉచ్ఛ్వసము వలన కుతికె పట్టుకొనుట, కడుపు ఉబ్బుట, మలము బంధించుట, మూత్రంబధికముగ వెడలుట, గుహ్యేంద్రియ దౌర్బల్యమున, వీర్యము స్ఖలనంబగుట, ఈ లక్షణములుకలది, ఆవర్ణపైత్యమని తెలియవలయు.

సద్గురువే,— ఆవర్ణ పైత్యమునకు పైత్యాంతక మాత్రలెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- అభ్రకభస్మము- ఇనుపభస్మము- తామ్రభస్మము- లోహభస్మము- శుద్ధిచేసిన మాక్షికము- శుద్ధిచేసిన తాళకము- శుద్ధిచేసిన గంధకము- వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, యష్టిమధుకము- ద్రాక్షపండు- తిప్పతీగె- నీరుతూటు- విషబొద్ది- పాలు గల నేలగుమ్మిడి గెడ్డ- అను వాని రసములతో ఒకదినము మర్ధించి, నిషు ప్రమాణమంత మాత్రలు చేసి యందొక్కదానిని పంచదారతోగాని, లేక తేనెతోగాని, లేక పాలు అను వానితోగాని, లేక పంచదారతో గూడియుండు యష్టిమధుక కషాయముతోగాని, లేక కూతురు బుడమచూర్ణములో, శీతోదకమును కలిపిగాని, సేవించిన, ఆవర్ణపైత్యము, మొదలగు ఇరువది నాలుగు పైత్యములు



పిత్తజ్వరము, క్షయరోగము, దాహము,దప్పి, దోషము, హరించు.

సద్గురువే,— వివర్ణ పైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రోమములు నసించుట, తలవణకుట, శరీరమంతట పగలుట, గగుర్పొడుచుట, కడుపులో శూలించుట, ఈలక్షణములు గలిగి, శరీరము వివర్ణమై యుండుటయే, వివర్ణ పైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— వివర్ణ పైత్యమునకు బడబాగ్ని మాత్రలెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము- శుద్ధిజేసినగంధకము- ఉక్కుభస్మము- ఇనుపభస్మము- తగరభస్మము- నాగభస్మము- రజిత భస్మము- స్వర్ణ భస్మము- తామ్రభస్మము- కాంత భస్మము- వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, కలబందరసముతో- ౧ ఝాము మర్ధించి, గురిగింజలంతేసి మాత్రలు చేసి, యందొకదానిని. పిప్పలితో సేవించిన, సర్వపైత్యములు, వివర్ణపైత్యము హరించు. యిదియే బడబాగ్ని రస మనం బడు.

సద్గురువే,— సూర్యవర్ణ పైత్యమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూర్ఛ, పలుమారు దాహము గలుగుట, ఈలక్షణములుగలిగి, సూర్యోదయము చూచినతోడనే నేత్రములు తిరుగుటయే, సూర్యవర్ణపైత్యమని. తెలియవలయు.

సద్గురువే,— సూర్యవర్ణ పైత్యమునకు మృగరాజ మాత్రలెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము- శుద్ధిచేసి

న వెలిగారము- శుద్ధిచేసిన మణిశిల- ఏలకులు- తక్కోలము- జాజికాయ- వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, పిల్లిపీచరవేళ్ల కషాయముతో, ఒక దినము మర్ధించి, గురిగింజలంతేసి మాత్రలుజేసి యందొకదానిని, జీలకర- పంచదారతోనేని, లేక తేనె- చక్కెరతోనేని, సేవించిన, సూర్యవర్ణ పైత్యము హరించు.

సద్గురువే,— కామిల పైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

ముఖము పచ్చగ నుండుట, మలము వెడలకుండుట, అకలి లేకుండుట, దప్పి గలుగుట, ఈలక్షణములు గలిగి, నేత్రములు పాండు వర్ణముగ నుండుటయే, కామిల పైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— కామిల పైత్యమునకు కపర్ధక మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- శుద్ధిచేసిన గంధకము- యేలకులు- కస్తురు బుడమ, శుద్ధిచేసిన వెలిగారము, తిప్పసత్తు- వట్టివేళ్లు, చంగల్వ కోష్టం- తుంగ గడ్డలు, వీనిని, సమభాగములుగ చూర్ణము చేసి, కల్వములో నునిచి, అల్లపురసముతో, రెండు ఝాములు, మర్ధించి, ౨ గురిగింజలంతమాత్రలుజేసి, యందొకదానిని జీలకర కషాయములో సేవించిన, కామిలపైత్యము, దాహము హరించు.

సద్గురువే,— ఆమ్లపైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

దప్పి- అరుచి- హీనస్వరము గలుగుట, నాలుక, నోరు- కంపువేసుట- ఈలక్షణములు గలిగి, పులితేనుపులు వచ్చుటయే, ఆమ్లపైత్యమని తెలియవలయు.



సద్గురువే,— ఆమ్లపైత్యమునకు సుదాకరమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన గంధకము- శుద్ధిజేసిన రసము- అభ్రకభస్మము- ఏలకులు- గ్రంథి తగరము- నాగ కేసరములు- వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, జీలకర- రసముతో ఒక దినము మర్ధించి, గాజుకుప్పెలో నునిచి, ఊముకమంటలో ౨ ఝాములు వండి, సాంక శీతలమున దీసి ౨ గురిగింజల యెత్తు, తేనెలో గాని, లేక పంచదారతో గాని, సేవించిన, ఆమ్లపైత్యము హరించు.

సద్గురువే,— స్వేద పైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము దుర్బలముగ నుండుట, అంగముల నీరుపూరించి యుండుట, అగ్నిమాంద్యము, శరీరమున మిక్కుటముగ పీడ గలుగుట, ఈలక్షణములు గలిగి, శరీర మంతట, మిక్కుటముగ, చెమటస్రవించుటయే, స్వేదపైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— స్వేద పైత్యమునకు అమృతేశ్వర మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము, శుద్ధిచేసిన గంధకము, శుద్ధిచేసిన వసనాభి, అడ్డసరము, త్రికటుకములు, వస, జీలకర, చిత్రమూలము, శొంఠి, త్రిఫలములు, వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి మూడుఝాములు నిమ్మపండ్లరసముతోమర్ధించి, గాజుకుప్పెలోనునిచి, మందాగ్నితో 3 దినములు పాకముచేసి సాంకశీతలమునదీసి ౨ గురిగింజల యెత్తును, పంచదారతోగాని, లేక తేనెతోగాని, సేవించిన స్వేదపైత్యము హరించు.

సద్గురువే,— శ్వేతపైత్యమునకు మృతసంజీవిని యెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మిరియాలు, శుద్ధిచేసిన వెలిగారము, రసభస్మము, శుద్ధిచేసిన హేమమాక్షికము, కాంతభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము వీనిని సమభాగములుగ, కల్వములోనునిచి, చిత్రమూల కషాయముతో, మర్దించి గాజుకుప్పెలో నునిచి, వాలుక యంత్రమున ౧ ఝాము వండి, అందు రెండు గురిగింజల యెత్తు, మిరియపు చూర్ణము, అల్లపురసము, అను వాని, అనుపానములో, ప్రాతఃకాలముల సేవింపుచుండిన శ్వేతపైత్యముతక్షణమున హరించు. దీనియందు పాలుఅన్నము భుజించుట పథ్యకరము, తాపము జనించిన- పైపత్యములో పంచదారను కూడా కలిపి భక్షింపవలయు.

సద్గురువే,— ఉన్మాద పైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము విదాహించుట, వికారము,వాంతి,మూర్ఛ గలుగుట, శరీరము తిరుగుట, మల మూత్రములు శీఘ్రముగ వెడలుట, ఈలక్షణములు గలిగి ఉన్మాదపు మాటలాడుటయే ఉన్మాదపైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— ఉన్మాద పైత్యమునకు చండభైరవ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- 3 భాగములు, సువర్ణ భస్మము- ౧ భాగము, శుద్ధిజేసిన వెలిగారము- ౪ భాగములు, ఇటుల వీనిని కల్వములోనునిచి, జిల్లేడు పాలతో రెండుఝాములు మర్ధించి ఉండచేసి, గాజుకుప్పెలోనునిచి, మేపు చీలమన్నులిచ్చి వాలుకయంత్రమున మందాగ్నితో రెండు ఝాములు వండి సాంకశీతలమున దీసి రెండుగురిగింజల యెత్తును పంచదారలోగాని లేక తేనెలోగాని సేవించిన ఉన్మాద పైత్యము హరించు.

సద్గురువే,— పాండ్రక పైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

గగుర్పొడుచుట, శరీరమున దురద, నీలుగుట, శరీరము కడుఉష్ణముగ నుండుట, దప్పిగలుగుట, ఈలక్షణములుగలిగి, శరీరమున తెల్లదామర పువ్వువంటి, దద్దులుగలుగుటయే, పాండ్రక పైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— పాండ్రక పైత్యమునకు విశ్వమూర్తి అవుషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము, శుద్ధిచేసిన గంధకము. తామ్రభస్మము, శుద్ధిచేసినమణిశిల, శ్రీగంధము, త్రిఫలములు, అడ్డసరము, చెంగల్వకోష్టం, జిలకర, ఓమము, వీనినిసమభాగములుగ, కల్వములోనునిచి, హంసపాదిఆకు రసముతో 3 దినములు మర్దించి, ఉండచేసి వజ్రమూసలో నునిచి, భూధర యంత్రమున పుటంబిడి, సాంకశీతలమునదీసి, రెండు గురిగింజలయెత్తు ప్రతిదినం సేవించు చుండిన పాండ్రక పైత్యము హరించు.

సద్గురువే,— కరపాద పిత్తములకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అవయవములు మండుట, దప్పిగలుగుట, ఈలక్షణములు గలిగి, అరికాలు, అరిచేతులు మండుటయే, కరపాదపైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— కరపాద పిత్తములకు అవుషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన గంధకము, శుద్ధిచేసిన రసము, ఉక్కుభస్మము, తగరభస్మము, రజితభస్మము, స్వర్ణభస్మము, ఇనుపభస్మము, నాగభస్మము, తామ్రభస్మము, కాంతభస్మము, వీనిని సమభాగములుగ కల్వములోనునిచి, జిలకర కషాయముతో ఒకఝాము మర్దించి, గాజుకుప్పెలో నునిచి, వాలుకయంత్రమున మూడుదినములు గాఢాగ్నిలోవండి- సాంక శీతలమునదీసి, గురిగింజమెత్తు, తేనె, పిప్పలి చూర్ణము తోనేని, లేక, వుసిరికె రసము, పంచదార, వీనిలోనేని, సేవించిన కరపాద పిత్తముమొదలగు సర్వ పైత్యములు హరించు.

సద్గురువే,— శీతపైత్యమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అరుచి, అగ్నిమాంద్యముగలుగుట, తబ్బిబ్బులాడుట, కోపము, కడుపైత్యము, మూర్ఛగలుగుట, ఈలక్షణములుగలిగి, శరీరము కడుశీతలముగ నుండుటయే, శీతపైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— శీతపైత్యమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము- శుద్ధిజేసిన గంధకము- అభ్రకభస్మము- శుద్ధిజేసిన మణిశిల- వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, చూర్ణము చేసి, ఉలిమిడిచెక్క రసముతో రెండు దినములు మర్ధించి, గాజుకుప్పెలో నునిచి, వాలుక యంత్రమున ౬ ఝాములు వండి, సాంకశీతలమున దీసి మర్ధించి, సూక్ష్మ చూర్ణము జేసి, రెండు గురిగింజలమెత్తును, తేనె- పిప్పలితోనేని, లేక నెయ్యి- మిరియపు చూర్ణముతోనేని, ప్రతిదినము సేవింపు చుండిన, శీతపై



త్యము హరించు.

సద్గురువే,— మూర్ఛ పైత్యమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కడుమూర్ఛ గలుగుట, శరీరము కడుచల్లగ నుండుట, కడు దప్పిగలుగుట, అంగములు శోషించుట, భ్రమ గలుగుట, ఈ లక్షణములు గలిగి, ప్రతి క్షణమున మూర్ఛ గలుగుటయే, మూర్ఛా పైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— మూర్ఛ పైత్యమునకు పైత్యాంకుశ మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిన గంధకము, శుద్ధిచేసిన వెలిగారము, అభ్రకభస్మము, వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, తుంగముస్తలకషాయముతో మూడుదినములుమర్ధించి, గాజుకుప్పెలోనునిచి, భూధరయంత్రమున పుటంబిడి సాంకశీతలమున దీసి, మరల కల్వములోనునిచి తుంగముస్తల కషాయముతో మర్ధించి, గురిగింజంతమాత్రలుజేసి యందొకదానిని నారికడపుకాయ నీరుతో సేవించిన, మూర్ఛ పైత్యము, సర్వపైత్యములు హరించు.

సద్గురువే,— మధుర పైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

నోరు రుచిలేకుండుట, ఉషఃకాలమున కోపము గలుగుట, తల తిరుగుట, వాంతి గలుగుట, రోమములు గగుర్పొడుచుట, ఈలక్షణములు గలిగి, నోరు తీపుగ నుండుటయే, మధుర పైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— మధుర పైత్యమునకు పైత్యగజాంకుశ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

గంధకము- వెలిగారము- తాళకము- మణిశిల- వీనిని శుద్ధిచేసి, సమ భాగములుగ కల్వములో నునిచి, హంసపాదిఆకు రసముతో ఒకదినము మర్ధించి, గాజు కుప్పెలో నునిచి, వాలుక యంత్రమున ౬ ఝాములు వండి, గురిగింజయెత్తు, అనుపాన విశేషములో సేవించిన, మధురపిత్తము హరించు.

సద్గురువే,— కుసుమపైత్యమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము మండుట, కడుదప్పి గలుగుట, ఒకానొకప్పుడు నోటనుండి నెత్తురు వెడలుట, ఈలక్షణములు గలిగి ముక్కున నెత్తురు గారుటయే, కుసుమపైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— కుసుమ పైత్యమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

తలనొచ్చి ముక్కున నెత్తురుగారుటయే వాతకుసుమ పైత్యమనియు, శిరమున మంటగలిగి శిరము శూలించి ముక్కున నెత్తురు గారుటయే పైత్యకుసుమ మనియు తెలియ వలయు. వానియందు దానిమ్మ పువ్వులు గరికవేళ్లను పాలలో నూరి రసము పిండుకొని అందు రసకర్పూరము- శుద్ధిచేసిన హేమాక్షికము- అను వానిని సమముగ కలిపి, అభ్యంజనము- నస్యము- చేయుటయేగాక పంచదారతో, తేనెను కలిపి సేవించిన, రెండువిధములు అయిన కుసుమ పైత్యములు హరించు.

మేడిపండ్లు- పంచదార- ఏలకులు- మిరియాలు- అనువాని చూర్ణముతో ఆవునెయ్యి- కలిపి వండి, అందు



సింధూరము నునిచి, సేవించిన, నాసికా కుసుమములు హరించును.

డిటో శుద్ధిజేసిన రసము- శుద్ధిజేసిన వసనాభి- అభ్రకభస్మము- శుద్ధిజేసిన గంధకము- శుద్ధిచేసిన ఇంగిలీకము- శుద్ధిచేసిన తాళకము- వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, గుంటగలిజేరాకు రసముతో ఒకదినము మర్ధించి, గాజుకుప్పెలోనునిచి, ఒకదినము మందాగ్నిలో వాలుక యంత్రమున వండి, సాంకశీతలముగనదీసి, సెనగగింజ ప్రమాణమును తేనెతోగాని, లేక నేతితోగాని, సేవించిన కుసుమపైత్యములు సర్వపైత్యములు హరించు.

దానిమ్మపువ్వు, గరికవేళ్లు, అనువానినిగాని లేక, గరికవేళ్లు, మామిడిపప్పు, అనువానినిగాని లేక, యిప్పపువ్వు, తెల్లనీరుల్లిగడ్డ, అనువానినిగాని, చనుబాలతోనూరి, నస్యముచేసినను, తెల్లనీరుల్లిగడ్డను, కుమ్ములోకుక్కి- ఉడికించి- రసముతీసి, నస్యముచేసినను, నాసికాకుసుమములు, హరించు. లేక జమ్మికోలను, మూడు మిరియపుగింజలను, ఉదకముతోనూరి, నస్యముచేసినను, లేక, పట్టుబట్టకాల్చిన మశిని, గవ్వల భస్మమును, పైడిప్రత్తిపువ్వులరసముతో నూరి నస్యము చేసినను, నాసికా కుసుమములు హరించు.

సద్గురువే,— క్రోధపైత్యమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

దుర్భాషలాడుట, సర్వపనులయందు తీవ్రముగ నడచుట, తల తిరుగుట, ఈలక్షణములు గలిగి, ఎల్లపుడు తామసక్రియలు సేయు చుండుటయే, క్రోధ పైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— క్రోధపైత్యమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- శుద్ధిచేసిన గంధకము- శుద్ధిచేసిన వసనాభి- మిరియాలు- శొంఠి- త్రిక్షారములు- పంచలవణములు- వీనిని సమభాగములుగ ఖల్వములో నునిచి, జీలకర కషాయముతో- రెండుఝాములు మర్ధించి, గాజుకుప్పెలోనునిచి, చీలమన్ను లేపనముచేసి వాలుకయంత్రమున మృద్వగ్నిలో ౪ ఝాములు మెల్లగవండి, సాంకశీతలమున దీసి గురిగింజ ప్రమాణమును తేనెతో గాని, లేక జీలకర- పంచదార- అను వాని యనుపానముతో గాని, సేవించిన క్రోధపైత్యము హరించు.

సద్గురువే,— భ్రంశపైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

ఎఱుగ నటులుండుట, సదా చింతించుట, రెప్పపాటువేయక చూచుట, కడుకోపముగమాటలాడుట, ఈ లక్షణములు గలిగి, తబ్బిబ్బులాడుటయే భ్రంశపిత్తమని తెలియ వలయు.

సద్గురువే,— భ్రంశపైత్యమునకు భృంగరాజ చూర్ణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

అంజలి ప్రమాణముగల మిరియాలను, ఒకప్రస్తము గుంటగలిజేరాకురసముతో, భావనచేసిఎండించిచూర్ణముచేసి అందు కరకకాయలు, పిప్పళ్లు, గంటుబారంగి, సైంధలవణము, పుష్కరమూలము, అనువానిలో ప్రతిదాని చూర్ణమును అక్ష ప్రమాణము గలిపి, గచ్చకాయంత చూర్ణమును, ప్రాతఃకాలమున తేనెతో సేవించిన భ్రంశపైత్యము హరించు.



సద్గురువే,— శిరఃపైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరతాపము, కడు అరుచికలుగుట, పులితేనుపులు వచ్చుట, ఓమ్మునొచ్చుట, ఈలక్షణములు గలిగి, తల తిరుగుటయే, శిరఃపైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— శిరఃపైత్యమునకు కాలాంత మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసము, గంధకము, నేపాళములు, ఇంగిలీకము, నాభి, వీనిని శుద్ధిజేసి, సమభాగములుగ కల్వములోనునిచి, చిత్రమూల కషాయములో రెండుఝాములు మర్ధించి, చిత్రమూల కషాయముతోనె ఒకదినము డోలాయంత్రమునవండి, బొంతజముడుపాలలో రెండుఝాములు మర్ధించి, గురిగింజంతమాత్రలుజేసి యందొకదానినిఆవునెయ్యి, సున్నపుతేటనీరు, అనువానితో గాని, సేవింపుచుండిన, శిరఃపైత్యము హరించు.

సద్గురువే,— క్షుధాపైత్యమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కడుశీఘ్రముగ, మిక్కుటముగ భుజించుట, శరీరమంతట, విదాహించుట, నేత్రములు శూలించుట, ఎక్కిళ్లుగలుగుట, ఈలక్షణములు గలిగి, మిక్కుటముగ ఆకలి గలుగుటయే, క్షుధాపైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— క్షుధా పైత్యమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము- అభ్రకభస్మము- వీనిని సమభాగములుగ ఖల్వములోనునిచి, గుంటగలిజేరాకురసములో ఒకదినము మర్ధించి, వజ్రమూ

సలోగాని, గాజుకుప్పెలోగాని, నునిచి, కుక్కుటపుటం బిడి సాంకశీతలమునదీసి గురిగింజప్రమాణమును, అల్లపు రసముతో సేవించిన, క్షుదాపైత్యము సర్వపైత్యములు, హరించు.

సద్గురువే,— కృష్ణాపైత్యమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

చలువపుట్టుట, కడుపు, కంఠము, వీనియందు వివాహించుట, ఈలక్షణములు గలిగి, ప్రాతఃకాలమున, కడుదప్పి గలుగుటయే, కృష్ణాపైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— కృష్ణాపైత్యమునకు పైత్యహరమాత్ర లెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన నాభి- శుద్ధిచేసిన మణిశిల- శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము- శుద్ధిచేసిన వెలిగారము- పిప్పళ్లు- శుద్ధిచేసిన ఉమ్మెత్తవిత్తులు- వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, హంసపాది ఆకురసముతో ఒకదినము కజ్జలిగమర్ధించి, మూకుళ్లలోనునిచి, చీలమన్ను లేపనము చేసి, పాకముజేసి, సాంకశీతలమున దీసి మరల కల్వములోనునిచి, బొంతజముడు పాలతోమర్ధించి, గురిగింజంత మాత్రలుజేసి యందొకదానిని కరువేరు కషాయానుపానములోనేని, లేక ఉసిరికె రసముతోగాని, సేవించిన కృష్ణాపైత్యము సర్వ పైత్యములు హరించు.

సద్గురువే,— దుర్భావ పైత్యమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము కృశించుట, ఏవస్తువయందు దాసక్తిలేకుండుట, దుస్స్వప్నము గాంచుట, శరీరము శైధిల్యమునుజెందుట, ఈలక్షణములు గలిగి, దుర్భాషలాడుటయే, దుర్భావ పైత్యమని తెలియ వలయు.



సద్గురువే,— దుర్భావ పైత్యమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఆవర్ణ పైత్యము నందు జెప్పిన, పైత్యాంతక మాత్ర యిప్పించ వలయు.

సద్గురువే,— చర్మపైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

నాలుక, శరీరము, చేతులు, కాళ్ళు, పెదవులు, మొదలగు వానియందు చర్మము వూడుట, శరీరమున కడుదురద గలుగుట, సత్వములేకుండుట, ఎక్కిళ్లుగలుగుట, ఈలక్షణములుగలిగి, చర్మము వూడుటయే, చర్మపైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— చర్మపైత్యమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిన నాభి, అభ్రకభస్మము, త్రికటుకములు, శుద్ధిచేసిన గంధకము, శుద్ధిజేసిన వెలిగారము, శుద్ధిచేసిన వుమ్మెత్త విత్తులు, సైంధలవణము, వీనినిసమభాగములుగ కల్వములోనునిచి, కాకరాకురసముతో మర్ధించి, కుప్పెలోబెట్టి వాలుకయంత్రమున రెండుఝాములువండి, సాంకశీతలమునదీసి మాషప్రమాణమును, హంసపాదిఆకురసముపావుశేరు, నాటాకు- తులము, మేకనెయ్యి నిరియపు చూర్ణము అనుపానితోగాని, లేక బోడతరపాకురసముతోగాని, లేక తేనె- పంచదారతో గాని, సేవించిన, చర్మపైత్యము సర్వపైత్యములు హరించు.

సద్గురువే,— దుర్గంధ పైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము కఫమలినముగ నుండుట, చెమట గలుగుట, శరీరము పాండువర్ణముగ నుండుట, కడుపులో మండుట, వెలపట శీతలముగ నుండుట, ఈలక్షణములు గలిగి, శరీరము దుర్గంధముగ నుండుటయే, దుర్గంధపైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— దుర్గంధ పైత్యమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పైత్యాంతకమును యిప్పించ వలయు.

సద్గురువే,— మదన పైత్యమునకు లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

మూర్ఛ, చమట గలుగుట, చర్మము పూడుట, తల నేత్రములు తిరుగుట, ఈలక్షణములుగలిగి, శరీరముమదమెక్కినట్లుండుటయే, మదన పైత్యమని తెలియవలయు.

సద్గురువే,— మదన పైత్యమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసకర్పూరము, శుద్ధిచేసిన వసనాభి, అభ్రకభస్మము, వీనిని సమభాగములుగ, కల్వములోనునిచి, ఒకదినము, వెలుమసంధి కషాయముతో మర్ధించి, దోలాయంత్రముతో రెండుఝాములు వండి, గురిగింజ ప్రమాణమును, అల్లపు రసానుపానముతో, సేవించిన, మదన పైత్యము హరించు.

సద్గురువే,— విసర్పి పైత్యమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము మెరయుట, కోపము, శరీరమున కడుదురద, కడుఅరుచి, పనులయం దాలస్యము గలుగుట, సత్వములేకుండుట, ఈలక్షణములు గలిగి, శరీరమంతట, తొలుసిక్ష్మనువలెరాలుటయే, విసర్పిపైత్యమని తెలియ వలయు.



సద్గురువే,— విసర్పి పైత్యమునకు పైత్యకులాంతక మాత్రలెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము- శుద్ధిజేసిన గంధకము- శుద్ధిజేసిన వసనాభి- ఉక్కుభస్మము- తామ్రభస్మము- వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, హంసపాది ఆకురసముతో, మూడుదినములు మర్ధించి, గాజుకుప్పెలో నునిచి చీలమన్నులేపనముజేసి, ఎండించి, వాలుకయంత్రమున రెండుఝాములు మృద్వగ్నిలోవండి, స్వాంకశీతలమున దీసి కల్వములోనునిచి, మోదుగచెక్కరసములో మర్ధించి, మాషప్రమాణమంతమాత్రలుచేసి అందొకదానిని జిలకర- కషాయానుపానముతోగాని, లేక చంద్రచెక్కరసముతోగాని, లేక చంద్రచెక్క తగరంచిత్తులు, అను వాని కషాయముతో గాని, నాలుగు మాసములు సేవింపుచుండిన శీతపైత్య విసర్పిహరించు. మరియుదీనిని తేనె పిప్పలితో సేవించిన గుబులుగలపైత్యముహరించు.

సద్గురువే,— రక్తపైత్యమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

ఉష్ణద్రవ్యములు, పులుసు, ఉప్పు, యవక్షారము, సజ్జక్షారము, కారము, పిత్తవికార ద్రవ్యములు, ఈమొదలగు వానిసేవన వలన, యకృత్తు, ప్లీహములు రక్తము ప్రవేశించి, ఊర్ధ్వా అధోముఖములుగ వెడలుటయే, రక్త పైత్యమని తెలియ వలయు.

సద్గురువే,— రక్తపిత్త సాధ్యాసాధ్యము లెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతజనిత రక్తము, గుదద్వారము వలనవెడలు ఇది యాప్యము, శ్లేష్మజనిత రక్తము, నోటివలనవెడలు ఇది అసాధ్యము. యేకకాలంబున వాత శ్లేష్మములు ప్రకోపించి, గుదము,నోరు, అనువాని మూలముగ, వెడలుట ఇది అసాధ్యము.

సద్గురువే,— ప్రకాంతర రక్తపైత్యమునకు లక్షణ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మిక్కుటముగ యెండలో సంచరించుట, ఆయాసము జెందుట, దుఃఖించుట, మార్గమునడుచుట, మైథునము సేయుట, మిరపకాయలు మొదలగు తీక్ష్ణ పదార్థములను,అగ్నితాపమును, యవక్షారము•ఉప్పు,పులుసు, కారముగల ద్రవ్యములను మిక్కుటముగ సేవించుట వీని వలన పిత్తము ప్రకోపించి తీవ్రముగ ద్రవించి దుర్గంధయుక్తమై - తీవ్రముగ రక్తమును తపింపజేసి - ఊర్ధ్వమార్గమువలనగాని లేక అధోమార్గము వలనగాని లేక ఇరుమార్గములవలన గాని స్రవింపచేయు.

సద్గురువే,— ఊర్ధ్వాధోగత రక్తపిత్తమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రక్తపిత్తము-ఊర్ధ్వగతంబైన- ముక్కు- నేత్రములు- చెవులు-నోరుఅనువానివలనను అధోగతంబైనమేఢ్రము- యోని-గుదము- అనువానివలనను మిక్కుటముగ కుపితంబైన సర్వరోమకూపము వలనను రక్తము స్రవించు.

సద్గురువే,— రక్తపిత్త వాతమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.



రక్తపిత్తమున రక్తము దట్టముగ ఒకింత పాండు వర్ణముగ చమురుతో తుల్యముగ బంకగ నుండిన, శ్లేష్మయుక్త రక్తపిత్త మనియు, నలుపుగ, యెఱ్ఱగ, ఒకింత నురుగుతో గూడినదిగ, లేటగ, రూక్షగ, నుండిన వాత రక్తపిత్తమనియు, మఱ్ఱి, బొదరి, అనువాని కషాయవర్ణముగ, నల్లగ, గోమూత్రముతో తుల్యముగ, నెమిలియీకె, లేక, కరుమాపము లేక, కాటుక, అనువానితో తుల్యముగ నుండిన, పైత్యరక్తపిత్తమనియు, రెండు వర్ణములుగలదిగ నుండిన, ద్వంద్వజనిత, రక్తపిత్త, మనియు, మూడు వర్ణములు గలదిగ నుండిన, త్రిదోషజనిత రక్తపిత్తమనియు, తెలియ వలయు. మరియు ఊర్ధ్వముగ రక్తము వెడలిన శ్లేష్మగుణమనియు,అధోముఖముగ వెడలిన వాత గుణమనియు, తెలియ వలయు. మరియు రక్తము ఊర్ధ్వముగ వెడలిన,సాధ్యము, అధోముఖముగ వెడలిన యాప్యము, ఊర్ధ్వాధోముఖముగ వెడలిన, అసాధ్యము, మరియు, రక్తపిత్తము వలన, పీడితుడుగ నుండు మానవుడు ఘటపటాది వస్తువులను, యెఱ్ఱగ గాంచిన వానియొక్క రక్తపిత్తము నిస్సంశయముగ అసాధ్యమని తెలియ వలయు.

సద్గురువే,— సర్వరక్త పైత్యములకు రక్తమారేశ్వర మాత్ర లెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిన గంధకము, స్వర్ణ భస్మము, రస సింధూరము, కాంత భస్మము, ఇవి దినుసు క్కొక్క భాగము, అభ్రక సింధూరము, పదిభాగములు, తామ్రభస్మము- రెండు భాగములు, వంగ భస్మము, నాగభస్మము, రజితభస్మము, ఇవి దినుసుకు

ఒకొ్కక భాగము, లోహభస్మము, ఇనుప భస్మము, ఇవిదినుసు ఒకటింటికి, మూడుభాగములు, ఇటుల వీని నెల్ల కల్వములోనునిచి, ఖర్జూరపండు, యష్టిమధుకము, దీపద్రాక్ష, యిప్ప పువ్వు, పిల్లపీచరవేళ్లు, లొద్దుగచెక్క, కవ్వపు గుమ్ముడుచెక్క, కురువేరు, తామర అగరులు, పద్మకాష్టము, తామరతూండ్లు, రక్తచందనము, వట్టివేళ్లు, నల్లకలువగెడ్డలు, తుంగముస్తులు, శ్రీగంధము, కూతురుబుడమ, చెంగల్వకోష్ఠం, ముత్తవపులగపువేళ్లు, బూరగవేళ్లు, పల్లేరువేళ్లు, పూలగురివెంద, సహదేవి, పేరీత, అనువానిని, సమభాగములుగ దంచి, కషాయముకాచి, దీనిచేనూరుమార్లు మర్ధించి, యెండించి, నూరుమార్లుభావనజేసి, రెండువల్లములంతేసి మాత్రలుచేసి యందొకదానిని, పంచదార, తిప్పసత్తు, ఆవునెయ్యి, అనువాని యనుపానముతోడ సేవించిన, రక్తపైత్యము, సర్వపైత్యములు, హరించు.

సద్గురువే,— రక్తపిత్తమునకు పైత్యముద్గర మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రసము, ఇంగిలీకము, వీనిని సమభాగములుగ శుద్ధిచేసి మర్ధించి, ఊర్ధ్వయంత్రములో నునిచి, రెండుఝాములు పాకము జేసిన రసము పైకుండయందు వ్యాపించు, యిట్టిసంస్కారముచే శుద్ధమైన పాదరసమును సాంకశీతలమున గ్రహింప వలయు. అట్టి పాదరసము కోడిగుడ్లరసము టంకణక్షారము, శుద్ధిచేసిన గంధకము, శుద్ధిచేసిన నాభి- వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, బాగుగమర్ధించి, మూడుమాషములంతేసి మాత్రలుజేసి యందొకదానిని జిలకర- కషాయముతోగాని, లేక దీప



ద్రాక్ష తేనె- పంచదారఅనువానితోగాని, లేక ఖర్జూరపండు తేనె అనువానితోగాని సేవించిన గ్రహణి, రక్తదోషం, జ్వరము దాహము, రక్తపైత్యము హరించు.

సద్గురువే,— రక్తపిత్తమునకు మహాచంద్రకళ మాత్రలెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము, కాంత భస్మము, అభ్రక భస్మము, శుద్ధిచేసిన గంధకము, వీనినీ సమభాములుగ కల్వములో నునిచి, కాటుకతో సమానముగ మర్ధించి, పిదప భద్రముస్తెలు, విరిజాజి పువ్వులు, గరికెవేళ్లు, మొగలిచన్ను, సహదేవి, కలబంధ, పర్పాటకము, తామ్రతూండ్లు, అడవిసదాప, పిల్లపీచరవేళ్లు, అనువానిని, శీతోదకముతో ప్రత్యేకప్రత్యేకములుగదంచి, రసముతీసి, ప్రతిదానితో, ఒకొ్కకదినముమర్ధించి, అందుతిప్పసత్తు, పర్పాటకము, వట్టివేళ్లు, పిప్పళ్లు, శ్రీగంధము, గూడపాల, అనువానిని సమభాగములుగ చూర్ణముచేసికలిపి, దీనిని ద్రాక్షపండు, ఖర్జూరపండు, పంచదార, ఇప్పపువ్వు, తేనె,తవక్షీరి,యష్టిమధుకము, అనువానినికషాయముతో యేడుదినములు భావనజేసి, నీడనెండించి శనగగింజలంతేసి మాత్రలుచేసి, యందొకదానిని దీపద్రాక్షపండు, తేనె, అనువాని యనుపానముతోడ ఆరుమాసములు సేవించిన, సర్వపైత్యములు,వాత పిత్తజనితరోగములు, కడుపులోమంట, వెలపటతాపము, కడుదాహము, అగ్నిమాంద్యము, కడు తాపజ్వరము, శోష, మూర్ఛ, అను రోగములును, జాజికాయల చూర్ణయుక్తముగపాకము చేయబడిన గోఘృతానుపానముతోడగానీ, లేక మానిడిచెక్కరసముతో, సున్నపునీరు, మూడు నూనెబొట్లు,

కలిపిగానీ, సేవించిన, కుసుమరోగములును, కర్జూరపండు తేనె, లేక గుమ్ముడుపండు, తేనె, అనువానిదేనితోగాని, సేవించిన, ఊర్ధ్వగత, అధోగతరక్తపైత్యములును, రక్తవాంతులును, మూర్ఛయు, సర్వమూత్రకృచ్ఛ్రములును, గుబులుగల సకల పైత్యములును, అస్థిస్రావరోగములును, హరించు. ఈచంద్రకళమాత్రరక్తపిత్తములను, బోకడుచుటయందు, కడుప్రసిద్ధి జెందియున్నది. మఱియునీచంద్రకళమాత్ర గ్రీష్మశరత్కాలములయందు, విశేషముగ ప్రశస్తంబు, మఱియు దీనినిలవంగపుచూర్ణయుక్తముగ జేయబడిన ఇంగువ, కరక్కాయ, అనువాని కషాయముతోడగాని, లేక లవంగపుచూర్ణయుక్తముగ చేయబడిన, రేల గంధముపేల్చిన, ఇంగువ, సైంధలవణము, మిరియాలు, శొంఠి, అను వాని చూర్ణము తోడగాని, లేక జీడిగింజల చూర్ణముతోడగాని, ఆరునెలలు భక్షించిన, గుబులుగల సకల పైత్యములు హరించు.

శిష్యా,— విసర్పిపైత్యము రక్తపైత్యము యీరెండుమిగుల కష్టతరముగాన విశేషించి చెప్పితి నిచ్చట.

సద్గురువే,— ఆమ్లపైత్యము, గ్రహణి, అజీర్ణము, గుల్మ, శూల, సర్వమేహపైత్యముల సమ్బంధమైన, రోగములకు, ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిన గంధకము, తామ్రభస్మము, కాంతభస్మము, వీనిని సమభాగములుగ కల్వములోనునిచి, నేలతాటిగడ్డ రసములో మర్ధించి, మాత్రలుచేసి యెండించి, గాజు కుప్పెలో బోసి, వాలుకయంత్రమున రెండు ఝాములువండి, సాంకశీతలమున



దీసి, కల్వములో నునిచి, చూర్ణముచేసి, అందు సింధూరము- త్రిఫలములు- త్రికటుకములు - త్రిక్షారములు - పంచ లవణములు- ఇంగువ- శుద్ధిజేసిన మహిసాక్షి - గుగ్గిలము - చిత్రమూలము - గచ్చపలుకులు- శుద్ధిచేసిన వెలిగారము- ఖురాసాని వోమము - మంచివోమము - అజామోదము- జాజికాయలు - అడవికంద - అడవి అల్లము- కొండెశపాల - మునగగడ్డ- కారుమునగగడ్డ - ములువెంపలివేళ్లు- నేలములకవేళ్లు- పెద్దములకవేళ్లు రామములకవేళ్లు- చేపపోట్లు- బలురక్కసిగడ్డ- నల్లేరు- ఒరగొమ్ము- నేలగొలిమిడి- గాడిదగడపవేళ్లు- అను వాని చూర్ణమును ప్రత్యేక ప్రత్యేకముగ రసప్రమాణముగ కలిపి మర్ధించి, వెల్లులిపాయలరసము, అల్లము, నిమ్మపండ్లు, అనువాని రసములలో, ప్రతిదానితో మూడుమార్లు భావనచేసి, ప్రతి ఝామునందు అర్ధనిష్క ప్రమాణము తేనెతోనేని, లేక తమలపాకుతోనేని, భక్షించి వుష్ణోదకము పానము జేసిన, ఆమ్లపైత్యము, గ్రహణి, అజీర్ణము, గుల్మశూల, మొదలగు సర్వరోగములు, శీఘ్రముగ హరించు.

సద్గురువే,— ఇట్టిఆమ్లపైత్యమునందుబుట్టిన వ్యాధులకెల్ల ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిన గంధకము, తామ్రభస్మము, వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, నేలతాటిగడ్డరసముతో మర్ధించి, మాత్రలుచేసి, ఎండించి, గాజుకుప్పెలో బోసి, వాలుకయంత్రమున రెండు ఝాములువండి, సాంకశీతలమునదీసి, అందుత్రిక్షారములు, పంచ లవణములు, నేతితో పొంగించిన- ఇంగువ,

శుద్ధిచేసిన మహిసాక్షి, గుగ్గిలము, చెంగల్వకోష్టం, త్రికటుకములు, త్రిఫలములు, గంజావిత్తులు, జాజికాయలు, జాపత్రి, ఓమము, ఖురాసానిఓమము, అజామోదము, పోస్తుకాయ, గసగసాలు, నల్లమందు, ముసాంబ్రము, అతివస, కోడిసెపాల, ఏలకులు, శుద్ధిచేసిన వెలిగారము, గచ్చపలుకులు, చిత్రమూలము, చింతఈనెలు, కాచు, మోడి, మామిడిపప్పు, చానిమ్మకాయ, అనువానిని సమభాగములుగచూర్ణముచేసికలిపి, ఏడుమార్లు అల్లపురసములో భావనజేసి, అర్ధనిష్క ప్రమాణమును ప్రతిదినమున తేనెతో సేవింపుచుండిన, ఆమ్ల పైత్యమునందు బుట్టిన వ్యాధులనెల్ల హరించు.

సద్గురువే,— ఆమ్లపైత్యము మొదలుగాగల మేహ పైత్యములకు మహా ప్రాణేశ్వర మాత్రలని చెప్పి యున్నవే అవి యెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన గంధకము- అభ్రక భస్మము, శుద్ధిచేసిన రసము, వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, నేలతాటిగెడ్డ రసము, హంసపాది ఆకురసము, వీనిలో మూడు దినములు సన్నగమర్థించి, గాజుకుప్పెలో నునిచి, దాని మూతినిమూసి, వాలుక యంత్రమున ౮ ఝాములువండి, సాంకశీతలమునదీసి, అంచుపిప్పళ్లు- మోడి- శెవ్యము- చిత్రమూలము- శొంఠి- సర్జక్షారము- యవక్షారము- టంకణక్షారము- జిలకర- నల్లజిలకర- ఓమము- మిరియాలు- పంచలవణములు- శుద్ధిచేసిన మహిసాక్షి- గుగ్గిలము- శుద్ధిచేసిన నాభి- అతివస- లవంగపుచెకట- ఏలకులు- లవంగ పత్రి- లవంగములు- త్రిఫలములు- దుంపరాష్ట్రము- దొమ్మడోలుగెడ్డ- అను వానిలో



ప్రతిదాని చూర్ణమును, రసమునకు సమముగ కలిపి, నిమ్మపండ్లు- అల్లము- గుంటగలగర- అను వాని రసములలో ప్రతిదానిలో యేడుదినములు మర్ధించి, గురిగింజలంతేసి మాత్రలు చేసి, అనుపాన విశేషములతో సేవించిన, సన్నిపాతము, అభిన్యాసము, ధనుర్వాతము, తాంత్రికసన్ని, కాసశ్వాసలు, అగ్నిమాంధ్యము, పాండువు, కామిల, పీనస, శోభ, గుల్మము, మూలవ్యాధి, క్షయరోగములు, గ్రహణి, జ్వరము, కుష్టువు, ప్రమేహము, ఆమ్లపైత్యము, మొదలగు సర్వపైత్య రోగములు హరించు.

సద్గురువే,— చర్దివిషయమై [ వాకర ] కొంత బోధించవలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

కడుద్రవము- స్నిగ్ధముగల పదార్థములు- మనస్సుకు యింపుగాని పదార్థములు - లవణ పదార్థములు- అను వాని సేవనవలన, అకాల భోజనము లేక అధిక భోజనము లేక, శరీర ప్రకృతి కిను గుణ్యముగాని భోజనము అనువాని వలన, శ్రమ, భయము, దుఃఖము, అజీర్ణము, క్రిమిదోషము, గర్భిణీస్త్రీలకు గలుగు గర్భపీడ, అతితీవ్ర భోజనము, అను వాని వలన, వాత, పిత్త, శ్లేష్మములు, ప్రకోపించును.

సద్గురువే,— మీరు చెప్పినందుపై కొంత గ్రాహ్యతకలిగె, అయినను వాటి నామములును బోధించ వలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. వాతచర్ధి.

౨. పిత్తచర్ధి.

౩. శ్లేష్మచర్ధి.

౪. అరోచిక చర్ధి.

౫. ఆంగతుక చర్ధి.

[అన] అయిదు విధములైయుండును.

సద్గురువే,— చర్ధి పుట్టుటకు కారణ లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఓకర గలుగుట, తేనుపులు వచ్చుట, మలమూత్రములు వెడల కుండుట, నోట నీరుగారుట, నోరు కొంచము ఉప్పుగ నుండుట, అన్న పానములయందు మిక్కుటముగ ద్వేషము గలుగుట; ఈలక్షణముల వలన, చర్ధి రోగము, జనించునని తెలియ వలయు.

సద్గురువే,— వాతచర్ధులకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నల్లగ, వగరుగ, నురుగుగ, క్రక్కుటు, పలుమారు శూల, కడుపులో మంట గలుగుట, నోరు యెండుట, ఈలక్షణములు గలది, వాత చర్ధియని అశ్వినీ దేవతలు వచించెదరు.

సద్గురువే,— వాతచర్ధికి ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఆవు నేతిలో సైంధ లవణమును జేర్చి, కాచి కొంచము వేడిగనుండు ఆవు నెయ్యినిగాని, త్రికటుకములు, సైంధలవణము- సౌవర్చలవణము- బిడాలవణము- వీటిని అధికముగ చేర్చబడిన ఆవు నెయ్యినిగాని, ఆవునేతిలో దానిమ్మపండ్లరసము- శొంఠి- పెరుగు- దనియాలు- వీటిని సమ భాగములుగ చేర్చి, పక్వము చేయ బడిన ఘృతమునుగాని, ఉదకము సమముగా చేర్చి, కాచబడిన ఆవు పాలునుగాని, దానిమ్మరసము- మాదీఫలరసము- వీటిని



సమ భాగములుగ చేర్చి, పక్వము చేయబడిన కోడి- మొదలగు విషహర జంతువులయొక్క మాంస రసములతో- సైంధలవణము- ఆవునెయ్యి- కలిపి, పానము చేయించిన, ఓకర- కాసము- నోటి యందు నీరుకారుట, వీనితో గూడిన వాతచర్ధి రోగము, హరించు. మరియు ఈరోగమునందు, శొంఠి- ఆవు పెరుగు- దానిమ్మ పండు- వీనితో పక్వము చేసిన అన్నమును-నెయ్యి- మొదలగు స్నేహములతోడ యిప్పించ వలయును. చిట్టాముదములో సైంధ లవణమును చేర్చి కాచి, సుఖోష్ణముగ విరేచనార్థ మిప్పించిన మిక్కుటముగహితవు గలుగును.

సద్గురువే,— పైత్యచర్ధులకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూర్ఛ, దప్పి గలుగుట, ముఖము వాడియుండుట, తల, దవడలు, నేత్రములుమండుట, అజ్ఞానము, భ్రమ గలుగుట, పచ్చగ, కడుఉష్ణముగ, ఆకుపసురు వర్ణముగ, వగరుగ, పొగ వర్ణముగ, దాహయుక్తముగ గ్రక్కుట, ఈలక్షణములుగలది, పైత్యచర్ధియని తెలియ వలయు.

సద్గురువే,— పైత్యచర్ధులకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పిత్తమువలన జనించిన, చర్ధిరోగమునందు, ద్రాక్షపండు, చెరుకు, వీటి రసములలో, తెల్ల తెగడను చేర్చి, ఘృతమును విరేచనార్థము యిప్పించ వలయును, పైరోగమువృద్ధిచెందినదై, శ్లేష్మస్థానమును జేరియుండినచో, పిత్తమునకై, మధురముగ, చేదుగనుండువమనౌషధముల నిప్పించి ఉర్ధ్వమార్గము వెలిపరచ వలయును, వమనవిరేచన రూపమైన శోధనౌషధములను భుజించి యుండు,

చర్ధిరోగి, వరిపేలాలును చేర్చి, పక్వముచేయ బడిన
మండమునుగాని, గంజినిగాని, తేనె, పంచదార వీటి
తోడ భుజింప వలయు. మరియు, పెసలు, జాంగల
మాంసము వీనినిచేర్చి పక్వము చేయబడిన యంజనముల
తో, సంబాబియ్యపుఅన్నము, అరువది దినములకు ఫలిం
చెడు, సంబాబియ్యపు అన్నము వీటిని, భుజింప జేయవ
లయును. చిల్లపెంకులను కాల్చి, ఉష్ణోదకములో వేశి
సల్లార్చి, యాయుదకమునుగాని, లేక పెసలు, వట్టివేరు,
పిప్పళ్ళు, దనియాలు వీటిని, వుదకములో నొకరాత్రి,
నానబెట్టి, యా యుదకమును గాని, ద్రాక్షపండు రస
మునుగాని, చెరుకు రసమునుగాని, తిప్పతీగవేసి కాల్చిన
యుదకమును గాని, ఆవుపాలను గాని, ఆయా దోషా
నుగుణముగ పానము చేయించ వలయును.

సద్గురువే,— శ్లేష్మచర్దులకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

యత్తుగ, బంకగ, దుర్గంధముగ, చల్లగ, వమనంబగు
ట, ఈలక్షణములు గలది, శ్లేష్మచర్ధియని, తెలియ వల
యు.

సద్గురువే,— శ్లేష్మచర్దులకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వేము- పిప్పళ్లు- ఆవాలు- వీటిచూర్ణమును కొంచ
ఉష్ణముగ నుండు వుదకములో కలిపి, వమనము చేయిం
చవలయును- ఆచర్ధి రోగిదుర్బలుడుగ నుండినచో- లం
ఘనము చేయించ వలయును, వమనము చేయించ కూ
డదు, మరియు కపహరములును, మనఃప్రియములును,
అన్నమును, తెల్ల గగ్గెర, చిప్పగడ్డి, వీనిని సమముగచే



ర్చి, పాకముచేయ బడిన రాగము వీటిని భుజింపజేయ
వలయును. మణిశిల- పిప్పళ్లు- మిరియాలు- వీటినిసమముగ
గ్రహించి - చూర్ణముజేసి. యాచూర్ణమును దానిమ్మ
పండ్ల రసములోగాని- వెలగ పండు రసములోగాని
కలిపి- తేనెతోడ నాకించ వలయును- లేక వెలగపండు
గుజ్జులో త్రికటుక చూర్ణమును కలిపి- తేనెలోడ- భక్షిం
చవలయును. లేక దురద గొండివేళ్ళ చూర్ణమును తేనె
లోకలిపి నాకించ వలయును. ఇటులజేసిన- కఫజనిత-
చర్ధిరోగము హరించును.

సద్గురువే,— ఆరోచిక చర్దులకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పిత్త ప్రకోపము వలన, వమనంబై రొమ్మునొచ్చు
ట, దప్పిగలుగుట, యల్లప్పుడు శరీరముమండుట, శోష,
కడుప్రలాపము, శ్లేష్మాదిక్షయము, అరుచి, గలుగుట, ముఖ
ము తెల్లబోవుట, మోహము, జడత్వము, మిక్కుటము
గ వణుకు గలుగుట, ఈలక్షణములుగలదిచర్ధి ఆరోచి
కమని తెలియ వలయు. చర్ధిరోగము త్రిదోష లక్షణయు
క్తంబుగనుండిన, అసాధ్యము, ద్వంద్వలక్షణ యుక్తం
బుగ నుండిన, యాప్యము, యేకదోష లక్షణ యుక్తంబు
గనుండిన, అసాధ్యము.

సద్గురువే,— ఆగంతుక, చర్ధికి లక్షణ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రోతపదార్థ దర్శనము- వేవిళ్లు- అజీర్ణము- శరీర
మున కనుగుణ్యాము కానిభోజనము- గర్భస్థ క్రియలు-
అనునీ మైనుకారణములు వలన, వాతాది దోషములు
ప్రకోపించి- అయినవది యగు- ఆగంతుక చర్ధిని గలు

గంజేయు- మరియు- దీనియందు వాతాదిఛర్ధి లక్షణము లే గలిగియుండు.

సద్గురు.వే,—— పంచఛర్దులకు పూర్ణ చంద్రోదయమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

శుద్ధిజేసిన రసము- శుద్ధిజేసిన గంధకము- వీనినిసను భాగములుగ కల్వములోనునిచి, వెలగవేళ్ళ రసముతో- మూడు దినములుమర్ధించి, వటుకములుచేసి నీడనెండించి, గాజు కుప్పెలోనునిచి, కుండలో నిసుకబోసి, దానిపై కుప్పెనునిచిపన్నెండ ఝాములు- దీపాగ్నితోవండి,సాం కశీతలమునదీసి చూచిన- యదిసింధూరించు, పిదపదానిని కల్వములో నునిచి, వెలగ వేళ్లరసముతో మూడు దిన ములు,మారేడువేళ్ల కషాయముతో మూడు దినములు, మరల మర్ధించి, అందు సింధూరమునకు సమముగా ఏల కులు- లవంగపుచెక్క-| ఆకుపత్రి- నాగకేసరము- ప చ్చకర్పూరం- లవంగములు- అనువాని చూర్ణమును కలి పి, రెండు వల్లముల ప్రమాణమును, పేలపుసత్తు- పంచ దార- తేనె- వీనితో సేవించిన, వమనము, కాసశ్వాస ములు, పంచఛర్ధులు, అరుచి, హృద్రోగము, స్వరభం గము, మంధాగ్ని, హరించు. ( ఇది శూలపాణిచే నిర్మింప బడిన పూర్ణ చంద్రోదయ సింధూరము. )

సద్గురువే,—— సర్వ ఛర్దులకు బిల్వాది లేహ్య మెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

ముప్పది ఫలములు మారేడువేళ్లనుచిదియగొట్టి వక భాండములో వైచి, తూమెడు నీళ్లుపోసి,ఎనిమిదవ భాగ ముగ కషాయము కాచి, అందు బెల్లము- ౩౦ పలము లు గలిపి చిక్కగకాచి, పిదప యందు శొంఠి చూర్ణ



ము ౩ పలములు, మిరియాల చూర్ణము ౪ పలములు, పిప్పలి చూర్ణము ౨ పలములు, శెవ్యపుచూర్ణము ౧ ఫలము, తాళిశెపత్రి చూర్ణము ౧ పలము, నాగకేస రముల చూర్ణము ౧౯ పలము, మోడి చూర్ణము ౨ పలములు, చిత్రమూల చూర్ణము ౧ పలము, వేలం కల చూర్ణము ౧ పలము, లవంగపు చెక్క చూర్ణ ము ౧ పలము, ఆకు పత్రికె చూర్ణము ౧ పలము, జీలకర చూర్ణము ౨ పలములు వైచి, బాగుగ కలియ బెట్టి, కించి దుష్ణముగ నుండు నపుడందు తేనె బోసి, బాగుగ కలిపి, యధోక్త కాలముున సేవింపు చుండిన, సర్వఛర్దులు, హృద్రోగము, కామిల, గుల్మము, గ్రహ ణి, అరుచి, పీనసము, ఎక్కిళ్లు, కాసము, క్రిమిరోగ ములు, శ్వాసము,ప్లీహరోగము,కడుపుబ్బరము, విషదో షము, మూలరోగము, పాండువు, హరించు.

సద్గురువే,—— సర్వఛర్దులకు లఘుబిల్వాది లేహ్యమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

ముప్పది రెండు పలములు, మారేడు వేళ్లను దంచి, తూమెడునీళ్లుబోసి నాలవభాగముగ కషాయముకాచి, అందు ప్రాత బెల్లము ౧౬ పలములను గలిపి లేహ్యప క్వముగ కాచి, అందు తుంగ ముస్తెలు, కొత్తి మెర్లు, జీలకర, ఏలకులు, నాగకేసరములు, త్రికటుకములు, అను వాని చూర్ణమును, దినుసుకు ౧ పలము చొప్పున వైచి, బాగుగ కలియబెట్టి సేవించిన, సర్వవాంతులు, అరుచి, యెల్లప్పుడు నోటనీరుగారుట, శ్వాసము, అగ్ని మాంద్యము హరించు.

సద్గురువే,—— ఛర్దులకు కార్పాసాస్థి కల్పమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ప్రత్తి గింజల పలుకులు- ఏలకులు- పిప్పళ్లు, పేలపు పిండి- వీని చూర్ణమును, సమ భాగములుగ కలిపి, సేవించిన, చర్ధిహరించు. [ ఇది రహస్య మయిన క్రియ ] తెల్లని జున్నువలె, వమనంబగుచుండిన, శుద్ధిచేసిన హరిదళమును ఆవు వెన్నతో నూరి, వస్త్రమునకు పట్టించి, వత్తిజేసి, దీపము ముట్టించిన యందు తయిలము స్రవించు, దానిని తమలపాకుయందు లేపనము జేసి, భక్షించిన, తెల్లని జున్నువలె వమనం బగుట, హరించు.

సద్గురువే,— చర్ధులకు అనుపానము లెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

జాజికాయలు, లవంగములు, ఏలాలు, యష్టిమధుకము, పంచదార, తేనె, కరకాయలు, తిప్పసత్తు, ఏలకులు, కలి, మాదీఫలరసము వెలగపండు, మారేడు వేరు, కానుగచెక్క, వీనిని సింధూర సేవన, కాలంబున చర్ధిరోగములయందు అనుపానములుగ నునిచి కొన వలయు.

సద్గురువే,— చర్ధులకు ఏలాది చూర్ణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఏలకులు- లవంగపత్రి- నాగకేసరములు- రేగుపలుకులు- పేలపుసత్తు- ప్రేంకణము- తుంగముస్తలు- చందనము- పిప్పళ్లు- వీనిని సమ భాగములుగ చూర్ణముచేసి, తేనెతో సేవించిన, శ్లేష్మవాతపిత్తముల వలన జనించిన చర్ధి హరించు.

సద్గురువే,— చర్ది అరోచకమునకు ఖండార్ధ్రక లేహ్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.



పదియారు పలములు పొట్టు వొలిచిన సూక్ష్మపు అల్లపు తునకలను, రెండు పలముల ఆవునేతితో యెఱ్ఱగ వేయించి, అందు మిరియముల- చూర్ణము ౧౨ నిష్కములు, పిప్పళ్లు చూర్ణము ౮ నిష్కములు, మోడి చూర్ణము ౪ నిష్కములు, వెదురు బియ్యము లేక వెదురుప్పు, జాజికాయ- ఏలకులు శొంఠి- అను వాని చూర్ణము దినుసుకు ౪ నిష్కములు, చిత్రమూలపు చూర్ణము ౧౦ నిష్కములు, పంచదార ౧౬ పలములు గలిపి, లేహ్య పక్వముగవండి, బాగుగ కలియబెట్టి ప్రాతఃకాలమున కర్ష ప్రమాణమును సేవింపుచుండిన, చర్ధి, అరోచకము, అగ్నిమాంద్యము, వాంతి, ఆమ్లపిత్తము, హరించుటయేగాక, పాచనము, బలము, సదాగలుగు, రాజులకు సుకుమారులకు ప్రశస్తము.

సద్గురువే,— ఇదివరలో చర్ధి విషయముల బట్టి బోధించితిరి, అయినను కొంతలోకొంత గ్రాహ్యత గలిగె కాబట్టి చర్ధివిరోచన విషయములలో శ్రేష్టమైన విషయములనుబోధించ వలయు.

శిష్యా,— నీవు అడిగిన అంశము గొప్పది గాన నీచిత్తము పరాయత్తములేక నేనుచెప్పువాటికంతయు ప్రశ్న జేయుము.

( వమనమునకు అర్హులు. ) బలవంతునికిని, కఫప్రకోపముగలవానికిని, నోటజల్లుకారువానికిని, అపథ్యమును సేవించి వమనము జేయువానికిని, ధీరచిత్తము గలవానికిని, విషదోషము, స్తన్యరోగము, అగ్నిమాంద్యము, శ్లీపదము, అర్బుదము, హృద్రోగము, కుష్ఠువు, విసర్పము, ప్రమేహము, అజీర్ణము, భ్రమ, విదారిక, కంఠమాల చేదమగు అపచికాశ, శ్వాసలు, పీనస, వృద్ధి, అపస్మా

రము, జ్వరము, ఉన్మాదము, రక్తాతిసారము, నాసారోగము, తాలుపాకము, ఓష్ఠపాకము, కర్ణస్రావము, ద్విజిహ్వకము, గలశుండము, అతిసారము, పిత్తశ్లేష్మరోగము, మేదోరోగము, అరుచి, వీనితోనే రోగంబైనను గల వానికిని వైద్యుడు వమనమున కొసంగ వలయు.

సద్గురువే,— వమనమునకు అర్హులనీ చెప్పితిరి గాన అప్పుడు అనర్హులుండరుగదా? వారి విషయమునుబట్టి బోధించవలయు.

శిష్యా,— చెప్పెద వినుము. నీవు అడుగు అంశములు గొప్పదిగాన కుశలత గ్రాహివై అడుగుచున్నావు గాన జాగ్రతగా వినుము.

తిమిరరోగము- గుల్మము- ఉదర రోగము- కృశత్వము- యివిగల వానికిని, గర్భిణీస్త్రీకిని, స్థూలదేహము- క్షతరోగము- మతరోగము- ఇవిగల వానికిని, బాలురకును, రూక్ష- క్షుత్తు గలవానికిని- నిరూహమను వస్తికర్మ చేయబడిన వానికిని, ఉదావర్తము, ఇవిగలవానికిని సహజముగ వమనము కానివానికిని వాతప్రాబల్యము- పాండువు-జంతువికారము, ఇవిగలవానికిని, వేదశాస్త్రములను బిగ్గరగ నధ్యయనము సేయుటచే స్వరభంగముగల వానికిని, వమనమునకు నౌషధమునొసంగందగదు, అయినను రోగికి అజీర్ణమేని విషదోషమేని కఫప్రకోపమేనిగలిగియుండిన, అతిమధురకషాయమునైనను యిప్పపట్టకషాయమునైనను యొసంగి వమనంచేయించ వలయు.

సద్గురువే,— స్థూలసూక్ష్మములను బోధించితిరి, రోగియొక్క దేహసొంపులనుగుర్తెరుగ వలయుననిబోధించితిరిగదా ప్రస్తుతమున నేనెట్లువ్యాధిగ్రస్తునకు చేయవలసినప్రమేయము?



శిష్యా,— చెప్పెద వినుము.

వమనము జేయించ వలసిన వానికి తొలుత కడుపు నిండునటుల పాలునేని, మజ్జిగనేని, పెరుగునేని ఒసంగి, పిదప, వానిప్రకృతి కిమడనిపదార్థములును కఫమునుప్రకోపింపంజేసెడి పదార్థములను భుజించునటులంజేసిన, వానికిగల దోషముప్రకోపించు, పిదపవానికి ఔషధము నొసంగివమనముజేయించవలయు, ఇదేప్రకారముఘృతపానముజేసినవానికి వమనమున నొసంగుట, ఉత్తమము.

సద్గురువే,— అధికముగ వాతులయిన యెడల అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అధికముగ వాతియయి నాలుక లోనికీడ్చుకొనియుండెనేని, మనస్సుకు ప్రియకరమగుపులుసు, కారము, తీపు, ఉప్పు గల పదార్థములను, ఘృత తక్రములను, అన్నముతోడ, సేవింపవలయు. మరియు, నాలుక లోనికీడ్చుకొనిన వానియెదుట నితరులు, కిచ్చిలి మొదలగు పుల్లని పండ్లను భక్షించిన, వానికి నాలికెయందు, ద్రవముకలిగి ఆనాలిక స్వస్థానమున జేరు.

సద్గురువే,— అధికముగ వాతులయి నాలుకబయిటికి వచ్చిన యెడల అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నువ్వులను, ద్రాక్షను, కల్కముజేసి, నాలుకను లేపనముచేసిన యది స్వస్థానమున జేరు.

సద్గురువే,— బాగుగ వాతులయిన యెడల కలుగు లక్షణ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

హృదయము- కంఠము- మస్తకము- వీటియందలికఫదోషములు హరించి శుద్ధిగనుండుట, అగ్నిదీపనము గలి

గియుండుట, కఫపిత్తదోషములు హరించి, శరీరము చులకనగనుండుట, ఇట్టిలక్షణంబులు గలిగెనేని జక్కగ వమనంబయినదని నెరుంగ వలయు.

సద్గురువే,— వాతులయిన పై వర్జింపదగిన పదార్థములెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

అజీర్ణపదార్థములును సేవించుట, శీతోదకమును పానముజేయుట, శ్రమగలుగజేసి కొనుట, మైథునం బొనర్చుట, అభ్యంజనం జేసికొనుట, ఆగ్రహించుట,ఇకార్యములను వమనౌషధము సేవించిన దినమున వర్జింప వలయు.

సద్గురువే,— కొన్నిశరీరములకు వాతులు అవుతుంది కొన్నిశరీరములకు వాతులుకాకుండ యుండుటకు కారణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కోష్టమునవిశేషముగ-పిత్తవ్యాప్తిగల మనుజుడు-మృదుకోష్టము గలవాడనియు, విశేషముగ కఫవ్యాప్తి గల మనుజుడు- మధ్యమకోష్టముగల వాడనియు,విశేషమువాతవ్యాప్తిగల మనుజుడు- క్రూరకోష్ఠము గల వాడనియు నెరుంగ వలయు, ఇట్టి క్రూరకోష్ఠము గలవాని, కెట్టినౌషధము, లొసంగినను, దుర్లభంబుగ విరేచనంబులగు మృదుకోష్టము గలవానికి, రేచనమునకు మృదుప్రమాణముగ మృదువైన నౌషధముల నివ్వవలయు, మధ్యమ గలవానికి రేచనమునకు మధ్యమ ప్రమాణముగ మధ్యమనౌషధముల నివ్వవలయు, క్రూరకోష్టము గలవానికి-రేచనమునకు తీక్ష్ణౌషధములును బలముగ నివ్వవలయు.

సద్గురువే,— సుఖభేదులకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.



కరకకాయలు, మిరియాలు, శొంఠి, వాయువిళంగములు, ఉసిరికెవరుగు, పిప్పళ్లు, మోడి. లవంగపట్ట, లవంగపత్రి, తుంగముస్తలు, ఇవిసమభాగములు, దంతివేరు రెండుభాగములు, తెగడ యెనిమిదిభాగములు,శరకర ౭భాగములు, ఇటులవీనిని చక్కగచూర్ణముచేసి, తేనెలోకలిపి కర్షప్రమాణముగ ఉండలుజేసి, యందొక ఉండను ప్రాతఃకాలంబున సేవించి కొంచముగ శీతోదకమును పానముజేసిన, రేచనంబులై, విషమజ్వరము, అగ్నిమాంద్యము, పాండువు, దగ్గు, భగందరము, గుల్మము, మూలవ్యాధి, గళగండము, భ్రమ, ఉదరరోగము, విదాహము, ప్లీహరోగము, ప్రమేహము, రాజయక్ష్మ, నేత్రరోగము, వాతరోగము, కడుపుఉబ్బరము, మూత్ర కృచ్ఛ్ర, అశ్మరి రోగంబులను, వీపు పార్శ్వములు, తొడలు, పిరుదులు, మోకాళ్ళు, నడుము, వీటియందలి నొప్పులను నశింపజేయు, ఉష్ణపదార్థములను సేవింపకుండు వరకును విరేచనములగుచుండు, మఱియు తాంబూల సేవన, ఆహార వ్యవహారములు, శ్రమాదులు, వీనిని సర్వకాలంబులయందును నియతముగనే, చేయుచుండవలయు, ఇదియు ఉత్తమ రసాయనంబను అభయాది మోదకములనంబడు దీనిని సదా సేవింపుచుండిన ఫలితము [ వెంట్రుకలు తెల్లనగుట, నశించు. ]

సద్గురువే,— భేదులయు శ్రమ కలిగిన యెడల అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

భేదులు కానందున ఉపద్రవములు గలిగెనేని, రేలగిజరు మొదలగు వానిచే ఆమము పచన మగునటులం జేసి స్నేహపానము జేయించి, కోష్ఠ శుద్ధియగుటకై ఔష

ధముచే రేచనములు చేయించిన ఉపద్రవము లన్నియు హరించి, జాఠరాగ్ని ప్రదీప్తమై శరీరముచులకనగనుండు.

సద్గురువే,— భేదులు జాస్తి అయిన యెడల అవుషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

భేదులు నిలుపు నిమిత్తము మేకపాల నైనను, లేక శకుని పక్షియొక్క రసము నైనను, జింకమాంస రసము నైనను, త్రాగవలయు. లేక ౬౦ దినములకు ఫలించెడి బియ్యపు అన్నము నైనను, లేక మసూర ధాన్యములను ఉడికించి ఐనను, కొంచముగ భుజింపవలయు. లేక దాడి మపండ్లు, మొదలగు శీతల పదార్థములను, రేచనములను బంధించెడి పదార్థములను, సేవింపవలయు.

సద్గురువే,— భేదులు చక్కగ అయిన యడల గుణము లెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

భేదులు చక్కగ అయిన యడల, శరీరము చులకన, చిత్తప్రసన్నత వాతములకు స్వస్థానగమనము, ఇవి గలిగె నేని, చక్కగ, రేచనంబు లయినవని యెఱింగి. రాత్రి యందు, అనుగుణ్య కషాయం కాచి, యిప్పించవలెను.

సద్గురువే,— మూర్ఛలు కలుగుటకు కారణ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

క్షీణుడై పలుదోషములతో గూడియుండు నరుడు, విరుద్ధాహారముల సేవించుటవలనను, మల మూత్రముల బంధించుట వలనను, కాష్ఠాదులచే నభిఘాతము జెందుట వలనను, లేక సత్వగుణక్షయము గల నరునియొక్క శ్రోత్రాది బాహ్యేంద్రియముల యందు, అభ్యంతర మనోవహ నాడీలయందు, లేక కర్మేంద్రియ, జ్ఞానేంద్రియములయందు, వాతాది దోషములు ప్రవేసించుట వలన,



మనుజుడు మూర్ఛంజెంది, సుఖ దుఃఖ జ్ఞాన రహితుండై భూమిపై కాష్ఠమువలె ప్రడ్లు.

సద్గురువే,— అట్టిమూర్ఛలను వేరువేరుగ జెప్పవలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. వాతజమూర్ఛ.
౨. పిత్తజమూర్ఛ.
౩. శ్లేష్మజమూర్ఛ.
౪. రక్తజమూర్ఛ.
౫. విషజమూర్ఛ.
౬. మద్యజమూర్ఛ.

[ ఇందుల్ పైత్యము రాజుగనుండు. ]

సద్గురువే,— వాతజమూర్ఛ లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

ఆకాశము దు నీలవర్ణముగ, నల్లగ, లేక, యఱ్ఱగ గాంచుట, మూర్ఛిల్లుట, కడుశీఘ్రముగ తెలివివచ్చుట, శరీర మువణుకుట, ఒడలు విరుచుట, మిక్కుటముగ ఱొమ్ము నొచ్చుట, శరీరము కృశించుట, శరీరవర్ణము నల్లగగాని, లేకనీలముగగాని ఉండుట, ఈలక్షణములుగలది వాత మూర్ఛయని తెలియ వలయు.

సద్గురువే,— వాతజమూర్ఛలకు అవుషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- ౫ భాగములు, తామ్రభస్మము- ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము- ౫ భాగములు, ఇటుల వీనిని కల్వములో నునిచి, నిమ్మపండ్లరసము- తమల పాకురసము- వీనితో మర్ధించి, తామ్రపాత్రలో గాని, లేక కుప్పెలోగాని నునిచి, దాని మూతిని మూసి, ఆఘు

పుటంబిడి, చూర్ణము జేసి, దానికి సమముగ త్రికటుక చూర్ణమును కలిపి, రెండు గురిగింజల యెత్తును, సేవించిన, అర్ధాంగ వాతము, కంప వాతము, దాహము, శరీర తాపము, మూర్ఛ, వాత, పైత్య, సంకలిత రోగములు, హరించు.

సద్గురువే,— పిత్తజమూర్ఛలకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెదవినుము.

ఆకాశమున, యెఱ్ఱగలేక ఆకుపసుపు వర్ణముగగాంచిన తక్షణమున మూర్ఛిల్లు, తెలివి గలిగినపుడు చమటదప్పి, సంతాపముగలుగుట, నేత్రములు ఎఱ్ఱగ లేక పసుపువర్ణముగ నుండుట, మలము పచ్చగ వెడలుట, శరీర కాంతి పసుపువర్ణముగనుండుట, ఈలక్షణములు గలది, పిత్తజమూర్ఛయని తెలియ వలయు.

సద్గురువే,— పిత్తజమూర్ఛకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పైచెప్పిన వాతజమూర్ఛయందు యిప్పించిన అవుషధమే, యిప్పించ వలయు.

సద్గురువే,— శ్లేష్మజమూర్ఛ లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

మేఘములచేగాని, లేకచీకటిచేగాని గప్పంబడి నటుల, ఆకాశమునుగాంచి తక్షణమున మూర్ఛిల్లిదీర్ఘకాలమునీద, తెలివిని జెందుట, శరీరను పైదట్టమైనవస్త్రముగాని, లేకపచ్చిచర్మముగాని కప్పంబడి నటులుండుట, ముఖమువలన సొంగకారుట, వాంతివచ్చు నటులుండుట, ఈలక్షణములుగలవి, శ్లేష్మజమూర్ఛయని తెలియవలయు.

సద్గురువే,— శ్లేష్మజమూర్ఛలకు అవుషధమెట్లు.



శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- అభ్రకభస్మము- ఉక్కుభస్మము- తామ్రభస్మము- శుద్ధిచేసిన తాళకము- శుద్ధిచేసిన గంధకము- గంటుబారంగి- శొంఠి- వస- కొత్తిమర్లు- గుముడు తేకు- శుద్ధిచేసిన నాభి- కరకకాయలు- వీనిని సమభాగములుగ కల్వములో నుసిచి, పర్పాటక రసముతో మర్ధించి, నిషప్రమాణము మాత్రలుచేసి, తేనెతో సేవించిన, వాత, శ్లేష్మ, సంకలిత రోగములు, హరించు.

సద్గురువే,— రక్తజమూర్ఛ లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము, నేత్రములు స్తంభించుట, శ్వాసము, అస్పష్టముగ వెడలుట, మద్యపానము వలన తరుచుగ మాటలాడుట, నిద్రించుట, స్మృతి లేకుండుట, భ్రమించుట, మద్యము జీర్ణముగాకుండువఱకు భూమిపైబడి కాళ్లను, చేతులును గొట్టుకొనుట, ఈలక్షణములు గలది, రక్తజమూర్ఛయనియు, తెలియవలయును. కంపము, నిద్ర, దప్పి, అజ్ఞానము అనువానితోగూడినదై, సుశ్రుతకల్పస్థానమున జెప్పం బడిన మూల, పత్ర, క్షీరాది సేవన వలన జనించెడి, విషలక్షణయుక్తంబై యుండునది రక్తజమూర్ఛయని యెరుంగ వలయు.

సద్గురువే,— సర్వమూర్ఛలకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము- తామ్రభస్మము- శుద్ధిచేసిన శిలాజిత్తు- శుద్ధిచేసిన తాళకము- పిప్పళ్లు- జిబిలికెవేళ్లు- కరకకాయలు- శ్రీగంధము- నేలగుమ్మడుగడ్డ- ఆముదపువేరు- వీనిని సమభాగములుగ

కల్వములో నునిచి, చిత్రమూలరసముతోను, గలిజేరువే ళ్ళరసముతోను మర్ధించి,నిమ్మ-ప్రమాణమును మాత్రలు జేసి, తేనెతో సేవించిన, వాతపిత్తసంకలితరోగములు, గుబులుగలరోగములు,హరించు లేక ఇదినివర్తించుటకై, పైత్యాంతక రసమునుగాని, లేక ద్రాక్షాది చూర్ణమును గాని సేవింపందగు.

సద్గురువే,— కాసరోగమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ముఖ- నాసికాద్వారములపొగ, దుమ్ము- ప్రవేసించి శ్వాసము నడ్డగించుట, మిక్కుటముగ సంచారము మొదలగు వానిని సేయుట, రూక్షాన్నముల ప్రతిదినము సేవించుట, కడు తీవ్రముగ భుజించుట వలన, అన్నము విరుద్ధ మార్గమును జెందుట, [ అనగా కొరబోవుట, ] మలమూత్రముల, తుమ్ముల నడ్డగించుట, ఈకారణముల వలన, ప్రాణవాయువు, మిక్కుటముగదుష్టంబై,ఉదాన వాతమును, దోషయుక్తముగజేసి, దానితోడుగలిసి కఫ యుక్తంబై పగిలిన, కంచుపాత్రతో తుల్యమైన శబ్ధము గలదై వాగ్ద్వారంబుననుండి నకస్మాత్తుగా బైలువెడలు, దీనినే కాసమనీ వచించెదరు.

సద్గురువే,— కాసరోగమునకు భేదములెన్ని.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. వాతకాసము.
౨. పిత్తకాసము.
౩. శ్లేష్మకాసము.
౪. క్షతకాసము.
౫. క్షయకాసము.
[ అనఅయిదు విధంబులు. ]



సద్గురువే,— కాసరోగమునకు ఉత్పత్తి కారణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతకాసముచే-పిత్తకాసము,పిత్తకాసముచే-శ్లేష్మకాసము, శ్లేష్మకాసముచే-క్షతకాసము, క్షతకాసముచే- క్షయకాసము, కలుగును.

సద్గురువే,— వాత పిత్త శ్లేష్మ క్షత క్షయ కాసముల లక్షణములు వేరువేరుగా జెప్పవలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతకాస లక్షణము,— హృదయము, కణత, శిరము, ఉదరము, పార్శ్వములు, వీనియందు శూలగలుగుట, నోరెండుట, బలము స్వరము ధాతువులు, వీనియొక్క-తేజస్సు క్షయించుట, పలుమారు దగ్గుట, స్వరభేదము, పొడిదగ్గు గలుగుట, ఈలక్షణములుగలది, వాతకాసమని తెలియ వలయు.

సద్గురువే,— వాతకాసమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము- ౨ భాగములు, ఈరెంటిని కాటుకవలెనూరి, లొద్దుగచక్కెరసము, ఆముదపువేళ్లు, అల్లము, గుంటగలజేరు, కాంచియాకు, తెల్లగంటెన, అనువాని రసములతో ఒకదినము కల్వములో మర్ధించి, సన్నగబిళ్లజేసి అగ్నిపై నునిచి, అప్పడము వలెకాల్చి దానికినాల్గవ భాగము, తామ్రభస్మముకలిపిమర్ధించిచూర్ణముజేసి,మూకుడులో నునిచి, మందాగ్నిని ఎఱ్ఱగ నగువరకు గరిటెతో వేయించి, లేత అరటిఆకులో నునిచి, పొట్లముగగట్టి గోమయములోపాదిగి లఘుపుటంబిడి, స్వాంకశీతలమునదీసి చూర్ణ

ముచేసి దానికి నాలవభాగము, శుద్ధిచేసిన నాభి- కలిపి మర్ధించి, రెండు గురిగింజలయెత్తును, రెండు నిషకములయెత్తు చేతిపోట్ల- వావిలివేరు- అనువాని చూర్ణానుపానముతోడగాని, లేక గుంటగలిజేరాకు రసానుపానముతోడగాని, లేక తేనె యనుపానముతోడగాని, సేవించిన, వాతకాసము నిస్సంశయముగ హరించు.

సద్గురువే,— పిత్తకాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రొమ్ములో మండుట, జ్వరము గలుగుట, నోరెండుట, నోరుచేదుగ నుండుట, కడుదప్పి గలుగుట, పచ్చగ, కారముగ, వమనం బగుట, దగ్గుగలుగుట, శరీరము పాండువర్ణముగ నుండుట, శరీరమున తాపము గలుగుట, ఈలక్షణములుగలది, పిత్తకాసమని తెలియ వలయు.

సద్గురువే,— పిత్తకాస మునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసినరసము- ౧ భాగము, శుద్ధిచేసినగంధకము- ౨ భాగములు, పిప్పళ్లు- ౩ భాగములు, కరకకాయలు- ౪ భాగములు, తానికాయలబెరడు- ౫ భాగములు, అడ్డసరపు ఈనెలు- ౬ భాగములు, గంటుబారంగి- ౭ భాగములు, ఇటుల వీని నెల్ల గ్రహించి, చూర్ణముజేసి, వాయింటాకు కషాయముతో, ౨౧ మారు భావనజేసి, తానికాయల- గింజలంత మాత్రలుజేసి, ఎండించి, యందొక దానిని ప్రాతఃకాలమున తేనెతో సేవించిన, పిత్తకాసము హరించు.

సద్గురువే,— క్షతకాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.



అతిమైథునము జేయుట, కడుభారమును మోయుట, మిక్కుటముగ మార్గము నడుచుట, మల్లయుద్ధము జేయుట, గుఱ్ఱము, యేనుగు మొదలగునవి, పరుగు లిడునప్పుడు వానినడ్డగించి పట్టుట, ఈకారణము వలన, రూక్షగలపురుషునియొక్క రొమ్ముపగిలి దానియందు వాతము ప్రకోపించి దగ్గును గలుగం జేయు, ఈకాసరోగము జనించుటకుముందు పొడిదగ్గుకలిగి, పిదప రక్తయుక్తముగ కఫము బడుట, కంఠము మిక్కుటముగ నొచ్చుట, రొమ్ము పగిలినట్లుండుట, రొమ్ములో సూదులుచే బొడుచునటుల శూలగలుగుట, శూలవలన రొమ్ములో స్పర్శసహనము లేకుండుట, పార్శ్వములయందు గొడ్డలిలో గొట్టునటుల తాపయుక్తమైన శూలగలుగుట, సంధులు పగిలి నటులుండుట, జ్వరము, శ్వాసము, దప్పి, స్వరభేదము గలుగుట, క్షతజన్యకాస వేగము వలన పావురపిట్టవలె గుర్గురు శబ్దము సేయుట, ఈలక్షణములు క్షతకాస లక్షణమని తెలియ వలయు.

సద్గురువే,— క్షతకాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- ౧ భాగము, రజితభస్మము- ౧౪ భాగము, శుద్ధిచేసిన మణిశిల- ౨ భాగములు, శుద్ధిచేసిన హేమమాక్షిక భస్మము- ౨ భాగములు, యిటుల వీనిని కల్వములో నునిచి, చెరుకు- అడ్డసరము అనువాని రసములతో రెండు ఝాములు మర్ధించి, గాజుకుప్పెలో నునిచి, వాలుక యంత్రమున రెండు ఝాములు వండి, స్వాంకశీతలమున దీసి చూర్ణము జేసి, రెండు గురిగింజల యెత్తును, వస, చెంగల్వకోష్టం, పసుపు, సైంధలవణము,

వెలిగారము, అతివస, చిరుబొద్ది, చెన్నచెర్లగడ్డ, త్రికటుకములు- అను వాని యథుప్రమాణము ప్రత్యేకప్రత్యేకముగా చూర్ణముచేసి, గుంటగలిజేరు ఆకు రసముతో ఒకదినముభావనజేసి చూర్ణానుపానముతోడ సేవించిన, క్షుతము వలన జనించిన కాసశ్వాసములు హరించు. మరియు దీనిని మాష ప్రమాణము, హైయనుపానముతోడ సేవించినను, ఎక్కిళ్లు, స్వరభంగము, కాసము హరించు. మరియు దాడిమ బెరడు, త్రిఫలములు, త్రికటుకములు, అను వాని చూర్ణముజేసి దీనికి సమముగ బెల్లము గలిపి, కర్ష ప్రమాణమును సేవించిన, క్షుతకాసము హరించు.

సద్గురువే,— క్షయకాసమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము కృశించుట, శూలగలుగుట, కడుపునొచ్చుట, అరుగకనుండుట, ఎక్కిళ్లుగలుగుట, శుక్లము నశించుట, దగ్గుత్తిక బడుట, శరీరము వణుకుట, అగ్నిమాంద్యము, జ్వరము గలుగుట, కఫము వుండలు గట్టివెడలుట, చకారము వలన కంపువేసుట, కడు పీడగలుగుట, ఉమిసిన నెత్తురు గడ్డలుగట్టి వెడలుట, శ్వాసము గలుగుట, శరీరమునకాంతిలేకుండుట, దప్పిగలుగుట, ఈలక్షణములు గలది, క్షయకాసమని తెలియ వలయు.

సద్గురువే,— క్షయకాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

స్వయమగ్ని యిప్పించ వలయు.

సద్గురువే,— కాసలయందు విశేషహాంశములను భోధించ వలయోను.

శిష్యా,— చెప్పెద వినుము.



౧. రక్తకాసము.
౨. చిప్పికకాసము.
౩. శుక్తికాసము.
౪. ఆమకాసము.
౫. పాండుకాసము.
౬. కృష్ణకాసము.
౭. శ్లేష్మకాసము.
౮. దధికాసము.
౯. శ్లేష్మజిహ్వాకకాసము.
౧౦. కంఠజిహ్వాకకాసము.
౧౧. ఉపజిహ్వాకకాసము.
౧౨. జిహ్వాకకాసము.
౧౩. ఊర్ధ్వకాసము.
౧౪. శ్లేష్మ బంగాళికాసము.
౧౫. కష్ఠకాసము.

సద్గురువే,— రక్తకాసమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

దగ్గిన కఫము వెంట నెత్తురు బడుట, ముక్కున నెత్తురుగారుట, ఱొమ్ములో మండుట, శరీరమున కాంతిలేకుండుట, శరీరము కడు ఉష్ణముగ నుండుట, ఈలక్షణములు గలది, రక్తకాసమని తెలియ వలయు. దీని యందు జ్వరము బలక్షయము గలిగి యుండిన అసాధ్యము.

సద్గురువే,— రక్తకాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అడ్డసరము- శొంఠి- అను వాని కషాయము వాతరక్త కాసములను, అడ్డసరము- పిప్పళ్లు- అను వాని కషా

యము పిత్తరక్తకాసలను, అడ్డసరము- మిరియాలు- అను వాని కషాయము శ్లేష్మరక్తకాసలను, హరింపజేయు. మేక- ఆవు- అను వాని పంచితములను రెండు అడ్డల ప్రమాణముగ్రహించి, అందు రేలచెక్క- ౧౦ పలములు, చంద్రచెక్క- ౧౦ పలములు వైచి, చాతుర్భాగముగ కషాయము కాచి, వడియగట్టి అందు త్రికటుకములు- శెవ్యము- గంటుబారంగి- అక్కలకర్ర- దుంపరాష్ట్రము- లవంగములు- త్రిఫలములు- కలబంద దుంపలు- అనువానిచూర్ణమును- దినుసుకు [ రెండు డబ్బుల ] యెత్తుగలిపి- లేహ్యాపక్వముగవండి- సాంకశీతలమున- తగుమాత్రము- తేనెబోసి- బాగుగ కలియబెట్టి- సాయం ప్రాతః కాలముల- "ఉసిరి కాయంత- సేవింపు చుండిన- రక్తకాసము హరించు. అభ్రకమును చేర్చు కొనవలయు.

సద్గురువే,—— చిప్పిక కాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

నోరు కంపు వేయుట, శరీరము మెఱయుట, అరుచి గలుగుట, శరీరము బరువుగ నుండుట, శరీరకాంతి జెడుట, శరీరము కుష్ఠరోగము పట్టినటులుండుట, అగ్నిమాంధ్యము గలుగుట, ఈలక్షణములతోడ దగ్గును గలిగియుండిన, చిప్పిక కాసమని తెలియ వలయు, దీనియందు ధాతుక్షయము, ప్రధానముగ నుండిన, అసాధ్యము లేకుండిన సాధ్యము.

సద్గురువే,—— చిప్పిక కాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

రసము, నాభి, గంధకము, "తాళకము, "హేమమాక్షికము, వీని నెల్ల శుద్ధిచేసి, సమభాగములుగ కల్వములోను



నిచి, హంసపాదీఆకురసముతో, రెండుఝాములు బాగుగమర్ధించి, గాజుకుప్పెలో నునిచి, వాలుక యంత్రమున రెండు ఝాములు, మృద్వగ్నితో వండి, సాంకశీతలమునదీసి, యందు రెండు గురిగింజల యెత్తును, పది మిరియాలు, ఒక కరకకాయ, అను వానిని యుదకముతో నూరి, దానియనుపానముతోడ సేవించిన, చిప్పిక కాసము- సర్వకాసములు, క్షయరోగము, హరించు. మఱియు నీయౌషధ సేవన వలన, కాసోపద్రవ రహితుండై సుఖముగ నిద్రించు కరకకాయ చూర్ణము ౧౪ సేరు, ఉప్పు అరసేరు, అక్కలకర, దుంపరాష్ట్రము, పంచకోలములు, అను వాని చూర్ణము దినుసుకు ౧౪ తులము, ఇటుల వాని నెల్ల నేకముజేసి, గుంటగలిజేరాకు రసముతో మర్ధించి, భావనచేసి ప్రతిదినము ఉసిరికాయంత చూర్ణమును, తేనెతో సేవింపుచుండిన, చిప్పిక కాసము హరించు.

సద్గురువే,—— శుక్తికాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

అగ్నిమాంధ్యము గలుగుట, కుక్షికలో తెమడ నిలుచుట, అవయవములు శిధిలంబు గలుగుట, ఈలక్షణములు గలది, శుక్తిక కాసమని తెలియ వలయు.

సద్గురువే,—— శుక్తిక కాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము- ౨ భాగములు, శుద్ధిచేసిన స్వర్ణ మాక్షికము- ౩ భాగములు, అభ్రకభస్మము- ౪ భాగములు, శుద్ధిచేసిన తాళకము- ౫ భాగములు, ఇటుల వీని నెల్ల చేర్చి యందు, వస- చెంగల్వకోష్టం- పసుపుచిత్రమూలము- టం

కణక్షారము- సైంధలవణము- శుద్ధిచేసిన వసనాభి- శిరుబొద్ది- చన్నచర్లగెడ్డ- త్రికటుకములు- అనువాని చూర్ణమును దినుసుకు, కర్ష ప్రమాణము చొప్పునగలిపి, గుంటగలిజేరాకు రసముతో ఒకదినము భావనచేసి మాష ప్రమాణమును పన్నెండు పిప్పళ్లు- వావిలాకు అనువాని కషాయములోడ సేవించినను, లేక ఒ గురిగింజలయెత్తు రసపర్పటిని సేవించి, పల్లేరు వేళ్లు- శొంఠి- అను వానిని దంచి, యందు మేకపాలు- సమముగ నుదకము బోసి, పాలు శేషించు వరకు కషాయముకాచి, యందు పిప్పలిచూర్ణమును గలిపి, రాత్రులయందు తాగినను శుష్కకాసము హరించు.

సద్గురువే,— ఆమకాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కడుశీతలము, దగ్గు గలుగుట, పెరుగన్నము నందిచ్ఛ లేకుండుట, తల నొచ్చుట, శరీరము కృశించుట, దప్పి గలుగుట, ఈ లక్షణములు గలది, ఆమకాసమని తెలియ వలయు. ఇది కష్టసాధ్యము.

సద్గురువే,— ఆమకాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసము, నాభి, గంధకము, నేపాళములు, వీనిని శుద్ధిచేసి, సమ భాగములుగ కల్వములో నునిచి, జిల్లేడు వేళ్ళ కషాయముతో, మూడు ఝాములు మర్ధించి, ముద్దజేసి జిల్లేడివేళ్ళ కషాయముచే డోలాయంత్రమున నొక ఝాము వండి, గురిగింజలంత మాత్రలు చేసి ఎండించి, యందొక దానిని, సేవించిన ఆమకాసము హరించు ఇది చంద్రనాధునిచే నిర్మింప బడియె.



సద్గురువే,— పాండుకాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శరీరము పాండు వర్ణముగ నుండుట, రాత్రులయందు మిక్కుటముగ దగ్గు గలుగుట, పగటియందు దగ్గు లేకుండుట, ఈలక్షణములు గలది, పాండు కాసమని తెలియ వలయు.

సద్గురువే,— పాండు కాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- అభ్రకభస్మము- శుద్ధిజేసిన ఇంగిలీకము- శుద్ధిచేసిన నాభి- శుద్ధిచేసిన తాళకము- వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, హంసపాదియాకు కషాయముతో రెండు దినములు మర్ధించి, కుక్కుటపుటంబిడి, సాంకశీతలమున దీసి, చూర్ణముజేసి, మాష ప్రమాణమును తేనె- పిప్పలితో సేవించిన, పాండు కాసము, సర్వ కాసములు, హరించు. ఇది గహననాధునిచే లోకహితార్థమై నిర్మింప బడెను.

సద్గురువే,— కృష్ణ కాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రాత్రులయందు, మిక్కుటముగ దగ్గుగలుగుట, నిదురబట్టకుండుట, రాత్రులయందు దుఃఖము గలుగుట, శరీరము నలుపు బారియుండుట, యీలక్షణములు గలది, కృష్ణకాసమని తెలియ వలయు.

సద్గురువే,— కృష్ణకాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన నాభి, శుద్ధిచేసిన రసము, అభ్రకభస్మము, శుద్ధిచేసిన గంధకము, త్రికటుకములు, శుద్ధిచేసిన

ఇంగిలీకము, సైంధలవణము, లవంగములు, మోడి, వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, హంసపాదియాకు రసముతో నొకదినము మర్ధించి, కుక్కుటపుటంబిడి, స్వాంకశీతలమున దీసి చూర్ణముచేసి, మాషప్రమాణమును తేనె- పిప్పలితో సేవించిన, కృష్ణ కాసము, సర్వకాసములు, శీఘ్రముగ హరించు.

సద్గురువే,— శ్లేష్మకాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కుతికలో తెమడకట్టుట, ఎల్లప్పుడు శరీరమున శ్లేష్మము వ్యాపించియుండుట, రేయింబగలు దగ్గుగలుగుట, ఈలక్షణములు గలది, శ్లేష్మవాతమని తెలియ వలయు.

సద్గురువే,— శ్లేష్మకాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెదవినుము.

రసభస్మము- శుద్ధిచేసిననాభి- ఇవి సమభాగములు, బోళము- శుద్ధిచేసిన హరిదళము- శిరుబొద్ది- చిత్రమూలము- చేమ బీరవిత్తులు- శుద్ధిజేసిన హేమామాక్షికము- పసపు- వ్రాకుడు- యవక్షారము- చన్నుచర్లగడ్డ- జిలకర- సైంధలవణము- యష్టిమధుకము అను వాని చూర్ణము దినుసుకు రెండు భాగములు, ఇటుల వీనిని కల్వములో నునిచి, అల్లపు రసముతో ఏడుదినములు మర్ధించి, నీడనెండించి, పిదప ఏడుదినములు చిత్రమూల రసముతో భావనజేసి, రేగు గింజలంత మాత్రలుచేసి, యందొకదానిని త్రికటుకములు- చిత్రమూలము- దేవదారు- దుంపరాష్ట్రము- వాయువిళంగములు- త్రిఫలములు- తిప్పతీగె- అనువానిని సమ భాగములుగ చూర్ణముజేసి, దానికి సమముగ పంచదార కలిపి, ఈయనుపానముతోడ



సేవించిన, శ్లేష్మకాసము, శ్వాసము, పాండువు, వీనిని నిర్మూలముజేయు.

సద్గురువే,— దధికాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

దగ్గుగలుగుట, పెరుగునం దిచ్ఛలేకుండుట, రాత్రులయం దధికముగదగ్గు, పగటియందు నిద్రగలుగుట, ఈలక్షణములుగలది, దధికాసమని తెలియ వలయు.

సద్గురువే,— దధికాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము- పిప్పళ్లు- కరక్కాయలు- గచ్చపలుకులు- అడ్డసరము- యష్టిమధుకము- వీనిని సమ భాగములుగ చూర్ణజేసి, వానిటాకు కషాయముతో ౨౧ మారుభావనజేసి, ఎండించి చూర్ణముజేసి, మాడ యెత్తును, తేనెతో సేవించిన, దధికాసము హరించు.

సద్గురువే,— శ్లేష్మ జిహ్వాక కాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నాలుక యందు, మండలములు, పొక్కులు గలుగుట, శరీరమున దురద గలుగుట, కఫము ఒగరుగ వెడలుట, శరీరము వివర్ణముగ, శిథిలముగనుండుట, మాటలాడుటకు శక్తి లేకుండుట, నిదుర బట్టకుండుట, రేయింబగలు దిగులు చుండుట, చెవులు వినరాకుండుట, ఈలక్షణములు గలది, శ్లేష్మజిహ్వాక కాసమని తెలియ వలయు, ఇది అసాధ్యము.

సద్గురువే,— శ్లేష్మ జిహ్వాక కాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసినతాళకము- శుద్ధిచేసిన మణిశిల- వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, అడ్డసరపాకు రసము తో నొకదినము మర్ధించి, పల్లేరువేళ్ల రసములో ఒక దినము భావనజేసి, గాజుకుప్పెలోనునిచి, వాలుక యం త్రమున రెండు ఝాములు వండి, స్వాంకశీతలమున దీసి కల్వములో నునిచి, చూర్ణము చేసి, దానికి సమముగ త్రికటుక చూర్ణము, త్రికటుక చూర్ణమునకు సమముగ వావిలివేళ్లచూర్ణము గలిపి, మర్ధించి, యందు మాషప్ర మాణమును తక్కాలి- కరక్కాయ- అను వాని కషాయ ములో తేనె- కలిపి, ఈ అనుపానముతోడ గాని, లేక పల్లేరువేళ్ల కషాయములో త్రికటుక చూర్ణమును గలిపి, ఈ యనుపానముతోడగాని, సేవించిన, శ్లేష్మజిహ్వక కాసము హరించు.

సద్గురువే,— కంఠ జిహ్వక కాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నాలుక విషతుల్యముగ నుండుట, దగ్గుగలుగుట, వాం తి, మూర్ఛ, బడలిక గలుగుట, నిదుర బట్టకుండుట, తిరు గు లాడుట, ఈలక్షణములు గలది, కంఠ జిహ్వక కాస లక్షణమని తెలియ వలయు.

సద్గురువే,— కంఠ జిహ్వక కాసమునకు అవుషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

గుంటగలిజేరాకుచూర్ణములో, తేనె గలిపి, ముద్ద చే సి దానిని నోటిలోనునిచి కొని రసము మ్రింగుచుండిన, కంఠజిహ్వక కాసము, హరించు.

సద్గురువే,— ఉపజిహ్వక కాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.



నాలుకపై నాలుక మొలచినట్లుండుట, అన్నమును భుజించుటకు శక్తిలేకుండుట, రాత్రులయందు మిక్కి టముగ దగ్గు గలుగుట, ఈలక్షణములు గలది, ఉపజి హ్వక కాసమని తెలియ వలయు. ఇది హరించుటకై కృష్ణ కాసమునకు జెప్పబడిన, రసేంధ్రఘుటికను ఆరునె లలు సేవింప వలయు. మరియు ఉపజిహ్వక కాసము పురుషునికి జనించినయెడల, కుడిచన్నుమొనకు, మూడు వ్రేళ్లక్రింద రక్షవేయ వలయు. స్త్రీకైనయెడల, ఎడమ చన్నుమొనకు, మూడు వ్రేళ్లక్రింద చంకలో రక్షవేయ వలయు. లేక చిత్రమూలపువ్రేళ్ల పట్టునుదెచ్చి, గట్టిగ గట్టి దానిపై కొట్టుల పిండిని అణచి, దానిపై రావియా కుల విస్తరను పొదిగి దానిపై పుట్టమన్ను పూసి, యెం డించి, పుట్టమన్ను ఇటికె నగువరకు పుటంబిడి దీసి, యం దలి పిండిని ప్రతిదినము సేవింపుచుండిన, నాలుగు మాస ములలో ఉపజిహ్వక కాసము హరించు.

సద్గురువే,— జిహ్వక కాసమునకు లక్షణమెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

నాలుక కఫముచే పూయంబడి నటులుండుట, మాట లాడుటకు శక్తి లేకుండుట, శరీరము కృశించుట, నిదు రబట్టకుండుట, రాత్రులయందు దగ్గు గలుగుట, ఈల క్షణములు గలది, జిహ్వక కాసమని తెలియ వలయు.

సద్గురువే,— జిహ్వక కాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము- లోహభ స్మము- శుద్ధిచేసిన నాభి- చిత్రమూలము- ఆకుపత్రి- లవంగములు- రేణుకలు- తుంగముస్తలు- మోడి, నాగ

కేసరములు- త్రిఫలములు- త్రికటుకములు- తామ్రభస్మము- ఇవి సమభాగములుగ- వీనినన్నిటికి రెండింతలు బెల్లము- ఇటుల నేకముచేసి- బాగుగ మర్ధించి సెనగగింజలంతమాత్రలుజేసి సేవించిన, జిహ్వాకకాసము- గుల్మము- ప్రమేహము- విషమజ్వరము- మూత్రకృచ్ఛము- మూఢగర్భము- ధారుణమైన వాతరోగము, వీనిని హరింపచేయు.

సద్గురువే,—— ఊర్ధ్వకాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

తీవ్రమైన వాతము, శ్లేష్మమునాకర్షించుట, అనగా ఉబ్బసము గలుగుట, మేఘములావరించి, యుండునపుడు నికృష్టముగ ఉబ్బసము గలుగుట, ఈలక్షణములు గలది, ఊర్ధ్వకాసమని తెలియ వలయు. దీనిని కొందరు మేఘరంజి యనియు, వచించెదరు.

సద్గురువే,—— ఊర్ధ్వకాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన గంధకము- త్రికటుకములు- అభ్రకభస్మము- కటుకరోహిణి- శుద్ధిచేసిన తాళకము- వీనిని సమభాగములుగ కల్వములోనునిచి పంచకోల కషాయముతో మూడుదినములు మర్ధించి, మూసలోనునిచి,చీలను న్ను లేపనముజేసి బూదర యంత్రమున పుటంబిడి సాంకశీతలమున నీసిగురిగింజయెత్తును, తేనెతో సంవత్సరమును సేవింపుచుండిన, ఊర్ధ్వకాసము [ అనగా ఉబ్బసము] హారించు.

సద్గురువే,—— శ్లేష్మ భంగాళి కాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.



నోట మేక తేమడవలె వెళ్లుట, శరీరము నేత్రములు పచ్చగ నుండుట, శ్లేష్మప్రకోపము వలన చెవుడు గలుగుట, తబ్బిబ్బు లాడుట, మూర్ఛ, భ్రమ, ఆయాసము గలుగుట, నాలుక శ్లేష్మముతో పూయంబడి నట్లుండుట, ఈలక్షణములుగలది, శ్లేష్మభంగాళియని తెలియ వలయు.

సద్గురువే,—— శ్లేష్మ భంగాళి కాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

రామములకపండు- ఉసిరికెపప్పు- ఇంగువ- పిప్పళ్లు- వీనినీ సమభాగములుగ చూర్ణముజేసి, తేనెలో సేవించిన, మూలరోగము, శ్లేష్మ భంగాళీ కాసము, శీఘ్రముగ హరించు.

సద్గురువే,—— కుష్ఠకాసమునకు లక్షణమెట్టిది.

శిష్యా,—— చెప్పెదవినుము.

ఉలికి పడుట, ఆకారము చెడుట, అంగములు నొచ్చుట, శరీరమున దురద గలుగుట, శరీరము పాండువర్ణముగ నుండుట, ఈలక్షణములు గలది, కుష్ఠకాసయని తెలియ వలయు.

సద్గురువే,—— కుష్ఠకాసమునకు అవుషధమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

రసము- గంధకము- మైలుతుత్తము- వెలిగారము- ఇంగిలీకము- తాళకము- వీనిని శుద్ధిజేసి, సమ భాగములుగ కల్వములోనునిచి, గలిజేరు వేళ్లరసముతో మూడు ఝాములు మర్ధించి, గలిజేరు వేళ్లరసముతో డోలాయంత్రమున నొక ఝాము వండి, ౨ గురిగింజల యెత్తును, తేనెతో ప్రతిదినము సేవింపుచుండిన, కుష్ఠకాసము, హ

రించు.

సద్గురువే,— సర్వకాసములకు ఒకటే అవుషధముగ యుండునట్లు బోధించ వలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము- ౧ భాగము, తామ్ర భస్మము- ౨ భాగములు, అభ్రకభస్మము- లోహభస్మము- కాంతభస్మము- స్వర్ణభస్మము- రజితభస్మము- శుద్ధిచేసిన వసనాభి- ఇవి దినుసు యొకటింటికి ఒక్కొ-క భాగము, ఇటుల వీని నెల్ల కల్వములో నునిచి, హంసపాది ఆకురసముతో ఒక దినము మర్ధించి, ముద్దజేసి యెండించి, గాజుకుప్పెలో నునిచి, దానిపై చీలమన్ను లేపనము చేసి, ఎండించి, వాలుకయంత్రములో నునిచి, మందాగ్నితో మెల్లగ వండి, సాంకశీతలమున దీసి నాలుగు గురిగింజల యెత్తును, పిప్పళ్లు- అల్లపు రసము- అను వాని యనుపానముతోడ సేవించిన, సన్నిపాతక్షయము, ౧౩ సన్నిపాతములు, ఆమవాతము, ధనుర్వాతము, శృంఖలావాతము, ఆఢ్యవాతము, పంగువాతము, కఫవాతము, అగ్ని మాంధ్యము, కటివాతము, సర్వశూలలు, గుల్మశూల, ఉదావర్తము, కడుబలిష్ఠమైన గ్రహణీరోగము, ప్రమేహము, సర్వ ఉదర రోగములు, అశ్మరీరోగము, మూత్రకృచ్ఛము, మలబద్ధకము, భగంధరము, బలిష్ఠమైనవిద్రధులు, శ్వాసము, కాసము, అజీర్ణము, జ్వరములు, కామిల, పాండురోగము, శిరోరోగము, నిస్సంశయముగ నశించుటయేగాక, అనుపాన విశేషమువలన సర్వరోగముల నశింపచేయు.



సద్గురువే,— కాసవిషయములు బోధించినమేలకు శ్వాసవిషయములను తెలియ పరచవలెను.

శిష్యా,— చెప్పెద వినుము.

శ్వాసయందు అయిదువిధముల రూపములు.

సద్గురువే,— వాటినామములను వేరువేరున చెప్పండి.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. మహాశ్వాసము.
౨. ఊర్ధ్వశ్వాసము.
౩. చిన్నశ్వాసము.
౪. తమకశ్వాసము.
౫. క్షుద్రశ్వాసము.

సద్గురువే,— మహాశ్వాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతము, పైకిఈడువబడుటవలన, మనుజుడు, కడు దుఃఖితుడై మదించిన వృషభమును బంధించుట వలన, గొప్పశబ్ధము చేయుమాడ్కి-, శ్వాసమును, విడుచుచు, తేయింబగలు శ్వాసమువలన పీడితుడుగ నుండుట, శాస్త్రము, శాస్త్రార్థ నిశ్చయము, నశించుట, ఒకానొకప్పుడు నేత్రములు దిరుగుట, నేత్రములు, నోరు తెరచికొని జడముగ నుండుట, జలమలాధులు, వెడలకుండుట, మాట్లాడుటకు శక్తిలేకుండుట, లేకమాట్లాడినను హీనస్వరముగ మాటలాడుట, మనస్సుఖిన్నంబగుట, దూరముగ నుండునపుడె శ్వాసవేగము, తెలియ వచ్చుట, ఈలక్షణములు గలది, మహాశ్వాసమని తెలియవలయు. ఇది గలవాడు నశించు.

సద్గురువే,— ఊర్ధ్వశ్వాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

దీర్ఘకాలమువరకు- ఊర్ధ్వశ్వాసము వెడలుచుండుట, ఊర్ధ్వశ్వాసమునుదించుటకు- శక్తిలేకుండుట-నోరు- నేత్రములు- నాసికా రంధ్రములు- కర్ణరంధ్రములు- కఫముచే నడ్డగింపంబడుట- వాత ప్రకోపము వలన, పీడితుడై పొడవుగ చూచుచు చంచలమైన దృష్టితో- ఇటు- అటు- చూచుట- మూర్ఛ- వేదన- అనువాని వలన- కడు పీడితుడుగ నుండుట- నోరెండుట- ఎల్లప్పుడు- చేనియందాసక్తిలేకుండుట- ఈలక్షణములు గలది, ఊర్ధ్వశ్వాసమని తెలియ వలయు,

సద్గురువే,— ఊర్ధ్వశ్వాసమని చెప్పితి రేఅప్పుడు,అధోశ్వాసమున్నదా.

శిష్యా,— బాగుగ అడుగుచున్నావు చెప్పెద వినుము.

ఊర్ధ్వశ్వాసము, ప్రకోపించుటవలన అధోశ్వాసము నడ్డగింపంబడు, అనగాహృదయమునందే నడ్డగింపంబడుననుట, లేక శ్వాసమనగా, అధోముఖమును జెందకుండు, దానివలన, రోగిమోహమును, బడలికను జెందు, ఈఊర్ధ్వశ్వాసము, ప్రాణముల హరింపంజేయు.

సద్గురువే,— చిన్నశ్వాసమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నిలిపి, నిలిపి, శ్వాసమును విడుచుట, శక్తికొలది శ్వాసము విడువ యత్నించినను, సాధ్యపడ కుండుట, లేక క్లేశమును చెందిశ్వాసమును విడుచుట, ఆరొమ్ములో గొడ్డలితో ఛేదించు నటుల, పీడగలుగుట. కడు ఉబ్బరము, చెమట, మూర్ఛ, అను వానితో పీడింప బడుట, పొత్తికడుపు యందు, మండుట, నేత్రములను, గిరగిర త్రిప్పుట, లేక, సత్వహీనుడై నేత్రములు చలింపక నిట్ర



బొడిచి కొనుట, శ్వాసమును పలుమారు, విడుచుట వలన, క్షయించుట, ఒకనేత్రము, ఎఱ్ఱగనుండుట, మనస్సు ఖిన్నమగుట, నోరెండుట, కాంతిచెడుట, వదరుట, సంధిబంధములు శిధిలంబగుట, ఈలక్షములు గలది, చిన్నశ్వాసమని తెలియవలయు. యిదిగలవాడు కడుశీఘ్రముగ ప్రాణములను విడుచు.

సద్గురువే,— తమకశ్వాసమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతము,మెడ,శిరము, అనువానినాశ్రయించి, నభోముఖముగ స్రోతోమార్గములంజెంది కఫమును ప్రకోపింపంజేసి•కఫమువలన నడ్డగింప బడినదై పడిశమును గొంతులో,గురుగుర శబ్దమును గలుగంజేయుచు కడుతీవ్రవేగయుక్తమయినహృదయమును, ప్రపీడకమయినశ్వాసమును గలుగం జేయుట, దాని వేగము వలన మోహమును జెంది మిక్కుటముగ దుఃఖించుట, నిశ్చేష్టితుండగుట, పలుమారు దగ్గుటవలన, మోహమును జెందుట కఫము వెడలకుండు నప్పుడు, కడుపీడంజెందుట, కఫము వెడలిన పిదప, కొంతకాలము సుఖముగనుండుట, మరల కంఠములో కఫముజేరుట వలన, దురద గలుగుట, కడు కష్టముచే మాటలాడుట, శ్వాస పీడవలన పరుండినను నిదుర రాకుండుట, పరుండి యుండినను వాతము యిరు పార్శ్వముల నీడ్చుట, కూర్చుండి యుండిన సుఖముగ నుండుట, ఉష్ణపదార్థ సేవన వలన సంతోషమును జెందుట, కండ్లుఉబ్బుట,నుదుటచమటబట్టుటవలన,కడుపీడంజెందినటుల తోచుట, నోరెండుట, పలుమారు శ్వాసము వెడలుట, ఏనుగపై గూర్చుండి యుండు వాని శరీరము

కదలునటుల పలుమారు కదలుట, మేఘములు, వర్షము, సలి, తూర్పు గాలి, కఫకరపదార్థ సేవన, అనువాని వలన శ్వాసము వృద్ధి జెందుట, ఈలక్షణములు గలది, తమక శ్వాసమని తెలియ వలయు. ఇది యాప్యము నూతనముగ జనించిన సాధ్యము.

సద్గురువే,— క్షుద్ర శ్వాసమునకు లక్షణమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

రూక్షపదార్థ సేవన, ఆయాసము, వీనివలన ఒకేంత శ్వాసము జనించి కోష్ఠగతవాతము నూర్ధ్వముగ జేసి, కడుదుఃఖమును, శరీరమున కెవ్విధమైనబాధను ప్రాణవియోగమును ఊర్ధ్వశ్వాసాదులయందుగలదుఃఖములను, గలుగం జేయక, భోజనపానాదికముల గతిని నిరోధింపక, ఇంద్రియముల కెవ్విధమైన వ్యథయును కలుగం జేయక, నుండునది క్షుద్రశ్వాస మనంబడు.

సద్గురువే,— అయిదు శ్వాసములయందు సాధ్యాసాధ్యములను బోధించవలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

క్షుద్రశ్వాసము-సాధ్యము, మరియు సత్వముగలవానియొక్క మహాశ్వాసాదులు అల్పలక్షణయుక్తంబులుగ నుండిన-సాధ్యంబు, అందుక్షుద్రశ్వాసము-కడు సాధ్యంబు, మరియుతమకశ్వాసము- కష్టసాధ్యంబు, మహాశ్వాసము-ఊర్ధ్వశ్వాసము- చిన్నము- అననీమూడు శ్వాసములు-సంపూర్ణలక్షణయుక్తంబులుగనుండిన- అసాధ్యంబులు, మరియు దుర్బలునికి జనించిన- తమక శ్వాసము- అసాధ్యంబు.

సద్గురువే,— ఇట్టిశ్వాసములయందు సామాన్య లక్షణములను తెలియచేయ వలయును.



శిష్యా,— చెప్పెద వినుము.

పంచవిధ శ్వాసములలోవికృటముగ శబ్దముగలది-మహాశ్వాసమనియు, ఊర్ధ్వదృష్టిగలది-ఊర్ధ్వశ్వాసమనియు, నిలిచి, నిలిచి, శ్వాసమువచ్చునది- చిన్నశ్వాసమనియు, నేత్రములుగనుపడక, భ్రమసినట్లుండునది-తమకశ్వాసమనియు, స్వల్పముగనొప్పిగలది క్షుద్రశ్వాసమనియు, తెలియవలయు. అందుక్షుద్రశ్వాసము సాధ్యము, తమకశ్వాసము, యాప్యము, మహాశ్వాసము, ఊర్ధ్వశ్వాసము చిన్నశ్వాసము అననీమూడును మృత్యుప్రదంబులు.

సద్గురువే,— ఇట్టి శ్వాసములకు ఉపద్రవ లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కాసము వృద్ధిజెందుట వలనగాని, లేక వాతపిత్త శ్లేష్మములు ప్రకోపించుటవలనగాని, శ్వాసము జనించి, ఆమాతిసారము, ఓకర, దప్పి, పాండువు, జ్వరము, అను వానితోగూడి, శ్లేష్మ నాశ్రయించి ఆమాశయములోనుండి శ్వాసమును గలుగంజేయు. (వాని పూర్వరూపంబులెవ్వియనిన) ప్రక్క-శూల, అరోచకము, కడుపుబ్బరము గలుగుట, కుతికెలో శ్లేష్మము గట్టి పగిలినటుల నొచ్చుట, శ్వాసము వలన అన్నమును కుడువలేకుండుట, వాతముదుష్టంబై తొలుత, క్షుద్రశ్వాసమును గలుగంజేసి, తాను శమింప కుండుట, అనునివి ఈ పూర్వరూపములతోడ, శ్వాసమువృద్ధిజెంది, శరీరముగృశించియుండినను, లేక కడుతీవ్ర వేగముగల శ్వాసముజనించి, ప్రాణములపీడింపుచుండినను, లేకశ్వాస వేగము శమింపక, అంతర్వేగముగలశ్వాసముగలిగియుండినను, ఈలక్షణము

లుగల మహాశ్వాస రోగములు అసాధ్యములని తెలియ వలయు. ఈలక్షణములు లేకుండెడి శ్వాస రోగములే సాధ్యములని నెఱిగి చికిత్సింప వలయు.

సద్గురువే,— కంఠమందు ప్రాణము వచ్చినను చికిత్స చేయమని చెప్పితిరే అందులబట్టి ఔషధమును బోధించ వలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము- ౪ భాగము, యీ రెంటిని కల్వములో నునిచి, కలబంద రసముతో నొకఝాము మర్ధించి, ౧౪ భాగము, శుద్ధిచేసిన తామ్రపు రేకులకు లేపనముజేసి, ఎండించి, హండికా యంత్రమున ఒక దినము వండి, స్వాంకశీతలము న దీసి, కల్వములో నునిచి, చూర్ణము జేసి, రెండు గురిగింజలయెత్తు సేవించిన, శ్వాసమును, పాపరవేరు- దేవదారు- త్రికటుకములు- పంచదార- అను వాని చూర్ణానుపానము తోడ సేవించిన, ఊర్ధ్వశ్వాసమును, నిష్క ప్రమాణము కటుకరోహిణి చూర్ణము, తేనె- అనువాని యనుపానముతోడగాని, లేక నిష్క ప్రమాణము మిరియాలు- దాడిమవిత్తులు- బెల్లము- అను వానిని నూరి, దాని యనుపానముతోడగాని, సేవించిన, శ్వాసమును అరోచకమును హరించు.

మరియు.

ధాన్యాభ్రకము- రసము- గంధకము- వీనిని శుద్ధిచేసి సమభాగములుగ కల్వములో నునిచి, తెల్లఉత్తరేణిరసముతో నొకదినము మర్ధించి, ఇనుపపాత్రలో నునిచి పాతనాయంత్రమున పాకముచేసిన, యిది, యూర్ధ్వ యంత్రమున కెగయును, దానిని దీసికొని, యందొక గురిగింజ



యెత్తును, నిష్క ప్రమాణము కటుకరోహిణి, తేనె అనువాని యనుపానముతోడగాని, నిష్క ప్రమాణము మిరియాలు, దాడిమవిత్తులు, బెల్లము, అనువానిని నూరిముద్ద చేసి, దానితోడగాని సేవించిన, ౫ శ్వాసములు, అరోచకములు, హరించు.

మరియు.

గంటుబారంగి- దశమూలములు- కరక్కాయలు- వీనిని దినుసుకు ౧౦౦ పలములు చొప్పున నొకబాండములో వైచి, ౧౨౦౦ పలములు నీళ్లుబోసి నాలవభాగము, మిగులు నటుల కషాయము గాచి, వడియగట్టి, యందు బెల్లము-౫౦ పలములు, కరక్కాయతోపెకెలు- ౫౦పలములు వైచి, మరల మందాగ్నితో చిక్కగ నగువరకు పాకముచేసి, చల్లారినపిదప, తేనె- ౬ పలములు, త్రికటుకములు-దాల్చినిచెక్క- ఆకుపత్రి- ఏలకులు- అను వాని చూర్ణము, దినుసుకు నొక్కొక పలము, యావక్షార చూర్ణము ౨ కర్షములు కలిపి, లేహ్యమును సిద్ధపరచి యందర్ధపలము, ఒకకరక్కాయ ప్రమాణము, ప్రతిదినము ప్రాతఃకాలమున సేవించిన, భయంకరమైన శ్వాసము, ౫ విధకాసములు, మూలవ్యాధి, అరోచకము, గుల్మము, అతిసారము, క్షయము, వీనిని నశింపం జేయుటయేగాక, స్వరము, వర్ణము, అగ్నిదీపనము, అనువానిని సహాగలుగంజేయు.

సద్గురువే,— ఇదివఱలో కాస, శ్వాస, విషయములను బట్టి నాబుద్ధికి గోచరమగునట్లు బోధించితిరి అయినను ఎక్కిళ్లు, కలుగుటకు కారణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

దాహజనక ద్రవ్యములు, జడకర ద్రవ్యములు, మల బద్ధకర, రూక్షకర ద్రవ్యములు, జికటగలపదార్థములు, వీనిని భుజించుట వలన, శీతాన్న పానముల సేవించుట వలన, శీతోదకముతో స్నానము జేయుట వలన, పరుగు లిడుటవలన, ఎక్కిళ్లు జనించు.

సద్గురువే,— ఎక్కిళ్లకు గుణము లెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

కంఠము, రొమ్ము, అను వానియందు జడత్వము గలుగుట, నోరువగరుగనుండుట, కడుపులో ఆరాటము గలుగుట, ఇదిఎక్కిళ్ళకు పూర్వ రూపంబులు.

సద్గురువే,— ఎక్కిళ్లయందు భేదము లున్నవా.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతము కఫముతో గలసి. [ అనగా ఎక్కిళ్లి. ]

౧. అన్నజహిక్క.

౨, యమళహిక్క.

౩. క్షుద్రహిక్క.

౪. గంభీరహిక్క.

౫. మహాహిక్క.

౬. అసాధ్యహిక్క. [ అన ] ఆరు విధములు.

సద్గురువే,— అన్న జహిక్కమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అన్నపానాదులు మిక్కుటముగ సేవించుట వలన, వాతంబకస్మాత్తుగపీడింపబడినదై, ఊర్ధ్వగతంబై,ఎక్కిళ్లను గలుగంజేసిన, అన్నజహిక్కయని తెలియవలయు.

సద్గురువే,— యమళహిక్కమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.



చిరకాలముమీద ఎక్కిళ్లు రెండుగ, గలసి కడుతీవ్రముగ వచ్చుట, శిరము, కంఠము వణుకుట, ఈలక్షణములు గలది, యమళ హిక్కయని తెలియ వలయు.

సద్గురువే,— క్షుద్రహిక్కమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

చిరకాలముమీద ఎక్కిళ్లు, మంద వేగముగ వచ్చుట, జత్రుమూలములలోనుండి జనించుట, ఈలక్షణములు గలది, క్షుద్రహిక్కయని తెలియ వలయు.

సద్గురువే,— గంభీరహిక్కమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఎక్కిళ్లు, బొడ్డువద్ద నుండి లేచి, గంభీర శబ్ధమును గలుగం జేయుట, దప్పి, జ్వరము, మొదలగు పలు నుపద్రవములతో గూడి, భయంకరముగనుండుట, ఈలక్షణములు గలది, గంభీర హిక్కయని తెలియ వలయు.

సద్గురువే,— మహాహిక్కమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రొమ్ము, నాభి, పొత్తికడుపు, మొదలగు మర్మస్థలములయందు పీడగలుగుట, ఎల్లప్పుడు ఎక్కిళ్లు వచ్చుట, సర్వాంగములు వణుకుట, ఈలక్షణములు గలది, మహాహిక్కయని తెలియ వలయు.

సద్గురువే,— అసాధ్యహిక్కమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

క్షుద్రజ, అన్నజములను సాధ్యహిక్కలోపలగా,ఎక్కిళ్లు వేగము వలన నేత్రములు విస్తరించి ఊర్ధ్వదృష్టి గలిగి ఎల్లప్పుడు మోహమును జెందుచుండు హిక్కరోగిని శరీరక్షయము, అన్నద్వేషము పలుమారు ఎక్కిళ్లు

గల, హిక్కారోగిని వైద్యుడువర్జింప వలయు.

సద్గురువే,— హిక్కలయందు సాధ్యా సాధ్యములున్నవా.

శిష్యా,— చెప్పెద వినుము.

ఎక్కిళ్లు వేగములోగూడి జంటగ వెడలిన యమళహిక్కయనియు మహాధ్వనితో గూడి వెడలిన మహాహిక్కయనియు నాభినుండి వెడలిన గంభీర హిక్కయనియు, మందవేగములోగూడి పలుమారు వెడలుచుండిన క్షుద్రజహిక్కయనియుఅన్నపానాదులువలనఎక్కిళ్లుజనించిన, అన్నజ హిక్కయనియు తెలియ వలయు. అందు యమళహిక్క, మహాహిక్క, గంభీరహిక్క, అననీమూడునసాధ్యంబులు,క్షుద్రజహిక్కి,అన్నజహిక్క, అననీరెండును సాధ్యంబులు.

సద్గురువే,— ఎక్కిళ్లకు మేఘమండల అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసము- గంధకము- వీనినీ శుద్ధిజేసి సమభాగములుగ కల్వములో నునిచి, చిత్రమూలవేళ్ల రసముతో మర్ధించి, వజ్రమూసలో నునిచి, భూదర యంత్రమున పుటం బిడిన, యది భస్మంబగు, పిదప దానినీ సాంకశీతలమున దీసి, మరల కల్వములో నునిచి, దశమూల కషాయముతో రెండు ఝాములు భావన జేసి, రెండు గురిగింజల యెత్తు, శొంఠి- పిప్పళ్లు- గంటుబారంగి- పుష్కరమూలము- కచ్చూరములు- వీనిని దినుసుకు కర్ష ప్రమాణము చొప్పున చూర్ణము జేసి, దీని కెనిమిదవపాలు పంచదార కలిపి, యాయనుపానముతోడ సేవించిన, ఎక్కిళ్లు, శ్వాసము, జ్వరము, హరించు. ( మరియు నీరసమును చిత్రమూలవేళ్లరసముతో సేవించిన, యమళహిక్క హరించు. )



సద్గురువే,— ఎక్కిళ్లకు యోగవాహక అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- తామ్రభస్మము- వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, నిమ్మపండ్ల రసముతో నొకదినము మర్ధించి, బట్టనమూటగట్టి వేష్టికాయంత్రములో నునిచి, ఆరింతల గంధకము- జీర్ణంబగు వఱకు పుటంబిడి, కల్వములో నునిచి, కొండ పిండివేళ్లు- పొన్నగంటివేళ్లు- వీని రసములతో ప్రత్యేకముగ మర్ధించి, ముద్దచేసి, దానిపై, కొండపిండాకును నూరి, లేపనము చేసి, ఎండించి పిదప పొన్నగంటి సమూలమును నూరి, దళముగ లేపనము చేసి, యెండ నెండించి, పాతనాయంత్రమున నొకజాము పుటంబిడి, సాంకశీతలమున దీసి రెండు గురిగింజలయెత్తును, దశమూల కషాయముతోగాని, సేవించిన, యమళహిక్క మొదలగు సర్వహిక్కలు స్వరభంగము, శ్వాసము, హరించు.

సద్గురువే,— గంధామృతమునకు అవుషధమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- గంధక తైలముతో మర్ధించి, పిదప, రసమునకు, నాలవ భాగము, శుద్ధిచేసిన వెలిగారమును కలిపి, మరల మర్ధించి, బట్టలోనునిచి మూటగట్టి, దీనిని శుద్ధిచేసిన గంధకములోబెట్టి, వేష్టికా యంత్రమున, ఆరింతల గంధకము, జీర్ణం బగువఱకు పుటంబిడి, మూడు గురిగింజలయెత్తు, తేనెతో సేవించిన తోడనే, తిప్పతీగె, చిత్రమూలము, ఉలవలు, అనువాని. కషాయమును ద్రాగిన, ఎక్కిళ్ళు హరించు.

సద్గురువే,— ఎక్కిళ్ళకు నిదిగ్ధికాది చూర్ణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఉసిరికాయంత వ్రాకుడు వేళ్ళముద్దలో, వేల్చిన యింగువ, పిప్పళ్లు-అనువాని చూర్ణమును, తేనెను, గలిపి సేవించిన శ్వాసము, ఎక్కిళ్లు తక్షణమున హరించు.

సద్గురువే,— ఎక్కిళ్ళకు, కుళీరాది కషాయ మెట్లు.

శిష్యా,— చెప్పెదవినుము.

కర్కాటకశృంగి, యష్టిమధుకము, కొత్తిమెర్లు, ఏలకులు, వట్టివేరు, తక్కోలపుట్ట, త్రిఫలములు, మారేడు వేరు, వీనిని సమ భాగములుగ దంచి, కషాయము గాచి, సేవించిన ఎక్కిళ్లు, వాంతి, హరించు.

సద్గురువే,— విభీతికాది కషాయమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

తానికాయలు- తుంగముస్తెలు- ఉసిరికెపప్పు- శొంఠి- గంటుబారంగి- పిప్పళ్లు- కరకాయలు- వీనిని సమభాగములుగ దంచి, కషాయముకాచి సేవించిన, వాతము- శ్వాసము- వాంతి- ప్రబలమైన కాసములు, ఎక్కిళ్లు, హరించు.

సద్గురువే,— ఎక్కుళ్ళకు వ్యాఘ్రాది కషాయమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ములకవేళ్లు, రేగడిదూలవేళ్లు, గంటుబారంగి, మారేడుగుజ్జు, పల్లేరు, వీనిని సమభాగములుగ దంచి కషాయముకాచి యందొకింత తేనెవైచి సేవించిన, ఎక్కిళ్ళు, ప్రబలమైన శ్వాసము, హరించు.

సద్గురువే,— ఎక్కుళ్ళకు మయూరపించ- గంధౌషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నెమలియీకెల భస్మము- యష్టిమదుకము- పిప్పళ్లు-



వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, ఎంద్రకాయ రక్తముతో మర్ధించి, తేనెగాని లేక పంచదారగాని, గలిపి, గండూషాధము జేసిన ఎక్కిళ్లు శీఘ్రముగ హరించు.

సద్గురువే,— ఎక్కిళ్లు బోవుటకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

యంద్రకాయ బొక్కలలోని యుదకము, యష్టిమధుకము- నెమలియీక భస్మము- తుమ్మెదగలగూడు, పుత్తరేణి విత్తులు- అనువానిలో జేనిసేని తేనెతో గూర్చి సేవించిన ఎక్కిళ్లు శీఘ్రముగ హరించు.

సద్గురువే,— ఎక్కుళ్ళకు ధూపమిచ్చు క్రమమెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

మైణము, గుగ్గిలము, మణిశిల, వీనిని సమభాగములుగగాని లేక నెమలియీకలగాని ఆవునేతిలోదడిపి నిప్పులో వైచి దానిపొగను ద్రాగిన ఎక్కిళ్లు హరించు.

సద్గురువే,— ఎక్కిళ్లుకలిగిన వానికి, పథ్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కచోరములు, పుష్కర మూలము, త్రికటుకములు, మాదీఫలము, పుల్లబచ్చలి, (౬౦) దినములు ఫలించెడి వడ్లు, గోధుములు, యవలు, పెసలు, ఉలవలు, నిద్ర, ఇవి, హిక్క, శ్వాస, కాస, తృష్ణారోగముల యందు, పథ్యకరంబులు.

సద్గురువే,— ఎక్కిళ్లు కలిగిన వానికి, అపథ్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మలబద్ధకర ద్రవ్యములు, వెదురు మొలక, మద్యము, మరీచము, మొదలగు విదాహకర ద్రవ్యములు, రూక్షకర ద్రవ్యములు, కఫకర ద్రవ్యములు, అనుములు, మినుము

ములు తెలికపిండి, నీటిలో జనించిన ద్రవ్యములు, ఊటభూమిలో జనించిన జంతుమాంసము పక్వము, జేయబడని ద్రవ్యములు, దంతకాష్ఠము, వస్తికర్మ, మత్స్యములు, అవాలు, పులుసు, అనపకాయ, గడ్డలు, నూనెతో వేచబడిన ముట్టుబచ్చలి కూర, జడముగ, శీతకరముగ నుండు, అన్నపానములు వీనిని ఎక్కువ గలవారు వర్జింప వలయు.

సద్గురువే,— మేహరోగము లుండు తరహా యెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

కొత్తయన్నము- పెరుగు- మద్యము- ఉదకము- బెల్లముతో జేయబడిన ద్రవ్యములు- పాగ అనువానిని మిక్కుటముగ సేవించుటవలన, మాంసము, మేదస్సు, శుక్లము, మజ్జ, రసము, రక్తము, దుష్టంబులై ఇరువది మేహముల జనింపం జేయు. అందు పదిమేహములు, శ్లేష్మ జనితంబులు, ఆరు పైత్యజనితంబులు, నాలుగు వాతజనితంబులు అట్లగుటం జేసి, శ్లేష్మము వలన జనించిన, పది మేహములు, సాధ్యంబులు. పైత్యము వలన జనించిన, ఆరు మేహములు కష్టసాధ్యంబులు. వాతము వలన జనించిన, నాలుగు మేహములు అసాధ్యంబులు. ఈక్రమాణు గుణ్యముగ మేహ, సాధ్య, కష్టసాధ్య, అసాధ్యత్వముల, నెరుంగందగు.

సద్గురువే,— మేహములు గలుగుటకు కారణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

హస్తిగతకఫము, మేదస్సును, మాంసము, శరీరమునందలి క్లేదమును జెరచి, శ్లేష్మమేహమును గలుగు జేయు, ఇవ్విధంబుననే ఊష్ణ పదార్థ సేవన వలన పిత్తము ప్రకోపించి, పైజెప్పబడిన మేదాదులం జెరచి, పిత్తమేహమును గలుగంజేయు, పిత్తశ్లేష్మములుత్క్షయింపుచుండ, వాతము వసా, మజ్జాది, ధాతువుల, నాకర్షించుకొని, వానిం జెరచి వస్తియొక్కముఖమునందు జేర్చి, వాతజమేహమునుగలుగంజేయు, అందుపదిమేహములు, కఫజనితంబులు, అవి సమక్రియఅనగా కఫముయొక్క కటుతిక్తాదిక్రియలు, మేదస్సు మొదలగువానియొక్క కటుతిక్తాదిక్రియలు, వ్యాధిబలము సమానంబులుగ నుండుటచే, సమ క్రియత్వము గలవియగుటం జేసి, సాధ్యంబులు, ఆరుమేహములు పిత్తజనితంబులు, అవివిషమచికిత్సలవలన అనగా పిత్తమును, హరింపంజేసెడి శీతమధురాది ద్రవ్యముల వలన మేదస్సును మేదోవృద్ధిని హరింపం జేసెడి ఉష్ణకటుకాది ద్రవ్యముల వలన పిత్తమును, వృద్ధిం జెందుటచే క్రియావైషమ్యముగలది యగుటం జేసి, యాప్యంబులు, నాలుగు మేహములు, వాతజనితంబులు అవిగంభీరములైన మజ్జాది ధాతువుల నాకర్షించి కడుపీడను గలుగంజేసుట వలన, విషమక్రియగలవియగుట, అసాధ్యంబులు.

సద్గురువే,— ఇరువది మేహములని చెప్పితిరె వాటిని వేరువేరుగ బోధించ వలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. ఉదక మేహము.

౨. ఇక్షుమేహము.

౩. సాంద్రమేహము.

౪. సురామేహము.

౫. సికతామేహము.

౬. శుక్లమేహము.

౭. శీతమేహము.

౮. పిష్టమేహము.—— శనైర్మేహము.

౯. లాలామేహము.

౧౦. బహుమూత్రమేహము.

౧౧. క్షారమేహము.

౧౨. హారిద్రామేహము.

౧౩. రక్తమేహము.

౧౪. మంజిష్ఠామేహము.

౧౫. నీలమేహము.

౧౬. కాలమేహము.

౧౭. వసామేహము.

౧౮. మజ్జామేహము.

౧౯. మధుమేహము.

౨౦. హస్తిమేహము.

అన మేహములు ఇరువది విధంబులు, వాని లక్షణములు, వర్ణముల్ల వలన తెలియ వలయు.

సద్గురువే,—— ఉదక మేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

మూత్రము నిర్మలముగ, అధికముగ, తెల్లగ, చల్లగ, గంధవిహీనముగ, ఉదకతుల్యముగ, ఒకింతకలిగినట్లుగ, జిగటుగ వెడలిన, ఉదకమేహమని తెలియవలయు.

సద్గురువే,—— ఇక్షుమేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

మూత్రము, చెరుకురస తుల్యంబై కడుమధురముగ వెడలిన, యిక్షుమేహమని తెలియ వలయు.

సద్గురువే,—— సాంద్రమేహ లక్షణమెట్టిది.



శిష్యా,—— చెప్పెద వినుము.

మూత్రమువిడిచిన నొకరఘామునకు పేరిన, సాంద్రమేహమని తెలియ వలయు.

సద్గురువే,—— సురామేహమునకు లక్షణమెట్టిది.

శిష్యా,—— చెప్పెద వినుము.

మూత్రము- కల్లువలె వెడలుట, మూత్రముపైన నిర్మలముగ- అడుగున గట్టిగనుండుట, ఈలక్షణములుగలది, సురామేహమని తెలియ వలయు.

సద్గురువే,—— సికతామేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

మూత్రకణములు, ఇసుకవలె వెడలిన, సికతామేహమని తెలియ వలయు.

సద్గురువే,—— శుక్లమేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

మూత్రము శుక్రము వలెగాని, లేక, శుక్రయుక్తముగాని వెడలిన, శుక్లమేహమని తెలియ వలయు.

సద్గురువే,—— శీతమేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

మూత్రము మాధుర్యముగ, కడుశీతము గలదై, పలుమారు వెడలిన, శీతమేహమని తెలియ వలయు.

సద్గురువే,—— పిష్టమేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

మూత్రముకలిపినపిండివలె,దట్టమై, తెల్లగ వెడలుట, మూత్రోత్సర్జన కాలంబున, రోమములు నిక్కపొడిచికొనుట, ఈలక్షణములు గలది, పిష్టమేహమని తెలియ వలయు.

సద్గురువే,— శనైర్మేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము మెల్లమెల్లగ, మందమందముగ వెడలిన, శనైర్మేహమని తెలియ వలయు.

సద్గురువే,— లాలామేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము చొంగవలె, తంతియుక్తముగ, జిగటగ వెడలిన, లాలామేహమని తెలియ వలయు.

సద్గురువే,— బహుమూత్రమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము అధికముగ వెడలుట, శోష, తాపము గలుగుట, దప్పి, భ్రమ గలుగుట, సర్వావయవముల సత్వము లేకుండుట, ఈలక్షణములు గలది, బహుమూత్ర మేహమని (గ్రంథాంతరేణ శనైర్మేహమని) తెలియ వలయు.

సద్గురువే,— క్షారమేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము క్షారోదకము వలె, గంధ వర్ణ, రుచి, స్పర్శలం గలదిగ, వెడలిన, క్షారమేహమని తెలియ వలయు.

సద్గురువే,— హరిద్రమేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము, కారముగ, పసపువర్ణముగ, తాపయుక్తముగ వెడలిన, హరిద్రమేహమని తెలియ వలయు.

సద్గురువే,— రక్తమేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.



మూత్రముదుర్గంధముగ, ఉష్ణముగ,ఉప్పగ, రక్తమువలె నెఱ్ఱగ వెడలిన, రక్తమేహమని తెలియ వలయు.

సద్గురువే,— మంజిష్ఠ మేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము దుర్గంధముగ, మంజిష్ఠ కషాయము వండిన చాయ, గలదిగ వెడలిన, మంజిష్ఠ మేహమని తెలియ వలయు.

సద్గురువే,— నీలమేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము, నీలవర్ణముగ వెడలిన, నీలమేహమని తెలియ వలయు.

సద్గురువే,— కాలమేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము బొగ్గువలె నల్లగ వెడలిన, కాలమేహమని తెలియ వలయు.

సద్గురువే,— మజ్జామేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము మజ్జతో సమాన వర్ణముగగాని, లేక మజ్జాయుక్తముగగాని,పలుమారు వెడలిన, మజ్జామేహమని తెలియ వలయు. దీనియందును వసామేహ చికిత్సం జేయ వలయు.

సద్గురువే,— వసామేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము క్రొవ్వుతోగలసిగాని, క్రొవ్వుతోసమానముగగాని, పలుమారు వెడలిన, వసామేహమని తెలియ వలయు.

సద్గురువే,— హస్తిమేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము మధించిన ఏనుగ మదముతో సమానంబై, ఎల్లప్పుడు వేగరహితముగ, త్వక్మాంసమధ్యగతరస యుక్తముగ, నిలిచినిలిచి వెడలిన, హస్తిమేహమని తెలియ వలయు.

సద్గురువే,— మధుమేహమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము తేనెవలె వెడలుట, చీమలు, ఈగలు, ఆవరించుట, ఈలక్షణములుగలది, మధుమేహమని తెలియ వలయు.

సద్గురువే,— మేహములయందు,వాత,పిత్త, శ్లేష్మసంబంధములయిన వాటిని వేరువేరుగ, భోధించ వలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. మజ్జామేహము.
౨. వసామేహము.
౩. మధురమేహము.
౪. హస్తిమేహము.

అననాలుగు మేహములు వాతము వలన కలిగినది.

సద్గురువే,— పిత్తమువలన సంభవించునవియేవి.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. క్షారమేహము.
౨. హారిద్రమేహము.
౩. మంజిష్ఠమేహము.
౪. కాలమేహము.
౫. నీలమేహము.



౬. రక్తమేహము.

ఈఆరు మేహములు పిత్తము వలన కలిగినది.

౧. ఉదకమేహము.
౨. ఇక్షుమేహము.
౩. సికతామేహము.
౪. పిష్టమేహము.
౫. శుక్లమేహము.
౬. సాంద్రమేహము.
౭. సురామేహము.
౮. శనైర్మేహము.
౯. శీతమేహము.
౧౦. బహుమూత్రము.— [ లాలామేహము. ]

ఈపదిమేహములు శ్లేష్మసమ్మంధముచే కలిగినది.

సద్గురువే,— వాతమేహములయందు కలుగు గుణములెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

ఉదావర్తరోగముగలుగుట, కంఠము, ఱొమ్ము, బంధింపబడినటులుండుట, సర్వ రస బక్షణంబునం దిచ్ఛ, శూల, నిద్రాభంగము, శోష, పొడిదగ్గు, శ్వాసముకలుగుట, ఈఉపద్రవములు, వాతజ మేహముల యందు గలుగు.

సద్గురువే,— పిత్తమేహములయందు కలుగు గుణము లెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

పొత్తికడుపు, మేఢ్రము, అనువానియందు, సూదులచే బొడుచు నటుల పీడగలుగుట, వృషణములయందలి, చర్మము పండి పగులుట, జ్వరము, తాపము, దప్పిగలుట, పుల్లనితేనుపులు వచ్చుట, మూర్ఛగలుగుట, మలము ద్ర

వముగ వెడలుట, ఈఉపద్రవములు, పిత్తమేహములయందు గలుగు.

సద్గురువే,— శ్లేష్మసంబంధమైనమేహములయందు, కలుగు గుణములు యెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

భుజించిన అన్నము జీర్ణము గాకుండుట, అరుచి, వాంతి, జ్వరము, కఫముతోగూడినదగ్గు, పడిశముగలుగుట, ఈఉపద్రవములు కఫజనితమేహములయందు గలుగు.

సద్గురువే,— ఇట్టి మేహములయందు విశేషమైన వాటికి అవుషధమును బోధించ వలయు.

శిష్యా,— చెప్పెద వినుము. నీలమేహమునకు ( అవుషధము. )

తామ్రభస్మము- లేక రసభస్మము- అభ్రకభస్మము- వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, ఉసిరికె పండ్లరసముతో నేడు దినములు భావనజేసి, మాషప్రమాణమంత మాత్రలుజేసి, యందొక దానిని సాయంప్రాతః కాలముల పెద్ద వేపవిత్తుల బియ్యపు కడుగుతో నూరి, నేతిలో గలిపి, యీయనుపానములోడ సేవించిన, అసాధ్యమైన నీలమేహము, కాలమేహము, తక్షణమున హరించు. ఈమేహములయందీ యనుపానములోడనే పంచవక్త్ర రసముకూడ సేవింపం దగు.

శిష్యా,— చెప్పెద వినుము. రక్తమేహమునకు [ అవుషధము. ]

రసభస్మము- 3 భాగములు, రజితభస్మము- అభ్రకభస్మము- లోహభస్మము- కాసీసము- శుద్ధిచేసిన మణిశిల- ఇవి దినుసుకొకొక్క భాగము, ఇటులవీనినెల్ల, కల్వములో నునిచి, వావిలి, నేలతాటి గెడ్డలు, అడ్డసరము, తక్కాలి, నెల్లి, కరకాయ, అల్లము, అనువానిరసములతో ప్రత్యేకప్రత్యేకముగ, నొకొక్కదినముమర్దించి, ముద్దజేసి, కూపికా యంత్రములో నునిచి, ఉముక మంటను (౬) ఝాములు వండి, సాంకశీతలమున దీసి, రెండు గురిగింజల యెత్తును, వేపవిత్తులు, బోళము, అనువాని కషాయానుపానముతోడ ప్రతిదినము సేవింపుచుండిన, రక్తమేహము హరించు.

శిష్యా,— చెప్పెద వినుము. సీతమేహమునకు [ అవుషధము. ]

సీసభస్మము, అడ్డసరము, కరకాయలు, మానిపసుపు, ఊమగ విత్తులు, ఉసిరికె పప్పు, గచ్చ పలుకులు, వీనిని దినుసుకు ఒక్కొకఫలము చొప్పున, కల్వములోనునిచి, మోదుగుకాయల రసముతో మర్ధించి, మాత్రలుజేసి, యందొకదానిని, మజ్జిగలోగాని, లేక, రెండు నిష్కముల ప్రమాణమును, పసుపు, తిప్పతీగె, అనువాని చూర్ణము తేనెతో కలిపి, ఈ యనుపానముతో గాని, సేవించిన, శీతమేహము హరించు.

శిష్యా,— చెప్పెద వినుము. పిష్టమేహమునకు [ అవుషధము. ]

వంగభస్మము, రసభస్మము, వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, తేనెతో మర్ధించి, రెండు గురిగింజలంత మాత్రలుజేసి, యందొకదానిని సేవించి వెంబడి, గరికవేరు పాలతోనూరిత్రాగిన, దీర్ఘకాలముగనుండు, పిష్టమేహము శమించు.

శిష్యా,— చెప్పెద వినుము. శుక్లమేహమునకు [ అవుషధము. ]

రసభస్మము- అభ్రకభస్మము- స్వర్ణభస్మము- రజితభస్మము- తామ్రభస్మము- నాగభస్మము-వంగభస్మము- కాంతభస్మము- ఉక్కుభస్మము- లోహభస్మము- పేల్చినవెలిగారము- వీనిని సమ భాగములుగ కల్వములో నుని

చి, తేనె- నెయ్యి- బలురకపుసిపూలు, అనువాని రసము లతో, నొకపుదినముమర్ధించి, ముద్దజేసి నెండించి, మూసలో బెట్టి నొకదినము, భూదర పుటంబిడి, సాంకశీతల మునదీసిచూర్ణము జేసి యందు, రెండుమాషములయెత్తు ప్రతిదినము తేనెతో సేవించినలోడనే, నిషపువెత్తువెలిగా రమును మజ్జిగతో నూరి త్రాగిన, శుక్లమేహము హరించు.

శిష్యా,— చెప్పెదవినుము. సాంద్రమేహమునకు [ అవుషధము. ]

రసభస్మము- కాంతభస్మము- ఉకుపుభస్మము- లేక ఇనుపభస్మము- శుద్ధిచేసిన కర్పూరశిలాజిత్తు- శుద్ధిచేసిన కర్పరీతుత్తము- స్వర్ణమాక్షిక భస్మము- శుద్ధిచేసిన మణిశిల- త్రికటుకములు- త్రిఫలములు- ఊడుగవిత్తులు- వెలగపంటిబేసము- పసుపు చూర్ణము వీనిని సమభాగము లుగ కల్వములో నునిచి, గుంటగలిజేరాకు రసముతో ౨౦ మారులు భావనజేసి, ఎండించి నిషపుప్రమాణము సేవించి వెంబడిన ౬ నిషపుములయెత్తు పెద్దవేపవిత్తులను పలిమెడుబియ్యపు కడుగుతో నూరి యందు రెండు నిషపుములయెత్తు నెయ్యిగలిపి సేవించిన, చిరకాలముగనుండు మేహములు హరించు.

శిష్యా,— చెప్పెద వినుము. సురామేహమునకు [ అవుషధము. ]

వంగభస్మము, సీసభస్మము, ఇత్తికొమ్ముభస్మము, ప్రత్తిపలుకులు, ఊడుగపలుకులు, వీనిని సమభాగములుగ కల్వములోనునిచి, బఱ్ఱెమజ్జిగతో నొకదినము మర్ధించి, రెండు మాషములంత మాత్రలుజేసి, యందొకదానిని గచ్చపలుకులు, శిరుబొద్ధి, కరకకాయలు, మ్రానిపసుపు, అనువాని కషాయానుపానముతోడ సేవించిన, సురామేహము హరించు.



శిష్యా,— చెప్పెద వినుము. లాలామేహమునకు [ అవుషధము. ]

రసభస్మము- అభ్రకభస్మము- వంగభస్మము- ఇవి సమభాగములు యీమూడింటికి సమము పెద్దవేపచకపు- పెద్దవేపవిత్తులు- పూలు- యాకులు- వేరు- వీనినెల్ల చూర్ణముచేసి మాషప్రమాణమును తేనెతో సేవించిన శీత మేహము, లాలామేహము, హరించు.

ఈలాలా మేహమునకు శీతమేహ బహుళముగ మధురముగ కడుశీతలముగ స్రవించు, ఇదినివర్తించుటకై, రెండు గురిగింజలయెత్తు ఆనందభైరవ రసమును శిరుబొద్ధి, ఏటిబొద్ధి, వాయువిళంగములు, అను వాని కషాయము ఒకింత తేనెగలిపి, సేవింపవలయు.

శిష్యా,— చెప్పెదవినుము. బహుమూత్రమునకు [ అవుషధము. ]

నేలతంగేడు చిగుళ్ళు, నేలతంగేడుమొగ్గలు, అరటి కేసరములు, వీనినీ సమభాగములుగనూరి ముద్దజేసి అరటియాకులోనునిచి, దానిపై రేగటిమన్ను మెత్తిమాడకుండా పుటంబిడి, ఒకింత ఉష్ణముగనుండునపుడందుండి దీసి మర్ధించి, ముద్దజేసి తెల్లయావనూనెలోనునిచి, కోడిగుడ్డంత ప్రమాణమును తేనె యనుపానముతోడ ఒకమాసము వరకు ప్రత్యహము సేవింపు చుండిన, బహుమూత్రము హరించు.

సద్గురువే,— మేహ సంబంధమైన వాటిలోవిశేష హంశములను బోధించితిరి అయినను ఈ ఇరువది మేహములకు నొకటే అవుషధముగ నుండునట్లు బోధించ వలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

అభ్రకభస్మము, శుద్ధిచేసిన గంధకము, శుద్ధిచేసిన రసము, వంగభస్మము, ఏలకులు, శుద్ధిచేసిన కర్పూర

శిలాజిత్తు, వీనిని సమ భాగములుగ కల్వములో నుసిచి, అరటిగడ్డరసములో మర్ధించి, మాత్రలుజేసి యందొకదానిని సేవించిన, ౨౦ ప్రమేహములు కామిల పిత్తరోగము హరించు.

సద్గురువే,— మూత్రశుక్రమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రమువచ్చినప్పుడు, దానినివిసర్జింపక, స్త్రీసంగము సేయుటవలన వాతము, శుక్రము నెగరగొట్టి స్థాన భ్రష్టముచేసి మూత్రము వెడలునపుడు, తోలుతగాని, లేక, కడపటగాని, నీళ్లలో భస్మముగలపబడిన, చందంబున, వెడలింపజేసిన మూత్రశుక్రమని తెలియవలయు.

సద్గురువే,— మూత్ర ఉష్ణవాతమునకు లక్షణ మెట్టిది.

శిష్యా,— చెప్పెద వినుము.

మిక్కుటముగ వ్యాయామము సేయుట, మార్గము నడుచుట, యెండలో సంచరించుట, యీకారణము వలన, పిత్తము ప్రకోపించి, వస్తిగతంబై, వాతము తోడగలసి, వస్తి, మేఢ్ర, గుదములయందు, మంటనుగలుగంజేయుచు, కష్టముమీద మూత్రమును పలుమారు, పచ్చగ- లేక రక్తయుక్తముగ, లేక యెఱ్ఱగ వెడలింపంజేసిన, ఊష్ణవాతమని తెలియ వలయు.

సద్గురువే,— మూత్రసాదమునకు లక్షణ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతము, పిత్తమునుగాని లేక, కఫమునుగాని, లేక పిత్తకఫముల రెంటినిగాని, గట్టిగజేయుటవలన, మూత్రమునుషిఱంచి, స్వల్పమై పసపుగ, లేక ఎఱ్ఱగ, లేక తెలుపుగ, కష్టముమీద, వెడలుట, మూత్రమును విడుచునపు



డు, నుండుట, మూత్రము భూమిపైబడి, ఎండిన గోరోజనము, శంఖచూర్ణము, అను వాని వర్ణముతో సమానముగగాని, లేక సర్వవర్ణములు గలదిగగాని నుండుట, ఈలక్షణములుగలది, మూత్రసాదమని తెలియ వలయు.

సద్గురువే,— విడ్విఘాతమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రూక్ష, దౌర్భల్యము గల పురుషునియొక్క, వాతమలముల నూర్ధ్వ ముఖంబుగజేసి, మూత్ర వాహినులగు నాడులం జెందించి, మూత్రమార్గము వలన మలముయొక్క వాసనగల మూత్రమును కడు కష్టముమీద వెడలింపం జేసిన, విడ్విఘాతమని తెలియ వలయు.

సద్గురువే,— అస్తి కుండలమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శీఘ్రముగ మార్గము నడచుట, దుముకుట, ఆయాసము జెందుట, ఱాయి- కట్టె- అనువాని వలన, ఘాతం జెందుట, పిసుకుట, ఈ కారణముల వలన, వస్తి స్వస్థానమును విడనాడి, పొరలియుబ్బి, గర్భమువలె కఠినమైన శూల, కంపనము, తాపము, అను వానితోడం గూడి, యొకొ్కక బొట్టుగ, మూత్రము వెడలుట, వస్తిని బలత్కారముగ పిసుకుట వలన. మూత్రధార పెద్దదిగ వెడలుట, వస్తియందు తొందరగలుగుట, పొర్లాడుట, పీడ గలుగుట, ఈలక్షణములు గలది, వస్తికుండల మూత్రాఘాతమని తెలియ వలయు. ఇది శస్త్రం విష తుల్యంబై భయంకరముగ నుండు, ఇందు వాతము తరుచుగ ప్రబలంబైయుండు దానిం జేసి, మందబుద్ధిగల వైద్యుడు దీని నివారింపం జేయుట, కసమర్థుండుగ నుండు, మరియు

దీనియం దన్యదోషసమ్మంధము వలన, గలుగు లక్షణంబు లెవ్వియనిన, పిత్తయుక్తంబునదాహము, శూల, మూత్ర వివర్ణత గలుగు, కఫ యుక్తంబున జడత్వము, వాపు, గలిగి మూత్రము దట్టముగ, గట్టిగ, తెల్లగ వెడలుట, వస్తి ముఖమును కఫము నడ్డగించి, పిత్త్రోద్రేకముగ నుండిన, అసాధ్యంబనియు, వస్తిముఖము నడ్డగింపబడక, కుండలీ కృతముగాక నుండిన, సాధ్యంబనియు, వస్తికుండలీ భూతమై, దప్పి, మోహము, శ్వాసము, అనువానితో గూడియుండిన, అసాధ్యంబనియు తెలియ వలయు.

సద్గురు వే,—— మూత్రా ఘాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

తుంగగెడ్డలు-కొండపిండివేళ్లు-చల్లపిల్లి గెడ్డలు- చిత్రమూలము- కటుకరోహిణి- నీరుగొబ్బి విత్తులు- తామరవిత్తులు- సన్న పల్లేరుకాయలు- వీనిని సమభాగములుగ చూర్ణము జేసి, యందొకతులమును మధ్యములోగలిపి, సేవించిన, మూత్రాఘాతము నసించు.

సద్గురు వే,—— రక్తయుక్తమగు మూత్రాఘాతమునకు అవుషధమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

ఆవుపాలును చక్కగకాచి, చల్లార్చి యందు జటామాంసి చూర్ణము, శ్రీగంధపు చూర్ణము, బియ్యపుకడుగు, పంచదార, వీనిని తగుమాత్రముగ కలిపి, పుచ్చుకొనిన, నుష్ణవాతముచే జనించిన, రక్తయుక్త మూత్రాఘాతము హరించు.

సద్గురు వే,—— అశ్మరీరోగమునకు భేదములు వేట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

౧. వాతాశ్మరీ.



౨. పిత్తాశ్మరీ.

౩. శ్లేష్మాశ్మరీ.

౪. శుక్లాశ్మరీ.

అన అశ్మరీరోగములు నాలుగువిధంబులు, ఈనాలుగును, తరుచుగ, శ్లేష్మాశ్రితంబులై, మృత్యు తుల్యంబులుగ నుండు.

సద్గురు వే,—— అశ్మరీ రోగమందు కలుగు లక్షణములు వేట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

నాభి- అస్థి సంధులు, వస్తియొక్క అగ్రము, అనువానియందు శూల గలుగుట, అశ్మరీ సమ్మంధమువలన, మూత్రద్వారము, నిరోధింపబడి చిన్నాభిన్నములుగ మూత్రము వెడలుట, అశ్మరీ వెడలిన పిదప, మూత్రము కష్టము లేక, స్వచ్ఛముగ, గోమేధికమణి, వర్ణతుల్యముగ వెడలుట, అశ్మరీ సంబంధమువలన, వస్తి యందు గాయము గలిగిన, మూత్రము రక్తమిశ్రితముగ వెడలుట, బలాత్కారముగ మూత్రము విడుచుటవలన, క్లేశము, పీడగలుగుట, ఇవియ అశ్మరీ రోగములయందు, సామాన్య లక్షణంబులు.

సద్గురు వే,—— వాతాశ్మరీయమునకు లక్షణమెట్లు.

శిష్యా,—— చెప్పెద వినుము.

కడుపీడగలుగుట, దంతములను, కటకట గొరుకుట, వణుకుట, మేఢ్రమును బిసికికొనుట, బొడ్డును గోకుట, దుఃఖము వలన ఆరేయం బగలు, బొబ్బలిడుట, మూత్రమును విడుచునపుడు, వాతముతోడ, మలోత్సర్జనముచేసుట, బొట్లుబొట్లుగ మూత్రము విడుచుట, అశ్మరీ, నీలవర్ణముగ, రూక్షముగ, ముండ్లుగలదిగ, నుండుట, ఈల

క్షణములు గలది వాతాశ్మరీయని తెలియ వలయు.

సద్గురువే,— పిత్తాశ్మరీయమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పొత్తికడుపులో మంటుట, క్షారమువలన కాల్చబడినటుల, తాపము వేదనగలుగుట, పొత్తికడుపుపై హస్తము నునిచిన, వేడినుండుట, అశ్మరీజీడిగింజలోనిపప్పు వలెనుండినదై, యెఱ్ఱగగాని, లేకపసుపువర్ణముగగాని, నల్లగగాని యుండుట. ఈలక్షణములు గలది, పైత్యాశ్మరీయమని తెలియ వలయు.

సద్గురువే,— శ్లేష్మాశ్మరీయమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పొత్తికడుపు పొడవంబడినటుల యుండుట, శీతలముగ, జడముగ నుండుట, అశ్మరి పెద్దదిగ, నునుపు గలదిగ, తేనెవర్ణముగ, లేక తెల్లగనుండుట, ఈలక్షణములు గలది శ్లేష్మాశ్మరీయని తెలియ వలయు.

సద్గురువే,— శుక్లాశ్మరీయమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

యౌవనానంతరము, శుక్రధారణము వలన, శుక్రము ఘనీభవించి మైథున కాలమునందు, స్వస్థానమునుండి వెడలి, పూర్తిగ మైథునము సేయబడ కుండుటచే, విసర్జనముగాక శిశ్న వృషణముల యందు వాతముచే జేర్చంబడి శోషింపంజేసి, శుక్లాశ్మరిగలదై దానిసంబంధము వలన, వస్తియందు శూల, మూత్రకృచ్ఛ్రము, వృషణముల యందు, వాపు గలిగి ఆవాపు గలిగిన తక్షణమున నే, శుక్రము వెడలుట, మేఢ్ర, వృషణ మధ్యములయందదిమిన పలచనగుట, ఈలక్షణములు గలది, శుక్రాశ్మ



రీయమని తెలియ వలయు. (ఇదియే సికతాశ్మరిగ) శర్కరాశ్మరిగ నగుచున్నదని నిశ్చయింప వలసి యున్నది శర్కర, సికత, అన, నీ రెండశ్మరులయందు భేదంబుగలను ఎట్లనిన శర్కరాశ్మరిలావుగనుండు, సికతాశ్మరిసన్నగనుండు.

సద్గురువే,— ఇట్టి అశ్మరీరోగములయందు, మారకోపద్రవములెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రము వెడలకుండుట, దప్పి, వాంతి గలుగుట, శరీరము పాండువర్ణముగ నుండుట, రొమ్ములోమండుట బడలిక గలుగుట, ఈలక్షణములతో గూడియుండు (శర్కరాశ్మరి, సికతాశ్మరి) రోగిని శీఘ్రముగ మృత్యువు పాలుగావించు.

సద్గురువే,— మూత్రకృచ్ఛ్రమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మిక్కుటముగ సంచారము సేయుట, తీక్షణమురూక్షముగల పదార్థములు కల్లుమత్స్యములు వీనినిమిక్కుటముగ సేవించుట, అన్నము జీర్ణముకాకుండుట, గుఱ్ఱము మొదలగువాని నెక్కి కడువేగముగ సంచరించుట, యీకారణములవలన, ఎనిమిదివిధములైన మూత్రకృచ్ఛ్రములు జనించు.

సద్గురువే.— మూత్రకృచ్ఛ్రయందు ఎనిమిది విధములని చెప్పితిరే వేరు వేరుగా భోధించ వలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. వాతమూత్రకృచ్ఛ్రం.

౨. పైత్యమూత్రకృచ్ఛ్రం.

౩. శ్లేష్మమూత్రకృచ్ఛ్రం.
౪. శుక్లమూత్రకృచ్ఛ్రం.
౫. వాతకుండిలి మూత్రకృచ్ఛ్రం.
౬. శల్యజ మూత్రకృచ్ఛ్రం.
౭. పురీషజ మూత్రకృచ్ఛ్రం.
౮. సన్నిమూత్రకృచ్ఛ్రం.

సద్గురువే,— వాతమూత్రకృచ్ఛ్రమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కడు వేదనాయుక్తమై కడు కష్టముమీద పలుమారు కొంచముకొంచముగ మూత్రము వెడలుట, మేఢ్రము, అండసంధులు, చకారమువలన, పొత్తికడుపు మూత్రాశయము అనువానియందు తీవ్రమైన వేదనకలుగుట, ఈలక్షణములుగలది, వాతమూత్రకృచ్ఛ్రమని తెలియవలయు.

సద్గురువే,— వాత మూత్రకృచ్ఛ్రమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- తామ్రభస్మము- శుద్ధిచేసిన మైలుతుత్తము- పేల్చిన వెలిగారము- వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, పిల్లపీచర వేళ్లరసముతో ఒక దినము బాగుగ మర్ధించి, ముద్దజేసి ఆవనూనెతో నొకఝాము వఱకు వండి, చూర్ణముజేసి, నాలుగు గురిగింజలయెత్తును, తేనెతో సేవించిన, మూత్రకృచ్ఛ్రములు హరించు.

సద్గురువే,— పైత్త్య మూత్రకృచ్ఛ్రమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పొట్లతోగూడి పచ్చని వర్ణముగాని, లేక యఱ్ఱని వర్ణముగాని, గల్లదై నిప్పువలె మండుచు, కొంచము కొంచముగ మూత్రము వెడలిన, పిత్తజ మూత్రకృచ్ఛ్రమని తె



లియ వలయు. దీనియందు శీతోదకముతో గృంకుట, శీతలపదార్థములు సేవించుట, హితకరము.

సద్గురువే,— మూత్రకృచ్ఛ్రమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము- ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము- ౪ భాగములు, యిటుల వీనిని కల్వములో నునిచి, మర్ధించి, గవ్వలలో నునిచి, పాదరసమునకు ౪ భాగములు, వెలిగారమును- మేకపాలతో నూరి, గవ్వలమూతులపై మెత్తి గట్టికుండలో నునిచి, దానిమూతికి మూకుడుచేసి, చీలమన్ను లేపనము జేసి, మూడకుండా లఘుపుటం బిడి స్వాంకశీతలమున దించి, యందలి గవ్వలదీసి మర్ధించి చూర్ణముచేసి, నాలుగు గురిగింజల యెత్తును, నెయ్యి, ౧౫ మిరియములు, అనువానియనుపానముతోగాని, లేక ఒకఫలము ఉసిరికె వేళ్లను నూరి, పావుసేరు మేకపాల లోగలిపి కాచిగాని, లేక శర్కరతో భావనజేసి గాని, సేవించిన, పిత్త మూత్రకృచ్ఛ్రము హరించు.

సద్గురువే,— శ్లేష్మ మూత్రకృచ్ఛ్రమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పొత్తికడుపు, మేఢ్రము,వాచి జడముగ నుండుట, మూత్రము జిగటగ వెడలుట, ఈలక్షణములు గలది, శ్లేష్మజమూత్ర కృచ్ఛ్రమని తెలియ వలయు. ( దీనిని వమన స్వేదన క్రియలచే శమింపం జేయవలయు. )

సద్గురువే,— శ్లేష్మజ మూత్రకృచ్ఛ్రమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రసభస్మము, స్వర్ణభస్మము, వైక్రాంత భస్మము, వీనిని సమ భాగములుగ, కల్వములో నునిచి, సీలి, బలు

రక్కాసిగడ్డ, అనువాని రసములలో, రెండుఝాములు మర్ధించి యుంట జేసి, నీడనుయెండించి దానిని మూసలోనునిచి, చీలమన్ను లేపనము జేసి, యేరుపిడకలతో నొకదినము పుటంబిడి, మాషప్రమాణమును తేనెతో సేవించిన మూత్రకృచ్ఛము, లేకతక్కాలివేరునుగాని, లేకకరక్కాయలనుగాని, బియ్యపుకడుగుతో నూరి, ఈయనుపానముతోడ సేవించిన, శ్లేష్మ మూత్రకృచ్ఛము హరించు.

సద్గురువే,— మిగుల యుండు మూత్రకృచ్ఛములకు మాత్రము లక్షణములను బోధించుము.

శిష్యా,— చెప్పెద వినుము.

శుక్ల మూత్రకృచ్ఛ లక్షణము,—

వెన్నున గుదియదీసుట- లేక కడుపుబ్బుట- మేఢ్రములో శూలగలుగుట- మూత్రోర్జనము గాకుండుట- ఈ మూత్రాఘాతము అశ్మరీ రోగోత్పత్తికి కారణంబుగనగుట- మూత్రముతోడశుక్రధాతువు కొంచకొంచముగస్రవించుట, ఈలక్షణములు గలది, శుక్లమూత్రకృచ్ఛమని తెలియ వలయు. మరియు నీలక్షణములే అశ్మరీకృచ్ఛమునందు సదాకలిగి యుండును.

సద్గురువే,— వాతకుండలి మూత్రకృచ్ఛమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్ర ద్వారమున మూత్రము వెడలు నప్పుడు, చురుకుకలిగి, ఒక్కొక్కబొట్టుగస్రవించుట, వెన్నును గుదియదీసుట, జడత్వము దురద గలుగుట, పొత్తికడుపు నందు వాతవేదన మూత్ర ప్రతిబంధము గలుగుట, ఈలక్షణములు గలది, వాతకుండలి మూత్రకృచ్ఛమని తెలియ వలయు.



సద్గురువే,— శల్యజ మూత్రకృచ్ఛమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రమును వహించు స్రోతస్సుల యందు శల్యము ప్రవేశించుట వలన, గాయము గాని, లేక దెబ్బ గాని, గలుగుటచే, కడుదారుణమైన మూత్రకృచ్ఛము జనించు. ఇదియ శల్య మూత్ర కృచ్ఛమని బరంగు దీనియందు వాతజ మూత్రకృచ్ఛ లక్షణంబులే గలిగియుండును.

సద్గురువే,— పురీష మూత్రకృచ్ఛమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మలము బంధించుట వలన, వాతము, వికారమును జెంది, ఆధ్మానము, వాతశూల, మూత్రప్రతిబంధము, అను వానిని గలుగం జేసిన, పురీష జన్య మూత్రకృచ్ఛమని తెలియ వలయు.

సద్గురువే,— సన్నిపాత మూత్రకృచ్ఛమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాత పిత్త శ్లేష్మ మూత్ర కృచ్ఛములకు ప్రత్యేక ప్రత్యేకంబుగ జెప్పం బడిన లక్షణంబు లన్నియుం గలది, సన్నిపాత మూత్రకృచ్ఛమునంబడు, కడువేగము గలదై మూత్రం బొక్కొక్క బొట్టుగ వెడలుట, మూత్రము వెడలు నపుడు, మేఢ్రములో నొచ్చుట, పొత్తికడుపులో గడ్డలు కట్టి మెదలుట, పచ్చగగాని, యఱ్ఱగగాని, మూత్రము వెడలుట, మేఢ్రములో పోట్లు పొడుచుట, దప్పి గలుగుట, తరుచుగ మూత్రము కొంచము కొంచముగ వెడలుట, మేఢ్రము వాచుట, అన్నము జీర్ణము గాకుండుట, శరీరము వాచుట, వమనం బగుట, ఈలక్షణంబు

లుగల మూత్ర కృచ్ఛ్రరోగి యమాలయంబున కేగునని తెలియ వలయు.

సద్గురువే,— మూత్ర కృచ్ఛ్రలయందు పథ్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పొట్లకాయ- పొన్నగంటికూర- ఆవుపెరుగు- మధుర పదార్థములు- దొండకాయ- బెల్లము- కలుబంద- ముదురుగుమ్మడికాయ- ములుదోస- నక్క-దోసకాయ- పంచదార- అరటిపువ్వు- నెయ్యి- పనసపండు- ఉసిరికెకాయ- పెసలు- పాలకూర- శీతోదకము- ఇవి సర్వమూత్రకృచ్ఛ్రములయందు పథ్యకరంబు.

సద్గురువే,— మూత్రకృచ్ఛ్రలయందు కానివస్తువు లెట్టివి.

శిష్యా,— చెప్పెద వినుము.

నువ్వులు- ఆవాలు- తెలకపిండి- నూనె- చిన్నములక- పెద్దములక- అత్యుష్ణకరపదార్థములు- ఇంగువ- ఉప్పు- ఎండ- మత్స్యములు-కందగెడ్డ-పులుసు- మద్యము- విదాహకరమైన అన్నము- వెనురుమొలక- సచాప- ఉద్దులు- గలిజేరు- తాంబూలము- అననీ నిరువదియు మూత్రకృచ్ఛ్రలం దపథ్యకరంబులు.

సద్గురువే,— మూత్రకృచ్ఛ్రములను తెలియజేసితిరి మీకృపవలన,అయినను, మూత్రఘాత లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్ర పురీష, శుక్రాది వేగముల నడ్డగించుట, రూక్షాన్నాదుల భుజించుట, వీనివలన వాతాదిదోషములు, ప్రకోపించి వాతకుండలికాది, (పదమూడువిధములైన,) మూత్రఘాతముల గలుగంజేయు.

సద్గురువే,— మూత్రాది లక్షణమెట్లు,



శిష్యా,— చెప్పెద వినుము.

దీర్ఘకాలము వరకు- మూత్రమును బంధించియుండు టవలన, శీఘ్రముగ వెడలుట, మెల్లమెల్లగ వెడలిన,మూత్రాతీతమని తెలియ వలయు.

సద్గురువే,— మూత్రజఠరమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్రవేగము, నడ్డగించుట వలన, ఉదావర్తరోగమునకు, కారణభూతమైన యపానవాతము ప్రకోపించి, మిక్కుటము కడుపుబ్బరమును, బొడ్డుకింద ఆధ్మానమును గలుగంజేయుట, మిక్కుటముగ వేదనగలుగంజేయుట, అధోవస్తి వేగము నడ్డగించుట, ఈలక్షణములు గలది, మూత్రజఠరమని తెలియ వలయు.

సద్గురువే,— మూత్రోత్సంగమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

దుష్టమైనవాతము, వెడలిన మూత్రమును వస్తిమధ్యమునందుగాని, లేక మేఢ్రమునందుగాని, లేక మేఢ్రము యొక్క యగ్రభాగమునందుగాని, జేర్చుటచే ముక్కి ముక్కి బలాత్కారము మీద మూత్రమును వెడలింపంజేయుట వలన, వాతము వస్తినిజెంది, మెల్లమెల్లగ కొంచముకొంచముగ దాహయుక్తముగ, లేక దాహవిహీనముగ, రక్తమును స్రవింపం జేసిన, మూత్రోత్సంగమని తెలియ వలయు.

సద్గురువే,— మూత్రక్షయమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

రూక్ష, మలిన దేహముగల పురుషునియొక్క వస్తియందుండు వాత పిత్తముల వలన, మూత్రము క్షయిం

చి, చురుకుమంటలగలుగం జేయుచుండిన, మూత్రక్షయమని, తెలియ వలయు.

సద్గురువే,— మూత్రగ్రంధియమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వస్తియొక్క ముఖమునందు, గుండ్రముగ స్థిరముగ చిన్నదిగనుండు, గ్రంధ్యకస్మాత్తుక జనించి, అశ్మరీతో తుల్యమైన పీడను, గలుగంజేయు చుండిన, మూత్రగ్రంధి యని, తెలియ వలయు.

సద్గురువే,— ఇట్టిఅశ్మరీరోగములయందు సాధ్యాసాధ్యము లున్నవా.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతపిత్త- పిత్తశ్లేష్మ- శ్లేష్మవాత- అశ్మరీరోగములలో మూత్రము దుర్గంధముగ వెడలుట, మహాస్రవములు, జ్వరము, అరుచి గలిగియుండుట, ఈలక్షణములుగల అశ్మరీరోగములు, అసాధ్యంబులని తెలియవలయు.

మరియు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతాద్యశ్మరుల యందు మూత్రధార వస్తిమొదలగునవి నడ్డగింపబడకుండినను, లేక వాతాదిదోషములు దుష్టంబులు గాకున్నను, సాధ్యమని నెరింగి చికిత్సింపవలయు. దారుణముగనుండు, అశ్మరీరోగములు దినేదినే వృద్ధి జెందుచుండు, అశ్మరీ రోగములు అసాధ్యంబులు.

సద్గురువే,— ఇట్టి అశ్మరీ రోగములకు అవుషధము లున్నవా.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- ౧ భాగము, శుద్ధిచేసిన ఆమ్లశిల గంధకము- ౨ భాగములు, శుద్ధిచేసిన మైలుతుత్తము-



౧ భాగము, ఇటుల వీనిని కల్వములో నునిచి, తెల్లగలిజేరు వేళ్లు- అడ్డసరపాకు-గంటెన- అనువాని రసములలో ప్రతిదానిచే మూడేసిదినములు మర్ధించి, నీడ నెండించి గాజుకుప్పెలో నునిచి, వాలుక యంత్రమున నొకదినము మంచాగ్నితోవండి, స్వాంకశీతలమునదీసి, చూర్ణముచేసి రెండు గురిగింజలయెత్తు ఋడమవేరు- నేల ఉసిరికవేరు- అను వానిని పాలతోనూరి, ఈయనుపానముతోడగాని, లేక ఉలవ కషాయాను పానముతోడగాని, లేక పల్లేరుకషాయములో నెయ్యి గలిపిగాని, సేవించిన. అశ్మరీరోగములు హరించు. రాత్రియందైన మొదల పల్లేరుకషాయములో, తెల్లఆవనూనెలో ఔషధము గలిపి, సేవింపవలయు.

సద్గురువే,— శుక్ల అశ్మరికి అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెదవినుము.

ఆవుపాలలో- ఏలకులు- ఇంగువ- నెయ్యి- గలిపి, త్రాగిన, మూత్రదోషము, శుక్లాశ్మరి, హరించు.

సద్గురువే,— శర్కరా, అశ్మరీ రోగమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పావిలి- పసపు- మ్రానిపసపు- వీని సమభాగములుగ చూర్ణము చేసి, సేవించినను, లేక ఆచూర్ణమును బెండకాయ నీళ్లతోనూరి, కల్కము చేసి త్రాగినను, లేక పై చూర్ణమును కల్కముచేసి, ఉలిమిడివేళ్ల కషాయముతో చేర్చిత్రాగినను, శర్కరాశ్మరి, మూత్రకృచ్ఛము తక్షణమున హరించు.

సద్గురువే,— సర్వ అశ్మరీ రోగములకు నొకటే అవుషధముగ నుండునట్లు బోధించ వలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము- ౨ భాగములు, ఈరెంటిని కల్వములోనునిచి, తెల్లగలిజేరువేరు రసములో నొకదినము మర్ధించి, కుప్పెలో నునిచి, భూధర యంత్రమునందిడి, దానిమూతిని మూసి ఒకదినము పుటంబిడి, స్వాంకశీతలమునదీసి, సూక్ష్మముగ చూర్ణము చేసి, దానికి సమముగ కొండపిండివేళ్ల చూర్ణముగలిపి, రెండు మాషముల యెత్తును, పగటి యందు బుడమవేరు కషాయములో తేనె గలిపి, ఈ యనుపానములోడను, రాత్రులయందు పల్లేరు- వెదురుప్ప- భద్రముస్తలు- అనువాని కషాయానుపానముతోడను, నాలుగుమాసములు సేవించిన, నాలుగు విధములైన అశ్మరీ రోగములు హరించు.

సద్గురువే,— అశ్మరీ రోగములయందు పథ్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ఉలవకట్టు- పెసరకట్టు- గోధుమలు- ప్రాతబియ్యము- యవలు- నిర్జలదేశమున జనించు జంతుమాంసము, చిర్రికూర- ముదురు గుమ్మడుకాయ- అల్లము- యవక్షారము- ఇవి అశ్మరీ రోగములయందు పథ్యకరంబులు.

సద్గురువే,— అశ్మరీ రోగములయందపథ్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మూత్ర, శుక్ర, మలవేగముల నడ్డగించుట, మలబద్ధకరాన్నమును, రూక్షగలఅన్నమును, జడత్వముగల అన్నమును, సేవించుట, విరుద్ధ పానాన్నముల సేవించుట, ఇవి అశ్మరీ రోగములయందపథ్యకరంబులగుటచే వానిని ముఖ్యముగ వర్జింప వలయు.



సద్గురువే,— గ్రహణి రోగములు పుట్టుటకు కారణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మిక్కుటముగ భుజించుట, అన్నము జీర్ణము గాకుండుట, మలమూత్రములబంధించుట, మిక్కుటముగ స్త్రీసంభోగము చేయుట, అతిసారము నివృత్తించిన తోడనె అహితకర భోజనముల సేవించుట, ఈకారణముల వలన, అగ్నిమాంద్యము జనించి, గ్రహణిరోగము గలుగంజేయు, అందన్నము కొంతపక్వంబై కొంతపక్వంబుగాక మలములో గలసిగాని, మల రక్తముతో గలసిగాని, పలుమారుబద్ధకరముగగాని, తీవ్రముగగాని, దుర్గంధముగగాని, మిశ్రముగగాని వెడలు, ఆలస్యము, దప్పి, బలక్షయము, భుజించినయన్నము, దీర్ఘకాలముమీద పాకము జెందుట, అను నీలక్షణంబులు గలిగిన గ్రహణిరోగము జనించినదని తెలియ వలయు.

సద్గురువే,— ఇట్టి గ్రహణి రోగములయందు భేదాభేదము లున్నవా.

శిష్యా,— చెప్పెద వినుము.

౧. వాతగ్రహణి.
౨. పైత్యగ్రహణి.
౩. శ్లేష్మగ్రహణి.
౪. ద్వంద్వ గ్రహణి.
౫. ఆవాత గ్రహణి.

అను అయిదు విధములు.

సద్గురువే,— వాతగ్రహణికి లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

కంఠము శోషించుట, హృదయపీడ, దప్పి, దగ్గు, విషూచి గలుగుట, అన్నము జీర్ణము గాకుండు నపుడు,

భుజించుటయం దిచ్ఛ గలుగుట, గజ్జలలో వేదన గలుగుట, మలము ద్రవముగ, శుష్కముగ, అల్పముగ, ఆమయుక్తముగ, శబ్దము, నురుగు, అను వాని యుక్తముగ, సావకాశముమీద పీడతోగూడి, పలుమారు వెడలుట, కాసము, శ్వాసము, అజీర్ణము గలుగుట, ఈలక్షణములు గలది, వాత గ్రహణియని తెలియ వలయు. దీనియందగ్నిదీపనము గలుగంచేసెడి చికిత్సలం జేయవలయు.

సద్గురు వే,— వాత గ్రహణికి అవుషథమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము- తామ్రభస్మము- అభ్రకభస్మము- టంకణక్షారము- సముద్ర లవణము- యవక్షారము- సర్జక్షారము- సైంధలవణము- శొంఠి- ఉత్తరేణుక్షారము- మోదుగక్షారము- ఉలిమిడి- పాపర- వీనిని సమ భాగములుగ కల్వములో నునిచి, పులిచింత రసముతో నొకదినము, హస్తిశుండి రసముతో నొకదినము మర్ధించి, లఘుపుటం బిడి, మాషయెత్తును, శిరుబార్గి- త్రికటుకములు-కరకాయ- చిత్రమూలము- గూడపాల- చిన్నముులక- పెద్దముులక- సర్జక్షారము- యవక్షారము- టంకణక్షారము- కొడిశపాల- జాజికాయ- పంచలవణములు- అను వానిని సమ భాగములుగ కలితో నూరి, యీయనుపానముతోడ సేవించిన, వాతగ్రహణి హరించు.

సద్గురువే,— పైత్య గ్రహణికి లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

దుర్గంధముగ పులితేనుపులు వచ్చుట, ఆోష్మ- కుత్తికె- అను వాని యందు మండుట, దప్పి, శ్వాసము- భ్రమ, అజీర్ణము గలుగుట, మలము పచ్చగ, నల్లగ, ద్రవముగ వెడలుట, ఈలక్షణములు గలది, పైత్య గ్రహణియని తెలియ వలయు. దీని యందు వమన రేచన కరకషాయముల నివ్వందగు, మఱియు మధురము శీతలముగల ద్రవ్యములు కడురూక్షవిహీన ద్రవ్యములు, అనువానిచే నుపచరింప వలయు.



సద్గురు వే,— పైత్య గ్రహణికి అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- అభ్రక భస్మము- శుద్ధిచేసిన గంధకము- వీనిని సమభాగములుగ కల్వములో నునిచి, మర్ధించి, నెయ్యిబూసినయినుపగిన్నెలో మృద్వగ్నినొక క్షణమువండి ఇనుపకాడతోబాగుగకలియబెట్టి దించి, జిలకర కషాయములో ౩ దినములు భావనజేసి, మాష ప్రమాణమును ఎల్లప్పుడు సేవింపుచుండిన, సర్వోపద్రవములతో గూడియుండు, పిత్తగ్రహణి హరించు. మరియు నీరసము, అనుపాన విశేషమువలన, ఆనుశూల,ప్రవాహిక, అనువాని సవాహరింపం జేయు.

సద్గురు వే,— శ్లేష్మ గ్రహణికి లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

దగ్గియునియుట- వమనంబగుట- నోరుతీపిగ నుండుట- అరుచిగలుగుట-మలముభిన్నంబై ఆమశ్లేష్మయుక్తంబై యుదకమువలె ద్రవముగ,జడముగ, వెడలుట, వికారముగ, మధురముగ, ఓకరింతలు గలుగుట- పీనసగలుగుట- శరీరము కృశింపకయే దౌర్భల్యము ఆలస్యము గలుగుట, ఈలక్షణములు గలది, శ్లేష్మ గ్రహణియని తెలియవలయు. దీనియందురోగికి బలముగలిగియుండిన పం

చకర్మలను, బలములేకుండిన దీపనపాచనకర కర్మలను సేయుట, హితకరంబు అట్లగుటం జేసి, వైద్యశ్రేష్టులగువారు రోగశమనార్థంబై పై జెప్పబడిన చికిత్సం జేయవలయు.

సద్గురువే,— శ్లేష్మ గ్రహణికి అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

౧ పల ప్రమాణమును శుద్ధిచేసిన రసమును కల్వములోనునిచి, జిల్లేడుపాలతోనొకదినముమర్ధించి, పిదప ౨ పలములు- శుద్ధిచేసినగంధకమును, ౮ పలములు- పెద్ద శంఖును- చూర్ణము జేసి, చిత్రమూలరసముతో ౩ దినములు భావనజేసి, ఎండించి మూడుదినములు మర్ధించి, యునిచి, పై రసముతోడం గలిపి, అన్నిటికిసగం వెలిగారమును జేర్చి, జిల్లేడుపాలతో నొకఝాము బాగుగ మర్ధించి, ఎండనెండించి కుండలోనునిచి, దానిపై చీలమన్నును లేపనము జేసి, లఘుపుటంబిడి, నాలుగు గురిగింజలయెత్తును, ప్రాతఃకాలమున మిరియపు చూర్ణము- నెయ్యి- అను వాని యనుపానముతోడను, రాత్రులయందు గంజావియాకు- బెల్లము- అను వాని యనుపానముతోడను, సేవించిన, శ్లేష్మ గ్రహణి హరించు. దీని యందు పగటియందు మాత్ర మన్నమును భుజింపవలయు.

సద్గురువే,— ద్వంద్వగ్రహణికి లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

వాతపిత్తాది ద్వంద్వలక్షణములంగలది ద్వంద్వగ్రహణి యనియు వాతపిత్త శ్లేష్మలక్షణములంగలది ద్వంద్వగ్రహణియనియు తెలియ వలయు. ఇది అసాధ్యము.



సద్గురువే,— ద్వంద్వగ్రహణికి అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నూరు పలములు, కొడిసెచెక్కను దంచి, యందు ద్రోణప్రమాణము నీళ్లుబోసి, యష్టావశేషముగ కషాయము గాచి, వడియగట్టి, దాని మరల చిక్కగా కాచి, అందు శుద్ధిచేసిన జీడిగింజలు- వాయువిళంగములు- త్రికటుకములు- త్రిఫలములు- రసాంజనము- చిత్రమూలము- కొడిసె పండ్లు- వస- అతివస- మారేడు పెరడు- అను వాని చూర్ణము దినుసు కొక్కొక్క పలము, బెల్లము- ౩౦ పలములు, తేనె- కుడవము, నెయ్యి- కుడవము, గలిపి, లేహ్య పక్వముగ వండి, నాలుగు మాడల యెత్తును, సేవింపు చుండిన, రక్తార్శస్సు, వాత, పిత్త, శ్లేష్మ, సన్నిపాతములవలన, జనించినమూలరోగములు, మూలరోగములు వలన జనించిన, తదితర రోగములు, ఆమ్లపిత్తము, అతిసారము, పాండువు, అరుచి, గ్రహణి, రజస్సంబంధము వల్లన జనించిన రోగములు, కృశత్వము, వాపు, కామిల, హరించు. మరియు దీనిని నెయ్యి- తేనె- మజ్జిగ- ఉదకము- పాలు- అను వాని యనుపానముల తోడ సేవించిన, తదితర సర్వరోగములు, హరించు.

సద్గురువే,— ఆమవాత గ్రహణికి లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

నేత్రములు మసకగ నుండుట, ఒక పార్శ్వమున శరీరము గదలక యుండుట, మలము వెడలుటకు ముందు కడుపులో గడబడయను శబ్దము గలిగి, కుండలతో కుమ్మరించునటుల శబ్దము గలదై కొంచముగ వేదన గలదై

అధికముగ వెడలుట, ముప్పది రెండు దినములకు గాని, అపక్వబద్ధము వలన, పది దినములకు గాని, లేక ౧౫ దినములకు గాని, లేక ఒక మాసమునకు గాని, చకారమువలన, ప్రతి దినముగాని, లేక ఎనిమిది దినముల కొకమారుగాని, ఆమము నురుగుతోగూడి, దట్టముగ నిర్మలముగ బిరుసుగ వెడలుట, పగటియందు ప్రకోపించి రాత్రులయందు శాంతి జెందుట, ఈలక్షణముల తోడ, శరీరమెండి, వణుకుచుండిన, ఆమవాత గ్రహణియని తెలియ వలయు. ఇది అసాధ్యము. ( ఇది వాత గ్రహణిలో నంతర్భావమును జెందియుండు. )

సద్గురువే.— ఆమవాతమునకు ఔషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము- ఇవిదినుసుకొక్కొక భాగము, అభ్రకభస్మము- ౪ భాగము, ఇటుల వానినెల్ల కల్వములో నునిచి, మాదీఫలరసముతో ఏడుమార్లు మర్ధించి, ఏడుమార్లుయెండించి, అందు త్రికటుకములు, నీలివేళ్లు, ఉమ్మెత్తవిత్తులు అనువాని చూర్ణమును దినుసుకొక్కొకభాగము చొప్పునగలిపి, గంజాయాకు- తెల్లగంటెన- కలుబంద- పొన్నగంటి- కాచియాకు- పర్పాటకము- చిత్రమూలము- నేలతాటిగడ్డలు- దుదంతి- అనువాని రసములతో మూడుదినములు భావనజేసి, మాషప్రమాణము రెండుఫలముల జిలకర కషాయానుపానముతోడ సేవించిన అసాధ్యగ్రహణి హరించు.

సద్గురువే,— సర్వగ్రహణులకు నొకటేఔషధముగబోధించవలయు.

శిష్యా,— చెప్పెద వినుము.

శిరుబొద్ది, కానుగచెక్క, నెమలిచెక్క, చిత్రమూ



లము, ములువెంపలి వేరు, గలిజేరు వేరు, కరివేపాకు, పెద్దమ్రానుచెక్క, వెల్లుల్లి, వాయింట, వీనిని దినుసుకొకటింటికి పదిఫలముల చొప్పున గ్రహించి దంచి ద్రోణప్రమాణము నీళ్లుబోసి నాలవభాగము శేషించునటుల కషాయము గాచి వడియగట్టి, అందు పెరుగాకు ఆఢకము- సైంధలవణము- ఒక ప్రస్థము- బియ్యపుకడుగు- రెండు ప్రస్థములు- ౨౦౦ కరకాయల బెరడు చూర్ణము, కరకాయలకు సమముగ శొంఠి చూర్ణము గలిపి, పిదప తెల్లఆవనూనె- నెయ్యి- రెండుకుడువములు వైచి, మృద్వగ్నితో లేహ్యపక్వముగ కాచి, అందు ఓమము- జిలకర- నల్లజిలకర- నేతితో పొంగించిన ఇంగువ- త్రికటుకములు- యవక్షారము- అనువాని చూర్ణమును దినుసుకు ౨ ఫలములు చొప్పునగలిపి ఒకపాత్రలో నునిచి, ప్రతిదినము కర్షమెత్తును, అనుపాన రహితముగగాని, లేక చల్లయొక్క యనుపానముతోడ గాని సేవించిన, సర్వగ్రహణులు, ఆరువిధములు అయిన అతిసారములు, సర్వఅజీర్ణములు, అగ్నిమాంధ్యము, గుల్మము, శీఘ్రముగ హరించు.

సద్గురువే,— సర్వ గ్రహణులకు పథ్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

భోజన కాలమునందు చక్కగ ఆకలి జనించి, శరీరము లఘువుగ నుండిన యెడల, పంచకోలము మొదలగు దీపన ద్రవ్యములతో పక్వముచేయబడినవియు, మాత్రాస్వభావముచే లఘువుగ నుండునవియు, లవణ రసము గలవియు నైన, యవాగులిలేపి అన్నము అను ఆహారములను గ్రహణి రోగికి ఇప్పించ వలయును. మరియు

అగ్నిదీపన కరములయిన, ఖాండవము మొదలగు యోగములు సగా యిప్పించ వలయును.

సద్గురువే,— సర్వగ్రహణులకు అపథ్యమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

గ్రహణిరోగికి ఆమదోషము కలిగియుండిన, శొంఠి-అతివస- వీటితో పక్వము చేయబడి, కొంచము పుల్లగ నుండు, పేయను ఇప్పించ వలయును. మజ్జిగనురయాను మధ్యము మొదలగు వాటిని సాత్మ్యియాద్యను గుణముగా పాకార్థము ఇప్పించ వలయును.

సద్గురువే,— అతిసారము కలుగుటకు కారణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

విరుద్ధ పదార్థములు, కడుజడకర పదార్థములు, జిగటగల పదార్థములు, రూక్షగల పదార్థములు, ఉష్ణకర పదార్థములు, మొదలగు వానిని సేవించుటవలన, వాత పైత్య శ్లేష్మములు ప్రకోపించి, జాఠరాగ్నిం జెరచి అతిసారమును గలుగం జేయు.

సద్గురువే,— ఇట్టి అతిసారమందు భేదాభేదములున్నవా.

శిష్యా,— చెప్పెదవినుము.

౧. వాతాతిసారము.
౨. పిత్తాతిసారము.
౩. శ్లేష్మాతిసారము.
౪. సన్నిపాతాతి సారము.
౫. శోకాతిసారము.
౬. రక్తాతిసారము.
౭. ఆమాతిసారము.
౮. అసాధ్యాతి సారము.

(అని) ఎనిమిది విధములై యుండు.



సద్గురువే,— వాతాతిసారమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మలము నెఱ్ఱనై నురుగుతోగూడి, యుష్ణముగ బంక శూల శబ్దము అనువాని యుక్తముగ, పలుమారు కొంచము కొంచముగ వెడలిన, వాతాతి సారమని తెలియ వలయు.

సద్గురువే,— పిత్తాతిసారమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మలముదుర్గంధమై, ఎఱ్ఱగగాని, లేక ఆకుపసుపువర్ణముగగాని, లేక పసుపువర్ణముగగాని, లేకనీలవర్ణముగగాని వెడలుట, శూల, శరీరతాపము, ఆసనమున పాకము గలుగుట, చేతులుకాళ్లు నుండుట, మూర్ఛ, చెమట, దప్పిగలుగుట, ఈలక్షణములు గలది, పిత్తాతిసారమని తెలియ వలయు.

సద్గురువే,— శ్లేష్మాతిసారమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

మలము తెల్లగ, గట్టిగ, కపమిశ్రితముగ, ఆమగంధయుక్తముగ చల్లగ వెడలుట, రోగము గగుర్పొడుచుట, ఈలక్షణములు గలది, శ్లేష్మాతిసారమని తెలియ వలయు.

సద్గురువే,— సన్నిపాతాతిసారమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెదవినుము.

మలము, పంది క్రొవ్వులో తుల్యముగ గాని, లేక మాంసము గడిగిన నీళ్ళవలెగాని, వెడలుటయేగాక, నాతాదిదోష లక్షణయుక్తంబై యుండిన, సన్నిపాతాతిసారమని తెలియ వలయు. (ఇది కష్టసాధ్యము.)

సద్గురువే,— శోకాతిసారమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

ధనబంధు నాశనాదికములచే, దుఃఖించుట వలన, అన్నము హీనమైన దానివలన, ధాతుక్షయము గలవాని యొక్క శరీరము నందలి యూష్మము నేత్రనాసాగళాదుల యందు వ్యాపించియుండు, జలముతోడం గలసి, కోష్ఠగతంబై జఠరాగ్నికిమాంద్యమునుగలుగంజేసి, రక్తమును క్షోభపరచి (క్షోభయనగా) రక్తమునందుఉష్ణద్రవత్వములగలుగంజేసి, గురిగింజవలెనెఱ్ఱగనుండు,రక్తము మలమిశ్రితముగగాని, లేక మలరహితమై గంధవిహీనముగగాని, లేక దుర్గంధి యుక్తముగగాని స్రవింపంజేసిన, శోకాతిసారమని తెలియవలయు. ఇదివాతపిత్తముల వలన జనించునని ఆయుర్వేద వేత్తలగు వారందరు వచించెదరు.

సద్గురువే,— రక్తాతిసారమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పిత్తాతిసారము గలిగియుండునప్పుడుగాని, లేకపిత్తాతిసారపూర్వ లక్షణంబులు గలిగియుండు నప్పుడుగాని, పిత్తకర ద్రవ్యముల నికృష్టముగగాని, లేక యెల్లప్పుడుగాని, సేవించుట వలన, బలిష్టమైన రక్తాతిసారముజనించి, పలుమారు వెడలు, మరియు నదివాతాదిదోషముల వలన, ఎఱుపు, నలుపు, మొదలగు వర్ణములుగ వెడలును.

సద్గురువే,— ఆమాతిసారమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అన్నము జీర్ణముగాకుండుట వలన, త్రిదోషములు స్వమార్గమును విడనాడి క్రోష్ఠగతంబులై క్షోభమునుగలుగంజేసి రక్తాది ధాతువులను పురీషామలును పలుమారు గుదద్వారము వలన, ననేక వర్ణములుగ స్రవింపంజేయుచు కడుపును విశేషము గనులియబెట్టుచు నుండునది ఆమాతిసార మనంబడు.



సద్గురువే,— అసాధ్యాతిసారమునకు లక్షణమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

జ్వరము, శోఫ, వాపు, క్షయము, అనువాని యంత్రమున గ్రహణ్యాతిసారములు జనించినను, లేక దుర్బలునికి గ్రహణ్యాతి సారములు జనించినను, లేక గ్రహణ్యాతిసారములు గలిగియుండు నప్పుడు, శరీరతాపము, చేతులు, కాళ్లు, వ్రేళ్లు, సంధులు, అనువానియందు వాపు, మూత్రప్రతిబంధము, కడుపుబ్బరము, దప్పి, వాంతి,మలము వెడలునప్పుడు కడుమంట, గలిగి యుండినను, లేక వృద్ధునికి గ్రహణ్యాతి సారములు, ఉష్ణముగ వెడలు చుండినను, అసాధ్యంబు లగుటచే వారిని వర్జింప వలయు.

సద్గురువే,— వాతాతిసారమునకు ఔషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అపానవాతమలములబంధనము, నికృష్టముగ ప్రవాహికాశూల, రక్తస్రావము, విశేష దప్పి, వీటిచే పీడితుడైన అతిసార రోగికి, క్షీర తర్పణమును పానముచేయించ వలయును, లేక యమక స్నేహమును పానము చేయించినతోడనే, దారోష్ణంబుగనుండు ఆవుపాలనను, లేక ఆముదపు వేళ్లతోగాని, లేక మారేడు కాయతోగాని, కాచ బడిన, ఆవు పాలను పానము చేయించ వలయును.

సద్గురువే,— పిత్తాతిసారమునకు ఔషధ మెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

పిత్తాతిసార రోగికి లంఘనాది చికిత్సలను చేయించియు, పేయాద్యాహారములను యిప్పించియు, పైరోగము శమింపక యుండిన, చిరుబొద్ది- కొడిశ విత్తులు- కొడిశపట్ట- మ్రాని పసపు- మోడి- శొంఠి- వీనిని గాని, కొడిశవిత్తులు- కొడిశపట్ట- నేలదంతి- వీటినిగాని, బియ్యపుకడుగుతో నూరి, తేనెతోడ పానము చేయించ వలయును. లేక అతివస- మారేడు- కొడిసె- కురువేరు- తుంగముస్తలు- వీటి కషాయమునుగాని, అతివస- చాగ- పసపు- కొడిశవిత్తులు- రసాంజనము- వీటి కషాయమును గాని, పానము చేయించ వలయును. లేక అతివస- శొంఠి- తుంగముస్తలు- కొడిశవిత్తులు- గుమ్ముడు తేకు- వీటి కషాయమును గాని, తేనెతోడ పానము చేయించ వలయును.

సద్గురువే,— శ్లేష్మాతిసారమునకు అవుషధమెట్లు.

శిష్యా,— చెప్పెద వినుము.

అతిసారరోగికి, కఫముత్పయించి చిరకాలముగ నుండు, అతిసార రోగముచే గుదము బలహీనతను జెంది యుండునపుడు స్వస్థానమయిన గుదములో వాతము ప్రకోపించి బలిష్టమై అతిసారరోగిని జంపునుకావునయావాతమునకు ప్రకోపావస్థ కలుగకుండు నటుల తోడనే చికిత్సించి పిదపపిత్తమునకును,అనంతరము కఫమునకును చికిత్స జేయవలయును. లేక త్రిదోష ములలో యేదోషము మిక్కిలిబలిష్టముగ నుండునో దానికితొలుత చికిత్స జేయవలయును.



సద్గురువే,— సర్వగ్రహణి అతిసారములకు నొకటేఅవుషధము బోధించవలయును.

శిష్యా,— చెప్పెద వినుము.

కర్పూరము- శుద్ధిచేసిన రసము- శుద్ధిచేసిన గంధకము- శుద్ధిచేసిన ఇంగిలీకము- యినపభస్మము- కస్తూరిపసపు- కొడిశపాల- అజామోదము- చిత్రమూలము- చింతగింజలు- ఆరెపువ్వు- ఏలకులు- జటామాంసి- లవంగములు- బూరుగబంక-జాజికాయ- వెలిగారము- సముద్ర ఫలపువిత్తులు- సైంధలవణము- శుద్ధిచేసిన నాభి- ఇవి దినుసు ఒకటొంటికి నిష్క-ప్రమాణము, వీని కన్నిటికి సమము, మారేడుబేసము- కాంతభస్మము- అభ్రకసింధూరము- రససింధూరము- శుద్ధిచేసిన నల్లమందు- శుద్ధిచేసిన ఉమ్మెత్త విత్తులు- శుద్ధిచేసిన గంజాయియాకు- నీరు గొలిమిడి విత్తులు- అనువాని చూర్ణము, ఇటుల వీనినెల్ల కల్వములో నునిచి, ఉమ్మెత్త వేళ్లరసముతో నొకఝాము, మర్ధించి, గురిగింజలంత మాత్రలు జేసి యందొకదానిని తేనెతో సేవించిన- రక్తాతిసారము- సర్వ గ్రహణులు- అమాతిసారము, శూలతోగూడి, అసాధ్యముగ నుండు, పలువిధాతి సారములు, హరించు.

ఇట్టి వైద్యాంశములను, చేతన నిమిత్యార్థమై, పరమాత్మండగు భగవంతుడు దక్ష ప్రజాపతికి నుపదేశించుటయు, అట్టి ప్రభువు సూర్యాంశ సంభవులగు అశ్వినీ దేవతలకు కృపచేయుటయు, వారు ధన్వంత్రి మొదలుగాగల వారికి బోధించిన గ్రంథములలో, పురాతన, తాళపత్ర గ్రంథములను, క్రోడీకరించి,

గురుశిష్యసంవాద వైద్యచింతామణియందు, ప్రబంధమున, ద్రవ్య
శుద్ధి, రసయోగకషాయంబులను, తైల, లేహ్య, ఘృత, చూర్ణం
బులను, నస్య, ధూపిత, భేషజ్యక్రమంబుల, రోగంబులనామం
బులను, వాటిచికిత్సలను, సాధ్యాసాధ్యంబులను, పథ్యా
పథ్యంబులను మాత్రమే, ఇందు ప్రచురమయ్యె,
మణి మంత్ర ఔషధ మనపూర్వాచార్యు
లచే చెప్పఁబడినందున, మణి ప్రక
రణము, మంత్ర ప్రకరణము,
వ్రాయుచున్నారము.

# గురుశిష్యసంవాద - వైద్యచింతామణి.

సమాప్తము



వేమనజ్ఞానమార్గ పద్యములు.—(3002) ఇందు నీతి, ఆచారము, ధర్మము, వేదాంతము మొదలగు పలువిషయముల గురించి వేమనగారిచేరచియింపఁబడి మేలయిన దళసరి కాగితములయందు పెద్ద అక్షరములలో ముద్రింపఁబడి సీమ కాలికోగల మేలైన బైండు చేసియున్నది. ౨-౦-౦

వేమనయోగి విరచిత వేదాంతసిద్ధాంతము. పద్యములును, తాత్పర్యమును కలది ఇందు ౯౦౦ పద్యములుకలవు వేదాంత తత్త్వము నంతయు విస్తరముగా దెలియులాగున దేటతెనుఁగున వ్రాయబడి యున్నది. ౦-౧౪-౦

వేమన పద్యములు.—ఆయాజ్ఞాతుల యొక్కయు ఆయా విషయముల యొక్కయు వివరణములు వేర్వేరుగాదెలియునట్లు విభజింపఁబడియున్నది. ౧౫౦౦ పద్యములుండును. ౦-౧౦-౦

వేంకటాచల మాహాత్మ్యము.— ఇది తిరుపతి శ్రీవెంకటేశ్వరుల ఆవిర్భవము మొదలుగాగల అనేక అత్యద్భుతములు చూపిన కథలంతయు గలిగిభక్తుల మనోరంజకముగా వచన శైలిని వ్రాయంబడి ప్రతిమలతోటి ముద్రింపఁబడియున్నది. ౧-౦-౦

భక్తలీలామృతము.— ఇందు శివభక్తుల యొక్క చరిత్రములంతయు కరతలామలకముగ తెలియునట్లు సులభముగా వచన శైలియందు వ్రాయంబడి యున్నది. ౧-౦-౦

అవధూతగీత.—ఇది మూలమును దానికి సరైనటీకయు తాత్పర్యమును గల్గి అపరోక్ష జ్ఞానమంతయు విస్తరముగా బోధించునట్టి గ్రంథమై తనరారుచున్నది. ౧-౨-౦

అమృతబిందోపనిషత్.—శ్లో. తా. ఇందు సిద్ధ స్వరూప సుబోధను స్పష్టముగా తెలియజేయఁగలవు. ౦-౨-౦

సకలసువిచార సంగ్రహము.— ఇది రాజయోగాభ్యాసకులకుండ తీకిని అత్యావశ్యకమైనది. సులభముగా తెలియుటకొరకై తేటమాటలతో వచనముగా వ్రాయంబడి యున్నది. ౦-౬-౦

రాజయోగానందము.— ఈ గ్రంథము పరబ్రహ్మమును దెలియంగల వారి యొక్క అభ్యాసమునకొఱకై అనేకరహస్య విషయములనంతయు క్రోడీకరించి తేటమాటలతో వ్రాయంబడియున్నది. వచనము. ౦-౬-౦

సువివేకదర్పణము.— అపరోక్షజ్ఞానమంతయు విశదముగా నుండును. ౦-౨-౦

సీతారామాంజనేయం. టీ. తా. ౧-౪-౦

భగవద్గీతా.—తెనుఁగు తాత్పర్య సహితము. ౦-౧౪-౦

ఘటశోధని.—వేదాంతగ్రంథము. ఇందు జీవునియొక్క లక్షణమంతయు చక్కగా దెలియునట్లు ప్రతిమలతో ముద్రింపఁబడియున్నది. వచనము. ౦-౫-౦

అచలగీత రత్నావళి.— ౨౬౦ పద్యములు గలవు. ౦-౩-౦

విచారజ్ఞానకీర్తనలు.— ఇందు బ్రహ్మవిద్యానుభవ మంతయు విడివిడికీర్తనలుగా అనేక విధములయిన అనుభవార్థములను విపులముగా వుదహరింపఁబడియున్నది. రాగజ్ఞానముతోను, తాళజ్ఞానముతోను, మిగులసంటుగానుండును. ౦-౬-౦

భల్లాణరాజచరిత్రము.— ఇది పరమభక్తుడైన భల్లాణరాజు పరమేశ్వరుని అనుగ్రహమునుబడయుట కారణముతోడ వ్రాయంబడియున్నది వచనం. ౦-౪-౦

# పుస్తకముల జాబితా.

శ్రీరామనామామృత సత్స్వరూపసంకీర్తనలు.— శ్రీమద్వేదాంత పరిపూర్ణ యశలనిర్గుణ వచనములు చేసిన కీర్తనలు. ౦-౮-౦

తారకామృతసారము.— ఇందు వేదాంత కీర్తనలును పంచాక్షరీ మంత్రయంత్రాదులును, నారసింహ మంత్ర యంత్రాదులును చేర్చియున్నవి. ౦-౬-౦

జీవతత్త్వ ప్రబోధ కుసుమావళి.— ఇందు తారక, సాంఖ్య, అమనస్క ధ్యానములు (౩౬౮) పద్యములు. ౦-౩-౦

వేదరహస్యసిద్ధాంత గురుబోధామృతము. ౦-౬-౦

దశావతారచరిత్రము- పద్యకావ్యము.—
గ్లేజు కాగితములు. ౧-౫-౦
రఫ్ కాగితములు. ౧-౦-౦

వినోదకథామంజరి.— ఇందు ౮౦ కథలు గలవు. ఒక్కొకకథయందును ఒక్కొక చమత్కారముండును. ౦-౮-౦

కైవల్యామృతయోగానుభవప్రకాశిక.— రత్నప్రసాదావధూత స్వాములవారిచే రచియింపబడిన పద్యములు తత్త్వములు గలవు. ౦-౫-౦

వేదాంతజ్ఞానబోధిని.— ఇందు సామవున కును జ్ఞానికిని జరిగిన ప్రశ్నలును, అవధూతసంవాదమును, ముక్తికాంతా విలాసమును చేర్చి ముద్రింపబడి యున్నవి. ౦-౫-౦

విష్ణుపురాణము — ద్విపద కావ్యము ౦-౧౦-౦

శ్రీరాజయోగానంద తత్త్వములు. ౦-౨-౦

దశవింశతితత్త్వకందార్థములు.— ౦-౭-౦

శుద్ధనిర్గుణతత్త్వకందార్థములు. పద్యమును తాత్పర్యవిశేషార్థమునుగలదు ౦ ౧౨-౦

ఆశ్చర్యకథాతరంగిణి.— ఇందు ధనేషణ, దారేషణ, పుత్త్రేషణ, అను నీషణత్రయములను గుఱించియు, కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము, అను అరిషడ్వర్గముల గుఱించియు బరమాత్మను గుఱించియు అత్యద్భుతములయిన కథలుపొందుపఱుపఁబడి యున్నది. ౦-౬-౦

బంగారు సాముద్రికదర్పణము.— ౧-౦-౦

శృంగార శుకవింశతి కథలు. ౦-౬-౦

శ్రుతదేవుని చరిత్రము. ౦-౮-౦

శ్రీమన్నారద గానరామాయణము. ౦-౦-౬

తత్త్వార్థముక్తాకలాపము. ౦-౨-౦

భగవద్భజనకీర్తనలు. ౦-౨-౦

శ్రీరాజయోగానంద తత్త్వములు ౦-౨-౦

సదానందయోగి శతకము. ౦-౦-౬

శ్రీపరమేశ్వర శతకము. ౦-౧-౦

శ్రీవిల్లూరు - పార్వతీశసీసశతకం చిన్న కంద శతకము. ౦-౨-౦

సీమంతినీచరిత్రము యక్షగానము. ౦-౨-౦

శేషధర్మము.— ఇందు భారతములో చెప్పంబడని ధర్మములంతయు విస్తరముగ గనంబడగును. ప్రతిపురుషుడును దీనిని ఒక్కమారైనను చూడవలయును. దీనిం జదివినయెడల తమతమ ధర్మములలో నుండి తప్పని వారగుటయేకాక ఇహపరసుఖమును బొందగలరు. వచనము. ౦-౧౦-౦

శ్రీరంభాశుకసంవాదము. ౦-౨-౦

కాశీ యాత్రా ప్రకాశిక.— ౧-౮-౦

నిర్గుణాత్మజ్ఞాన సంయోగ కందార్థరత్నావళి. ౦-౬-౦

శ్రీరామలింగేశ్వర శతకము. ౧-౨-౦

ఇవి మొదలైన సకల గ్రంథములు వలయువారలు చెన్నపట్టణము ప్రాత చాకలపేటయందుండు శ్రీరాజరాజేశ్వరీ నికేతన ముద్రాక్షరశాలాధికారియగు, పమ్మి - త్యాగరాయసెట్టి గారికి వ్రాసి వి-పి- పోస్టుద్వారా తెప్పించుకొనవచ్చును.

# సంస్కృతాంధ్ర గ్రంథములు.

| | | | |
|---|---|---|---|
| శ్రీమద్రామాయణము, వ్యాఖ్యానచతుష్టయవిశిష్టము | ౭ | ౦ | ౦ |
| అధ్యాత్మ రామాయణము, టీకా తాత్పర్యము | ౭ | ౦ | ౦ |
| ఆంధ్రమన్వర్థదీపిక, మనుస్మృతి యొక్క సంస్కృత వ్యాఖ్యానములు గ్రోడీకరించి వ్రాయఁబడిన తెనుఁగు టీకతోఁ గూడినది | ౪ | ౦ | ౦ |
| ధర్మసింధు, తెనుగు తర్జుమా | 3 | ౦ | ౦ |
| యాజ్ఞవల్కీయము | ౧ | ౦ | ౦ |
| ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము సటీక | ౦ | ౫ | ౦ |
| అప్పకవీయము శుద్ధప్రతి గ్లేజు కాకితములది | ౧ | ౬ | ౦ |
| డిటో ,, సాధారణ కాకితములవి | ౦ | ౧౨ | ౦ |
| దశావతారచరిత్రము పద్యకావ్యము | ౧ | ౦ | ౦ |
| శ్రీరుద్రాధ్యాయము స్వరము టీకాసహితము | ౧ | ౪ | ౦ |
| సుందరకాండము, తాత్పర్యసహితము | ౧ | ౪ | ౦ |
| భగవద్గీతలు, ఆంధ్రతాత్పర్య సహితము | ౦ | ౧౪ | ౦ |
| వేదాంతరత్నాకరము, ఆంధ్రతాత్పర్య సహితము | ౦ | ౭ | ౦ |
| లలితాసహస్రనామ స్తోత్రము | ౦ | ౬ | ౦ |
| మణిత్రయి ఆంధ్రటీకా సహితము | ౦ | ౬ | ౦ |
| శ్రీస్తోత్రరత్నపంచకము ఆంధ్రతాత్పర్య సహితము | ౦ | ౭ | ౦ |
| శ్రీమద్రామానుజ చరిత్రము | ౧ | ౦ | ౦ |
| వేమనపద్యములు (౫౦౦) తాత్పర్య సహితము | ౦ | ౧౪ | ౦ |
| వేమనపద్యములు (౧౮౦౦) ఆయాజాతుల ప్రకరణములను వెవ్వేరుగ నేర్పఱచి యుండునది | ౦ | ౧౦ | ౦ |

ఇవి మొదలగు సంస్కృతాంధ్రగ్రంథములు అనేకములు మాయొద్దనున్నవి.

వన్నె - త్యాగరాయసెట్టి.

శ్రీరాజరాజేశ్వరీ నికేతన ప్రెస్.

ప్రాతచాకలపేట, మదరాస్.

END OF TITLE